# ఫ్యాషన్ ప్రపంచంలో సాటిలేని చీరలు, కరిష్మా శారీస్.

34564




ప్రముఖ క్లాత్ షాపులలో లభించును.

SHANKAR ADS/K.S/87

**Statement about Ownership and other Particulars about Newspaper.**

# ANDHRA SACHITRA VARA PATRIKA

Form IV [See Rule - 8]

1. Place of Publication : VIJAYAWADA.
2. Periodicity of Publication : WEEKLY
3. Printer's Name : S Nageswara Rao
   Whether citizen of India : Yes
   Address : 1, Luz Avenue, Mylapur, Madras - 600 004.
4. Publisher's Name : - do -
   Whether Citizen of India : Yes
   Address : 1, Luz Avenue, Mylapur, Madras - 600 004.
5. Editor's Name : S Radhakrishna
   Whether citizen of India : Yes
   Address 14-14-21, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
6. Names and addresses of Individuals who own the News paper and partners or share holders holding more than one percent of the total capital
   [1] Name : S Kamakshmma, 1 Luz Avenue Mylapur, Madras - 600004 [2] S Radhakrishna Address 14-14-21, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada - 3 [3] Name. S. Nageswara Rao, Address 1 Luz Avenue, Mylapur, Madras-600004 [4] Name S Rajeswari Address 14-14-21, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada - 3 [5] Name : S. Seshamma, Address 1 Luz Avenue, Mylapur, Madras - 600 004 [6] Name : G. V Subba Rao, Trustee Amrutha Dharma Nidhi, Address 42-45 Luz Church Road, Madras-600004. [7] Name : S. Ramayamma, Address 1 Luz Avenue, Mylapur Madras-600004 [8] Name : P. Satyanarayana Address Plot No. 28 Bhagyalakshmi Nagar, [Behind Kalpana Talkies], Hyderabad-500380. [9] M/s Sambhu Prasad & Sons P Ltd. 63, Rayapettah High Road, Madras.4 [10] Mr S Kini, 1-9-1122/3/1' Dayananda Nagar, Hyderabad-4. [11] Sri Venkata Rao Kordale, 1-1-593/2, Gandhinagar, Hyderabad-38. [12] Sri V Sundaram No. 20 First Main Road, Thiruvanmiyur, Madras-14 [13] Sri R Gopalakrishnan, 79 Venkateswara nagar, Kottivakkam, Madras-41 [14] Sri S Sreeramamurthy, 63 Rayapettah High Road, Madras.4 [15] Master S V.S Arvind, 1. Luz Avenue, Madras.4 [16] Sri M S. Ramesh, 16-11-19/5/2/A, Saleemnagar Colony, Malakpet, Hyderabad-36 [17] Smt P. Nageswaramma, 1, Luz Avenue, Madras-4.

I, S. Nageswara Rao hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**S. NAGESWARA RAO,**
Signature of Publisher.

1-3-1988


## మనతో మాట

మా పాఠకులు, రచయితలు, రచయిత్రులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలందరికీ ఉగాది శుభాకాంక్షలు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదివే వారందరికీ అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో అంతకుముందు ఆంధ్రపత్రిక దినపత్రికకి అనుబంధంగా ఉన్న ఉగాది సంచికని గత నాలుగు సంవత్సరాలుగా వారపత్రిక అనుబంధంగా ప్రచురిస్తున్నాము వాటికి పాఠకుల ఆదరణ విశేషంగా లభించింది అలాగే ఈ ఏడాది కూడా ఉగాది ప్రత్యేక సంచికని మరిన్ని ఎక్కువ పేజీలతో, మరింత ఆకర్షణీయంగా రూపొందించాలన్న మా ప్రయత్నానికి న్యూస్ ప్రింట్ సమస్య ప్రతిబంధకంగా నిలిచింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సహా కొందరు ప్రకటన కర్తలు గతంలో తాము విడుదల చేసిన ప్రకటనల తాలూకు డబ్బు సకాలంలో చెల్లించకపోవటం, నిరవధికంగా వాయిదాలు వేస్తూ ఉండటంతో పరిస్థితి అస్తవ్యస్తం అయిన కారణంగా ఈ సంచికలో 100 పేజీలకి మించి ఇవ్వలేకపోతున్నాము పాఠకులందరూ సహృదయంతో అర్థం చేసుకుని ఎప్పటివలెనే తమ సహకారాన్ని, ప్రోత్సాహాన్ని అందచేయవలసిందిగా మనవి చేసు కుంటున్నాము.

వీలైనంతలో నే ఈ ఉగాది సంచికని మరింత ఆకర్షణీయంగా రూపొందించే ప్రయత్నం చేసాము. అది ఎంత వరకు నెరవేరిందన్నది పాఠకులే నిర్ణయించ గలరు.

ఈ ఉగాది సంచికలో మామూలుగా ప్రచురించే శీర్షికలన్నిటితో పాటు ప్రత్యేకంగా ప్రసిద్ధ రచయిత, సాహిత్య విమర్శకులు 'అంగీరస' (శ్రీ బులుసు వేంకట రమణయ్య)గారు రాసిన 'కథక చక్రవర్తి శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి' వ్యాసం, ప్రముఖ చిత్రకారులు, వైద్యులు డా సిహెచ్ మురళీకృష్ణారావుగారి పరిశీలనాత్మక వ్యాసం 'అష్టపదులలో అష్టవిధ నాయికలు', దైవజ్ఞరత్న, విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రిగారి 'శ్రీ విభవ నామ సంవత్సరంలో మీ రాశిఫలం', 1987 సినిమా బాలట్ ఫలితాలు, సినీ నటుడు రాజేంద్రప్రసాద్‌కి నచ్చిన జోకులు, చలన చిత్ర నటీమణులు సుమలత, శిరీషల ప్రత్యేక రచనలు వేసాము.


సుప్రసిద్ధ రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఆహ్లాదభరిత సీరియల్ 'వినాయకరావు పెళ్ళి'లో పాఠకుల కోసం ప్రవేశ పెట్టిన సరికొత్త శీర్షిక 'నాటి పెళ్ళి ముచ్చట్లు' ఈ సంచికలోనే ప్రారంభించాము. వైవిధ్యం కల ఈ శీర్షిక పాఠకులందరిని అలరించగలదని అనుకుంటున్నాము ఇంకా ఈ సంచికలో ప్రముఖులు రాసిన ఉగాది కవితలని, ప్రత్యేక కార్టూన్‌లని ప్రచురించాము

ప్రముఖ రచయిత్రి దేవినేని ఉష కొత్త సీరియల్ నవల 'మరో మలుపు' పై వారం ప్రారంభిస్తున్నాము. ప్రఖ్యాత రచయిత చల్లా సుబ్రహ్మణ్యం రాసిన ఉత్కంఠభరితమైన, మనో విశ్లేషణాత్మకమైన సరికొత్త సీరియల్ "పవిత్ర పాపి" ఆపై వారమే ప్రారంభం అవుతుంది

ఆంధ్ర సచిత్ర వారపత్రిక- రవి కళాశాల సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ క్విజ్ ఫలితాలు గత వారం ప్రచురించాము. ప్రముఖ శాస్త్రవేత్త, సైన్స్ రచయిత డా మహీధర నళినీ మోహన్ ఈ సైన్స్ క్విజ్‌కి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు వారికి మా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము.

ఈ ఉగాది సంచికని సంవత్సరాదికి ముందుగానే పాఠకులకి అందించాలనే ఉద్దేశ్యంతో 26-2-88, 4-3-88 తేదీలతో వెలువడే సంచికనే ఉగాది సంచికగా ప్రచురించాము సకాలంలో సంచిక పాఠకులకి అందటం ముఖ్యం అని ఈ విధంగా చెయ్యటం జరిగింది. త్వరలోనే సంచికపైన ఉన్న తేదీకి ముందుగానే ప్రతివారం ఆంధ్ర సచిత్ర వారపత్రికని విడుదల చెయ్యటానికి మేము చేస్తున్న ప్రయత్నాలు ఫలించగలవని అనుకుంటున్నాము. అంత వరకూ పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు ఎప్పటిలాగే తమ సహాయ సహకారాలని అందిస్తారని ఆశిస్తున్నాము

## మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి



ముందుగానే వండిన

# ఫారెక్స్® -వెజ్





### 6 నెలల నుంచి

క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు - క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.


ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.

**ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.**



ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్-సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్

GX/31/244 TEL


ఛాంపియన్ల సబ్బు
రవి శాస్త్రి
పి. టి. ఉష
New
Lifebuoy
Personal
కొత్త లైఫ్‌బాయ్ పర్సనల్.
రవి శాస్త్రి, పి. టి. ఉషల వంటి ఛాంపియన్ ఆటగాళ్ళకు
ఆరోగ్యం మరియు పరిశుభ్రత యొక్క విలువలు తెలుసు. అందుకే
వారు ఎన్నుకున్న సబ్బు కొత్త లైఫ్‌బాయ్ పర్సనల్.
హాయినిగొల్పే కొత్త సువాసనతో కూడిన కొత్త లైఫ్‌బాయ్
పర్సనల్ సబ్బు విశిష్టతే వేరు. పరిశుభ్రత, ఆరోగ్యానిచ్చే దీంతో
ఆనందమే ఆనందం. మరింక కొత్త లైఫ్‌బాయ్ పర్సనల్
ఛాంపియన్ల సబ్బుంచే ఆశ్చర్యమేముంది.
ఆరోగ్యంతో నిండిన పరిశుభ్రత కోసం.
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం . 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు . (1938-1972)

26.2 88; 4 3 88

శ్రీ ప్రభవ నామ సం. ఫాల్గుణ శు నవమి; బ. పాడ్యమి

సంపుటము 80 : సంచికలు 27; 28

ముఖ్య సంపాదకుడు .

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక(యాక్టింగ్) సంపాదకుడు .

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల రు. 3.50.

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి . శ్రీదేవి

(ఫొటో ఈశ్వరి)

### కథలు :



### సీరియల్ నవలలు:



### వ్యాసాలు, శీర్షికలు :



## ఉత్తరాలు

### సీరియల్స్

1-7-88 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో మల్లాదిగారు రాసిన లేఖ చదివి ఎంతో ఆనందించాము మీ (మా) అభిమాన పత్రికలో "వినాయకరావు పెళ్ళి" సీరియల్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాము.

"ఆడపిల్లలు- అనుభవాలు" సీరియల్ రసవత్తరంగా వూహించని మలుపులతో థ్రిల్‌ను కల్గిస్తోంది -హిమబిందు- నాగినీప్రియ, దోర్నకల్

★ ★ ★

**హరికిషన్‌గారి** "ఆడపిల్లలూ - అనుభవాలు" **చదువుతుంటే** సినిమా చూస్తున్న అనుభూతి **కలుగుతోంది. ఈ** సీరియల్ పేరులోనే కాదు శైలిలో **కూడా వెరైటీగా** వుంది.

బందిగి బాలరాజు, నారాయణపేట

★ ★ ★

ఆదూరి సావిత్రిగారి సీరియల్ 'డి. ఎస్. పి విజయ్' చాలా ఆసక్తికరంగా ఉన్నది. వైజయంతి ఎక్కడుందా అని మేము కూడా గాలిస్తున్నాం.

ఐ. సత్యనారాయణ, శ్రీకాకుళం

★ ★ ★

డి. ఎస్. పి. విజయ్‌లో పోలీసులకు, సామాన్య ప్రజానీకానికి మధ్య ఉన్న దూరాన్ని విశ్లేషణంగా వివరిస్తూ, పోలీసు డిపార్ట్‌మెంట్‌లోని లోటుపాట్లను విపులంగా విశదీకరిస్తున్న ఆదూరి సావిత్రిగారికి అభినందనలు సమాజానికి దర్పణం వంటి ఇలాంటి సీరియల్స్‌ను ప్రచురిస్తున్నందుకు కృతజ్ఞతలు —మంతెన విజయలక్ష్మి, విజయవాడ

★ ★ ★

'మంజీరనాదం' సీరియల్ చదువుతున్నంత సేపు వూపిరి సలపనీయట్లేదు. సీరియల్ ఫస్ట్ జానపదం సగం నుండి సాంఘీకం ఈ మోడల్ సీరియల్ ఇంత వరకు ఏ రచయి(త్రి)త వ్రాయలేదు. ఆ ఘనత రావినూతల సువర్ణాకన్నన్ గార్కి చెందింది.

—చలపాక ప్రకాష్, విజయవాడ

శ్రీమతి రావినూతల సువర్ణా కన్నన్‌గారి 'మంజీర నాదం' సీరియల్ మా ఇంటిల్లిపాదినీ ఆకర్షిస్తోంది.

గుబ్బల త్రిమూర్తులు, పూనా

★ ★ ★

మీ (మా) పత్రికలో వచ్చే సీరియల్స్ 'మంజీరనాదం', 'డి. ఎస్ పి. విజయ్' చాలా ఆసక్తికరంగా సాగుతున్నాయి. 'ఈ తరం యువతి' సహజత్వానికి దగ్గరగా ఉంది

జి. శ్రీరామ్, నందిగామ

### కథలు

**శంఖువరం** సరోజా సింధూరిగారి "ఏ జంటకైనా **అనురాగ** మొక్కటే". కథ చాలా హృద్యంగా ఉంది. **చదువుతుంటే** కంట నీరు తిరిగింది ముసలి **వయసులో** ఉన్న తల్లి దండ్రులపట్ల కొడుకులు, **కోడళ్ళ** ప్రవర్తన ఎలా ఉంటుందో చక్కగా చెప్పేరు **రచయిత్రి.** ఎమ్. స్వయంప్రభ, రాజమండ్రి

★ ★ ★

ఏ తల్లితండ్రులు అయినా బిడ్డలు చూస్తారని నమ్మి తమకు జీవనాధారం ఏమీ లేకుండా అంతా పిల్లలకే అప్పగించకూడదు. "అన్నపూర్ణ"లాంటి వాళ్ళు సమాజంలో ఎందరో వున్నారు. యీ కథ అయినా చదివి రాధ, చాముండి లాంటివారు మ్మారతారని ఆశిస్తున్నాను

– జిట్టా రమణిమోహన్, కడప

★ ★ ★

'నీడ' కథ ఎంతగానో నచ్చింది

–సి హెచ్. కృష్ణమోహన్, కొత్తగూడెం

### శీర్షికలు

'షేర్ మార్కెట్ శీర్షిక' చాలా ఆసక్తికరంగా ఉన్నది

పి సంజీవరాయుడు, అనంతపూర్ కాటన్ మిల్సు

★ ★ ★

'న్యాయపీఠం', 'ఈ కాలం పెళ్ళిళ్ళు' శీర్షికలు బాగున్నాయి

– పీలా నాగేశ్వరరావు, అనకాపల్లి □

# న్యూఢిల్లీ లేఖ

డా॥ జయ్ దుబాషి



# హిందూ అన్నది మతం కాదు మహా నాగరికత!

నలభై సంవత్సరాల కింద నేను లండన్ నుంచి యూరప్‌లోని ఇతర దేశాలకు నా మొట్టమొదటి ప్రయాణం చేశాను. అప్పుడు నా దగ్గర సరికొత్త భారతీయ పాస్‌పోర్టు ఉంది. పారిస్‌కు వెళ్ళబోతున్నానని నేను ఎంత ఉత్సాహపడ్డానంటే, ఫ్రెంచి వీసా తీసుకోవాలనే విషయం నేను పూర్తిగా మరిచిపోయాను. కాలేస్‌లో పడవ నుంచి దిగగానే నేను అక్కడ నిరీక్షిస్తున్న ఫ్రెంచి రక్షణాధికారుల చేతుల్లో పడ్డాను. ఆ అధికారి నా పాస్‌పోర్టులోని తెల్ల కాగితాల వైపు చూసి, ఫ్రెంచి వాళ్ళు మాత్రమే ఇంగ్లీషు మాట్లాడగలిగినప్పుడో, మాట్లాడడానికి ప్రయత్నించినప్పుడో పలకగల యాసతో "నా వెంట రండి" అని అరిచాడు.

నన్ను మరొక ఫ్రెంచి అధికారి దగ్గరికి తీసుకుపోయారు. ఆయన ఇంగ్లీషు ఏమంత బాగా లేకపోయినా కొంచెం స్పష్టంగా ఉంది. వీసా అవసరముంటుందని నాకు తెలియదని నేను వివరించడానికి ప్రయత్నించాను.

"మీరు హిందువా?" అని ఆయన అడిగాడు. ఫ్రెంచివాళ్ళకు "భారతీయుడు" అనే మాట లేదు. నాకు అప్పటికి ఆ విషయం తెలియదు. ఈ పొట్టి ఫ్రెంచి మనిషికి నా మతం ఏమిటో తెలుసుకోవాలని కోరిక ఎందుకు కలిగిందో నని నేను ఆశ్చర్యపోయాను.


నేను కాదని చెప్పాను. నేను భారతీయుణ్ణని చెప్పాను.

"కాని మీరు హిందువే గద" అని మళ్ళీ అంటూ ఆయన నా పాస్‌పోర్టు మీద ముద్ర వేశాడు. అది నన్ను ఆలోచింపజేసింది. నన్ను నేను హిందువునని చెప్పుకోవడానికి నేను ఎందుకు అయిష్టం చూపాను అని నేను ప్రశ్నించుకున్నాను- అప్పటి నుంచి ప్రశ్నించుకొంటూనే ఉన్నాను. కాగా ఇంగ్లండ్‌లోని నా స్నేహితులలో ఏ ఒక్కరూ తాము క్రైస్తవులమని చెప్పుకునేందుకు సిగ్గుపడేవారు కాదు.

మీరు ఒక యూదును అడిగితే అతను సగర్వంగా తాను యూదునని చెప్పుకొంటాడు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జర్మనీలో జన్మించాడు. స్విస్‌తో సహా అనేక పౌరసత్వాలని తీసుకున్నాడు. హిట్లర్ గూండాలు ఆయనను జర్మనీలో నుంచి బయటికి తరిమేశాక అమెరికన్ పౌరుడయ్యారు. కాని ఆయన యూదుడు కాకుండా పోలేదు. ఆయన మతంలో విశ్వాసమున్న మనిషి కాదు. కనుక ఆయన యూదు అన్న మాట మత అర్థంలో కాదు. రాజకీయ అర్థంలో. తనతోటి యూదులకు ఆయన ఏమి చెప్పాడంటే, "మనను మనం ఒక జాతిగా గుర్తించుకోవడానికి సాహసించకుండా ఉన్నంత కాలం, మనను మనం గౌరవించుకోకుండా ఉన్నంత కాలం మనం ఇతరులు అనుభవించే గౌరవాన్ని పొందజాలం. అట్లా గుర్తించుకున్ననాడు, గౌరవించుకున్ననాడు మనం దానిని పొందగలుగుతాం. మనను మనం ఒక జాతిగానో, తెగగానో ఎంత వరకు గుర్తించవచ్చుననే విషయంలో నేనింకా ఏ నిచ్చయమయిన తీర్పుకు రాలేదు. మనం ప్రత్యేక సాంఘిక ప్రజా సమూహంగా ఏర్పడాలని, ఇతర మానవ జాతులతో మన సమూహం ఇతోధికంగా విభిన్నంగా కనబడాలని, దాని వాస్తవికతని ఎవరూ సందేహించకుండా ఉండాలని చెప్తే సరిపోతుంది".

ఇది ఇజ్రాయెల్ ఉనికిలోకి రావడానికి చాలా ముందు. పాలస్తీనాకు బయటగాని, ప్రపంచ వ్యాప్తంగా చెల్లా చెదురుగా ఉన్న చిన్న జియోనిస్టు సమూహానికి బైటగాని ఇజ్రాయెల్ అన్న పేరుకు అర్థమేమీ లేని కాలంలో. కాని ఈ చిన్న ప్రకటనలోని ప్రతి మాట సరిగ్గా సమానంగా హిందువులకు కూడా సరిపోతుంది. గాంధీ హత్య చేయబడినప్పుడు ఏడ్చిన ఆ మంచి మనిషి ఐన్‌స్టీన్ యూదుల గురించి "వాళ్ళు" అని కాక "మనం" అని వ్యవహరించాడనేది గమనించండి- ఆయన ఇది రాసినప్పుడు యూదులకు స్వంత దేశం లేదు. కాని వాళ్ళు తమను తాము ఒక జాతిగా భావించుకున్నారు. అలా వాళ్ళు తమను తాము ఒక జాతిగా భావించుకున్నందు వల్లనే ఒక దేశంగా చిట్టచివరికి తయారు కాగలిగారు. పైగా ఏదో ఒకానొక దేశంగా కూడా కాక, ప్రపంచంలో కెల్లా సంపన్నమయిన అరబ్ దేశాల చక్రబంధంలో ఉండి, వాటిని ముప్పుతిప్పలు పెట్టిన సగర్వమయిన, విజయవంతమయిన దేశంగా ఇజ్రాయెల్ తయారయింది.

ఇక భారతదేశం సంగతి చూడండి. మనం ముట్టడిలో ఉన్నాం. విదేశీయులు చేత కాదు, మన స్వంత ప్రజల చేతుల్లోనే. ఎనభై కోట్ల హిందువుల జాతిని అక్కడక్కడ చెదురుమదురుగా నివసించే కొన్ని సమూహాలు, భారతదేశంలో నివసిస్తూ, భారతీయులం కామని చెప్పుకొనే సమూహాలు స్వారీ చేయగల్గుతున్నాయి. మీరు హిందువునని చెపితే మిమ్మల్ని మతతత్వ వాది అంటారు. పైగా ఆ మాట అనేది లౌకిక వాదులనబడే మీ దేశంవారే. మరే దేశంలోనైనా అయితే, సంస్థలకు, రాజకీయ సంస్థలకు కూడా వాటి వాటి సమూహాల ప్రయోజనాల కోసం పని చెయ్యడం అన్నది పూర్తిగా సాధికారంగా ఉండేది. ముఖ్యంగా ఆ సమూహం భారతదేశంలో హిందూమతం అంత పెద్దదయినప్పుడు. కాని భారతదేశంలో మాత్రం అది సాధికార చర్యకాదు. కాని యూదులు ఒక దేశంగా



ఏర్పడే వరకూ ఇవాళ చేరిన స్థితికి చేరలేకపోయారు. అట్లాగే భారతదేశం కూడా ఐన్‌స్టీన్ మాటల్లో చెప్పాలంటే "మనను మనం ఒక జాతిగా భావించుకొనే వరకూ" ఒక జాతి స్ఫూర్తిని పొందజాలదు.

ఐన్‌స్టీన్ రాజకీయంగా యూదు. ఆయన యూదుల ఆలయమయిన సినగాగ్‌కు ఎన్నడూ వెళ్ళలేదు. యిద్దిష్ భాష ఆయనకు తెలియదు. మతవాదులైన, ఆచారపరులైన యూదుల నుంచి తనను వేరు చేసుకొనేందుకు ఆయన తనను జియోనిస్టు అని పిలుచుకున్నాడు. భారతదేశం హిందూ దేశమని నేను అంటున్నప్పుడు నేను ఆ మాటను రాజకీయ అర్థంలో వాడుతున్నాను. నేను హిందువును. అంతకన్న ఎక్కువ కూడా. సరిగ్గా ఐన్‌స్టీన్ కూడా అట్లాగే ఒక యూదు. అంతకన్న ఎక్కువ కూడా. నేను ఒక రాజకీయ హిందువును. భక్తులయిన యూదుల నుంచి రాజకీయ యూదులను వేరు చేసి చూపేందుకు యూదులు "జియోనిస్టు" అనే మాట వాడారు. మనకు ఇంకా అటువంటి మాట ఏదీ లేదు. ఏదో ఒక రోజు మనం ఒక మాట కనిపెట్టగలుగుతామని నాకు నమ్మకంగా ఉంది. అంతవరకూ "హిందూ" అనే మాటే సరిపోతుంది.

నా వరకు నాకు, తనను తాను హిందువునని చెప్పుకునే ప్రతి వాడూ హిందువే. నెహ్రూలాగ


## ఫలితాలు

పాలకుల వాగ్దానాలు
వ్యాకోచం చెంది
ఇంటింటికో వుద్యోగం
పంచి పెడుతున్నాయి!
వాగ్దానాల ఫలితాలు
సంకోచం చెంది
ఊరికో వుద్యోగం
ఇచ్చి వెడుతున్నాయి!

—అడిగోపుల వెంకటరత్నమ్

భయం వల్లనో, సిగ్గుపడో తనను తాను హిందువును కానని చెప్పుకొనేవాడు హిందువు కాడు. రాజకీయ హిందూ అంటే నేను ఏమనుకుంటున్నానో కూడా నన్ను వివరించనివ్వండి. రాజకీయ హిందువంటే ఆయన ఆలయాలకు వెళ్ళనవసరం లేదు. వేదాలు, పురాణాలు చదవనవసరం లేదు. శంకరాచార్యుల పాదాల దగ్గర కూచోనవసరం లేదు. ఇది ఆచారపరులైన హిందువుల లేదా హిందూ పండితుల పని. వారికి సేలు జరుగుగాక. నా వరకు నాకు, రాజకీయ హిందూ అంటే, ఈ ప్రాచీన పవిత్ర భూమి ఘనతకు తనను వారసుడుగా భావించుకొనే వాడు, ఈ పవిత్ర భూమిలో సాంస్కృతిక మూలాలు కలవాడు. రాజకీయ హిందువు గతం వైపు చూస్తూ కూచోడు. భవిష్యత్తు వైపు చూస్తాడు. ప్రతి మానవ కార్యకలాపంలోను నిత్య నూతనంగా ఉంటాడు. అన్నిటికన్నా ముఖ్యంగా, తనను హిందువుగా చెప్పుకోటానికి, భారతదేశం హిందూదేశంగా గుర్తించడానికి సిగ్గుపడని వాడు రాజకీయ హిందువు. భారతదేశం ఎక్కడ ఉన్నవారయినా హిందువులందరి స్వగృహమని, యూరప్ క్రైస్తవుల లాగ, ఇజ్రాయెల్‌లో యూదులలాగ భారతదేశంలో హిందువులు గౌరవించబడతారని, ఇప్పుడు వారికి ఆ గౌరవం దక్కడం లేదని గుర్తించిన వారు రాజకీయ హిందువులు. హిందువుగా ఉండడమంటే, మతతత్వం కలిగి ఉండడం అని, కనుక లౌకిక వ్యతిరేకంగా ఉండడమని (ఆ కుహనా పదానికి అర్థం ఏమన్నా కానివ్వండి) భావించే వాళ్ళు రాజకీయ హిందువులు కారు. ఎందువల్లనంటే వాళ్ళు ఎన్నటికీ భారతదేశాన్ని హిందూ దేశంగా గుర్తించజాలరు. హిందువుల్లు ఒక సమూహంగా లేరు కనుక వాళ్ళు మతతత్వ వాదులు కాజాలరు. హిందువులు ఒక జాతి, ఒక నాగరికత. ఇంత మహా నాగరికతను ఒక మతంగా పిలవడం అవమానకరం.

ఈసారి నేను పారిస్‌కు వెళ్ళినప్పుడు నేను ఒక హిందూ పాస్‌పోర్టు తీసుకు వెళ్ళాను. దాని మీద ముద్ర వెయ్యడానికి ఫ్రెంచి వాళ్ళు నిరాకరిస్తే, ఆ ప్రదేశాన్ని మరొకసారి సందర్శించనని శపథం తీసుకుంటాను. □





సీరియల్

# ఈతరం యువతి

## వడ్లమన్నాటి కుటుంబరావు

(గత సంచిక తరువాయి)

అంతక్రితం ఓ గంట ముందే మృదుల స్కూటరేసుకుని లక్డీపేట వేంకటేశ్వర కళ్యాణమంటపం దగ్గర కెళ్ళింది... ఆఘమేఘాలమీద.

సుశీల చెప్పింది నిజమేనా...? అని ఆమె గుండె కొట్టుకలాడిపోతోంది.

గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎవరూ కనిపించలేదు మృదులకి.

మెట్లెక్కి అప్‌స్టెయిర్ కేసి వెళ్ళింది.

అక్కడంతా నిశ్శబ్దంగా ఉంది. అక్కడెవరో ఒకాయన కుర్చీలో కూర్చుని ఉన్నాడు. తెల్లటి బట్టలలతో ప్రశాంతంగా ఉందాయన ముఖం.

"ఎక్కడ ఆ బ్లడీ బిచ్?" అంది ఆవేశంగా.

"ఇక్కడెవరూ బ్లడీ బిచ్" అనే పేరు గలవారు లేరమ్మాయ్" అన్నాడాయన అమాయకంగా ముఖం పెట్టి.

"అదేనండీ... నిర్మల... మా ఫ్రెండ్" అంది పళ్ళు బిగువున.

"అదిగో...! ఆ గదిలో ఉంది వెళ్ళు" అన్నాడాయన.

"ఇంకా ఎవరున్నారు?" అంది కోపంగా.

"ఎవరున్నారో వెళ్ళి చూడు" అన్నాడాయన విసుగ్గా.

విసురుగా వెళ్ళింది మృదుల.

ఆ గదిలో కూర్చుని ఉంది నిర్మల. ఆశ్చర్యం...! ఆమె పక్కనే కూర్చుని ఉన్నారు సుశీల కమలలు.

"హాయ్! నీ సవతి వచ్చేసిందే నిర్మలా!" సంతోషంగా అరిచింది మృదులని చూసిన సుశీల.

"ఒక మగడు ఇద్దరు పెళ్ళాలు... రసవత్తరమైన నాటకరాజము" వెక్కిరించినట్టుగా అంది కమల.

"ఏమే... నా మంచికోరే వాళ్ళుగా నటించి... మీరు కూడా దీనికే సహకరిస్తున్నారన్నమాట! మీకు బుద్ధుండాలే...?" సుశీల... కమలలని చూసి ఆగ్రహోదగ్రురాలయ్యింది మృదుల.

"నీకు కావచ్చేమో కష్టం! కానీ ఇది మాకు చాలా ఇష్టం!!

> **జరిగిన కథ – 16 :** మృదులకు వచ్చిన సంబంధాలన్నీ దుష్ప్రచారం వల్ల చెడిపోతుంటాయి. దుష్ప్రచారం చేస్తున్నాడనే అనుమానం మీద **రవికాంత్‌ను** మృదుల తండ్రి, అన్నయ్యలు కొడతారు. **రవికాంత్** మీద మృదులకు కూడా అనుమానం కలుగుతుంది. నిర్మలకు రవికాంత్‌కు సంబంధం ఉన్నదని మృదులకు కోపం వస్తుంది. నిందలు ప్రచారం చేస్తున్న అవతారంతో నిజాలు చెప్పిస్తారు. నిర్మలకు, రవికాంత్‌కు పెళ్ళి జరుగుతుందని చెప్పి మృదులను కళ్యాణ మంటపానికి రప్పిస్తారు.

"ఛీ! మీ మొహాలు తగలెయ్యా! ఒక స్నేహితురాలి ప్రియుడ్ని... మరో స్నేహితురాలికి మొగుడిగా సమకూరుస్తున్నారు? డాఫర్స్! ఛీత్కరించింది మృదుల.

ఆ మాట విన్న సుశీల, కమలలు... నిలువునా కుంచించుకుపోయారు. అప్రయత్నంగా వాళ్ళ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

అంతే! చివ్వున లేచింది నిర్మల.

ఆమె కళ్ళు నిప్పు గోళాల్లా ఉన్నాయ్.

"ఏమే లోఫర్? వీళ్ళు నీకు డాఫర్స్‌లా కనిపిస్తున్నారుటే. యూ... ఇడియట్ - స్టుపిడ్ - రోగ్! అసలెందుకు వచ్చావిక్కడికి? రవికాంత్‌తో జరగబోయే నా పెళ్ళి చెడగొట్టటానికా? ఇక నిన్ను ఉపేక్షిస్తే లాభం లేదు... నిన్నెవరు రక్షిస్తారో నేను చూస్తాను... అంటూ మృదుల జడ పట్టుకుని వెనక్కి వంచి... లగాయించి ఒక గుద్దు గుద్దింది.

కళ్ళు బైర్లు కమ్మాయి మృదులకి.

అవమానంతో దహించుకుపోయింది.

"ఎలా ఉందే సుందరాంగీ? ఆరోజున నన్ను చెంప పగులకొట్టినట్టుగా ఉందా?" అంటూనే "సుశీలా అండ్ కమలా..." అరిచింది నిర్మల.

"ఏమిటే నిమ్మూ?" అన్నారు వాళ్ళిద్దరూ.

దీన్ని పెడరెక్కలు విరిచి కట్టి పట్టుకోండే..."

"అలాగే లేడీ బాస్!" అంటూ సుశీల... కమలలు - మృదుల రెండు చేతులూ వెనక్కి కట్టి పట్టుకున్నారు.

"ఒసేయ్... ఒసేయ్! మిమ్మల్ని నిలువునా చంపెయ్యాలే... ఏయ్ నిర్మలా... నీకెంత పొగరే? ప్రాణ మిత్రురాలిలా నటించి... పరమ శత్రువులా తయారయ్యావుకదుటే...? ఉండు..! మీ అందరి పని పడతానులే... మిమ్మల్ని కటకటాల వెనక్కు నెడతానులే. ఏయ్" పళ్ళు పటపట కొరికింది మృదుల.

"ఏమిటే గొంతు చించుకుంటున్నావ్? నోర్ముయ్!" అంటూనే మృదుల నోరు తన చేతులతో గట్టిగా మూసింది నిర్మల. "ఈసారి అరిచావంటే కొబ్బరిపీచు కుక్కేస్తాను నోటినిండా" అంటూ చేతులు తీసేసింది.

ఏమనుకుందో ఏమో మరి నోరు మెదపలేదు మృదుల.

"ఒసేయ్ సుశీలా?"

"ఎస్ బాస్!"

"ఒసేయ్ కమలా"

"ఏమిటి లేడీ బాస్?"

"దీనికి జీవితాంతం గుర్తుండే అవమానం చెయ్యాలి. ఏం చేద్దాం?"

"చెంపలు పేలుద్దాం"

"ఉహూ"

"వళ్ళంతా కాలుద్దాం"

"ఊహు"

"బ్లేడుతో గీతలు పెడదాం గూడుమీద"

"ప్చ్! ప్చ్! ఆగండే! నాకే వచ్చింది బ్రహ్మాండమయిన ఆయిడియా! ఈ దెబ్బతో ఇది అబ్బా! అంటూ అరిచి నేల కరిచి పట్టుకోవాల్సిందే! దాన్నలా పట్టుకునే ఉండండే" అంటూ బయటికి పరుగెత్తింది నిర్మల.

"ఏమిటి? ఏం చెయ్యబోతోందో తనని?" నిలువెల్లా వణికిపోయింది మృదుల.

క్షణాల్లో తిరిగి వచ్చింది నిర్మల. ఒక వ్యక్తితో పాటు.

ఆ వ్యక్తిని చూడగానే భయంతో గడగడలాడిపోయింది మృదుల

"ఒసేయ్ సుశీలా?"

"ఎస్ మిస్"

"ఒసేయ్ కమలా?

"ఎస్ బాస్"

"మీరు తొందరగా బయటికి రండే... దీని పనేదో, ఈయనే చూసుకుంటాడు" అంటూ అతన్ని బలంగా లోపలికి నెట్టింది నిర్మల.

సుశీల... కమలలు మృదులను వదిలేసి ఒక్క అంగలో బయటికి దూకారు.

గది తలుపులు దగ్గరగా వేశారు.

అతనికేసి వణికిపోతూ చూసింది మృదుల.


నవ్వుతున్నాడతను.

అది నవ్వులా లేదు ఆమెకి.

వికటాట్టహాసంలా ఉంది.

అతను తలుపులు లోపల గడియ బిగించాడు.

"అమ్మో!" అంటూ గావు కేక పెట్టింది. కానీ ఆ కేక బయటికి రాలేదు. ఈలోపుగానే అతను మృదుల పైట కొంగు చివరను ఉండగా చుట్టి ఆమె నోట్లో కుక్కాడు.



"అరిచావంటే పీక నొక్కేస్తాను" అంటూ ఫట్‌మని మూతిమీద కొట్టాడు.

"నన్ను మీ నాన్న - అన్నయ్యలు... నీ కారణంగా బాదంకాయను కొట్టినట్టు చితక కొడితే... దెబ్బలతో నేను నరకం అనుభవిస్తే నన్ను కనీసం చూడటానికి కూడా రాకుండా ఉండటమేగాక... పైగా ప్రతిజ్ఞ చేశావ్‌టగా?

నీకన్నా ఎక్కువగా నా మనసుని చూరగొన్న నిర్మలని ఊరగాయలాగ నంచుకు తిందామని... పెళ్ళి చేసుకుందామని.. ఇక్కడకువస్తే... చెడగొట్టటానికి తయారయావా?

ఉండు! నిన్ను రాక్షసంగా చెడగొడితేగానీ... నీ కీ జన్మలో బుద్ధి రాదు" అంటూ బలంగా కౌగిలించుకున్నాడతను. మొరటుగా... అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు.

మృదులకు వళ్ళంతా తేళ్ళు జెర్రెలు పాకుతున్నట్టుగా ఉంది. "ఛీ! వదులు" అంటూ పెనగులాడిరది.

అతను మూతిమీద మళ్ళీ ఫట్‌మని కొట్టాడు. తనని కిందపడేసి... పాశవికంగా ఛీ!

"అమ్మో!" అంటూ పెద్దగా కేక పెట్టింది మళ్ళీ

ఈసారీ... ఆమె కేక బయటకు రాలేదు.

ఎందుకంటే అప్పటికి ఆమె పెదవుల్ని... అతను తన పెదవులతో మృదువుగా మూసిపట్టి ఉంచాడు.

తనను అబగా కౌగలించుకుని... తనలోకి పొదువుకుంటూ... ఆర్తిగా ప్రేమగా... తపనగా తడుముతున్నాడు వళ్ళంతా "మృదూ... మై డాళింగ్" అంట్టూ.

ఏమిటిది? అనుకుంటూ నివ్వెరపోయింది మృదుల.

ఇతని కౌగిలి ఎంత హాయిగా ఉంది? ఛీ! తనొట్టి ఫూల్! అనవసరంగా గాభరా పడిపోయి... అతను తనని మొరటుగా రేప్ చేస్తున్నట్టు ఊహించుకుంది. అది నిజం కాదన్నమాట!

ఊరట కలిగించే ఇతని వెచ్చని కౌగిలి మాత్రమే నిజమన్నమాట! ఆ తమకంలో... తనూ అతని మెడ చుట్టూ చేతులు వేసి. ప్రేమగా పెనవేసుకుంది. ఇన్నాళ్ళుగా అతని వియోగాన్ని ఎలా భరించిందో ...? ఆశ్చర్యంగా ఉందామెకు.

పెదాలు విడివడిన తరవాత అన్నాడతను చిరునవ్వుతో. "పిచ్చీ! నీ ప్రేమతో పిచ్చివాడయిన నన్ను చూడటానికి రానంతమాత్రాన నిన్నపార్థం చేసుకుంటాననుకున్నావా? నీ మనసు నాకు తెలుసు. నిన్నింట్లో ఎంత కట్టడిలో పెట్టి ఉంటారో నేనూహించుకోగలను" లాలనగా తల నిమిరాడు.




అదేమిటి మీరు నిర్మలని... పెళ్ళి..." అంది సందేహంగా.

వేళ్ళతో ఆమె నోటిని మెత్తగా మూశాడు.

"నీకూ నాకూ వియోగం కలిగించి విరహం పెంచటానికి నిర్మల ఆడిన నాటకం. నీచేత ప్రతిజ్ఞ చేయించిన విషయం కూడా ఆమె ప్రతిభనని నాకు తెలుసు. ఆమె నీ ప్రాణ స్నేహితురాలు. నిన్ను నన్నూ కలపటమే ఆమె లక్ష్యం. అందుకనే... థ్రిల్ ఉండటానికి నిన్ను రెచ్చగొట్టి... ఆమెతో నువ్వు వైరం పెట్టుకునేలా చేసింది.

అంతేకాదు... ఇంకాసేపట్లో చూడు... మజా మజాగా ఉంటుంది."

"ఏమిటది?"

"వేచి చూడుడు"

"రవికాంత్. మిమ్మల్నీ... నిర్మలనీ అపార్థం చేసుకున్నందుకు నన్ను క్షమించండి. నామీదేం కోపం లేదుకదూ మీకు? మిమ్మల్ని నేను కూడా సిన్సియర్‌గానే లవ్ చేశాను. "బిలీవ్‌మీ" అంటూ అతని గుండెలమీద హాయిగా వాలిపోయింది మృదుల.

తనివితీరా ఇంకోసారి కౌగిలించుకుని ఆమె మృదువైన బుగ్గలమీద ముద్దులు కురిపించేశాడు రవికాంత్.

"టక్... టక్... టక్..."

ఓరగా వేసిఉన్న తలుపులమీద వేలి కణుపులతో కొట్టింది నిర్మల...

"ఇదుగో పెళ్ళి కొడుకు - పెళ్ళి కూతురుగారలూ! పెళ్ళి కాలేదింకా మీకు. అప్పుడే శోభనం సీను రిహార్సల్ వెయ్యకండి. రహస్యం కాస్త బట్టబయలవుతుంది" అంది నవ్వుతూ.

చివ్వున సిగ్గుపడిపోయి అతని కౌగిలినుంచి విడివడింది మృదుల.

గబుక్కున తలుపులు తీసి... "నన్ను క్షమించాననవే నిమ్మూ! నిన్ను పూర్తిగా అపార్థం చేసుకున్నాను" నిర్మల చేతులు పట్టుకుని కృతజ్ఞతగా కుదిపి వేసింది.

"ఇట్సాల్‌రైట్! ఇదంతా అమ్మాయిగారి కోసమేనే! సరే టైం లేదు. ఉన్నదంతా ముందే ఉంది. రవికాంత్‌గారూ వాళ్ళూ... మీరా గదిలో ఉండండి. సుశీలా, కమలా మృదులని అదిగో... అక్కడుంచండి... క్విక్. వచ్చేస్తున్నారు అతిథులు" అంటూ పురమాయించింది.

"ఎస్‌బాస్" అంటూ మృదులని ఆ గదిలోకి తీసుకెళ్ళారు కమలా సుశీలలు.

ఒసేయ్ మిమ్మల్ని డాఫర్స్ అన్నానే... నన్ను క్షమించండే" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది మృదుల.

"పెళ్ళికూతురా! నువ్వు కళ్ళనీళ్ళు పెట్టరాదే...! మీ ఆయన వళ్ళుతూలి... కళ్ళు తిరిగి... నీమీదె పడిపోతాడే బాబూ" అంటూ వాతావరణాన్ని తేలిక పరిచేశారు సుశీలా కమలలు నవ్వేస్తూ.

మళ్ళీ ఒక్క నిముషం ఆగి వాళ్ళే అన్నారు.

"తిట్టుకున్నా... పార్టీలు పెట్టుకున్నా... మన నలుగురం ఒకటేనే! మన స్నేహబంధాన్ని ఎవరూ విడదియ్యలేరు. నిమ్మూ అనుకున్నట్టుగా...అంతా సవ్యంగా జరిగిపోతే... అదేచాలు పదివేలు! అందాకా... మనకందరికీ ఎంతో టెన్షన్."

"జరగబోయేదేమిటి?" ఆసక్తిగా అడిగింది మృదుల.

"అదంతా... డాష్... డాష్... డాష్!" నవ్వింది సుశీల.

మృదుల కెంతో ఎగ్జయిటింగ్‌గా ఉంది.

ఏం జరగబోతోందిక్కడ? ఏం జరగబోతోందిక్కడ? అని పదే పదే ప్రశ్నిస్తోందామె మనసు.

అంతలో సుడిగాలిలా వచ్చింది నిర్మల. ఆమె ముఖంనిండా స్వేద బిందువులు

"ఎవ్వరిథింగ్ ఓ. కె. సుశీలా?"

"ఓ. కే. బాస్"

"వాట్ కమలా"

"ఎస్... మిస్"

వచ్చినంత హడావుడిగా వెళ్ళిపోయింది నిర్మల.

'మగవాళ్ళు కూడా ఇంత యాక్టివ్‌గా ఉండలేరేమో...?' నిర్మలకేసి ప్రశంసగా చూస్తూ అనుకుంది మృదుల.

ఆ తెల్లబట్టల ఆసామీ... ఆ కుర్చీలో అలానే కూర్చున్నాడు. ఆయనెవరో ఏమిటో ..? అనుకుంది మృదుల.

కళ్యాణమటపం హాలులో ఒక చిన్న వేదిక చూడ బహు వేడుకగా ఉంది. ఆడంబరంగా లేకపోయినా ఆనందించతగ్గదిగా ఉంది. దాని కెదురుగా ఓ ఇరవై కుర్చీలు వేసి ఉన్నాయ్. వాటి కేసి చూసి అదోలా నవ్వుకుంది నిర్మల.

హడావుడిగా రవికాంత్ గది దగ్గరకు వెళ్ళింది.

"వాళ్ళు కూడా రడీగానే ఉన్నారుగా? అంది మెల్లగా... అనుమానంగా

"ఓ... నో ప్రాబ్లమ్. దే ఆర్ ఎత్తిమి" అన్నాడు రవికాంత్.

"ఓ కెదెన్" అంటూ అటు వెళ్ళింది నిర్మల.

అంతలో రాఘవయ్యగారి కుటుంబం ఎలాగోలా పైకి వచ్చేసింది.

వాళ్ళని చూస్తూనే 'రండి. రండి" అంటూ ఆహ్వానించింది... నిర్మల.

"అమ్మా! నిర్మలా... ఏం జరిగింది తల్లీ? మళ్ళీ... మా వాడి కేమయింది?" గొల్లుమంది సీతమ్మ.

"ఏం జరిగిందమ్మా" అన్నాడు రాఘవయ్యగారు. ఆయన మొహంలో ఆందోళన ఎందులేన్తోంది.

"అమ్మా! తొందరగా చెప్పమ్మా ఏమయింది కాంతాయ్‌గాడికి" అంది బామ్మగారు... కందిపోయిన ముఖంతో.

"చెప్పండి నిర్మలగారూ! మా అన్నయ్య సేఫ్‌గా ఉన్నాడా లేడా? ఈ పెళ్ళిమంటపంలో మా అన్నయ్య వళ్ళు తెలియకుండా పడి ఉన్నాడంటే... వెంటనే రిక్షాలు కట్టించుకుని వచ్చాం" పద్మిని.. వసంతల ముఖాలు కళ తప్పి ఉన్నాయి.

"రవికాంత్‌గారు సేఫ్! కానీ... నే చెప్పేవరకూ మీ రెవరూ ఆయన్ని చూడటానికి వీలు లేదు. ష్! నిశ్శబ్దంగా ఈ కుర్చీల్లో కూర్చోండి అందాకా" అంటూ తర్జనితో అటు చూపించింది.

బిక్క చచ్చిపోయిన రాఘవయ్యగారు వారి కుటుంబ సభ్యులు కుర్చీల్లో కూర్చున్నారు.

వాళ్ళందరి మనసుల్లోనూ ఆందోళన కలిగించేది ఒకటే ప్రశ్న!

రవికాంత్‌కి ఏం జరిగింది?

ఎలా ఉంది?

అంతలో బయట కార్లు ఆగినట్టుగా హారన్‌లు మోగాయ్.

ఎవర్లో తరుముతున్నట్టుగా కిందికి పరుగెత్తుకెళ్ళింది నిర్మల.

"రండి బాబాయ్! ఇలా వచ్చారేమిటి?" అంది ఆశ్చర్యంగా

"ఏం చెప్పమంటావ్ తల్లీ! అంతా ఖర్మ" నుదురు కొట్టుకుంటూ అడిగారు మధుసూదనంగారు... కళ్యాణమంటపంలో మా అమ్మాయి మృదుల ఉందా తల్లీ?"

"మృదుల... మృ...దు...ల... బ్బె...బ్బె... మ్మె...మ్మె..."

"ఏమిటమ్మా నిర్మలా... అలా నీళ్ళు నములుతున్నావు? ఏమయిందో చెప్పు తల్లీ... నా బంగారు తల్లికి"

"మీతో చెప్పొద్దంది ఆంటీ...! చెపితే... నన్ను... తిరిగి రాగానే చితక కొడితే. . ఏం చెయ్యాలి ఆంటీ నేను?" దిగాలు ఫోజు పెట్టింది.

"మా అమ్మవుగదూ... చెప్పమ్మా! మా కెంత కంగారుగా ఉందో గమనించు తల్లీ" ప్రాధేయపడింది రుక్మిణమ్మ.

మధుసూదనంగారు కూడా బతిమాలారు.

"ఇంత మందికి ఊరట కలిగించేప్పుడు... మృదుల నన్ను చితక కొట్టినా నోరు మెదపకుండానే ఉంటాను. ఆఁ! మృదుల ఎక్కడి కెళ్ళిందనికదూ బాబాయ్ మీ రడిగేది? ఇక్కడికి దగ్గరలో ప్రశ్నలు చెప్పే చెక్కల అక్కాయమ్మ అని ఒకావిడ

# విజ్ఞానం-వినోదం

బాబ్‌బ్రౌన్

## సమస్య

ఆకుపచ్చ రంగు పువ్వులు

## అవసరం

తెల్లని పువ్వులు,

ఆకుపచ్చ మిఠాయి రంగు,

ఒక గ్లాసుడు నీళ్ళు.



## ఈ విధంగా చేయండి

తెల్లని పువ్వులను కాడలతోసహా కోసి, కాడలను నీళ్ళలో ముంచి రంగు వేయండి. కాడలోని కణాలు నీళ్ళు పీల్చుకుంటాయి. ఆ నీళ్ళు ఒక కణం నుంచి ఇంకొక కణంలోనికి నెట్టబడి కాడాగ్ర భాగానికి చేరి చివరకు పూరేకులను చేరుతాయి. ఫలితంగా తెల్లని పువ్వు రంగు పువ్వుగా మారుతుంది.

పుష్పం కాడ రెండుగా చీల్చి, ఒక చీలికను ఒక రంగు నీళ్ళలో ఇంకొక చీలికను వేరొక రంగు నీళ్ళలో ముంచి రెండు రంగుల పుష్పాన్ని సృష్టించవచ్చును.

ఉందట. అక్కడికి... వెళ్ళి పేది నిముషాలలో చక్కా వచ్చేస్తానంది."

"పక్కన ఎవరన్నా ఉన్నారామ్మా?" కంగారుగా అడిగారు మధుసూదనంగారు.

"ఎవరో ఉంటమేమిటి బాబాయ్... చక్కగా తన మొగుడే ఉన్నాడు. చూడు బాబాయ్! కనీసం మాకు కూడా చెప్పకుండా ఎలా చేసుకుందో పెళ్ళి? మేమంతా ఎంత ఏడ్చామో కుళ్ళి కుళ్ళి!" ముక్కు తెగ పీల్చింది నిర్మల.

"ఎలా ఉన్నాడమ్మా వాడు?"

"తప్పు ఆంటీ... సాక్షాత్తూ మీ అమ్మాయి మొగుడిని మీ అల్లుడిని పట్టుకుని వాడు వీడు అంటే మీ అమ్మాయి కంట కన్నీరు ఒలుకుతుంది... అది అంతటా అశుభం చిలుకుతుంది."

"బాస్టర్డ్! ఎవడు వాడు? రానీ..." అన్నారు సుదర్శనం, రాజేంద్రలు.

"బ్రదర్స్! సుదర్శనం అండ్ రాజేంద్రలూ... మీ బావగారు అక్షరాలా లక్షణంగా ఉన్నాడు మదించిన గజేంద్రంలా...అయితేమాత్రం మీ బావని కాదనగలరా?" అంది ఎక్కేస్తూ.

"రానీ.. ఇవ్వాళ వాడికి మూడింది" అన్నాడు రాజేంద్ర. ." పిడికిలి బిగిస్తూ.

అయితే... మీ మేనల్లుడు తండ్రిలేని అనాధ కాబోతున్నాడన్నమాట."

"ఎవడా మేనల్లుడు? తీక్షణంగా అడిగాడు సుదర్శనం.

"మీ చెల్లెలు కడుపులో పెరుగుతున్న బుల్లివాడు లేక బుజ్జిగాడు"

"ఇది కూడా నీకు తెలుసా తల్లీ?" అంటూ వాపోయారు మధుసూదనంగారు... నెత్తి కొట్టుకుని.

"ఏ మాట కామాటే చెప్పుకోవాలి ఆంటీ! పెళ్ళి విషయం చెప్పలేదేమిటీ అంటే తుళ్ళిపడిపోయి... కడుపు విషయం మాత్రం మదుపు లేకుండా చెప్పింది. ఎంతయినా నా ప్రాణ స్నేహితురాలు మృదుల! ఐ లైక్ హర్ లైక్ స్వీట్ కేక్" అంది నిర్మల రుక్మిణమ్మతో.


"అది సరే! ఈ సమయంలో నువ్విక్కడ ఎందుకున్నావు నిర్మలా?" అనుమానంగా అడిగాడు రాజేంద్ర.

"రాఘవయ్యగారబ్బాయి రవికాంత్‌ని ఎవరో కుళ్ళబొడిచి ఈ

## గడుసులోకం

–బాబు




## ఈ తరం యువతి

కళ్యాణమంటపంలో పడేశారట. తోడు రమ్మని సీతమ్మగా రడిగితేను కడిగే కడిగే లూనా వేసుకొచ్చాను."

"బాస్టర్డ్! ఉన్నాడాపైన. మళ్ళీ ఏ పెళ్ళికాని అమ్మాయిమీదో కరపత్రం విసిరేసి ఉంటాడు" కసిగా అన్నాడు రాజేంద్ర.

"లేదు బ్రదర్! వాడిని ఎవరన్నా ఇక్కడకు తెచ్చి పడేస్తారేమోనని ఏడుస్తూ కూర్చున్నారు పైన వాడి తల్లి దండ్రులు మీరూ రండి బాబాయ్! పైన కుర్చీలు వేసి ఉన్నయ్ ఎవరివో కాసేపు కూర్చుంటే మృదుల వచ్చేస్తుందిగా నచ్చజెప్పి ఇంటికి తీసుకు వెడుదురుగాని"

"అలాగేనమ్మా తప్పకుండా పైకి వచ్చి కూర్చుంటాం కానీ ఈ కార్డు ఈ హడావుడి చూసి.. మేమొచ్చాం అని తెలిసుకుని ఉడాయిస్తుందేమో ? మొగుడు మొద్దులు గాడితో '' అనుమానం వ్యక్తం చేశారు మధుసూదనంగారు అవునన్నట్టుగా తలలూపారు. మిగిలిన కుటుంబ సభ్యులు

(ఇంకా ఉంది)

# యాచకుని పరితాపము




మహనీయులు మొదట ఎంత శ్రమ పడినా చివరకు తమ ప్రయత్నంలో కృతార్థులు కాగలరు. వారితో పోలిక తెచ్చుకునే సామాన్యులు కృతార్థులు కాలేరు. వారిలో ఉండే నిరుత్సాహం దీనికి కారణం కావచ్చు.

డబ్బు కోసం నానా అవస్థలూ పడుతున్న ఒక యాచకుడు శ్రీరామునితో తనకుండే సామ్యాన్ని వివరిస్తూ తాను రాముని వలె కృతార్థుణ్ణి కాలేకపోయానని పరితాపం పొందుతూ చెప్పినట్టున్న ఒక శ్లోకం ప్రసిద్ధంగా ఉన్నది. ఆ శ్లోకం ఇది-

"జనస్థానే భ్రాంతం
కనక మృగ తృష్ణాన్వితధియా
వచో వైదేహీతి
ప్రతి పదము దశ్రు ప్రలపితమ్
కృతాలంకాభర్తు
ర్వదన పరిపాటీషు ఘటనా
మయాప్తం రామత్వం
కుశలవ సుతాన త్వధిగతా."

ఈ శ్లోకంలో అసామ్యం శ్లేష మూలంగా చెప్పబడి శ్రీరాముడు కనక మృగమును (పసిడి లేడిని) పట్టుకొన వలెననే కోరికతో దండకారణ్యంలోని జనస్థానంలో తిరిగాడు. "వైదేహీ!వైదేహీ!" అని సీత కోసం కనుల నీరు కారుస్తూ ప్రలపించాడు. లంకా భర్త అయిన ముఖాలను ఖండించి కుశ లవ సుతను, కుశలవులు పుత్రులుగా గల జానకిని తిరిగి పొందగలిగాడు. ఇది రాముని పక్షమైన అర్థం:

ఇక యాచకుడు- కనకం అనే (ధనమనే) మృగ తృష్ణతోడి (ఎండమావులతో) కూడిన బుద్ధితో జనస్థానమున (జనులుండే చోట) తిరిగాడు. దేహి, దేహీ (డబ్బు ఇవ్వండి, ఇవ్వండి) అని దీనంగా కన్నుల నీరు పెట్టుకొని అందరినీ అడిగాడు. కాభర్తుర్వదన పరిపాటీషు ఘటనా ఆలం,కృతా- అంటే చెడ్డ (లోభులైన) ప్రభువుల ముఖములవైపే- నిరీక్షిస్తూ చూచాడు. కాని, కుశల, వసుతా- బాగా ధనము, నాధిగతా- పొంద లేదు. డబ్బు-రాలేదు. ఆశ నిరాశ అయిందన్న మాట. శ్రీరామునికి కుశల వసుత లభించింది. కాని తనకా కుశల, వసుత దొరకలేదనే పరితాపం యాచకుడికి కలిగింది.


ధనాశ ఉన్నవాడికి అది దొరక్కపోతే తీరని విచారం కలుగుతుంది. ఆ ఆశ లేక ఉన్నదానితో తృప్తి పడే వారికి విచారం ఉండదు.

–బులుసు వేంకటరమణయ్య

# ఈయన గతంలో పేరొందిన నర్తకుడు, దర్శకుడు. ఆయన పేరేమిటి?

'ఆంధ్ర దేశంలో బాల్ బ్యాట్ మెంటెన్ బేట్లకి గౌరవార్థంగా ఆయన పేరు పెట్టారు.వారి పేరేమిటి ?'

'ఒక తెలుగు నవలలో 'మా వూరికి టికెట్టివ్వండి' అని అమాయకంగా అడిగిన హీరో ఎవరు ?'



మీకు తెలుసా వీటికి జవాబులు? తెలుస్తే సరే. తెలియకపోతే తెలుసుకోండి. దాంతో గెలుచుకోండి, అపురూపమైన అమూల్యమైన గ్రంథం... 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ.' పదికాలాలంపాటు పదింపదుచుకునే అపురూపమైన చిత్రాలతో, ఆలోచన రేకెత్తించే వ్యాఖ్యలతో, సంగీతం, సాహిత్యం, లలితకళలు, శిల్పం, చలనచిత్ర రంగం, ఒకటేమిటి, మీకు సాంస్కృతిక మృష్టాన్న భోజనం... 200 రూపాయల విలువగల యీ గ్రంథం...మీరు చేజిక్కించుకోవచ్చు. ఉచితంగా !

ఈ పసందైన విందులో పాల్గొనేందుకు మీరు చేయవలసిందల్లా యింతే! ఆంధ్రజ్యోతి దిన పత్రికను ప్రతి రోజూ చదవడం. మార్చి నెల మధ్య నుంచీ మీ మధుర స్మృతులను రేకెత్తించే 36 చిత్రాలలో ప్రతి దానిని

మీరు జాగ్రత్తగా సేకరించి, వాటికి సంబంధించిన వ్యాఖ్యలకి జవాబులు వ్రాయాలి. ఆఖరి చిత్రంతో బాటు మేము ప్రచురించే ఎంట్రీ ఫారమ్‌తో బాటు, ప్రతి కూపనూ నింపి, అన్ని కూపన్లనూ ఆ ఎంట్రీ ఫారమ్‌తో జతపరిచి మాకు పంపించాలి.

అలా మాకు మొట్టమొదటిసారిగా చేరిన సరియైన జవాబులు గల 1000 ఎంట్రీలకు అపురూపమైన యీ గ్రంథాన్ని ఉచితంగా యిచ్చేస్తాం. ఆ తర్వాత అందిన సరియైన జవాబులు గల 1000 ఎంట్రీలు పంపిన

# మా తెలుగు తల్లికి మల్లెపూదండ




వారు యీ గ్రంథాన్ని 60% డిస్కౌంట్‌కి,
అంటే కేవలం 80 రూపాయలకే అందుకుంటారు.

పైన ఉదహరించిన, 2000 పాఠకులే కాకుండా యిందులో పాల్గొని,
అన్ని కూపన్లనూ సేకరించి 10 సరియైన జవాబులు పంపిన
వారందరూ యీ గ్రంథాన్ని 45% డిస్కౌంటుకి, అంటే 110 రూపాయలకే
పొందవచ్చు. ఇది మన సంస్కృతిని పునశ్చరణ చేసుకునే అవకాశం!

అన్నిటికీ సరియైన సమాధానాలు యిచ్చిన వారి ఎంట్రీలు అవసరమైనంత
సంఖ్యలో రాకపోయిన పక్షంలో, పైన చెప్పిన నిబంధనలలో మార్పు
చేసి, 36 కన్న తక్కువ ప్రశ్నలకు సమాధానాలు యిచ్చిన ఎంట్రీలలోంచి
విజేతలను ఎన్నుకునే హక్కు జడ్జీలకు ఉంటుంది.

దీనికి సంబంధించిన అన్ని విషయాలు ప్రచురణ కర్తల నియమాలు,
నిబంధనలకు లోబడి వుంటాయి. అవి మొదటి కూపన్‌తో బాటు
ప్రచురించబడతాయి.

## దీనిలో పాల్గొనండి ! కానుక గెలుచుకోండి !

**ఆంధ్రజ్యోతి**


ఆంధ్రా ప్రింటర్స్ లిమిటెడ్
ఆంధ్ర జ్యోతి బిల్డింగ్, పోస్ట్ బాక్స్ నం. 712,బందరు రోడ్డు,
విజయవాడ 520 010.

# కథక చక్రవర్తి శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

తమ చరమ దశలో దృష్టిని కథానికా రచనపైనే కేంద్రీకరించి, పండితులనే కాక సామాన్యులను కూడా ఆకర్షించే కథలను వ్రాసి కథక చక్రవర్తి అనే పేరు గడించుకొన్న శ్రీపాద- సుబ్రహ్మణ్యశాస్త్రి గారు కథకులు మాత్రమేకాదు బహుముఖ ప్రజ్ఞా ధురీణులు కళాతపస్వులు కవివతంసులు విమర్శకాగ్రేసరులు సమర్థులైన ఆయుర్వేద వైద్యులు నవలా రచయితలు పత్రికా స్థాపక సంపాదకులు ఇంత సామర్థ్యం ఉన్నా నిరాడంబరులు శాంత స్వభావులు గట్టి పట్టుదల కలవారు- గుణగ్రహణ పారీణులు!

శాస్త్రిగారి జన్మస్థలం తూర్పుగోదావరి జిల్లాలోని రాయవరం ఈయన బాల్యంలోనే సంస్కృతాన్ని అభ్యసించి, అందులో చక్కని పాండిత్యం సంపాదించారు స్వయంకృషివల్ల ఆంధ్రంలోనూ ఆరితేరారు కవిత్వం చెప్పాలనే సంకల్పంతో కవిత్వం ప్రారంభించి అందలి కిటుకులు గ్రహించడానికి పిఠాపుర సంస్థానాస్థాన కవులూ, సుప్రసిద్ధులూ అయిన రామకృష్ణ కవుల వద్ద కొన్నాళ్ళు శిష్యరికం చేసి పద్య కృతులను కొన్నిటిని రచించారు తెలుగులో మనకు సమృద్ధిగా విలువైన పద్య వాఙ్మయం ఉండడంవల్ల పద్య రచన అనవసరమని తోచిందో ఏమో, శాస్త్రిగారు పద్య రచనకు స్వస్తి చెప్పి వచన రచనలోనే నిమగ్నులయినారు

ఆయన తమ మిత్రులైన మల్లాది సత్తిరెడ్డిగారి సహాయ ప్రోత్సాహాలతో కళాభివర్ధనీ గ్రంథమాలను ప్రారంభించి వీరపూజ మొదలైన గ్రంథాలను ప్రకటించారు ఎన్ని పుస్తకాలు వెలువడినాయో తెలియదుగాని చిత్తూరు రాణాల యొక్కయూ, నందరాజుల యొక్కయూ చరిత్రను తెలిపే 'వీర పూజను, శ్మశానవాటిక, మిథునాను రాగము అనే నవలలను నాపదేళ్ళ వయస్సులోనే చదివాను

శాస్త్రిగారు నాటక కళాభిమాని నాటక సమాజాన్ని నెలకొల్పి కొన్ని నాటకాలు ఆడించినట్లు తెలుస్తున్నది ఆయుర్వేద వైద్య విద్యను అభ్యసించి చికిత్స చేస్తూ ఉండేవారు ఈయన నిర్మొగమాటంగా- తీవ్రంగా విమర్శించేవారు వీరు కవితా గురువులూ కింకవీంద్రఘటా పంచాననులను పేరు పొందిన విఖ్యాత జంట కవులు తిరుపతి వేంకట కవుల ప్రతిద్వంద్వులూ అయిన రామకృష్ణ కవులపై గల గౌరవాభిమానాలు ప్రోత్సహించగా, తిరుపతి వేంకట కవుల "పాణిగ్రహీత, శ్రవణానంద కృతులపై "శృంఖల' అనే విమర్శ గ్రంథాన్ని వ్రాసి ప్రకటించారు వీరి రచనలన్నీ అప్పటివరకూ గ్రాంథిక భాషలోనే కొనసాగాయి

ఆ కాలంలో గిడుగు రామమూర్తి పంతులుగారి వ్యావహారిక భాషావాదం జయంతి- రామయ్య పంతులు గ్రాంథిక భాషావాదం తీవ్రరూపాన్ని దాల్చాయి గిడుగువారి 'తెలుగు'' మాస పత్రిక శ్రీపాద- కృష్ణమూర్తి శాస్త్రిగారి 'వజ్రాయుధ' మాస పత్రిక పరస్పర వాదోపవాదాలతో నిండిపోయాయి గిడుగువారి వాదం సుబ్రహ్మణ్యశాస్త్రి గారిపై తన ప్రభావాన్ని చూపింది ఆ తర్వాత శాస్త్రిగారు గ్రాంథిక రచనకు స్వస్తి చెప్పి వ్యావహారిక రచనకే పూనుకొని, అందులోనే కథలూ వ్యాసాలూ వ్రాయడం మొదలు పెట్టారు

ఒకప్పుడు రాజమండ్రిలో జరిగిన మహాసభలో రామమూర్తి రామయ్య పంతులు గార్లిద్దరూ తమ తమ వాదాలను సమర్థిస్తూ ఉపన్యసించారట! గిడుగువారికి జయంతివారు తగిన సమాధానం చెప్పలేక పోయినా సభలో ఉన్న విద్వత్కవులు చాలా మంది గ్రాంథికవాదులే కావడంవల్ల వారిలో ఒకరైన వడ్డాది- సుబ్బారాయుడుగారు

'గిడుగు రామమూర్తి నుడుగు నిల్వకపోయి
ఒగి జయంతి రామయోక్తి నిలిచె

అని పద్యం చెప్పడంతో అందరూ కరతాళ ధ్వనులు చేశారట!! సుబ్రహ్మణ్య శాస్త్రిగారికి ఆశ్చర్యం కలిగిందట! ఈ విషయాన్ని ఆయన ఒకప్పుడు తమ 'ప్రబుద్ధాంధ్ర లోనే వివరించారు

స్వగ్రామమైన రాయవరంలో ఈయనకు తగిన ప్రోత్సాహం లభించినట్లులేదు అందువల్ల వీరి నివాసం రాజమండ్రికి మార్చబడింది అక్కడ 'గంధర్వ ఫార్మసీ' అనే ఆయుర్వేద వైద్య నిలయాన్ని స్థాపించి ఔషధాలను తయారు చేసి విక్రయిస్తూ, వైద్యం చేస్తూ, సారస్వత సేవ చెయ్యడానికి



శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి దంపతులు

"ప్రబుద్ధాంధ్ర" మాస పత్రికను ప్రారంభించారు. పత్రికా నిర్వహణకయి ఎక్కువ కాలం పట్టేది ఆయుర్వేద నిలయ కార్యాలకు అవకాశం తగ్గినది. దానిపై శ్రద్ధ కూడా కొరవడింది పత్రిక బహుళ ప్రచారం పొందవలెననే సంకల్పంతో సంవత్సరం చందా ఒక రూపాయిగా చేసి, చం దాదారులను చేర్చడానికి దేశాటనం చేశారు. ఆ పని చూచు కుంటూ శాస్త్రిగారు 1934లో మద్రాసుకు వచ్చి నప్పుడు, అప్పటి భారతి సంపాదకులు గన్నవరపు-సుబ్బరామయ్యగారి ఇంట్లో ఆయనను చూశాను. అదే తొలిసారి చూడడం. పత్రికా నిర్వహణలోని సాధక బాధకాలను వివరిస్తూ, ఒక రూపాయి చందా కోసం మూడు మైళ్ళు పైగా నడిచి వెళ్ళిన సంఘటనను విని ఆశ్చర్యపడ్డాను. వ్యావహారిక భాషలో ఒక వ్యాసం వ్రాసి యిమ్మని నన్ను శాస్త్రిగారు అడిగారు. అంతవరకూ నేను గ్రాంధిక భాషలోనే వ్రాస్తూ ఉండేవాడను. వ్యావహారిక భాషలో "తెలుగు వారి దేశ భాషాభిమానం" అనే వ్యాసం ప్రబుద్ధాంధ్రకు పంపుతూ, నా పేరు మాత్రం ప్రకటించవద్దని కోరాను. కాని, అది నా పేరుతోనే ప్రకటించబడింది. నేను "ఎందుకు అలా ప్రకటించారు?" అని అడుగగా ఆయన "అంత చక్కని వ్యాసాన్ని వ్రాసిన వారి పేరు లేకుండా ప్రకటించడం నాకు ఇష్టంలేదు. ఇకమీద మాకు తప్పకుండా వ్యాసాలు పంపండి" అని సమాధానం ఇచ్చారు.

సంవత్సరానికి ఒక రూపాయి చందాతో మాస పత్రికను నడపడం అసాధ్యం. ఆర్థికంగా పెద్ద దెబ్బ' అందువల్ల చందాను రెండు రూపాయలకు పెంచ వలసి వచ్చింది. అయినా ప్రబుద్ధాంధ్ర ఆ మీద ఎంతో కాలం సాగలేదు.

తెలుగు నాట హిందీ ప్రచారంవల్ల తెలుగు భాషకు తీరని నష్టం కలుగుతుందని శాస్త్రిగారి అభిప్రాయం. ప్రజలలో హిందీ వ్యతిరేకాభిప్రాయాన్ని ప్రచారం చెయ్యడం కోసం శాస్త్రిగారు చాలా చోట్ల ఉపన్యాసాలిచ్చేవారు. 1934 ప్రారంభంలో మద్రాసులోని ఆంధ్రపత్రికా కార్యాలయం భవనం డాబాపయి జరిగిన సభలో ఈయన హిందీకి వ్యతిరేకంగా ఉపన్యసించడం, సభాధ్యక్షులు మోటూరి సత్యనారాయణగారు (హిందీ ప్రచార సభా కార్య నిర్వాహకులు) దీనికి వ్యతిరేకంగా మాటలాడడం నాకు ఆశ్చర్యం కలిగించింది. అప్పుడు నాకు వెనుకటి సంఘటన ఒకటి జ్ఞప్తికి వచ్చింది. అది, నేను కాశీ హిందూ యూనివర్సిటీలో సంస్కృత సాహిత్యంలో పరిశోధన చేస్తున్న 1930వ సం.లో జరిగిన సంఘటన


అప్పుడు దేశమంతటా అసహాయోద్యమం ముమ్మరంగా జరుగుతూ ఉండినది. కాంగ్రెస్ కార్యకర్త విఠల్‌భాయి పటేలుగారు శివాజీ హాలులో జరిగిన మహాసభలో ఉపన్యాసకులు. సభాధ్యక్షులు పండిత మదనమోహన మాళవ్యా. విద్యార్థులు కళాశాలలు విడిచి స్వాతంత్రోద్యమంలో పాల్గొనాలనీ, ఉద్యమానికి తోడ్పడాలనీ, అలా చెయ్యక పోతే భావి భారత చరిత్రలో "కాశీ విశ్వ విద్యాలయ విద్యార్థులు ఈ ఉద్యమంలో పాల్గొనలే"దని వ్రాయవలసి వస్తుందనీ, స్వరాజ్యం ఎలాగూ వస్తుంది. కాని మీకు చెడ్డ పేరు నిలిచిపోతుంది" అని విద్యార్థులను ఉపన్యాసకులు ప్రబోధించారు. "విద్యార్థులకు విద్యయే ముఖ్యం వారు పట్టభద్రులైన తర్వాత ఏ ఉద్యమంలో ప్రవేశించినా రాణిస్తారు." అని సభాధ్యక్షులు మాళవ్యాగారు హితబోధ చేశారు. ఇది విచిత్రంగా కానవస్తుంది కదా!

సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఇలా ఉపన్యాసాలివ్వడమే కాకుండా తమ కథల్లోనూ తమ భావాలను స్పష్టం చేశారు. కాని వీరి తక్కిన ప్రయత్నాల వలెనే ఈ ప్రయత్నం కూడా విఫలమే అయింది.

శాస్త్రిగారికి తెలుగునాట మంచి పేరు రావడానికి ఆయన కథలే ప్రధాన కారణం. భారతిలోనూ, ప్రబుద్ధాంధ్రలోనూ ఆయన ఎన్నో కథలు ప్రకటించారు!! యావజ్జీవం హోష్యామి, కన్యాకాలేయత్నా ద్వరితా, ప్రేమపాశం, రాజరాజా మొదలైన కథలు సంభాషణ రూపంలో కొనసాగాయి. ఆయన ప్రత్యేకంగా కథాసంపుటాలు ప్రకటించారు. "గూడు మారిన కొత్తరికం" మున్నగునవి దీనికుదాహరణలు. శాస్త్రిగారి కథల్లో ఒక ప్రత్యేకత ఉన్నది. కథావస్తువు లేకపోయినా- లేక అతి స్వల్పంగా ఉన్నా, పాఠకులను- ఆ కథ పూర్తి అయేదాకా తీసుకుని పోవడంలోనూ, ఎన్ని పేజీలున్నా, చదివే వారికి విసుగు తోచక పోవడం, చదివినదే తిరిగి చదవాలనే ఆసక్తి కలిగించడం ఆ ప్రత్యేకతకు లక్షణాలు! ఈ ప్రత్యేకతయే కథక చక్రవర్తిగా ఆయనకు కిరీటం పెట్టిందని నా అభిప్రాయం.

సాధారణంగా విద్వాంసులకూ, కవులకూ సరస్వతీ కటాక్షం ఉంటుంది కాని లక్ష్మీ కటాక్షం లభించదు. అట్టి వారిలో సుబ్రహ్మణ్యశాస్త్రిగారొకరు. అయినా దానికి ఆయన ఎన్నడూ విచారించలేదు. కాలానికి ఎదురీత యీది, ఒకరి వద్ద చేతులు కట్టుకొన్న నిలువక స్వతంత్రంగానే జీవయాత్రను సాగించారు. ఆయన చేసిన సాహితీ సేవను గుర్తింపని సాహితీ ప్రియులు లేరు. ఆయనకు మూడిరవైలు నిండినప్పుడు ప్రముఖ సాహితీ వేత్తలు షష్ట్యబ్దపూర్తి మహోత్సవాన్ని జరిపి సమ్మానించినట్టు తెలిసింది. తర్వాత కొద్ది కాలంలోనే ఆయన అమరులైనట్టున్నది.

-ఆంగీరస






# ఋషీకేష్ రాయి

**బలివాడ కాంతారావు**

నేను తొలిసారి రుషీకేష కుటుంబంతో వెళ్ళినప్పుడు, గంగానది యిసుక తిన్నెకు ఆనుకొని వున్న యీ రాయిని తేడానికి కారణాలు రెండు. ఒకటి ఢిల్లీలో నా ఆఫీసు పెద్ద ప్రాణనాధ్ జోషీ దిన చర్య జ్ఞప్తికి రావటం రెండోది యెవరో రుషి పుంగవుడు అహో రాత్రాలు గంగ ఒడ్డున తపస్సు చేసి ఆ స్వచ్ఛమైన నీలి నీటితో ప్రక్షాళనలమై, యీ రాయిగా మారాడన్న క్షణికమైన పిచ్చి వూహ.

రాయి తొక్క వొలిచి నిలువునా కోసిన గుడ్డు ఆకారంలో వుంది. నా తెరచిన అరచేయి దాని మీద మోపితే సరిగ్గా సరిపోయింది. చలువరాయి తెలుపు నునుపు లేకపోయినా, దీని అందం దీనికుంది. ఇంచుమించు రెండు కేజీల పైనే బరువుంటుంది.

ఢిల్లీలో యింటికి వచ్చాక నా రైటింగు టేబిలు మీద పెట్టిన రాయి మాయమైపోయింది. స్కూల్లో అప్పటికే పెయింటింగ్‌లో బహుమతి పొందిన మా అమ్మాయి ఉష యీ రాయి నునుపుగా వున్న వేపు యిండియన్ యింకుతో అప్పటికే ఒక లాండ్‌స్కేప్ వేసింది. అచ్చంగా రుషీకేష్‌లో లక్ష్మణ్ ఝూలా మీద నిల్చొని ఉత్తర వేపు హిమాలయపు వుంత నించి తోసుక వస్తున్న గంగా నది యిరు వేపుల ఒడ్డున వున్న యెత్తయిన చెట్లు. ఈ రాయిని తిరిగి నా రైటింగ్ టేబిలు మీద పెట్టినా పెయింటింగు అద్భుతంగా కనిపించడం వలన మా డ్రాయింగు రూమ్‌లో నలుగురికీ కనిపించేటట్లు పెట్టాం. వచ్చిన వాళ్ళతో అడిగినా అడక్కపోయినా సగర్వంగా మా అమ్మాయి పెయింట్ చేసిందని చెప్పే వాళ్ళం

అమ్మాయి వయసులో పెరిగి, పెయింటర్‌గా బాగా యెదిగి పేరు తెచ్చుకునే సరికి యీ రాతి మీద గీచిన బొమ్మ ప్రాధాన్యం తగ్గిపోయింది. అమ్మాయికి పెళ్ళయి వెళ్ళాక యీ రాయి మీద ధూళి పడి యీ బొమ్మ కూడా పేలవంగా మారింది

ఢిల్లీ నించి విశాఖపట్నం బదిలీ మీద వచ్చేసరికి యింట్లో యిద్దరమే ఎవరో అతిధులు వచ్చి వెళ్ళినా యేంటో వెలితిగానే వుండేది. నిత్యం యెవరో చిన్న పిల్లో - పిల్లాడో దగ్గర వుండి అల్లరి చేస్తే బాగా వుండేదనిపించేది. ఎవరు స్వంత పిల్లల ఆనందాన్ని వదలుకోగలరు? పోనీ అమ్మాయి కడుపు పండినా ఆ బిడ్డను తెచ్చి వుంచే వాళ్ళం. అలాంటప్పుడు రాత్రుళ్ళు యింట్లో యెవరో కదలుతున్న శబ్దం వినిపించినా కొద్ది రోజులు పట్టింపు చేసుకోలేదు. ఒకనాడు డ్రాయింగు రూములో 'దివానా'ను కదపగా ఆ సందులో నించి కంపు గుప్పున వచ్చింది. చూడగా యిదంతా చుంచు మహత్యం అనిపించింది ఫినాయిలు వేసి కడిగినా యింకా ఆ మచ్చలు, కంపు వున్నట్లే వుంది.

ఇది వరకు యీ బంగళాలో వున్న వాడు యింట్లోకి పాము వచ్చిందని నీరు వెలుపలికి వెళ్ళే మార్గాలన్నీ మూయించేసాడు కదా యీ చుంచు యింట్లోకి యెలా వచ్చిందో కనుక్కుందామని ఆ రాత్రి తెలి వేసి వున్నాం వంట యింట్లో సిమ్మెంటుతో ఒక మూలకున్న 'సింక్' కుళ్ళు నీరు వెలుపల కెళ్ళే కన్నం ద్వారా బయట నించి ప్రవేశించి గేస్ స్టౌ వున్న దిమ్మ మీదికి ప్రాకి కిందికి దిగి డ్రాయింగ్ రూమ్ గోడ ప్రక్క నించే దివానా వేపు కదిలింది దానిని తరిమి తరిమి బయటకు పంపించి 'సింక్' కన్నంలో ఒక దళసరి గుడ్డనీ చుట్టిపెట్టి పెట్టాం. తెల్లారే సరికి ఆ గుడ్డ 'సింకు'లో ప్రక్కన పడి వుంది. రెండో రోజు రాత్రి యింకో రాయి పెడితే అదీ తోసుకుని వచ్చింది మూడో రాత్రి మా ఆవిడ చప్పున రిషీకేష్ రాయిని 'షింకు'లో కన్నానికి అడ్డుగా పెట్టగానే నాకు 'తమ తమ నెలవులుపద్యం జ్ఞప్తికి వచ్చింది గంగా నది— పవిత్ర జలాల్లో నిత్యం యీదే యీ రుషి పుంగవుడ్ని యీ 'సింకు' కంపులో నిత్యం పడే దానికి కారకుడ్ని నేను ఎంతో పాపం చేస్తున్నాననిపించి

"ఆ రాయి నెందుకు పాడు చేస్తావ్?" అన్నాను

"పాడా? దీని మీద బొమ్మ చూడండి- చెరిగ పోయింది. ఇలాగైనా కాస్త దీన్ని వుపయోగించుకోనియ్యండి" అని నా విన్నపాన్ని నా యిల్లాలు త్రోసి పుచ్చింది.

ఆ రాత్రి తన తెలివితేటలను నిరూపించుకోడానికి నన్ను లేపి, చేతిలో టార్చి లైటు పట్టుకుని "నాతో ఒకసారి వస్తారా?" అంది. మాటాడకండా వెంట పడ్డాను. చప్పుడు కాకుండా వంట యిల్లు పెరటి ద్వారం తెరిచి బయటి నించి 'సింకు' ద్వారంలోనికి వెలిగిన టార్చి లైటు వెలుతురును త్రిప్పింది. చుంచు రెండు కళ్ళు మెరుస్తున్నాయి

"చూసారా? మీ రిషీకేష్ రాయి బలం?" ఇంకేదైనా రాయి పెడ్తే సరిపోయేదిగా"

"ఏం? ఏ రాయి అయితే యేమిటి? రాయి రాయే ఇదేం శిల్పమా?"

ఆ మిలమిలా మెరిసే రెండు కళ్ళూ ఆ రిషి పుంగవునివే అనిపించాయి రిషీకేష్‌లో గంగ సంగీతపు మెట్లు నొక్కి పారుతున్న స్వరాలు వినిపిస్తున్నాయి ఆ గంగా జలంలో నిత్య మునిగి తన నెత్తి మీదను ప్రక్కగా యీదుతున్న యే కీటకాలకూ, చేపలకూ యెటువంటి హాని చెయ్యని యీ రాయికి మురికితో నల్లబడ్డి నిత్యం కంపు కొట్టున్న 'సింక్'లోకి విసిరేసానే అన్న బాధతో ఆ రాత్రి నాకు సరిగ్గా నిద్దర పట్టలేదు.

ఒక విధమైన మనోనిబ్బరం తెచ్చుకోడానికి చేసిన ప్రయత్నంలో "ఈ రాయి దొరికిన చోట గంగలో కలిసే మురికి కాలవలు, అడుక్కునే వాళ్ళు, రోగులు, మోసగాళ్ళు తెలుసుకోవాలన్న తపన లేని సోమరుల మయం తపస్సు చేసి మానవుడ్ని మానవాతీతునిగా మార్చగలిగే అతీతమైన యింద్రియ జ్ఞానాన్ని ప్రసాదించే ఋషులు యిప్పుడు అక్కడ లేరు. ఎలాగూ యీ రాయి అక్కడ నించి హరి ద్వారం వేపు కదిలి చివరకు కలుషితమైన గంగానదీ జలాల్లో కొన్నాళ్ళకు కొట్టుకుని పోయేదే దాని బదులు పూర్వ జన్మలో చేసుకున్న పాప ఫలితాన్ని యీ ఋషి పుంగవుడు రాయి రూపంతో నా యింట్లో కంపు సింక్‌తో అనుభవిస్తున్నాడు'

నామనసును యిలాంటి ఆలోచనలతో కుదుట పర్చుకుంటూన్న సమయంలో ఒక అఘాయిత్యం జరిగింది. ఆవేళ ఆదివారం ఆలస్యంగా లేచి హాయిగా గడుపుదామంటే ముందుగా వేసిన మా ఆవిడ కేక వినిపించింది. వంటయింట్లోకి పరుగున వెళ్తే మా ఆవిడ సింకు వేపు చూపిస్తోంది ఏ పాము అందులో చొరబడిందోనని చూస్తే రుషీకేష్ రాయి పడివుంది

"ఆరాయి యెత్తండి" అంది వణుకుతూ

ఎత్తితే కనిపించింది పెద్ద బొద్దంకి. చచ్చిపడివుంధి.

"అవతల పారెయ్యండి" ఆవిడ ఆజ్ఞ.

ఎత్తి అవతల కాలవదగ్గర పారేసినా నా మనసులో "ఇంకోరాయి దొరకనట్లు దీనితోనే ఆ ఖూనీ చెయ్యాలా?" మనసులో యీ మాట దాచుకోలేక అంటే మా ఆవిడ ఛర్రుమంటూ.

"ఈ ఒక్క ప్రాణీ బతికితే వారం రోజుల్లో యింటంతా బొద్దంకుల మయం అవుతుంది. ఇటువంటి బలమైన పని కొచ్చిన రాయిని రుషికేష్‌నించి తెచ్చినందుకు మిమ్మల్ని మెచ్చుకోవలసిందే" అంది.

ఆవేళ ఉదయం కాఫీ త్రాగగానే ప్రాణనాధ్ జోషీ జ్ఞప్తికివచ్చాడు.ఆ వేళ మాయిద్దరి మధ్యా ఆఫీసులో జరిగిన సంభాషణ అంతా తలలో తిరిగి యీపరిస్థితిని చూసి పిచ్చెక్కినట్లయింది. బొద్దంకి చంపినరాయి, చుంచును చంపలేదా? విషం లేని పాము తల కూడ పిప్పయి పోతుంది. ఆకలికి తట్టుకోలేక యింకోలా సంపాదించుకోలేని యేదొంగ యింట్లో దొరబడ్డా యీవేళలానే గాబరాగా ఆ మనిషి మీద కూడా యీరాయి విసిరేవచ్చు. అప్పుడు ఖూనీ కావచ్చు. ఆత్మరక్షణకిచ్చిన ఆయుధంతో ఆవేశంతోనో, భయంతోనో ఖూనీకి, వుపయోగించటం లేదా కొందరు?

ఈసారి ఆరాయి యే ప్రాణిమీదా విసరకు!" అన్నాను మా ఆవిడతో.

"ఏం?" అంది మోటుగా.

"యుగయుగాల నించి ఆరాయి హిమాలయాల యెత్తున మెసలింది".

"ఆ యెత్తు నించి దిగజారి అరిగి పోయింది కదా! అబ్బబ్బా! ప్రాణం లేని రాయిని గురించి యెందుకో మీ మదిలో ఆకలవరం?" కవిత్వ ధోరణిలో వెటకారం చేస్తూ "రండి" అంటూ నా చెయ్యి పట్టుకుని కాలవ దగ్గరకు తీసుక వెళ్ళి.

"చూడండి! నేను భయాన్నో నయాన్నో దగ్గరలో వున్న ఆరాయి యెత్తక పోతే ఆ బొద్దంకి చచ్చేదా? ఆ బొద్దంకి చావకపోతే యిన్ని చీమలు యీవేళ ఆకలితో మాడేవికదా!" అంటూ చచ్చిన బొద్దంకి చుట్టూ చేరి ధాన్ని మోసుకపోతున్న చీమల సమూహాన్ని చూపించింది.

ఓడిపోయిన వాడిలా మాటాడకండా నాగదిలోకి వచ్చాను. చావకండా బ్రతికి వుండడానికి, యీలోకంలో ప్రతి నిత్యం బలవంతులు బలహీనులకు చేసే ఖూనీలకు చట్టం సమ్మతిస్తుంది సుమా అన్నట్లు మా ఆవిడ తన ఖూనీని సమర్ధించుకుంది. నేను యిలాంటి వెన్నో విన్నాను. కన్నాను. మనసు కుదుట పరచుకునేవాడ్నే. కానీ మనసులో ప్రాణనాధ్ జోషీ యింకా తిరుగుతున్నాడు. ఆ రాత్రి పరుపు మీద





# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

## అప్పు తీర్చమని అడిగితే హత్య!

హుజార్ సింగుకు యిద్దరు కొడుకులు వున్నారు. దేవీందర్ పాల్‌సింగ్, వీరేందర్ పాల్ సింగ్. దేవీందర్ పాల్ సింగ్ నుంచి జస్పాల్ సింగ్ రు. 1500/–లు అప్పు తీసుకున్నాడు. 1983 సంవత్సరము జూలై 16వ తేదీన దేవీందర్ సింగ్ వచ్చి జస్పాల్ సింగ్ రెస్టారెంట్ వద్ద నిలబడి డబ్బు అడిగాడు. జస్పాల్ సింగ్‌కు యిది నచ్చలేదు. ఇద్దరూ గొడవ పడ్డారు. దేవీందర్‌సింగ్ వీపుమీద జస్పాల్‌సింగ్ కత్తితో పొడిచాడు. అతని తమ్ముడు వీరేందర్‌సింగ్‌ను కూడా భుజంమీద పొడిచాడు. తండ్రి హుజూర్ సింగ్ కారు తెచ్చి, వారిని పాటియాలా హాస్పిటల్‌కు తీసుకొనిపోయాడు. హాస్పిటల్‌కు చేరే లోపల దేవీందర్ పాల్‌సింగ్ మరణించాడు. సెషన్స్ జడ్జి హుజూర్‌సింగ్ మరియు వీరేందర్‌సింగ్‌ల యొక్క సాక్ష్యాలను నమ్మదగినవిగా భావిస్తూ, పీనల్ కోడ్ సెక్షన్సు 302, 307 ప్రకారం జస్పాల్‌సింగ్ నేరము చేసినట్టు తీర్పు చెప్పి యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు. పంజాబ్ హైకోర్టుకు అప్పీలు చేసుకోగా హైకోర్టు కూడా అప్పీలు డిస్మిస్ చేశారు.

సుప్రీమ్ కోర్టుకు జస్పాల్‌సింగ్ అప్పీలు చేసుకున్నాడు. సుప్రీమ్‌కోర్టు అప్పీలు విచారించి జస్పాల్‌సింగ్ బుద్ధిపూర్వకంగా దేవీందర్‌సింగ్ వీపుమీద కత్తితో పొడిచినట్టు తీర్పుచెప్పారు. వీరేందర్ పాల్ అడ్డుకోగా అతనికి కూడా వీపుమీద అదేవిధంగా కత్తితో పొడిచాడు. కానీ అదృష్టవశాత్తు అతను చావలేదు. కనుక ఈ సాక్ష్యాలనుబట్టి జస్పాల్‌సింగ్ బుద్ధిపూర్వకంగా దేవీందర్‌ను కత్తితో గాయపరచి అతని మరణానికి కారణమయినట్టు సుప్రీమ్‌కోర్టు తీర్పు చెప్తూ జస్పాల్‌సింగ్ అప్పీలును కొట్టివేశారు. □

## రుషీకేష్ రాయి

పడినా అతను నా గదిలోనే వున్నట్టు అనిపించింది. నిజానికి నా గది ఢిల్లీలో అతని ఆఫీసు గదిగా మారినట్టు అనిపించింది. జోషి నాకన్నా ఓ పదేళ్ళు వయసులో పెద్ద. నేను అతని క్రింద ఆఫీసరుగా బదిలీ మీద వెళ్ళినప్పుడు ఒక వింతను గమనించాను. తన ఆఫీసు కేబిన్‌లోనికి రాగానే బీరువాలోని ఒక రాయిని తీసి ఆఫీసు టేబిలు మీద నిలబెట్టి తనతో తెచ్చిన ఒకపువ్వు ఆరాయి ముందర పెట్టి చేతులు జోడించాడు. అంత పెద్ద చదువు చదివి యింత పెద్ద వుద్యోగం చేస్తున్న వాడికి, యీ ఛాందసం యేమిటనుకున్నాను. నిజానికి కొందరి మిత్రులతో యీ ఘట్టం చెప్పి జోషిని అపహాస్యం పాలు చేసాను.

ఒకరోజు ప్రార్థన చేసిన వెంటనే నన్ను పిలిపించాడు.

"అండర్ సెక్రటరీ గోయల్ దగ్గరకు తీసుక వెళ్ళావే ఆ ఫైల్ మీద ఆర్డర్స్ పడ్డాయా?" అడిగాడు.

"అయ్యా! ఆ ఫైలు మన ఆఫీసునించి కదలి సరిగ్గా వారం రోజులైంది. అప్పుడే....."

ఇంకా నానోటి మాటలు పూర్తి కాలేదు.

"ఆ ఫైలుకు ప్రాణం లేదు. నీకున్నది. ఫైలు పట్టుకుని నువ్వు కదిలితే గానీ అంతమందికి మేలును కూర్చే ఆ పథకం తుప్పు పట్టి పోతుంది."

నేను అతని ఎదరగా వున్న రాయివేపు రాతి బొమ్మలా నిల్చొని చూస్తుంటే,

"ఈరాయి, రిషీకేష్ నించి తెచ్చాను. స్వచ్ఛమైన గంగాజలాలలో నిత్యం స్నానం చేసిన రాయి. నేను తిన్నదీ, తాగేదీ, పీల్చేగాలీ, నీతి, నిజాయితీ అంతా కలుషిత మైన వాతావరణంలో బ్రతుకు తున్నాను. స్వచ్ఛమైన వాతావరణంలో వెలసిన యీ రాయి నాకు దైవానికి ప్రతి. ఈ దైవం నాదగ్గరకు రాదు. ప్రాణం గల నేనే దైవం దగ్గరకు వెళ్తే నేను స్వచ్ఛమైన మనసుతో భయం భీతి లేకండా నా విధిని నిర్వర్తించ డానికి తగ్గ బలాన్ని సమకూర్చు కుంటాను. నలుగురికి మేలుచేసే ఆఫైలు నాకు దైవం –నివ్వు దానిపై భక్తిభావంతో మెసలక పోతే ఫలితం శూన్యం – నీ చేతకాదంటే చెప్పు– నేనే వెళ్తాను" అన్నాడు.

అదృశ్యం అంతా ఆరాత్రి కళ్ళకు కట్టడం వల్ల ఒక నిర్ధారణకు వచ్చాను.

ఈసారి ఢిల్లీ టెంపరరీ డ్యూటీ మీద వెళ్ళినప్పుడు మా ఆవిడకు చెప్పకండా యిల్లు కదిలే కొద్ది క్షణాల ముందు సింక్‌లోని రిషికేష్ రాయిని దాచేసి. నా సఫారి సూట్‌కేస్‌లో పెట్టేసాను. ఢిల్లీ నించి రుషీకేష్ వెళ్ళి గంగాజలాల్లో రాయిని బాగా కడిగేసి, యే ప్రదేశం నించి దాన్ని తెచ్చానో ఆప్రదేశానికి వెళ్ళి అక్కడ యిసుక తిన్నె మీద రాయిని పెట్టి, పూలతో పూజించి–

"ఓ దైవ స్వరూపుడైన రుషిపుంగవా! మేము మా సుఖాలకోసం నీకు మసిపూసి, రక్తం మరకలను తగిలించి హీనం చేసాం. ఈ అపరాధుల్ని క్షమించు" అంటూ స్వచ్ఛమైన గంగాజలంతో ముడుకుల లోతు వరకు" దిగి ఆరాయిని విడిచి పెట్టాను. □

## పల్లెల్లో ఉగాది!

ఆమని విరిసిన చోట
కోయిల పలికిన చోట
చిగురులు పూసిన చోట
చిరునవ్వులు కురిసిన చోట
నిజమైన ఉగాది!!
పల్లెల్లో ఉగాది
అసలైన ఉగాది!!
వసంతం
నవ్వేది పల్లెల్లోనే
నాట్య మాడేది
ఆ యిల్లల్లోనే!!
పల్లెలు లేనిదే
ఉగాదికి ఉనికేలేదు!
నాకైతే ఓ అనుమానం!!
పట్నాల్నించి
రోజు రోజుకీ
ఉగాది పారిపోతోందని!
తరుగుతున్న చెట్లు
పెరుగుతున్న కాలుష్యం
మంట కలుస్తున్న మానవత్వం
రెచ్చిపోతున్న అరాచకత్వం
వీటన్నింటికీ భయపడి
పట్నాల్నించి రోజు రోజుకీ
పారిపోతోంది ఉగాది!!

— చొక్కర తాతారావు

## అతి త్వరలో ప్రారంభం!


'క్యాబరే డాన్సర్'తో
పరిశోధనాత్మక నవలకి శ్రీకారం చుట్టి

'అరణ్య నేత్రం'తో
వెండితెర జీవిత వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన
ఓ నవ యువ నవలా రచయిత

నేటి నాగరిక సమాజంలో
నేరస్థుల పాత్రకూ – నేర ప్రవృత్తికీ
చేసిన సజీవ రూపకల్పనే

చల్లా సుబ్రహ్మణ్యం
సైకో – ఎనలిటికల్ థ్రిల్లర్

"పవిత్ర పాపి"



# ప్రశ్నావళి కె.రామలక్ష్మి

### ఎమ్. ఎల్. బి. హెచ్. బెంగుళూరు

★ పిన్నిగారూ నాకు కథ వ్రాయాలని వుంది. కాని ఎలా ప్రారంభించాలో అర్థం కావడం లేదు

● అదే పెద్ద ఎసెట్. రాసెయడం ప్రారంభించండి. రాయిగా రాయిగా అదే వస్తుంది.

### బి. హెచ్. ఎ. జి. కాకినాడ

★ ధరలు పెరిగాయని జీతాలు పెంచమంటారు ఉద్యోగులు. జీతాలు పెరిగాయని ధరలు పెంచుతారు వర్తకులు. ఉత్పత్తి దారు గిట్టుబాటు ధర రాదం లేదని గోల పడుతూంటాడు రాజకీయ వాదులు మనుగడ కోసం జీతాలు పెంచేస్తారు కాని ధరలు పట్టించుకోరు..

● ఇదొక విషవలయం. దీల్లో ఎప్పుడూ పావులు – సామాన్య జనం వారి గోడు ఎన్నికలప్పుడు వినిపించుకుంటారు. అంతే. డబ్బు డబ్బుని పెంచుతుంది. అలాగే అవసరాలనీ, నిత్యావసర వస్తువుల పంపకం చేత వుంచుకుని పూరించడం ప్రభుత్వపు ఎత్తుగడ. దాన్ని చూసి మోసపోవడం మామూలు మనుషులు – అలవాటు. దాహంగా వున్న వాడిని ఎండమావి ఆకర్షించడం – అతిసహజం కదా.

### డి. ఆర్. ఆర్. సికింద్రాబాదు

★ ఈ మనుషులు దెబ్బలాటలు లేకుండా వుండలేరా అనిపిస్తోంటుంది నాకు. కె. రా గారూ! ఎందుకీ కీచులాటలు?

● కీచులాట సహజ గుణం! ఇలా ఏదో ఒక దాని కోసం దెబ్బలాడుకోకపోతే – వాళ్ళు – మాటల మీద, అరదాని మీద దెబ్బలాడుకుంటారు! ఒకరంటే ఒకరికి పడక కొట్టుకుంటారు; ఒకరి రూపు ఒకరికి నచ్చలేదని కొట్టుకుంటారు... ఇలా కొట్టుకుంటూ వుండకపోతే – ఒక వైపు పయనించరు – ఉత్తర దక్షిణాలుగానో – తూరుపు పడమరలుగానో సాగుతారు!!

### ఎస్. సిహెచ్. ఏలూరు


★ ఒకరి నొకరు యిష్టపడ్డాము. కాని అతని కులం వేరు. మా తల్లి తండ్రులు ఇష్టపడరు...

● మీలాంటి వాళ్ళు యిష్టపడే ముందే కులం, గోత్రం, జాతకం అడిగి – కట్నం సంగతి తేల్చుకుని – యిష్టపడడమో – అయిష్ట పడమో చేయాలి చిట్టి తల్లీ. ఇటువంటి పొరపాటు పని – చేయడం ఎందుకు? నీతులు వల్లి వేయడం ఎందుకు?

### ఆర్. ఎస్. ఎన్. ఆర్. లక్నో

★ టెర్రరిస్టులు పట్టుబడిన తరువాత పోలీసు ఎరెస్టు నుండి పారిపోతున్నారు. వారిని మరల పట్టుకోవడం చాలా కష్టం అవుతోంది. వారిని పట్టుకున్న తరువాత వారి ముఖం మీద మచ్చగా కాల్చి గుర్తు పెట్టితే సులభంగా ప్రజల సహాయంతో పోలీసులు పట్టుకోగలరు అలా చేస్తే మంచిది కాదా?

● ఇదెక్కడ ఆటవిక చర్య స్వామీ? అప్పుడింక మిమ్మల్ని వ్యతిరేకించిన వారి నందరినీ – టెర్రరిస్టులని మచ్చ వేయిస్తారా? సమాజం మీద ప్రభుత్వం మీద కత్తి కట్టిన వాళ్ళంతా టెర్రరిస్టు మచ్చలు వేసుకోవాలా?... మందు కనిపెట్టడానికి బదులు వాత వేయించడం – అనాగరికం... ఇదేం తెలుగు సినిమా కథ అనుకుంటున్నారా? మీరు పట్టి కాల్చి మచ్చ వేసే దాకా పూరుకుందుకు?! ఈ మధ్య ఒక సినిమాలో హీరో 'అనుభవించిన' ప్రతి అమ్మాయి చేతి మీదా ఓటేసినట్టు గుర్తు పెట్టాడట!! మన సెన్సారు వారు 'జోకు బాగుందే' అనుకుని వదిలారట. అలాగే వుంది మీ సజెషన్!




### జె. పి. ఎస్. బళ్ళారి

★ మనిషికి స్వేచ్ఛ ముఖ్యం. రక్షణే తరువాత. మీరు ఏమంటారు?

● నిజమే. కాని – అతి స్వేచ్ఛ – దేశాలనీ, వ్యక్తులనీ కూడా – అతి బానిసత్వం వైపు మళ్ళించేస్తుంది – అని అంటారు స్వేచ్ఛ వుండని అసమ్మతి తెలియచేయడానికి కట్టడి వుండాలి – మంది మంచి కోసం. లేకుంటే బలహీనులని బలవంతులు – తినేస్తారు.

### సి. హెచ్. ఎన్. ఆర్. సత్తెనపల్లి

★ రేడియో, టి. వి. వార్తలు చదివేవారి పేరు చెప్తారెందుకు?

● బాగుంటే, లేకుంటే – ఎవరు చదివిందీ తెలియడానికి!

★ కవులు, నటులు, కళాకారులను సంఘం చులకనగా, అగౌరవంగా చూస్తుందెందుకు?

● కళలు – పని చేయడంగా తోచదు– సామాన్య జనానికి. అంచేత నయి వుంటుంది.

★ కె. రా గారూ, మీ యొక్క చదువు – పోటీలు వయస్సు అనుభవాలూ పాఠకులకు తెలియ చేస్తే పాఠకుల సరళిలో మార్పు రావచ్చు కదా?

● ఎందుకో మార్పు?!

★ కొంత కాలంగా ప్రశ్నావళిలో ప్రశ్నలు చాలా బాగుంటున్నాయి. ఆ ఘనత ఎవరిది?

● అడిగే వాళ్ళదే– కాదనడం ఎలా?

★ ఒక పురుషుని విలువ నల్గురు స్త్రీల విలువకు సమానంగా పరిగణించే దేశాలు చాలా వున్నాయి. ఇక మానవత్వం ఎక్కడుంది?

● విలువ కట్టే వాడి చేతిలో! అదిప్పుడు చేస్తూన్నది మగవాడు కనుక – తన కనుకూలమైన అంచనాలే – చేయడంలో ఆశ్చర్యం లేదు.

★ ఇతర శీర్షికలలో ఉత్తమ ప్రశ్న ప్రకటిస్తారు. మీరెందుకు చేయరు?

● నాకు అన్ని ప్రశ్నలూ – సమానమే. నచ్చితే– బదులు. లేకుంటే బుట్ట దాఖలు!


### సుదర్శన్, భీమవరం

★ కె. రా గారూ, మన ప్రభుత్వం కులాల ప్రాతిపదికపై వున్న రిజర్వేషన్లు తీసివేసి ఆర్థికంగా వెనుక బడినవారికి సహాయం చేయడం లేదెందుకు?

● 'తన కులపోడు' పేదోడైనా గొప్పోడే అన్న గర్వం ఒక కారణం. కుల సర్టిఫికెట్టు సులభంగా సంపాదించవచ్చు. పోవర్టీ సర్టిఫికెట్‌కి – తిరగాలి. ప్రభుత్వం ఎవరిదైతే వారు కష్టపడ్డం – సిగ్గుచేటు కద. □

సీరియల్

# వినాయక రావు పెళ్ళి



## మల్లాది వెంకటకృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ముందు వినాయకరావు, వెనక శాస్త్రి అటు వైపు నడిచారు. ఎర్ర పట్టు చీరలో వున్న ఆదిలక్ష్మిని దాటి, కొద్దిగా ముందుగా వున్న ఎర్ర సిల్క్ చీరలో వున్న ఓ పాతికేళ్ళ అమ్మాయి దగ్గరకి చేరుకున్నారు. ఆ అమ్మాయి అటు తిరిగి ఎవరితోనో మాట్లాడుతోంది.

"మేన్ ఆఫ్ ది మేచ్ సన్నీ గవాస్కర్ కాదు నన్నడిగితే పెళ్ళి పందిరిలో మేన్ ఆఫ్ ది మేచ్ పెళ్ళి కొడుకే"

"మీ అన్నయ్యనా సమర్థిస్తున్నావు?" నీలం రంగు చీరలోని అమ్మాయి నవ్వింది

"వెనక నించి బావుందిరొరేయ్" చెప్పాడు శాస్త్రి వినాయకరావుతో రహస్యంగా

"నమస్తే అండి" చెప్పాడు వినాయకరావు శాస్త్రి మాటలకి అతన్నోసారి గట్టిగా గిల్లి

ఆ ఎర్ర చీర అమ్మాయి వెనక్కి తిరిగి వినాయకరావు వంక ప్రశ్నార్థకంగా చూసింది

"నా పేరు వై వి రావు. ఎల్ ఐ సి.లో పని చేస్తున్నాను. మరణమూ... ఐ మీన్ రమణమూర్తిగారింట్లో అద్దెకుంటాను ఇతను నా రూమ్ మేట్ శాస్త్రి".

శాస్త్రి కూడా నమస్కారం చేసాడు.

"మావాడికి మీ పాటంటే ప్రాణం" చెప్పాడు శాస్త్రి.

"ఏదో ఎప్పుడయినా కూనిరాగాలు తీస్తుంటానంతే ఆ కాస్త దానికేం?" సిగ్గుపడిందా అమ్మాయి

"కూనిరాగం ఏంటండి. మీరు మరీ మోడెస్ట్‌గా మాట్లాడుతున్నారు అద్భుత గళం, అద్భుత గాత్రం" చెప్పాడు వినాయకరావు

"మా కాలేజ్ డే ఫంక్షన్‌లో పాడిన పాట విన్నారా?" అడిగిందా అమ్మాయి.

"లేదండీ. నాకా భాగ్యం కలగలేదు ఏం పాడారు?" అడిగాడు వినాయకరావు వుత్సాహంగా

"జనగణమన"

"బుధవారం రేడియోలో మీ పాటే కాదు, మీ రచన కూడా బావుంది. ఎంత అద్భుతమయిన భావం? గోరింకకు గారమెక్కువ మా గోరింకకు గారమెక్కువ. చిలుకకు చిరాకెక్కువ మా చిన్నారి చిలుకకు అలుకలెక్కువ"

ఎర్ర చీర అమ్మాయి, ఓణీలోని అమ్మాయి ఒకరి మొహాలొకరు చూసుకున్నారు తర్వాత వినాయకరావు వంక చూసారు.

"నేనా? రేడియోలోనా? చిలుక గోరింకల పాటా? ఇంపాజిబుల్" చెప్పిందా అమ్మాయి

"అదేమిటి? మీరు కుమారి శృతి కాదా?"

"నా పేరు సరోజిని. పెళ్ళికి నిన్ననే నర్సరావుపేట నించి వచ్చాను. నేనెన్నడూ రేడియో స్టేషన్ మొహం కూడా చూడలేదు"

"సారీ అండీ మీరే గాయని కుమారి శృతి అని ఎవరో చెప్పారు. జోక్‌కయి వుంటుంది"

**జరిగిన కథ – 4 :** వినాయకరావు అభిమాన గాయని శృతికి ఉత్తరాలు రాస్తుంటాడు కూతురు ఆదిలక్ష్మి రేడియోలో పాడుతుందని తండ్రి రమణమూర్తికి తెలియదు వినాయకరావు, శాస్త్రి ఇంటిఓనర్ రమణమూర్తిని ఎక్కువ వసతుల కోసం ఒత్తిడి చేసి ఒప్పిస్తుంటారు. స్వరాజ్యలక్ష్మి పెళ్ళిలో ఆదిలక్ష్మి, వినాయకరావుకు సయోధ్య కుదురుతుంది

"ఇంత సేపు మాట్లాడితే కాని నీవు గ్రహించలేకపోయావు. నేను ఆ అమ్మాయి కంఠం వినగానే తెలుసుకున్నాను. కుమారి శృతి వేరే అయి వుంటారని. కంఠంలోని ఆ సోయగం, ఆ రాగం, ఆ తీయదనం ఈవిడ కంఠంలో ఎక్కడివి?" చెప్పాడు శాస్త్రి

ఇద్దరు ఆడపిల్లలు అతని వంక కొరా కొరా చూశారు.

"మరీ ముక్కుసూటి మనిషి. మీరేం అనుకోకండి. మావాడికి వున్న మాట వున్నట్టుగా అనడం అలవాటు. అన్నట్టు మీ కంఠంలో కూడా సోయగం, రాగం, తీయదనం మేళవించి వున్నాయి. పాటలు పాడటానికి ప్రయత్నించండి"

కోపంగా తల తిప్పుకుంది సరోజిని.

ఇద్దరూ మళ్ళీ ఆలిండియా రేడియో వాళ్ళ కోసం చూశారు. కానీ వాళ్ళు పందిట్లో ఎక్కడా కనపడలేదు. ఎర్ర చీర కట్టుకున్న అమ్మాయి కోసం చూశారు. నలుగురయిదుగురు దాకా వున్నారు. వాళ్ళ దగ్గరకి వెళ్ళి 'శృతి' అని నెమ్మదిగా పిలిచారు. ఎవరూ తల తిప్పి చూడలేదు.

పెళ్ళికి వచ్చిన రమణమూర్తి బంధువుల్లో ఒకబ్బాయి ఆదిలక్ష్మి వంక దూరం నించే చూడసాగాడు ఆదిలక్ష్మిని పిలిచి కాఫీ కావాలని, మంచినీళ్ళు కావాలని పలకరించసాగాడు ఆమె సిగ్గుపడసాగింది

"ఈసారి పెళ్ళి పందిట్లో మనిద్దరం కలిసేది ఎప్పుడో తెలుసా? పెళ్ళి పీటల మీదే" నవ్వాడతను

"ఫో బావా" సిగ్గు పడింది ఆదిలక్ష్మి.

"ఏరా కావుడూ మీ నాన్న కనపడడే?" అడిగాడు రమణమూర్తి ఆ కుర్రాణ్ణి.

"ముహూర్తానికి రాలేను రాత్రి భోజనాలకి వస్తానని చెప్పమన్నాడు మామయ్యా." కామేశ్వరరావు చెప్పాడు.

"ఈ సినిమా వాళ్ళతో వచ్చిన గోల ఇదే" విసుక్కున్నాడాయన.

"పెళ్ళి బాగా జరిగింది మామయ్యా" చెప్పాడు కామేశ్వరరావు.

"నువ్విప్పుడేం చేస్తున్నావు?" అడిగాడాయన.

"కెమెరా డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాను".

"నీవూ ఆ మేళంలో చేరావా? హాయిగా ఏ స్టేట్ బేంక్‌లోనో వుద్యోగం చేయకూడదట్రా?"

"ఎదుగూ బొదుగూ లేని జీతం మామయ్యా. సినిమాలు ఫీల్డ్‌లో అయితే డబ్బు బాగా వస్తుంది. పైగా నాన్న స్వంతంగా సినిమా తీయాలనుకుంటున్నాడు హెల్ప్ వుంటుంది."

శాస్త్రి చెప్పాడు వినాయకరావుతో

"భోజనాలకి ఇంకా చాలా టైముంది. 'గండిపేట వీరుడు' సినిమా చూసొద్దాం పద".

"అది చెత్తటగా?"

"అందుకే ఇంటర్వెల్‌దాకా చూసి ఇక్కడికి భోజనాల టైంకి రావచ్చు సినిమా రికార్డులు కూడా లేవు వింటూ కాలక్షేపం చేద్దామంటే ఇదేం పెళ్ళో?"

"పోనీ 'నాచారం నిచో పాయం'కి వెళదామా?"





"అది పాముల సినిమా ఇంకా కంపు ఇదే బెటర్"

"సరే పద"

ఇంకోదాని కోసం వేచి వున్నప్పుడు మరోటి జరగడమే జీవితం అంటే

"అమ్మాయ్ మంగళ హారతి పాడమ్మా" అన్న మాటలు ఇద్దరూ విన్నారు. ఆదిలక్ష్మి హారతి వెలిగించిన పళ్ళెం పట్టుకుని అక్కా, బావల దగ్గరకి నడవడం కూడా ఇద్దరూ చూశారు కాని 'గండిపేట వీరుడు' సినిమాకి కదిలారు. వాళ్ళు దూరం అయిన కొన్ని క్షణాల్లోనే ఆదిలక్ష్మి పాట అందుకుంది

'మంగళ హారతీలివియే గైకొనుమా' బయటకి వెళ్ళకపోతే పాట పాడేది కుమారి శృతి అని వినాయకరావు ఇట్టే గ్రహించి వుండేవాడు.

కాని అలా జరగకపోవడానికి కారణం, ఇంకో దాని కోసం వేచి వున్నప్పుడు మరోటి జరగడమే జీవితం అంటే కనక.

ఇంట్రవెల్‌లో ఇద్దరూ బయటకి వచ్చాక శాస్త్రి సినిమాలో పని చేసిన ప్రతీ ఒక్కరిని పేరు పేరున తిట్టసాగాడు ఇంటికి నడుస్తూ. ఆఖరికి ఆఫీసు అకౌంటెంట్, లారీ డ్రయివర్‌లని కూడా పేర్లు పెట్టి తిట్టడంతో అడిగాడు వినాయకరావు ఆశ్చర్యంగా.

"వాళ్ళందరి పేర్లు నీకెలా తెలుసు?"

"పిచ్చివాడా సినిమా మొదలవడానికి ముందు టైటిల్స్ ఎందుకు చూపిస్తారనుకున్నావు? అది నచ్చకపోతే ఆ సినిమాకి కారణమయిన వాళ్ళందర్నీ తిట్టుకోడానికే."

"కొన్ని పేర్లు చెప్పు. కాసేపు నేనూ తిడతాను" చెప్పాడు.వినాయకరావు.

ఇద్దరూ పెళ్ళింటికి వచ్చేసరికి బుర్రకథ చెప్పే డ్రస్‌లో ఒకతను వున్నాడు. ఆయన చుట్టూ చేరారు దాదాపు వంద మంది.

"ఆయన నాదకర్ణి అని సినిమా డైరెక్టర్. నా బావ బుర్ర కథ వినిపిస్తారట" పరిచయం చేసాడు రమణమూర్తి. ఆయన పక్కనే కామేశ్వరరావు కూడా అదే డ్రెస్‌లో వున్నాడు

"బుర్ర కథనగానే అల్లూరి సీతారామరాజో పుత్తడి బొమ్మ పూర్ణమ్మో అనుకుంటారు చాలా మంది. ఇది అలాంటిదేం కాదు. నవ నాగరికంలో బుర్ర కథలకి పనికొచ్చేవి ఎన్నో వున్నాయి మేం అలాంటివే చెప్తుంటాం. ఇప్పుడు మీకు చెప్పబోయేది 'రిలయన్స్ వరల్డ్ కప్' గురించి. దీనికి ఐడియా ఇచ్చింది ఓరుగంటి కమలాకర్రావని శ్రీకాకుళంలో విశాఖ గ్రామీణ బ్యాంక్‌లో పని చేసే ఈయనే"

కమలాకర్రావుని పరిచయం చేసాడాయన.

వెంటనే వుత్సాహవంతులు గట్టిగా ఈలలు వేసారు.

"వినరా భారత వీర కుమార విజయము నీదేరా తందాన.... తందాన తాన తందనాన!

పదుగురు మెచ్చే పదకొండుగురి ఆట

తందాన! తాన తందనాన!

వచనం: అది బొంబాయి నగరంలోని రిలయన్స్ కంపెనీ ధీరూబాయ్ అంబాని అనే పారిశ్రామికవేత్త భారత దేశంలో మొట్ట మొదటిసారిగా రిలయన్స్ వరల్డ్ కప్‌కి పోటీని ఏర్పాటు చేయదలిచారు. అంబానీ కొడుకు విమల్ చురుగ్గా ఏర్పాట్లు చేసాడు.

జింబాబ్వేనే పిలిచెనా

సై

వెస్ట్ ఇండీస్‌నే పిలిచెనా

సై

బ్రిటన్ ఆటగాళ్ళనే పిలిచెనా

సై

ఆస్ట్రేలియానే పిలిచెనా

సై

అరె పాకిస్తాన్‌నే పిలిచెనా

సై

అరె కపిల్‌దేవ్‌నే పిలిచెనా

సై

తందానా... తందాన తాన తందనాన.

వచనం: ఈ విధంగా ప్రపంచంలోని అన్ని దేశాల క్రికెట్ యోధుల్ని ఆహ్వానించి వరల్డ్ కప్ మేచ్‌ని మన ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీచే ఆవిష్కరింప జేసిరి. టి.వి.లో ప్రత్యక్ష ప్రసారాలకై కొంత గొడవ జరిగినా చివరికి అనుమతించిరి

అరెరర అరెరె. ఆట మొదలయింది.

ఆఫీసులన్నీ పలచబడినవి.

సికలీవ్‌లెన్నో పెరిగినవి.

## కోకిలమ్మకు మనవి

ఎలదోటలో ఎలమావి కొమ్మపై
ఏకాంత వాసమున ఏకాగ్రివై నిల్చి
నాదస్వాదిమ వెదజల్లు ఓ ఎలప్రాయపు కోకిలా
శాంతి మంత్రగానము సల్పుమా
జన సంవేగ భావము మాన్పుమా
పండు వెన్నెలను పరవశి జేయునీ కల నిస్వనం
చివురు కొమ్మల నింపు చెలువంకుహుకుహుధ్వానం
పారుష్యమును పరిహసించు రాగాలాపం
భావావేశ భాసుర స్వరమాధుర్యం
వాయస సంరక్షలో విలువ్తం కాని వ్యక్తిత్వం
జన్మ జన్మా చిత్తవృత్తులు మాసిపోవనుటకు తార్కాణం
పరిసరాల ప్రభావం సర్వత్ర వుండదని తెల్పు జీవితపాఠం
ఉల్లమునకు ఉల్లసమె ఉద్దీపనమని ఎరిగించు ప్రవర్తనం
నీ జీవితం ఒక ధర్మ ప్రకాశిక
నీ అంతఃకరణం నింగిలొ మెరిసే తారక
సామవేద పాండిత్యం నీ ధనం
నిష్కామివై అనందానుభూతినందిచ్చు నిస్వార్థివి
ఎంతహ్లాదజీవివే కోకిలా, చింత నీ చెంతకు రాదు కదా
నీ దీక్షా నిష్టలను నరులకు కూడ నేర్పుమా ఓ కళోపాసినీ
మనవిని మరవకుమా మధురగా గాయనీ
విశుద్ధ వైభవవాణీ, వసంతప్రియభామినీ

—జనస్వామి కోదండరామశాస్త్రి

ఇంటింట్లో టి.వి.లో ఆ ఆటని చూసిరి.

అరె కన్నుల పండుగగా చూసిరి.

అరె అన్ని రంగుల్లో చూసిరి.

అరె నలుపు, తెలుపుల్లో చూసిరి.

అరె తెల్ల బట్టలాట చూసిరి.

అశ్లె బంతి బాలు ఆట చూసిరి.

తందానా.. తందాన తాన తందనాన.

వచనం: ఆ ఆటని ఎల్లా చూశారయ్యా అంటే-

వంత పాటగాడు: కళ్ళతో చూసారుగా. ఇంక చెప్పేదేముంది?

అలా కాదురా కొడకా. ఇలా చూసారు.

వంత పాటగాడు: ఎలా?

గేస్ స్టవ్ మండలేదురా

సై

పొయ్యిలో పిల్లి లేవలేదురా

సై

అన్నపానములు విడిచినారురా

సై

అందరూ ఒకచోట చేరినారురా

సై

సిక్సర్ కొడితే చిందులేసిరి

సై

ఫోర్ కొడితే పొంగిపోయిరి

సై

విక్కెట్ పడితే విజిల్సేసిరి

సై

అరెరెరెరెరె... చిందులేసిరా పొంగిపోయిరా

విజిల్స్ వేసిరా చప్పట్లు కొట్టిరా తందానా... తందాన తాన తందనాన.

వచనం: అలా భారద్దేశం యావత్తూ టి.విలకి అంకితమయిపోయి, పిల్లా పాప అనకుండా ఎవరికి వారు పక్కింట్లోనో, టి.వి. షాపుల్లోనో, తెలిసిన వాళ్ళింట్లోనో, తెలీని వాళ్ళింట్లోనో ఎక్కడో ఒక చోట టి.వి.లో జింబాబ్వే- ఇండియా, ఇండియా- వెస్ట్ ఇండీస్, వెస్ట్ ఇండీస్- బ్రిటన్, బ్రిటన్- ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా- పాకిస్థాన్, పాకిస్థాన్- ఇండియా ఆడిన ఎన్నో ఆటలు చూస్తున్నారు.

ఆహ అలా చూస్తూనే వున్నారు.

ఓహొ ఫేమిలీ ప్లేనింగ్‌కిది మంచి చిట్కా.

ఇంతలో ఏమైందయ్యా అంటే...

వంత పాటగాడు: ఏమయింది? దాహమయిందా నీకు

అరెరెరెరె సన్నీ గవాస్కర్ వచ్చెరా

సై

వీర విహారం చేసెరా

సై

కపిల్‌దేవుడు వచ్చెరా

సై

కసిగా ఆడిపారేసెరా

సై

రవిశాస్త్రి కూడా వచ్చెరా

సై

రవి తేజాడిలా ఆడెరా

సై

సిక్సర్ మీద సిక్సర్స్‌ని కొట్టిరా

సై

పరుగులెన్నో తీసెరా

సై

క్లీన్ బౌల్డ్ చేసెరా

సై

కేచ్‌లెన్నో పట్టిరా

సై

అరి వీర భయంకరులై ఆడిరా

సై

విజయం మనదే తథ్యంరా

విజయం మనదే తధ్యంరా

వరల్డ్ కప్ మనదేరా

వరల్డ్ కప్ మనదేరా

విజయం మనదే తధ్యంరా,

వరల్డ్ కప్ మనదేరా–

చప్పట్లతో పాటు కొందరు ఆ ఆఖరి పదాలకి గొంతు కలిపారు

"ఫ్రెండ్స్. జియా వుల్ హుక్‌గారీ వరల్డ్ కప్‌ని జాగ్రత్తగా పార్సెల్ చేసి పంపమన్నారన్న వార్త. అలా జరగకుండా అది మనదే అవాలంటే ఒక్కటే ఉపాయం" చెప్పాడు నాదకర్ణి.

"ఏవిటది?" వంత పాటగాడయిన కామేశ్వరరావు అడిగాడు.

"మనం అందరం వెంటనే భోజనాలకి లేవాలి"

అంతా భోజనాలకి లేచారు.

"భలే వుందిరా బుర్ర కథ. సినిమాకన్నా ఇదే బావుంది" చెప్పాడు వినాయకరావు.

వరల్డ్ కప్ మనకొచ్చేలా చేద్దాం పద" చెప్పాడు శాస్త్రి.

నాదకర్ణి రమణమూర్తి అక్కయ్య మొగుడు, వెరసి బావ. ఆయన చిన్నప్పుడు నాటకాలాడుతూ, అనేక మంది గొప్ప వాళ్ళలా ఇంట్లోంచి పారిపోయి చెన్నపట్నం చేరుకుని, అక్కడ పడరాని అనేక పాట్లు పడి, తన ఏభైఅరో ఏట డైరెక్టరనిపించేసుకున్నాడు. ఆ భోజనశాలలోకి ఆయన కూడా డ్రస్ మార్చుకుని ప్రవేశించాడు. పెద్ద వాళ్ళ పంక్తిలో కూర్చుని అందర్నీ పలకరించసాగాడు.

ఆయన తెలిసిన వాళ్ళని, తెలీని వాళ్ళని అందర్నీ పలకరించాడు. సినిమాల్లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నాననే భేషజం ఆయనలో అధికంగా కనపడింది.

"మధ్యాహ్నం మూడున్నర దాకా బాలయ్యతో షూటింగ్.. బాలయ్యంటాం లెండి మేం... బాలకృష్ణతో శ్రీదేవి కూడా వుంది అందుకని రాలేకపోయాను. ఈ పెళ్ళి పందిరి చూస్తుంటే ఎంతో ముచ్చటగా వుంది. మొత్తానికీ నీవు అదృష్టవంతుడివయ్యా, రమణమూర్తి. నీ పెద్దల్లుడు మంచివాడు. వాళ్ళ సంసారం సూపర్‌హిట్... ఇందాక ఆ కాఫీ ఎవరు కలిపారు. చక్కెర లేదు సూపర్‌ఫ్లాప్... ఏమోయ్ పెళ్ళయి ఏడాదయింది. ప్రొడక్షన్ నెంబర్ ఒన్ ఎప్పుడు... ఏమ్మా కడుపుతో వున్నావుటగా పిన్ని చెప్పింది, రిలీజ్ డేట్ ఎప్పుడు?... అబ్బా! హవుస్‌ఫుల్. ఈ డిన్నర్‌కి వచ్చినంత కలెక్షన్ నా కొత్త సినిమాకి వచ్చి వుంటేనా. . మా పెద్దబ్బాయిని సీడెడ్ ఇచ్చాం, చిన్నబ్బాయిని రాయలసీమ. ఆఖరబ్బాయిని నైజాం ఇవ్వాలనుకుంటున్నాం. అంటే మా రమణమూర్తి రెండో కూతురు ఆదికి... ఈ దోసావకాయ క్లాస్‌కి బాగా పట్టేలా చేసారు లడ్డూలు మాత్రం ఏ పెళ్ళిలో అయినా మాస్ కోసమే... బావుంది, బావుంది. ఫ్లాష్‌బేక్‌లో సంసారం. ఇప్పుడు పెళ్ళి హాయిగా కాపురం చేసుకోండి. ఇవే నా ఆశీర్వచనాలు మీ ఇద్దరికీ... సింగిల్ టేకేనా? మరో గారె వేసుకోవయ్యా మగడా. పెళ్ళికొచ్చాక ఒకే ఒక్క గారె తినడం అమర్యాదోయ్... వంకాయ కూర ఎబోవ్ ఏవరేజ్... పులుసు ఏవరేజ్... పెరుగు మాత్రం పిచ్చ హిట్. పాల డిపో పాలే తోడేసారా? . ఏ అమ్మాయ్? నీ కొడుక్కేం టైటిల్ పెట్టావ్? ఇంతకీ రమణమూర్తి షూటింగ్ కూడా వుందా?" ఆయన సినిమా భాషలో మాట్లాడటానికి అలవాటు పడిపోయి వెయ్యడుగుల డైలాగ్‌లో అయిదు వందల అడుగుల సినిమా మాటలు, అవీ ఇంగ్లీషవి, వుపయోగిస్తుంటాడు.

"షూటింగ్ ఏమిటి?" అడిగాడు రమణమూర్తి.

"అదేనయ్యా మగడా. శోభనం."

"రేపు వుదయం పన్నెండున్నరకి"

"శోభనం ఎక్కడయినా రాత్రిళ్ళు ఏర్పాటు చేస్తారు. పగలా?" ఆశ్చర్య పోయాడాయన.

"మంచి ముహూర్తం పగలే వుందన్నారు శాస్త్రులుగారు. ఆయన ఇది అశాస్త్రీయం కాదన్నారు."

"వాళ్ళకిద్దరు పిల్లలు పుట్టాక అతగాడు ఆపరేషన్ చేయించు కున్నట్టున్నాడు?"

"అవును."

"ఇంకెందుకు శోభనం?"

"పెళ్ళి తర్వాత శోభనం చేయాలని శాస్త్రం చెప్తోంది కాబట్టి."

"కట్ చేస్తే మావాడి పెళ్ళి గురించి కూడా రేపు నేను వెళ్ళేలోగా ఓసారి మాట్లాడుకుందాం".


"నేనే ఆ మాట చెప్దామనుకుంటున్నాను బావా" చెప్పాడు రమణమూర్తి

"నా షూటింగ్‌కి క్లేష్ రాకుండా వుండాలంటే జనవరిలో ముహూర్తాలు చూడటం బెటర్. ఈ పిక్చర్ ఫినిష్ అయిపోతుంది. నెక్స్ట్ పిక్చర్‌కి స్టోరీ డిస్కషన్ చేసుకుంటాను."

"అలాగే. ఈ హడావిడి రేపటికి తగ్గిపోతుంది. నింపాదిగా మాట్లాడుకుందాం" చెప్పాడు రమణమూర్తి.

"వంటకాల్లో ఏదో ఎన్.జి. కాదు. అది పెళ్ళికి కూడా ఈ వంటవాళ్ళనే మాట్లాడు."

"ఎన్.జి. అంటే?"




"ఓకే కాని షాట్‌ని ఎన్.జి. అంటాం".

"అలాగా. రాజమండ్రి వాళ్ళు."

"సీడెడ్ అన్నిటికీ బంగారమే. ఇక్కడ నా కాల్‌షీట్ అయిపోయింది మళ్ళీ రేపు కలుద్దాం".

"నీదంతా హడావిడే ఎప్పుడూ".

"ముప్ఫై రోజుల్లో సినిమా తీసి చూడు నీకే తెలుస్తుంది" నవ్వాడాయన.

అందరి భోజనాలయ్యాక ఆదిలక్ష్మి, తమలపాకులు, ఎర్ర సున్నం, త్రివేణి వక్కపొడి వున్న స్టీల్ పళ్ళెన్ని అందరి దగ్గరికి తెసుకెళ్ళసాగింది.

కామేశ్వరరావు దగ్గరకి కూడా.

"నీవు కిళ్ళీ కట్టివ్వు ఎలా వుంటుందో చూస్తాను" అడిగాడు కామేశ్వరరావు నవ్వుతూ.

"ఓ మాటడగనా?" అడిగింది ఆదిలక్ష్మి కిళ్ళీ కడుతూ.

"జర్దా అలవాటుందా అనా? సినిమా వాళ్ళలో చాలా మందికి అది లేందే పని చేయలేరు. నేను సినిమా వాణ్నే మరి."

"నాన్న చెప్పినట్టు నీవు శుభ్రంగా వుద్యోగం చేసుకోవచ్చుగా. ఆ సినిమా ఇండస్ట్రీలో ఎందుకు వుంటావ్!"

"ఉంటే ఏం?"

కొత్త శీర్షిక ప్రారంభం

# నాటి పెళ్ళి ముచ్చట్లు

## మంత్రిగారి అల్లుడు

నాకు 1969లో డి.ఎఫ్.ఓ.గా పని చేస్తున్నప్పుడు పెళ్ళి అయింది. మా పెళ్ళి అయిన తరువాత మామగారు (అప్పుడు ఆయన మినిస్టర్‌గారు లేండి) రిసెప్షన్ ఇచ్చారు. ఆ రిసెప్షన్‌కు అందరితో బాటు మా బాస్ అయిన చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కూడా వచ్చారు రిసెప్షన్ తరువాత ఆ రష్‌లో ఆయనకు కళ్ళీ దొరకలేదు అందువలన పెళ్ళి కొడుకు ప్లస్ సబార్డినేట్ అయిన నాకు ఆర్డర్ ఇచ్చారు. నేను ఎంత మందిని అడిగినా ఎవ్వరూ లెఖ్ఖ చేయలేదు. నన్ను ఇంకా అక్కడ ఎవరు గుర్తు పట్టలేదు.




అప్పుడు వెంటనే మాకు రిసెప్షన్‌లో మెళ్ళో తగిలించిన దండలు మెడలో వేసుకొని స్టయిల్‌గా "కిళ్ళీ" అని అరిచాను. అప్పుడు నా దండలనిబట్టి అందరూ గుర్తుబట్టి- ఒక పది మంది తెచ్చి ఇచ్చారు- ఆ కిళ్ళీ తీసుకు వెళ్ళి మా బాస్‌కు సమర్పించాను.

ఇదండి. దండల మహత్యం.

దండలకు వున్న గొప్పతనం మినిస్టర్‌గారి అల్లుడికి లేకపోయింది. మామగారు కీ. శే. శ్రీ తోట రామస్వామి గారు గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా పని చేశారు.

-కె. సుబ్బారావు, ఐ.ఎఫ్.ఎస్.,
విజయవాడ.

## మరదలి కొంటె చేష్ట



మే 26, 1985న నా పెళ్ళి జరిగింది. తిరుపతిలో పెళ్ళి తతంగం ముగించుకొని మా అత్తగారూరైన 'మెదక్' వెళ్లాము. చుట్టాలందరితో పాటు నేను కూర్చునియున్నాను. దాహం అయితే మా చిన్నత్త కూతురైన కుమారిని పిలిచి మంచి నీళ్లిమ్మన్నాను. ఇంట్లోకి వెళ్ళి కొంచెం ఆలస్యంగా తెచ్చింది. ఆ ఆలస్యంలోని అంతర్యాన్ని నేను గ్రహించలేకపోయాను. బాగా దాహం అవుతుందేమో గబగబా రెండు గుటకలు వేసాను. అంతే నా తల తిరిగిపోయింది. నా ఎదురు మంచం మీద కూర్చున్న చుట్టం మీద ఊశాను మూడో గుటక వేద్దాం అనుకున్న నీళ్ళు. నా పరిస్థితి గమనించి మా అత్తగారు "ఏమి కలిపావేవాటిల్లో" అని అడిగింది. ఉప్పు, మిరియాల పొడి కలిపానని చెప్పింది. అందరూ నవ్వటం మొదలెట్టారు. నాకుమాత్రం కోపం వచ్చింది. కాని ఆ సమయంలో

## వినాయకరావు పెళ్ళి


"నాకిష్టం లేదు."

"పెళ్ళి కాకుండానే సాధింపు మొదలెట్టావా? ఇలాంటివి నా దగ్గర పనికిరావ్. అని ల్మల్నాడ్ అంతటి వాణ్ణవ్వాలన్నది నా కోరిక. కనీసం గోపాలరెడ్డి దగ్గర అసిస్టెంట్‌గా పని చేసినా చాలు. కేమెరామన్‌కి కూడా తెలుగు తెర మీద విలువని సంపాదించి పెట్టారాయన."

"అవుట్ డోర్‌లకెళ్తుంటావు. నన్ను తీసుకు వెళ్ళడం కుదరదు. పైగా జర్దా వేసుకోవాల్సి వస్తుంది. షూటింగ్ వున్నప్పుడల్లా".

"పోనీ వేలులా ముక్కుపొడుం అలవాటు చేసుకోనా?"

"నాకు పొగాకు వాసన ఏ రూపంలోనైనా పడదు. ఎల్.ఐ.సి.లో చేరతావా అప్లికేషన్స్ తెప్పిస్తాను".



"మద్రాస్‌లో కెమెరా డిపార్ట్‌మెంట్ విడిచి పెట్టి ఇంకే పని చేయను, చేయలేను."

"నీకు మందు అలవాటుందా?"

"డ్రగ్సా? ఛీ."

"మందంటే లిక్కర్".

"ఏదో... ఎప్పుడయినా"

"అమ్మాయ్ తమలపాకులు పట్రామ్మా! మీరే తాంబూలాలు పుచ్చుకోకూడదు, పెద్దలున్నాం. పిలిచారు ఆదిలక్ష్మి బాబాయి. వెంటనే ఆయన దగ్గరకి వెళ్ళింది ఆదలక్ష్మి.

మర్నాడు వుదయం శోభనం హడావిడి పిల్లలందర్నీ మార్నింగ్‌షోకి తీసుకెళ్ళే బాధ్యత ఆదిలక్ష్మి మీద పడింది. ఆ సాయంత్రం తల్లితో చెప్పింది ఆదిలక్ష్మి.

"కాముడికి నాకూ నిశ్చితార్థం అనుకుంటున్నారు నాన్నగారు, నాదకర్ణి. ఆ సినిమా వాళ్ళతో తిరిగే కాముడు నాకొద్దమ్మా".

"అలా అంటే ఎలాగే? చిన్నప్పటినించి అనుకున్న మాటేగా. నాన్నగారికీ సంగతి తెలిస్తే చిందులేస్తారు"

"నేను కాముణ్ణి చస్తే చేసుకోను."

"ఎందుకని?"

పెళ్ళయ్యాక జరగచ్చునుకునే తన భయాలన్నీ తల్లికి వివరించింది. కొన్ని పత్రికల్లో తను చదివిన అనేక వదంతులని వుదాహరణగా చెప్పింది.

"ఇంత కాలం ఎందుకు చెప్పలేదు?" అడిగింది కనకమహాలక్ష్మి.

"వదంతులని ప్రచారం చేయకూడదని".

"అది కాదు. కాముడి సంబంధం నాకిష్టం లేదని"


"అలా చెప్తే ఇండైరెక్ట్‌గా నాకీ పెళ్ళి చేయండి అని గుర్తు చేస్తున్నానను

పని చెయ్యదని గ్రహించి నేను కూడా బలవంతంగా నవ్వేశాను.

—పుట్టి కృష్ణ ప్రసాద్,
పిల్లంగోళపాలెం

## కోతులతో సంగ్రామం

మా పెళ్ళి యాదగిరి గుట్టలో జరిగింది. మేము తీసుకొన్న విడిదిలో పెళ్ళి కాగానే అందరికీ భోజనాలు పెట్టడం జరిగింది. అందరి భోజనాలు కాగానే మిగిలిన పదార్థాలను గిన్నెలలో సర్ది ఓ గదిలో పెట్టారు. ఎవరి పనులలో వారు హడావిడిగా వున్నారు. ఇంతలో ఎక్కడ నుంచో ఓ కోతుల గుంపు వాటి పిల్లలతో సహా వచ్చి హాయిగా మగపెళ్ళి వారిలాగ దర్జాగా ఆ గిన్నెల మూతలు తీసి పదార్థాలను పంచుకొని తినసాగాయి. వాటిని ఎలా వెళ్ళగొట్టాలో అర్థంకాక




అందరూ వింతగా భయంగా చూడసాగారు. ఇంతలో మా హీరో గారు అకస్మాత్తుగా లేచి వాటిని అతి చాక చక్యంగా బయటకు వెళ్ళ గొట్టారు. ఆ పోరాటంలో చేతులకు ఒకటి రెండు చోట్ల గాయాలు కూడ అయ్యాయి అనుకోండి అది వేరే సంగతి. ఆయన అలా పెళ్ళికొడుకు వేషంలో కోతులతో చేసిన సంగ్రామం నాకు మాత్రం భలే తమాషాగా అనిపించింది.


—ఆర్. శేషమాంబ,
సికింద్రాబాదు

## పెళ్లి కొడుకు లేకుండా పెళ్లా?

మా పెండ్లి అయిన తరువాత మూడు రాత్రులకు మా వూరు పాలపర్రు (గుడివాడ తా.) వచ్చాము. మా అక్క కూతురు (మా ఆవిడకు అన్న కూతురు) 7-8 సం.ది మా పెళ్లి గురించి నాతో మాట్లాడుతూ ఉంది.

మామయ్యా, నేను మా అత్తయ్య పెళ్లికి బళ్లారి వెళ్లాను. చాలా బాగా ఉంది. తలంబ్రాలులో ఎర్ర చీమలు ఎక్కాయి మా అత్తని బాగా కుట్టేశాయి. పెండ్లి పీటల మీదే భలే డాన్సు చేసిందిలే మా అత్తయ్య అంది. అందరం నవ్వుకున్నాము.

మరి నేనెక్కడున్నానే అప్పుడు




అన్నాను. ఏమో మరి. నీవెక్కడ ఉన్నావో. నీవు పెళ్లికి రాలేదుగా అంది. ఇంతలో మా తమ్ముడు (ఎం.ఎస్.సి.) అహ ఏమి బుర్రే నీ బుర్ర. ఫారిన్ మేడ్ బుర్ర అన్నాడు. అందరం కడుపుబ్బ నవ్వుకున్నాము. అవునులే మీ అత్తలు, మీరూ పెండ్లి కొడుకులు లేకుండానే పెళ్లిళ్లు చేసుకుంటారు అని మా అక్క హాస్య మాడింది.

ఈ సంఘటన గుర్తు వచ్చినప్పుడల్లా నవ్వుకుంటాము.

—సి. హెచ్. నాగేశ్వరరావు,
బళ్లారి. □

కుంటారని".

"రేపు తిథి, నక్షత్రం బావుందనుకున్నారు ఇందాకే".

మర్నాడు వుదయం కనకమహాలక్ష్మి భర్తతో చెప్పింది.

"ఇవాళ తాంబూలాలనుకున్నామా? అమ్మాయికి ఇబ్బంది వచ్చి పడింది. మరో అయిదు రోజుల దాకా కుదరదు."

"అయ్యో. వాళ్ళు అయిదు రోజులు ఆగరే. ఎలా?"

"ఇంకోసారి చేద్దాం. ఆయనకి చెప్పండి".

"నిజమే. మనం మాత్రం ఏం చేయగలం?"

ఆ విధంగా ఆదిలక్ష్మి తాంబూలాలని తాత్కాలికంగా ఆపగలిగింది. పెళ్ళయిన నాలుగో రోజు రాత్రి బస్సులో పిల్లలతో రాజమండ్రి బయలుదేరారు స్వరాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు.

లెక్క చూసుకుంటే రమణమూర్తి చాదస్తానికి, అంటే శాస్త్రీయవివాహానికి. ఇరవైనాలుగువేల రూపాయలు ఖర్చయింది.

"కట్నం ఖర్చు తప్పింది కాని మిగతా అంతా పెళ్ళిలా చేసాం." చెప్పింది కనకమహాలక్ష్మి.

"నీ బొంద పెళ్ళిలా ఏమిటి? పెళ్ళే చేసాం."

"వాళ్ళకిదివరకే పెళ్ళయింది కదండి."

"ఊహు. మనమ్మాయిని వెంకటేశ్వర్లు వుంచుకోవడం అయింది ఇంత కాలం. ఇప్పుడు పెళ్ళయి భార్యా భర్తలయ్యారు."

"శివ శివ. అవేం మాటలండి."

"అందుకేగా ఇంత ఖర్చు చేసింది. పోన్లే, కన్యాదాన ఫలం దక్కింది. అంతే చాలు."

"ఇక ఆదిని కూడా ఓ ఇంటి దాన్ని చేస్తే మనం గట్టెక్కినట్లే. కృష్ణా, రామా అనుకుంటూ కాలక్షేపం చేయొచ్చు."


"మనం శైవులం. శివ శివ అనుకుంటూ కాలక్షేపం చేయాలి" కసిరినట్లుగా చెప్పాడు రమణమూర్తి.

* * * * *

స్వరాజ్యలక్ష్మి వివాహం అయి వారం దాటింది. క్రమంగా ఇల్లు సర్దుమణిగింది. పెళ్ళికొచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు. ఒకరిద్దరు మరి కొంత కాలం వుండి తమ ఆడపిల్లలకి పెళ్ళి సంబంధాలు వెదుకుదాం' అనుకున్నారు. కాని అలవాటు లేకుండా తక్కువ నీళ్ళతో ఎక్కువ రోజులు బ్రతకడం కష్టం అని నిశ్చయించుకుని అయిష్టంగానే వెళ్ళిపోయారు.

ఆదిలక్ష్మికి రికార్డింగ్ లేకపోయినా ఓ రోజు ఆలిండియా రేడియోకి వెళ్ళింది. తన వుత్తరానికి వై. వి. రావ్‌నించి సమాధానం వచ్చిందేమో కనుక్కోడానికి.

ఆ సెక్షన్ హెడ్ నీలి రంగు కవర్ ఇచ్చి చెప్పాడు.



# వినాయకరావు పెళ్ళి

"మీ అక్కయ్య పెళ్ళికి వచ్చినప్పుడు నీకు పరిచయం చేయమని ఒకతను కోరాడమ్మా. నిన్ను చూపించాను. మాట్లాడావా?"

"చాలా మంది మాట్లాడారండి. పెళ్ళి హడావిడిలో గుర్తు లేదు."

"నీ పేరు శృతి అని అతనికెలా తెలుసో? నీకూ, నాకూ, మీ అమ్మకు, మేరీకి తప్ప ఇతరులకి ఈ రహస్యం తెలీదన్నావుగా?"

"శృతి అని అడిగాడా?" ఆశ్చర్యంగా అడిగింది ఆదిలక్ష్మి.

"అవును."

ఎవరో మరి. నాతో ఎవరూ మాట్లాడలేదండి."

"నీ టి.వి. ప్రోగ్రాం గురించి ఏం చేసావ్?"

"మా నాన్నగారిని అడగాలంటేనే భయం. నా పెళ్ళయ్యాక మా ఆయన అంగీకారంతో పాడతాను" చెప్పింది ఆదిలక్ష్మి.

చిన్నగా నవ్వి అడిగారాయన.

"అయితే సంబంధాలు వెదకనా!"

బదులుగా ఆదిలక్ష్మి చిరు నవ్వు నవ్వింది. బయటికి వచ్చాక కవరుని చింపి పుత్తరాన్ని బయటకి తీసి మడతలు విప్పింది.

హైదరాబాద్

డియర్ కుమారి శృతిగారూ,

మీరు రాసిన సమాధానం అందింది. మెనీ మెనీ థాంక్స్. నా స్నేహాన్ని అంగీకరించినందుకు సంతోషంగా వుంది. మళ్ళీ మీ పాటని రేడియోలో వినే అదృష్టాన్ని ఎ.ఐ.ఆర్. వాళ్ళు ఎప్పుడు కలిగిస్తారా అని రోజూ ఆశతో లలిత సంగీత కార్యక్రమం వింటున్నాను. మీ గళంలో దేముడు అమృతం నింపి పంపాడనిపిస్తుంది, మీ పాత పాటలని వింటూంటే ముఖ్యంగా 'అరుదయిన అలుక నగు మోములొ కులక'

మీరు ఫోన్ చేస్తారని ఎదురు చూసాను కాని మీ నించి ఫోన్ రాలేదు. నంబర్ రాయడం మర్చిపోయాననుకుంటా. కింద రాస్తున్నాను. మా అక్కయ్యకి సంగీతం నేర్పించారు మా నాన్నగారు. చిన్నప్పుడు దగ్గరే కూర్చుని అది నేర్చుకోవడం వినడం వల్లనుకుంటాను నాకీ పాటల పిచ్చి.

ఈమధ్య నాకు తెలిసిన వాళ్ళ పెళ్ళయింది. ఆ పెళ్ళికిగాని మీరు హాజరయ్యారా? ఎర్ర చీర కట్టుకుని వచ్చారా? దీనికి సమాధానం రాయండి. ఒకే వూళ్ళో వున్నాం. ఎప్పుడయినా ముఖా ముఖీ కలుసుకుందాం అని వుంది. వచ్చే గురువారం నా పుట్టినరోజు. మీకు వీలుంటే బిర్లా టెంపుల్‌కి రండి. తెల్ల బట్టలు వేసుకుంటాను. జేబులో మీరు రాసిన కవర్ (మీ చేతి వ్రాతని గుర్తు పట్టగలరుగా) వుంటుంది వస్తారని ఆశిస్తూ, నమ్ముతూ—

మీ

వై. వి. రావ్.

పోస్ట్‌బాక్స్ నంబర్ 9909,
హైదరాబాద్ - 500 001

ఆ వుత్తరాన్ని చదివి, అందులోని ఫోన్ నంబర్‌ని చూసింది. అతనికోసారి ఫోన్ చేస్తే ఏమవుతుంది? అనుకుంది. మళ్ళీ స్టేషన్‌లోకి వెళ్ళింది.

"ఓసారి ఫోన్ చేసుకుంటానండీ" కోరింది.

"అలాగే" చెప్పారాయన.

ఆ నంబర్‌ని డయల్ చేసింది. అవతలి వైపు ఫోన్ ఎత్తగానే చెప్పింది ఆదిలక్ష్మి.

"హలో, నాపేరు శృతి. వై. వి. రావుగారితో మాట్లాడాలి. కనెక్షన్ ఇస్తారా?"

"జస్ట్ ఎ మినిట్" అవతలి నించి వినిపించింది.

ఆదిలక్ష్మి వూపిరి బిగబట్టి అతను లైన్‌లో రావడానికి వేచి వుంది. ఏం మాట్లాడాలా అని ఆలోచిస్తూ. ఆమెకి ఎంతో ఎక్సయిటింగ్‌గా కూడా వుంది.

**(ఇంకా ఉంది)**

## మగవాడే పగవా డంటున్న షేర్ హైట్!

అమెరికాలో స్త్రీ పురుష సంబంధాలమీద పుస్తకాలు రాసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నది షేర్ హైట్. గతంలో ఆమె రాసిన 'ది హైట్ రిపోర్ట్, ఎ నేషన్ వైడ్ స్టడీ ఆన్ ఫిమేల్ సెక్సువాలిటీ', 'ది హైట్ రిపోర్ట్ ఆన్ మేల్ సెక్సువాలిటీ' అనే రెండు పుస్తకాలు ఆమెకు ఎనలేని కీర్తిని, డబ్బును తెచ్చిపెట్టాయి. ఇప్పుడామె రాసిన మూడో పుస్తకం 'విమెన్ అండ్ లవ్ ఎ కల్చరల్ రెవల్యూషన్ ఇన్ ప్రోగ్రెస్' తీవ్రమైన సంచలనాన్ని రేకెత్తిస్తున్నది. 4500 మంది అమెరికన్ మహిళలను సర్వే చేసి రాసిన ఈ 923 పేజీల పుస్తకంలో స్త్రీలకు పురుషులపట్ల తీవ్రమైన



ద్వేషం ఉన్నదని ఆమె తేల్చి చెప్పారు. 44 ఏళ్ళ వయసుగల షేర్‌హైట్ స్త్రీ పురుషుల మధ్య తలెత్తుతున్న సమస్యలన్నిటికీ మూలం పురుషులే నని తేల్చడానికి ఈ పుస్తకంలో ప్రయత్నించారు....

## తల్లీ కూతుళ్ళ స్వరసమ్మేళనం

అమెరికన్ కంట్రీ మ్యూజిక్ అసోసియేషన్‌వారు అత్యుత్తమ అమెరికన్ గ్రామీణ సంగీతానికి ఇచ్చే బహుమానాన్ని ఈ సంవత్సరం ఒక తల్లీకూతుళ్ళు గెలుచుకున్నారు. తల్లి పేరు నౌమిజడ్. నలభై సంవత్సరాలు. కూతురి పేరు వైనోన్నా. ఇరవైరెండు సంవత్సరాలు. "చాలా మధురమైన, బ్లూ గ్రాస్, రాక్, సాంప్రదాయ జానపద స్వరాలు దాదాపు మిశ్రమమయ్యాయని అనిపించే సంగీత ధ్వనులలో వైనోన్నా గొంతులోంచి వెలువడే విషాద స్వరాలు, నౌమి గొంతులోని లోతైన సన్నని స్వరాలు కలిసిపోతాయి" అని పీపుల్ పత్రిక రాసింది...



## అవివాహిత మాత!

అవివాహిత ఎపిస్కోపల్ సన్యాసిని రెవరెండ్ వెస్లీ నార్త్‌రప్‌కు మాతృత్వ కాంక్ష కలిగింది. మతాచారం ప్రకారం వివాహం చేసుకోగూడని ఈ 40 సంవత్సరాల మహిళ మధ్యే మార్గంగా 1985లో కృత్రిమ గర్భధారణకు నిశ్చయించుకుంది. ముగ్గురు వేరు వేరు దాతల నుంచి సేకరించిన వీర్యంతో తన గర్భాశయంలో కృత్రిమ గర్భధారణ చేయించుకుని కూతుర్ని కన్నది. ఆ దాతలలో ఇద్దరు క్రైస్తవ మత బోధకులే. చిత్రంలో ఆమెను తన 15 నెలల కుమార్తె ఇవాన్‌తో చూడవచ్చు...



## అంతా ఆశ్చర్యకరమే!

ఎంత ఆశ్చర్యకరంగా ఆయనను తొలగించారో, అంతే ఆశ్చర్యకరంగా ఆయనను పునర్నియమించారు. ఢిల్లీ పోలీసు కమిషనర్ వేద్ మార్వాను నవంబర్ 23 నుంచి సెలవుపై వెళ్ళి పొమ్మని కోరినప్పుడు అందరూ అది తొలగింపనే భావించారు. కాని పదిహేను రోజుల సెలవు ముగిసి డిసెంబర్ 7న ఆయన తిరిగి తన పాత పదవిలోనే చేరారు. ఐతే ఇది వేద్ మార్వాను క్షమించి తిరిగి తీసుకోవడం కాదని, గతంలోని తొలగింపుల వలెనే ఈ తొలగింపు కూడా ప్రధానికి అపప్రథను తెచ్చే



అవకాశం ఉన్నది గనుక తిరిగి తీసుకున్నారని ఒక కథనం. వేద్ మార్వా పునర్నియామకానికి ప్రయత్నించిన వారిలో విదేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కె. నట్వర్‌లాల్ కూడా ఉన్నారు.... □



# ఈకాలం పిల్లలు....

## కె. నాగేశ్వరి

దుస్తుల గురించి మాట్లాడడం అందరికీ అలవాటే! అయితే కొందరు సాధారణంగా ఆడపిల్లలు అందునా కాలేజీకి వెళ్ళే పిల్లలు ఎదుటి వారి దుస్తులను చూసి ఏదో అంటుంటారు. సాధారణంగా బాగున్నది ముఖం మీద మెచ్చుకునే అలవాటు వీరి కుండదు.

"అరే ఏమిటా చీర అలా ఉంది. ఏమిటీ డ్రస్సు ఇంత అసహ్యంగా కుట్టించారు" అంటూ. ఆ అనడం ఎంత అసహ్యకరమైన అలవాటో వారికి తెలియదు. ఎదుటి మనిషి సంబరంగా ముస్తాబైతే ఎలా వారిని కించపరచి ఏడుపు ముఖం పెట్టించాలా అనే యావ కొందరికి మరీ హెచ్చు స్థాయిలో ఉంటుంది.

మధ్య తరగతి గృహిణులు పిల్లలూ, భర్తా ఆఫీసుకు వెళ్ళాక కొంచెం సేపు ఈతిబాధలు వెళ్ళబోసు కుంటారు. తరువాత పెళ్ళిలో పెట్టిన బట్టల దగ్గర్నుంచీ, తాము ఇన్‌స్టాల్‌మెంటు లేక అరువు లేదా రిబేటులో షాపులో ఎలా కొన్నదీ వర్ణిస్తారు. ఒకరి మీద ఇంకొకరు పోటీ పడకుండా వారు కొన్నది వీరికీ, వీరు కొన్నది వారికీ చెప్పుకున్నంత వరకూ ప్రమాదం ఉండదు. ఎటొచ్చీ పిల్లలకు అదీ కొంచెం చీర కట్టుకునే వయసు దగ్గర పడిన పిల్లలతో నే చిక్కు వస్తుంది.

మగపిల్లలు కూడా ఇటీవల సీతాకోక చిలుక రంగుల్లాగ దుస్తుల వ్యామోహం పెంచు కుంటున్నారు. దీనికి కొంత కారణం మన ఆటగాళ్ళు, మోడల్సు, ఆడవారి కంటే ఫోజులు కొడ్తూ పెద్ద పెద్ద సంస్థలకి అడ్వర్టయిజుమెంట్లు ఇవ్వడం. అంతెందుకు మొన్న మన దేశానికి రిలయన్సు కప్పు పోడానికి కారణం మేటి ఆటగాడు దుస్తుల కంపెనీకి మోడలుగా ఉండడంపై చూపిన శ్రద్ధ ఆటమీద చూపక పోడమని అతగాడికి అత్యంత అభిమాను లైనవారే వాపోతున్నారు. ఒక మోడల్‌కు అంతంత మొత్తం ఇచ్చిన ఆ దుస్తుల కంపెనీ ఏం నష్టపోదు. ఎందుచేత నంటే రిలయన్సు కప్పు పోయిందన్న దుఃఖము క్షణ మాత్రమే! మళ్ళీ అదే సాయంత్రం అడ్వర్టయిజుమెంటు చూసి "హబ్బ!"

## దుస్తుల వ్యామోహం!


అనుకుంటారు మన కుర్రకారు.

ఆడపిల్లలు దుస్తులు ధరించడంలో పొదుపు పాటిస్తుంటే మగపిల్లలు లూజు చొక్కాలు ధరించి మరింత వృధా పెంచారు. ఇలా ఈ వెర్రి వ్యామోహాలు చూస్తుంటే తల్లి తండ్రుల బుర్రలు గిరగిరా తిరుగు తున్నాయి. చాకళ్ళు తగ్గారని ఆడపిల్లలు లంగాలు, ఓణీలు. వాటికి ఇన్నర్స్‌కి ఇవన్నీ దండగని మగవారిలాగే టెరీకాట్ దుస్తులు చుడీదార్‌లా కుట్టిస్తున్నారు. ఇంటికి రాగానే మీద నుండి క్రింది వరకూ ఉండే నైటీలు వేసుకుంటున్నారు. ముఖ్యంగా తల్లి తండ్రులకి పొదుపు చెయ్యడానికే ఆధునిక వస్త్రధారణ నచ్చుని వారు కూడా వీటికి ధరిస్తున్నారు. పట్టు లంగాలు, ఖరీదైన ఇతర డ్రెస్ మెటీరియల్సు వెనక్కి నెడుతున్నారు. ఈ ఖరీదైన కంపెనీలని ప్రస్తుతం మగపిల్లలే పోషించ డానికి కంకణం కట్టుకున్నారు. డిగ్రీ పూర్తి చేసి వీరి స్వంత సంపాదనతో ఒక్క డ్రెస్సు కుట్టించుకుంటే అప్పుడు గుడ్లు గూట్లో కొస్తాయి.

వీటికి కారణం యాక్షన్ చిత్రాలా! ఒకప్పుడు నవలల్లో నాయకుడి భుజాల తీరు, చెంపలూ, ముక్కు, కళ్ళు వర్ణించేవారు. ఇప్పుడతను ఏ కంపెనీ మోడల్‌లా సింగారించు కున్నాడో, ఎలా గడ్డం పెంచాడో, చింపాంజీకి తమ్ముడిలా హెయిర్ స్టైయిల్ ఉందా లేదా, అనుకుంటున్నారు. ఇంతా చేస్తే ఆ వేషం ఏ సర్కస్ నుండో పారిపోయి వచ్చిన బఫూన్లకి తీసిపోదు. మెంటల్ హాస్పటల్ పేషెంటు గెటప్‌లో కొంద -రుంటారు. ఇంకొందరు పిల్లలు జడుసుకునే బూచాడులా ఉంటారు. అమ్మాయిలకి వీరెలాగ కనిపిస్తారో వారికే తెలియాలి.

ఒకప్పుడు వయసులో ఉంటే కఱ్ఱకాకి అయినా అందంగానే ఉంటుంది అనేవారు. ఇప్పుడలా అనిపించదు. సరిఅయిన గెటప్‌తో ఉంటే లేని అందం వస్తుంది. పిచ్చి కళలు పోతే ఉన్నది మరుగున పడుతుంది అని పిస్తుంది. పిచ్చెక్కించే హోరుతో పానీయాల అడ్వర్టయిజు మెంట్లు. వళ్ళు బిగించి, మొహంగిడసగా పెట్టుకుని మోపెడ్లు, స్కూటర్ల అడ్వర్టయిజు మెంట్లు చూసి చూసి ఇలా వెర్రి కుదిరింది రోకలి తలకి చుట్టూ అన్నట్లు అయ్యారా అనిపిస్తుంది. ఆడవారి అడ్వర్టయిజు మెంట్లు మాత్రం చూసేట్టుండవు. అందులో ఆకర్ష ణేముందని ఆడపిల్లలు అనుకరిస్తారు. నాలుగు రకాల గుడ్డలు తలకి ఒంటికి చుట్టుకొని గుడ్డెద్దు చేలో బడ్డట్టు ఎక్కడికో ఓ అమ్మాయి వెళుతూంటుంది. అది చూసిన మెదడున్న అమ్మా యెవరూ ఆ దుస్తులు కొనడానికి ఎగబడదు. అలాగే ఇంకో ప్రఖ్యాత మిల్లువారి అడ్వర్టయిజుమెంట్లో అతి హుందా అయిన అబ్బాయి చుట్టూ పిచ్చి ముఖాల్లాంటి ఆడపిల్లలు. ఇవి చూసి రాను రాను మగపిల్లలకే అందం ప్రధానం, మగవాడ్ని ఆడది నచ్చాలి అనే సంప్రదాయం వచ్చినా ఆశ్చర్య పోనక్కర్లేదు. ఇప్పటికే అమ్ముడు పోతున్న అబ్బాయిలు తమ అందం ఆకర్షణ పెంచుకొని ఇంకా ధర పలికించ వచ్చును.

ఏమాత్రం ఇంగితం తల్లి తండ్రులకు లేదా ఫ్రెండ్సుకు, గురువుకి ఉన్నా మగవాడికి నిరాడంబరతే హుందా నిస్తుందని తెలియ జెప్తే బాగుంటుంది. వెర్రి తలలు వేసే ఈ అడ్వర్టయిజు మెంట్లు పద్ధతి మార్చాలి. లేదా పిల్ల లైనా వీటికి ప్రాముఖ్యత ఇవ్వడం తగ్గించాలి. □





సన్నీ హోమియోపతి షాంపూ. అందమైన శిరోజాలకు ప్రకృతి కానుకని అది మీకు అందిస్తుంది. ఆర్నికా
ఈ మూలిక మీ శిరోజాలను శుభ్రపరచడమేకాక, టానిక్‌గా కూడా పనిచేస్తుంది. జుట్టు రాలిపోవడాన్ని, చుండ్రుని మృదువుగా, సహజంగా అదుపు చేస్తుంది.
వీటన్నింటికి మించినది ఏమిటంటే, సన్నీ యొక్క కండీషనర్. వెంట్రుకలు చిక్కు తొలగిస్తుంది. మీ జుట్టుని సిల్కులా చేసి మంచి అదుపులో ఉంచుతుంది. సన్నీకి గల ప్రత్యేకమైన ఫ్రెంచ్ సువాసనని కూడా మీరు మెచ్చుకుంటారు !
ఉత్తమ ఫలితాలు ఉండేందుకు సన్నీ ఆర్నికా హెయిర్ ఆయిల్‌ని బాగా తలకు అంటేలా రాయండి 1-2 గంటలు ఆగి, ఆ తరువాత సన్నీ ఆర్నికా షాంపూని తడి జుట్టుకి పట్టించండి నురగ వచ్చేలా రుద్దుకోండి నీళ్ళతో జుట్టు బాగా కడుక్కోండి
ఉత్పత్తి చేసినవారు
బాక్సన్ హోమియో ఫార్మసీ ప్రయివేట్ లి.,
121 ఓఖ్లా ఇండస్ట్రియల్ ఫేజ్ I
న్యూ ఢిల్లీ -110 020
తెలుసుకోండి
సన్నీ
ఆర్నికా షాంపూని
తద్వారా మీ శిరోజాల
అందాన్ని తిరిగి మెచ్చుకోండి.
సన్నీ ఆర్నికా షాంపూ కండిషనర్‌తోబాటు
మృదువుగా సహజంగా-
హోమియోపతికి మాత్రమే సాధ్యమైన రీతిలో
SUNNY*
Arnica Shampoo
with extra conditioner
GENTLE CLEANSER & CONDITIONER
300ml
అన్ని ప్రధాన షాపులలో దొరుకుతుంది
R K SWAMY/BHP/4925 TL

# బహుమతి

## కొండముది శ్రీరామచంద్రమూర్తి

ది వెస్ట్ గోదావరీ టొబాకో కంపెనీ, మా ఊళ్ళోకల్లా చాలా పెద్ద పొగాకు కంపెనీ. మన దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం ఎప్పుడో బ్రిటీషువాళ్ళు దానిని తమ్మిలేరు వొడ్డున స్థాపించారు. జీలకర్ర గూడెం, జంగారెడ్డిగూడెం మొదలైనచోట్ల పొగాకు కొని, లారీల్లో ఏలూరు తీసుకువచ్చి, గోడౌన్లలో స్టాక్ చేసి, పై నుంచి ఆర్డర్లు సంపాయించి, ఎక్స్‌పోర్ట్ చేసేవాళ్ళు. 1947 తర్వాత తెల్ల దొరలు మెల్ల మెల్లగా ఒక్కొక్కళ్ళే వెళ్ళిపోయారు. వాళ్ల స్థానాల్లోకి, నార్త్ ఇండియా నుంచి రాజస్థానీ లొచ్చారు. వ్యాపారంలో వాళ్ళు తెల్లవాళ్ళను మించిపోయారు. రైతులకు అప్పులిచ్చి చేనుమీదనే పొగాకును కొనేసి, రైతునూ పొలాన్నీ కూడా తమ గుప్పిట్లోకి లాగేసుకున్నారు. కంపెనీ పక్కనున్న ఖాళీ స్థలాల్ని చౌకగా స్వంతం చేసుకుని, వరుసగా బేరన్లు కట్టారు. బయ్యర్స్‌ని అప్పాయింట్ చేశారు. కూలీల్ని పెట్టి, పొగాకును మండెలుగా కట్టించి, నాటు పొగాకును చుట్టల కంపెనీలకూ, నశ్యం కంపెనీలకూ సప్లయ్ చేసి, వర్జీనియా పొగాకును రష్యాకూ, చైనాకూ పంపి తిమ్మిని బమ్మిని చేశారు.

మొదట్లో ది వె. గో. టొ. కం. ఎగుమతులమీదనే తన దృష్టి కేంద్రీకరించింది. కానీ ఇప్పుడది ఒక్క ఎక్స్‌పోర్ట్స్ విషయంలోనే కాదు, లోకల్ మార్కెట్‌లో కూడా వొక బలీయమైన సంస్థగా రూపొందింది. వన్‌విహారీ చంపాలాల్‌జీ వచ్చింతర్వాత, ఆయన అధ్యక్షతలో మా కంపెనీ మరింతగా విస్తరణ కార్యక్రమానికి పూనుకొంది. లాభాలు నూటికి నూరు శాతం ఎక్కువయ్యాయి. అయినా మా అధ్యక్షులకు సంతృప్తిగా లేదు. ఇంకా ఇంకా కంపెనీని విస్తరించాలి. దక్షిణ భారత దేశాన్నంతా తన పరిధిలోకి తెచ్చుకోవాలి. కంపెనీలో ఇంకా నలభై శాతం వాటాలు కొంతమంది ఇంగ్లీషువాళ్ల చేతుల్లోనే, ఇన్‌డైరెక్టుగా ఉన్నాయి.

ఆ వాటాల విషయం మాట్లాడ్డానికీ, కొత్త పథకాల గురించి చర్చించడానికీ చంపాలాల్‌జీ నెల రోజుల క్రితం ఇంగ్లండు వెళ్లారు.

ఇవ్వాళో రేపో ఆయన తిరిగి వచ్చేస్తున్నారు.

రాగానే ఆయనకు ఎట్లా స్వాగతం చెప్పాలి? ఏ రకంగా సత్కారం చెయ్యాలి? ఎంత పెద్ద పూలదండ వెయ్యాలి?

నిన్నా మొన్నా మా కంపెనీలో మా అందరిమధ్యా ఇదే చర్చనీయాంశం, నిజానికి వాళ్ళ కందరకూ తెలుసు. నేను 'సెంటర్ ఆఫ్ ది స్టేజ్'లో ఉండటానికి ఆరాటపడే మనిషిని కానని. పైగా వాళ్లందర్లోకీ నేనే సీనియర్‌మోస్ట్‌ను కూడా! ఇరవై ఆరో ఏట మా కంపెనీలో చేరాను. ఇరవై నాలుగేళ్ళనుంచీ పని చేస్తున్నాను. భగవంతుడి దయవల్ల వో మాటా - పలుకూ లేకుండా నెగ్గుకొస్తున్నాను. నేను గ్రాడ్యుయేట్ని కూడా కాదు. ఉత్త మెట్రిక్యులేట్ని మాత్రమే! డిస్పాచ్ సెక్షన్‌లో చేరి, అప్పర్ డివిజన్ క్లర్కునై, ఇంత కాలానికి నేనూ ఓ ఉద్యోగస్థుణ్ణి అనిపించుకో గలుగుతున్నాను. ఇంకో అయిదేళ్ళల్లో రిటైరయిపోతాను. మిగిలిన ఉద్యోగస్థులకున్న పెద్ద పెద్ద కోరికలేవీ నాకు లేవు.

పెద్దమ్మాయికి పెళ్ళి చేసి అత్తవారింటికి పంపించేస్తేనూ, ఉన్న ఒక్కగా నొక్క వంశోద్ధారకుడికీ వో ఉద్యోగం చూసి వాణ్ని ఓ గాడిలో పడేస్తేనూ, ఈ జీవితానికి నాకు చాలు.

పెంకుటిదే అయినా, చిన్నదే అయినప్పటికీ, తల దాచుకోటానికి ఓ కొంపంటూ వుంది. అది సరిపోతుంది. నేనూ మా ఆవిడా గుట్టుగా కాలక్షేపం చేయడానికి. ఈ దేశంలో ఉన్న కోట్లాది దిగువ మధ్య తరగతి సంసారాల్లో మాదీ వొకటి.

"ఎడ్వాన్సెస్" అన్న ఫైలు మూసేసి, "అమ్మయ్య" అనుకుని కాస్త టీ తాగొద్దామని క్యాంటీనుకు బయలుదేర బోతుండగా, ఇంటర్ కామ్ లోంచి మానేజరుగారి గొంతు వినిపించింది.

"వెంకట శివయ్యా! ఛైర్మన్ గారు మధ్యాహ్నం ఫ్లైట్‌కు విజయవాడకు వచ్చేసి, అయిదింటికల్లా కంపెనీలో ఉంటార్ట! హైదరాబాదు నుంచి ఫోనొచ్చింది!"

దాంతో టీ తాగడం కూడా మానుకుని రిసెప్షన్ హడావిడిలో పడిపోయాను. కంపెనీ ముందు "వెల్‌కమ్ టు అవర్ రెస్పెక్టెడ్ ఛైర్మన్" అన్న బోర్డు రంగుల కాయితాలలో అటూ యిటూ తోరణాలు, కంపెనీ మెయిన్ డోర్ దగ్గర్నించి గేటు దాకా ఎర్ర తివాచీ, దానిమీద అక్కడక్కడా పువ్వులో ముగ్గులు....

వన్‌విహార్ చంపాలాల్‌జీ అదంతా చూడగానే ముగ్ధులై పోయారు. ఆయన మొహం మీద దరహాసం మెదిలింది. ఆయన నున్నని ఎర్రటి బట్టతల నీరెండలో ఎర్రగా మెరిసింది. కళ్ళు చేపల్లా కదిలాయి.

మేనేజరు గారు ఆయనకు దండ వేశారు. సెక్షన్ హెడ్స్ పుష్ప గుచ్ఛాలు సమర్పించారు. స్టాఫ్ ఎసోషియేషన్ సెక్రటరీ స్వాగత పత్రం చదివాడు. అందరూ అన్ని పనులూ చేస్తుంటే, నేను దూరంగా నుల్చుండి పోయాను, అన్నీ చూస్తూ! చంపాలాల్‌జీ తన ఛేంబర్స్‌లోకి వెళ్ళిం తర్వాత, కంపెనీలో ఉన్న ముఖ్యమైన వ్యక్తులందర్నీ, ఒక్కొక్కర్నీ పిలిపించి మాట్లాడి పంపించేస్తున్నారు

నా టేబిలు దగ్గర నే నొక్కడ్నే వచ్చే పోయే వాళ్ళను విష్ చేస్తూ కూచున్నాను. నేనేం ఐ. పీ.నీ, వి ఐ. పీ.నీ కాదు.... అయినా నేను ఇంటికి వెళ్ళిపోతే బావుండదు. ఛైర్మన్ గారు ఇంకా ఛేంబర్స్‌లో ఉండగానే, నేను ఆఫీసు వదిలిపెడితే మర్నాటికల్లా ఊస్టింగ్ ఆర్డర్స్ రావడం ఖాయం!

ఆలోచిస్తూ కూచున్న నా దగ్గరకు వరహాలు వచ్చాడు. వరహాలు ఛెయిర్మన్ గారి ఛేంబర్స్ దగ్గర ఉండే జయ విజయుల్లో ఒకడు

వస్తూనే, "అయ్యగారు పిలుస్తున్నారు" అన్నాడు నవ్వు మొహంతో.

"నన్నా?!"

"ఆహా! మిమ్మల్నే!! వెంకట శివయ్య గార్ని పిల్చుకు రమ్మని పేరు కూడా చెప్పారు!" ఆశ్చర్యంతో, అనుమానంతో, లోలోపల రవంత భయంతో, ఛేంబర్స్‌లోకి అడుగు పెట్టాను చెప్పుల్లో కాళ్ళు వణుకుతున్నాయి

నన్ను చూడగానే "రండి, రండి, కూచోండి!" అన్నారు చంపాలాల్‌జీ. అంటే మాత్రం నేను కూచుంటానా? పై అధికారి దగ్గర అణగి మణగి ఉండి, అణకువతో, నుంచుని మాట్లాడితేనే మర్యాదగా ఉంటుందని నాకు జీవితం నేర్పిన పాఠం!

"పర్వాలేద్సార్!" నుంచునే అన్నాను

'మీకో ప్రెజెంట్ ఇద్దామనుకుంటున్నాను!" ఆయన చిరునవ్వుతో అన్నారు.

"ప్రెజెంటా?" పొరపాటుగా విన్నానేమో అనిపించింది

"నా రిసెప్షన్ ఏర్పాట్లన్నీ మీరే చేశారని తెలిసింది. వెరి వెల్‌డన్!! చాలా బాగా చేశారు. దేర్‌ఫోర్, మీరేం కోరితే అది ప్రెజెంటుగా ఇద్దామనుకుంటున్నాను కోరుకోండి. మీ కిష్టమైంది, కావాల్సింది, ఏదైనా సరే!"



దేముడు ప్రత్యక్షమై భక్తుల్ని వరం కోరుకొమ్మన్నట్టుగా ఉంది నా పరిస్థితి.

నెక్స్ట్ పోస్టుకు ప్రమోషన్ కోరుకోనా?

- ఉహూ, వద్దు, కాలక్రమంలో అదే వస్తుంది

ఓ ఎడ్వాన్స్ ఇంక్రిమెంట్ అడిగితే? వెధవది, ఇరవై రూపాయలు బ్లాంక్ చెక్ లాంటిది ఇచ్చి ఇష్టమొచ్చిన అంకె వేసుకోమంటే, ఇరవై రూపాయలు రాసుకోనా దాని మీద? షేమ్... షేమ్....

ఏం అడగాలో అర్థమై చావడం లేదు. ఆఁ! జ్ఞాపకం వొచ్చింది. రోజూ, అగ్రహారం నుంచి, రెండు గుళ్ళ సందులో నుంచి, కెనాల్ రోడ్డు మీద నుంచి, వసంత మహల్ సెంటర్లోంచి, పవర్ ప్రెస్ గేటు దాటి, రమా మహల్ దాటి, గుబ్బల వారి వీధిలో నుంచి, అశోకనగర్ మీదిగా తమ్మిలేరు ఒడ్డుకు నడిచి రాలేక ప్రాణం కడగట్టి పోతోంది.

సాయంకాలం ఇంటికి వచ్చి ఉస్సురుస్సురనుకుంటూ పడక్కుర్చీలో కూలబడి విసనకర్రతో విసురుకుంటున్నప్పుడల్లా మా ఆవిడ అంటుంది 'ఉసూరు మనుకుంటూ అంత దూరం నుంచి అట్లా చెమటలు కక్కుకుంటూ నడిచిరాకపోతే, ఓ సైకిలు కొనుక్కోరాదుటండీ?"

కొనుక్కుందామనే నాకూ ఉంటుంది, కానీ వెయ్యి రూపాయలు ఒక్కసారిగా ఎక్కణ్నుంచి తెచ్చేటట్టు? ఏ సైకిలు షాపు వాడు కూడా వాయిదాల పద్ధతి మీద ఇచ్చి చావడే?

తల వంచుకుని మెల్లగా అన్నాడు, "మీరేం అనుకోకపోతే, ఏ సైకిలు కొనిపెట్టండి!

"సైకిలా?!" చంపాలాల్‌జీ ప్రశ్నార్థకంగా, ఆశ్చర్యంతో చూశారు, నా వైపు.

"ఈ వయసులో మీరు సైకిలు తొక్కుతారా?"

ఒక్క క్షణం తర్వాత నా అభ్యర్థనలో ఉన్న ఔచిత్యాన్ని అర్థం చేసుకున్నట్టుగా ఆయన తల పంకించారు. "ఓకే! అట్లాగే కొనుక్కోండి! మీ ఇల్లు మన కంపెనీకి చాలా దూరం అని విన్నాను. ఓ సైకిలుంటే, శ్రమా తగ్గుతుంది, టైముకూ రాగల్గుతారు. నైస్ ఐడియా!"

ఇంత కాలానికి నా కోరిక నెరవేరబోతోంది కదా అని సంతోష పడుతూ, ఆయనకు మరీ మరీ థ్యాంక్స్ చెప్పి, ఆ సాయంకాలం ఆఘమేఘాల మీద ఇంటికి చేరాను. ఇంటావిడతో అన్ని విషయాలూ చెప్పాను, కించిత్ గర్వంతో.

అంతా విని, పెదవి విరుస్తూ, "బంగారం లాంటి అవకాశం వొస్తే, మీ రిట్లా పప్పులో కాలేశారేం?" అన్నది సత్యవతి, కొంచెం నిష్ఠూరంగా

"అదేమిటే, సైకిలడగడం పొరపాటా?'

"మీ క్కావల్సింది, ఏదైనా సరే కోరుకోండి, అని చంపాలాల్ గారన్నప్పుడు, ముష్టి వెయ్యిరూపాయల సైకిల్‌టండీ కోరుకునేది? మీతెలివి తెల్లారకపోతేనూ!!"

"సైకిలు కాకపోతే," ఓ చిన్నసైజు హెలికాప్టర్ కొని పెట్టండి సార్!' అని అడగ మంటావా? "మా ఆవిడ ఆకాశంలో ఎగరాలని మోజుపడుతోంది' అని"

తన చేతిలో ఉన్న కాఫీకప్పు నా చేతికిస్తూ లాలనగా అన్నది సత్యవతి. నాకేం ఆకాశంలో కెగరాలని లేదండీ! కాళ్ల కింద ఉన్న నేల గట్టిగా ఉంటే, అదే పదివేలు!"

"నీ మనసులో ఉన్నదేవిటో నాకు ఒక్క ముక్క తెలిసి చావడం లేదు!"

"నేను శుభం మాట్లాడుతుంటే, చావులంటారేవిటండీ? ఇంకో అయిదారేళ్ళల్లో మీరు రిటైరవుతున్నారు. అవునా? ఇంతవరకూ అమ్మణ్ణికి మనం పెళ్ళి చెయ్యలేదు. ఎందుకని? మీది వంటి రెక్క కనుక!! అయినప్పుడు మీ రెక్కకు మరో రెక్క తోడైతే మన ఇబ్బందులు గట్టెక్కవూ?

"తోడైతే బాగానే ఉంటుంది! ఎట్లాగూ అని?"

"కావల్సింది కోరుకోమని ఆ చంపాలాల్ గారన్నప్పుడు, "మా అబ్బాయికి ఉద్యోగం వేయించండి! అని మీ రొక్కమాటంటే సరిపోలా?"

"నిజమే సుమా!" సత్యవతి తెలివితేటలకు విస్తుబోయాను. "వెధవది, సైకిలు మీదకు మనసు పోయింది కానీ, అబ్బాయి ఉద్యోగం సంగతి జ్ఞాపకం రాలేదు!"

"అదేనండీ ఆడవాళ్ళకూ, మగవాళ్లకూ తేడా! మాకు ఇల్లే కైలాసం! మీకు ఒళ్ళే వైకుంఠం!"

"వైకుంఠమూ లేదు, వల్లకాడూ లేదు కాని, రేప్పొద్దున్నే వెళ్ళి అయనన్నడుగుతాను. నాకు సైకిలొద్దూ మా వాడికి ఉద్యోగం వెయ్యండీ అని!"

ఆ మాటతో సత్యవతి మొహం వికసించింది.

కానీ ఆమాట విన్న చంపాలాల్‌జీ గారు ఒక్కక్షణం ఆలోచిస్తూ అట్టే ఉండిపోయారు. "ఓకే! మిస్టర్ వెంకట శివయ్యా! నిన్న సాయంకాలం మీకు రాలేదు ఈ ఆలోచన! ఉదయానికల్లా మీ కోరిక మారిపోయింది. అంటే ఇంట్లో వాళ్ళ అభిప్రాయం అన్న మాట అది" ఐ అండర్‌స్టాండ్ దెమ్!!

అట్లాగే మీ వాడికి ఉద్యోగం ఇస్తాను!! నా దగ్గర పని చేసే వాళ్ళ అభిప్రాయాన్ని నేనెప్పుడూ గౌరవిస్తాను!"

"థ్యాంక్యూ, థ్యాంక్యూ సార్ !!" నా గొంతు గద్గదికమైంది కృతజ్ఞతతో.

"కానీ మీకు తెలియని రూలొకటుంది కంపెనీలో! ఆ రూలు మీకిష్టం అయితే."

ఆయన అర్థోక్తిలో ఆగిపోయారు. ఏరూలైనా సరే, మా వాడికి ఉద్యోగం వస్తే, ఏ నిబంధనకైనానేనొడబడతాను. అందుకని ధైర్యంగా అడిగాను, "ఏవిట్సార్ ఆరూలు?"

"ఒక ఇంటో ఇద్దరికి మేం ఉద్యోగాలివ్వం!"

మై గాడ్! ఇదెక్కడిరూలు? రాష్ట్ర ప్రభుత్వం లో నే మామగారు ముఖ్యమంత్రైతే, ఒక అల్లుడు గారు రాష్ట్రమంత్రిగా, మరో అల్లుడు గారు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా, ఓ కొడుకు ముఖ్యమంత్రి గారి చైతన్య రథ సారథిగా, మరో కొడుకు ఆయన పదవికి వారసుడిగా ఉంటున్నప్పుడు లేని అభ్యంతరం, ఓ పొగాకు కంపెనీలో నేనూ, మా అబ్బాయి గుమాస్తాలుగా పని చేస్తే వచ్చిందా?

నేను ఆలోచనలో పడడం చూసి చంపాలాల్‌జీయే మళ్ళీ అన్నారు, "మీరు వలంటరీగా రిటైరైతే, మీ ప్లేస్‌లో మీ కొడుక్కి ఉద్యోగం ఇవ్వటానికి నాకేం అభ్యంతరం లేదు!"

ఆలోచించాను, ఆలోచించాను, ఆలోచించాను, నా కనిపించింది, నేనస్తమించే సూర్యుణ్ని, మా వాడు ఉదయించే సూర్యుడు. నేను పనిచేసేది, మహా అయితే, ఇంకో అయిదేళ్ళు. మా వాడికే ఉద్యోగం వస్తే, వాడు పనిచేస్తే, వాడు పనిచేసేది ముప్పై అయిదేళ్ళు!

చంపాలాల్‌జీ షరతుకు ఒప్పుకోవడమే మంచిదని పించింది. "సరేసర్! అట్లాగే చెయ్యండి, నేను రిటైర్ అవుతాను, మా వాడికి ఆ ఉద్యోగం ఇప్పించండి!"

"రిటైరవుతున్న ఉద్యోగికి, రిటైర్‌మెంటు ప్రెజెంట్ కింద సైకిల్ కూడా ఇస్తున్నాను, తీసుకోండి!" అన్నారు చంపాలాల్‌జీ ఉదారంగా.

నాకు విచారం కన్నా ఆనందమే ఎక్కువగా కలుగుతోంది. నాకుద్యోగం పోతేఏం, కన్నబిడ్డకు ఉద్యోగం వస్తోంది. బహుమతి ఇచ్చి సగౌరవంగా నన్ను సాగనంపుతున్నారు చంపాలాల్‌జీ. అంతకన్నా ఏం కోరుకోవాలి నేను?

"ఓరి పిచ్చి వెంకట శివయ్యా! ఓల్డ్ పీపుల్ని వదిలించుకోడానికి మేనేజ్‌మెంట్ వేసిన ప్లానయ్యా ఇది" ఇవ్వాళ నువ్వు, రేపు నేను!!" అన్నాడు మేనేజరు విచారంగా మొహం పెట్టి. "నీకంటే ఓ కొడుకున్నాడు, వాడికి ఉద్యోగం వస్తోంది, నాకు అందరూ కూతుళ్లేనే!!"

"ఏం వాళ్ళకు ఉద్యోగం ఇవ్వరా?"

"పెళ్ళి చేయాల్సిన పిల్లచేత ఉద్యోగం ఏం చేయించనయ్యా?"

అయితే నేనే లక్కీ అన్న మాట!! మా ఆవిడ సత్యవతి కూడా "మనం లక్కీయేనండీ!" అన్నది, "చంపాలాల్‌జీకి చెయ్యెత్తి దణ్ణం పెట్టుకోవచ్చు!"

"ఆఁ! పెట్టుకోవచ్చు. పెట్టుకోవచ్చు...!" మా వాడు ఖస్సుమన్నాడు.

"ఎందుకురా అంత కోపం? ఉద్యోగాలంత సులభంగా దొరుకుతున్నయ్యనుకుంటున్నావేమిట్రా మీ నాన్నగారు వద్దనుకుంటే, నీ కొచ్చింది తెలుసా?"

"తెలుసు, తెలుసు– ఆ కంపెనీలో ఇంతోటి గమాస్తా ఉద్యోగానికి నాన్నగారి త్యాగమొకటీ మధ్యలో!" వాణ్ణి అంకుశానికి తీసుకు రావటానికి నానా యాతనా పడవలసి వచ్చింది. నేను బతిమలాడాను, వాళ్ళమ్మ ఏడ్చింది, వాడి అక్కయ్య వాదులాడింది. ఎట్లాగైతేఏం, చిట్ట చివ్వరికి సరే నన్నాడు.


చంపాలాల్‌జీ ఇచ్చిన కొత్త సైకిలు వాడికిచ్చి, "వెళ్ళిరా, బాబూ!" అని వాణ్ని పంపించాను, వాడు ఉద్యోగంలో చేరే రోజున.

సైకిల్నొక తన్ను తన్ని, విసుక్కుంటూ దాన్నెక్కి వెళ్ళిపోయాడు వాడు.

ఆ సైకిల్ను వాడు తంతే, నా గుండెల మీదనే తన్నినట్టుగా ఉంది నాకు. నా ఇరవై నాలుగేళ్ల సర్వీస్‌కు గాను చంపాలాల్ జీ, ఫారిన్ నుంచి రాగానే ఆదరపూర్వకంగా నాకు ఇచ్చిన బహుమతి!' దాని విలువ వాడికేం తెలుసు!

ఆ సైకిలు విలువే కాదు, ఊరికే వచ్చిన ఉద్యోగం విలువా వాడికి తీలీదు. పిచ్చి వెధవ!

ఏమైతే ఏం, మొహం ముట ముట లాడించు



# మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



## ఘనపదార్థాలను తొలిసారిగా రుచి చూపిస్తూ

సుమారు 4 నెలలనుంచి మీ పాపాయికి పాలతోపాటు ఘనపదార్థాలు కావాలి. దీన్ని సెరిలాక్ లాభంతో ప్రారంభించేందుకు ఇదే సరైన సమయం.

**పోషకాహార లాభం:**
సెరిలాక్ ప్రతి మోతాదులోను (ప్రతిసారి మీ పాపకు తినిపించే సెరిలాక్ లోను) మీ పాపాయికి కావలసిన పోషకపదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్రొవ్వుపదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ ఉన్నాయి. మీ పాపాయి ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా సరైన పాళ్ళల్లో అన్నీ సమతూకంలో ఉన్నాయి.

**రుచి లాభం:**
సెరిలాక్ మంచి పోషకపదార్థాలకు మంచి రుచిని కలిపింది. పాపాయిలకు సెరిలాక్ రుచి భలే ఇష్టం.

**సమయం ఆదా లాభం:**
సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలు పంచదార ఉన్నాయి. దానిని వెచ్చటి నీటిలో కలిపితే చాలు. క్షణంలో ఆహారం తయారు.

**ఎంపిక లాభం:**
పాపాయికి ఆహారం తినిపించడం మరింత ఆహ్లాదకరంగా చేసేందుకు, ఇప్పుడు ఎంచుకునేందుకు రెండు రకాల సెరిలాక్ దొరుకుతోంది. 4 నెలల నుంచి సెరిలాక్ వీట్. 6 నెలల తరువాత కొత్త సెరిలాక్ ఆపిల్.
మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకు తయారు చేయడంలో పరిశుభ్రతను పాటించేందుకు డబ్బా మీద సూచనలను జాగ్రత్తగా పాటించండి.

> ఉచితం
> పాపాయి ఆరోగ్య రికార్డు పుస్తకం కోసం వ్రాయండి.
> సెరిలాక్ పోస్ట్ బాక్స్ నం. 3
> న్యూ ఢిల్లీ-110 008.




Nestlé

## సెరిలాక్ రక్షణ: పోషకాహారంలో పరిపూర్ణం-ఎంతో రుచికరం

కుంటూనే, రోజూ పదింటి కల్లా సైకిలెక్కి వాడు ఆఫీసుకు వెళ్ళి పోతున్నాడు. సాయంకాలం ఆరు దాటిం తర్వాతే ఇంటి కొస్తున్నాడు.

మొదట్లో గుదిబండగా ఉన్నా, మొదటి నెల జీతం అందుకున్న తర్వాత, అదే తొక్కుడు లడ్డూ కన్నా తియ్యగా వుంటుంది.

మధ్యాహ్నం పూట వాడు ఇంటికి రాడు. కంపెనీ క్యాంటీన్‌లోనే ఏదో కాస్త ఎంగిలి పడతాడు. పదింటి కల్లా భోంచేసి అమ్మణ్ని ఎంబ్రాయిడరీ నేర్చుకో టానికి వెళ్ళి పోతుంది. ఆంధ్రపత్రికను 'అ' నుంచి 'క్ష' దాకా తిరగేసి, నేను ఒంటిగంట దాటింతర్వాత భోజనం చెయ్యడానికి అలవాటు పడుతున్నాను. తొందరగా తినేస్తే మాత్రం చెయ్య వలసిన రాచ కార్యాలేమున్నాయి గనుక?

ఆ రోజు నేనూ– సత్యవతీ, వాడి ఉద్యోగం గురించీ, పెద్దదానికి చూడవలసిన సంబంధాల గురించీ ఆ మాటా ఈ మాటా మాట్లాడుకుంటూ, మెల్లగా భోంచేస్తున్నాము.

బయటి నుంచి "వెంకటశివయ్య గారూ!" అన్న కేక.

"కూర్చోండి, వస్తున్నాను!"

"కూర్చోటానికి టైం లేదు. ఛైర్మన్ గారు మిమ్మల్ని అర్జంటుగా రమ్మన్నారు! వస్తాను!" అతడు వెళ్ళిపోయాడు.

"ఏమండీ..!" సత్యవతి కంఠంలో వణుకు. "ఈ టైంలో ఆయన మీకు కబురు చేశారంటే, నాకేమిటో భయంగా ఉందండీ! మన వాడేమన్నా పిచ్చి పని చెయ్యలేదు కదా?"

"వాడి విషయం అయి వుండదు. నువ్వేం కంగారు పడకు. మనవాడికి ధూకుడెక్కువైనా, కూచున్న కొమ్మ నరుక్కునే తెలివి తక్కువ వాడేం కాదు!"

అన్నానే కాని, నాకూ లోపల బితుకు బితుకు మంటూనే వుంది. మా వాడి కూడా వేలాది మంది యువకుల్లాగానే, జీవితాన్ని వీలయినంత అనుభవిద్దామనే కోరికే తప్ప, ఆ అనుభవానికి తనకున్న అర్హత ఎంత? అనే ఆలోచన లేదు. గుమాస్తా బతుకంటే గొర్రె తోక జీవితం అని వాడి అభిప్రాయం. చంపాలాల్‌జీ లాంటి వాళ్ళు జలగలనీ ఓ ధృఢమైన నమ్మకం. వాళ్ళు జలగలే కావచ్చు, ఈ సమాజంలో వాళ్ళతోనే సహజీవనం చేయాలి. అదే తెలీదు మా అబ్బాయి లాంటి వాళ్ళకు!

నన్ను చూడగానే చంపాలాల్‌జీ గాఢంగా నిట్టూర్చి అన్నాడు. "వెంకటశివయ్య గారూ, భలే బహుమత్తి ఇచ్చారండీ మీరు నాకు!"

ఆయన వేపు అలా చూస్తూ నుంచుండిపోయాను. ఆయనే మళ్ళీ గంభీరంగా అన్నారు, పని నేర్చుకుంటాడు కదా అని డిస్పాచ్ సెక్షన్‌లో వేస్తే, కాన్ఫిడెన్షియల్ పేపర్స్ తీసుకు వెళ్ళి ప్రెస్సు వాళ్ల కిస్తాడా? అన్‌గ్రేట్‌ఫుల్ రాస్కెల్!! అందుకనే డిస్మిస్ చేశాను!!"

"నాకు తల పాతాళంలోకి కుంగిపోతున్నది. నా నిజాయితీ, విధేయత, ఇరవై నాలుగేళ్ల నా సర్వీస్, అంతా, అంతా, మట్టి పాలై పోయింది. "క్షమించండి! ఒక్క అవకాశం నాకివ్వండి! ఆ పేపర్స్ వాడి దగ్గర్నించి నేను తీసుకు వస్తాను!"

చంపాలాల్‌జీ నా వేపు నిశితంగా చూశారు, "ఓకే! తీసుకు రండి!! తీసుకు వస్తే మీరు ఊహించలేని బహుమతి మీ కిస్తాను. మీ ఉద్యోగంలో మిమ్మల్ని రీ అప్పాయింట్ చేస్తాను!"


బహుమతి ఉద్యోగం. రీ అప్పాయింట్‌మెంట్... తల వూపి తడబడుతున్న అడుగులతో బయటకు వచ్చేశాను.

ప్రెస్ క్లబ్ దగ్గర కొందరు గుమిగూడి తమలో తాము ఆందోళనగా గుసగుసలుగా మాట్లాడు కొంటున్నారు. నా బహుమతి సైకిల్ వో పక్కన పడి వుంది. నన్ను చూడగానే, "ఇదేమిటి సార్ ఇక్కడికి వచ్చారు? – హాస్పిటల్‌కు వెళ్ళకుండా! సైకిల్ ఎక్కడికి పోతుంది? మేం లేమూ?" అన్నాడు వాళ్ళల్లో ఒకడు.

"మీ వాడికి యాక్సిడెంట్ అయింది కదుటండీ? ఏఎన్‌డబ్ల్యూ 9999 గుద్దేసి వెళ్ళిపోయింది!" ఏఎన్‌డబ్ల్యూ 9999!! ఏఎన్‌డబ్ల్యూ 9999!!! ఏఎన్‌డబ్ల్యూ 9999!!!! అది మా కంపెనీ కారే! ఆ కారేమిటి? మా వాణ్ని గుద్దేసి ఎస్కేప్ అయిపోవడమేవిటి? అంతా అయోమయంగా ఉంది. కింద పడిపోయిన సైకిలేసుకుని హాస్పిటల్‌కు వెళ్ళాను. మా వాడికి, ఆక్సిజన్ సిలెండరు కావాలన్నారు ఎమర్జెన్సీ ఆపరేషన్ చెయ్యాలన్నారు. ఓ వెయ్యి రూపాయలు ఖర్చవుతుందన్నారు...

వెయ్యి రూపాయలు... ఎకడ్నుంచి తీసుకు రాను? – బలవంతంగా రిటైర్ చెయ్యబడ్డవాణ్ని"

"వెధవ సైకిలు అమ్మేద్దురూ? పిల్లవాడి ప్రాణం కన్నా మనకా సైకిలెక్కువేమిటి?" ఏడుస్తూనే సలహా చెప్పింది సత్యవతి.



ఆ సైకిల్ చూసి షాపు వాడన్నాడు, "దెబ్బ తిన్న సైకిలుకు వెయ్యి రూపాయ లెవరిస్తారండి బాబూ? ఓ అయిదొంద లిస్తాను, అక్కడపెట్టి పొండి!"

"వద్దు బాబూ, నీ అయిదొంద లొద్దు. ఆ అయిదొందలతో నా కొడుకు నాకు దక్కడు. సైకిలిచ్చిన మా రాజునే అడుగుతాను. నా కొడుకు ప్రాణం కాపాడమని బ్రతిమలాడుకుంటాను. ఆయన కంపెనీ కారేగదా, నా బిడ్డను ఆస్పత్రి పాల్జేసింది? ఆ మాత్రం దయ చూపించడా ఆ పెద్ద మనిషి?"

దయ చూపించడం సరే, నన్ను చూడగానే కళ్ళెర్రజేస్తూ అడిగారు చంపాలాల్‌జీ,

"ఏవయ్యా ఆ పేపర్స్?"

"పేపర్స్ సంగతి తర్వాత బాబూ, ముందు మా వాడి ప్రాణం కాపాడండి! ఓ వెయ్యి రూపాయ లిప్పించండి!" నా కళ్లల్లో నీళ్ళు ఆగడం లేదు.

"నాకా పేపర్స్ ముఖ్యం! నీ కుర్రవాడి ప్రాణం కాదు!! "నాది వ్యాపార సంస్థ! ధర్మసత్రం కాదు."

"పోనీ, మీరు బహుమతిగా ఇచ్చిన సైకిల్ వాపస్ తీసేసుకునీ, అందుకు బదులుగా ఓ వెయ్యి రూపాయలిప్పించండి బాబూ!"

చంపాలాల్‌జీ నా వేపు ఎర్రగా చూశారు. పక్కనే ఉన్న బంట్రోతుతో అన్నారు, "ఒరేయ్, ఆ సైకిలు కూడా లోపల పెట్రా!"

అన్యాయం చంపాలాల్‌జీ, ఇదన్యాయం!! నా పిల్లవాడి ప్రాణం కాపాడవలసిన ఆ సైకిలును మీరు లాగేసుకుంటే, నేనేం పెట్టి నా బిడ్డను బ్రతికించుకోను? కనీసం, కనీసం, మీ కంపెనీ కారు కిందే పడ్డ నా కొడుక్కి నష్ట పరిహారంగానైనా ఆ సైకిలును ఇప్పించేయండి బాబూ! ఇంకెక్కడైనా అమ్ముకుంటాను, వచ్చినంతే తీసుకుంటాను, మిగిలిం దానికి నా తల తాకట్టు పెట్టుకుంటాను."

చంపాలాల్‌జీ భళ్ళున నా మొహం మీదే తలుపేసుకున్నాడు. బంట్రోతు నా దగ్గరకు వచ్చి మెల్లగా అన్నాడు, "వెళ్ళండి శివయ్య గారూ! తలుపులు మూసుకున్న గుడి ముందు ఎంత సేపు ఏడ్చి లాభం? ఆసత్రి దగ్గరకైనా వెళ్ళి, అబ్బాయి గాన్నైనా దక్కించుకోండి!"


ఆస్పత్రిలో దిగాలు పడ్డ నన్ను చూసి, అప్పుడే మన లోకంలోకి వస్తున్న మా అబ్బాయి అంటున్నాడు, "బహుమతి పోగొట్టుకున్నందుకు బాధగా ఉందా నాన్నా?" జవాబు చెప్పేటంతలో, ప్రెస్‌క్లబ్ సెక్రటరీ వచ్చి – మా వాడికి ఓ బుకేను ఇచ్చి–

"హార్టీ కంగ్రాట్స్ యంగ్‌మాన్" నీ పేపర్స్‌తో ఓ దగుల్బాజీ కంపెనీ గుట్టు రట్టవుతోంది" అన్నాడు.

"లేదురా, బాధగా లేదు. నేను గెల్చుకుని పోగొట్టుకున్న బహుమతి కన్నా, నీ ప్రాణాల్ని పణంగా పెట్టి నువ్వు గెల్చుకున్న బహుమతే గొప్పదిరా!!" అన్నాను గర్వంగా!! సత్యవతి నా వేపు మెచ్చుకుంటున్నట్టుగా చూసింది. అమ్మణ్ణి సరేసరి, పిచ్చిపిల్ల, ఒకటే సంబరం దానిది" □

# ఆంధ్రసచిత్రవారపత్రిక

## 1987 సినిమా బాలట్ ఫలితాలు



ఉత్తమ నటుడు
చిరంజీవి



ఉత్తమ నటి
విజయశాంతి



ఉత్తమ దర్శకుడు
కె. విశ్వనాథ్




ఉత్తమ సంగీత దర్శకుడు
చక్రవర్తి



ఉత్తమ సహాయ నటుడు
డా. రాజశేఖర్



ఉత్తమ సహాయ నటి
గౌతమి



ఉత్తమ హాస్య నటుడు
రాజేంద్రప్రసాద్



ఉత్తమ హాస్య నటి
శ్రీలక్ష్మి

**ఉత్తమ చిత్రం — సంసారం ఒక చదరంగం**

## బాలట్ విజేతలందరికీ
## మా విభవ ఉగాది శుభాకాంక్షలు!



# సుమలత సమాధానాలు

సుమలత సమాధానాలు శీర్షికకి ప్రశ్నలు పంపే వారిలో ఎంతో మంది ఆమె గురించి ఎన్నో వివరాలని అడిగారు. వారికి సమాధానంగా ఆమె పంపిన ఎస్. ఎస్. సి మార్కుల పట్టీని ఇక్కడ ఇస్తున్నాము.

BOARD OF SECONDARY EDUCATION
ANDHRA PRADESH

023906

023764

SECONDARY SCHOOL CERTIFICATE

Certified that VATTTAN SUMALATHA

No 67492 V ROOPA MOHAN

St. JOSEPH'S G H S (T.R.) GUNTUR Appeared

the SSC EXAMINATION held in APRIL 1978 and PASSED the Examination in

FIRST TELEGU

The Date of Birth of the Candidate is

| DATE OF BIRTH | DAY | | MONTH | YEAR | | |
|---|---|---|---|---|---|---|
| 27-8-1965 | TWO | SEVEN | AUG. | ONE | NINE | SIX FIVE |

The Candidate Secured the following Marks

| FIRST LANG. | MARKS | THIRD LANG. | MARKS | MATHEMATICS | MARKS |
|---|---|---|---|---|---|
| TELEGU | 109 | ENGLISH | 031 | GENERAL | 46 |
| GENERAL SCIENCE | 59 | SOCIAL STUDIES | 72 | TOTAL (in Fig.) | 381 |
| TOTAL (in Words) | THREE EIGHT ONE | | | | |
| SECOND LANGUAGE | HINDI | | | | 85 |

Marks of Identification

1 A mole on the right hand.
2 A mole on the right cheek.

ST. JOSEPH'S GIRLS HIGH SCHOOL
GUNTUR.

11/ 78

**ఐ. శ్రీనివాసరావు, సామర్లకోట**

ప్ర: "శ్రుతిలయలు" చిత్రాన్ని అందరూ అంతగా మెచ్చుకుంటున్నారేమిటండీ! ఇంతకీ అందులో ఏం ఉందని?

జ: ఏం లేదని?

**రెంటాల సూరిబాబు, సాలూరు**

ప్ర: సుమగారూ! రద్దీగావున్న సమయాలలో మద్రాసు మౌంట్‌రోడ్‌లో భయపడకుండా కారు నడపగలరా?

జ: ఓ. ఎస్. అయితే, భయపడవలసింది పాదచారులే!

**జె. అప్పారావ్, యలమంచిలి**

ప్ర: నా అభిమాన నటీమణీ! విద్యార్థుల ముఖ్య కర్తవ్యమేమిట?

జ: విద్యార్జన.

**వాడ్రేవు రవిశంకర్. సత్తుపల్లి**

ప్ర: ఒక మంచి చిత్రాన్ని ఎన్నిసార్లు చూడొచ్చుంటారు?

జ: మీలోని ఓపిక కొద్దీ.... మీ పర్సులోని డబ్బుకొద్దీ.

**జి. ఎం. చెంగయ్యనాయుడు, ఖమ్మం**

ప్ర: బిచ్చమడిగేవారు దేవుడి పేరు చెప్పుకుని బిచ్చమడగడమెందుకు?

జ: వారి ఆ స్థితికి కారకుడు దేవుడే కదా?

**పి. రామమోహన్. అనంతపురం**

ప్ర: మగవారు కట్నం తీసుకుంటున్నారు. మరి ఆడవారు కట్నం తీసుకునేరోజు ఎప్పుడువస్తుంది?

జ: అటు సూర్యుడు యిటు పొడిచినప్పుడు.

**ఐ. ఆనందకృష్ణయ్య, సంగారెడ్డి**

ప్ర: మీరు ప్రస్తుతం నటిస్తున్న ఇతర భాషా చిత్రాలేవో చెప్పగలరా?

జ: "న్యూఢిల్లీ" హిందీ చిత్రం. అబ్బాయి నాయుడుగారి కన్నడ చిత్రం మోహన్, బాలచంద్రమీనన్ హరి, డెన్నిస్ దర్శకత్వంలో మలయాళ చిత్రాలు, జోషి దర్శకత్వంలో 2 మళయాళ చిత్రాలు.

**జి. రాజేందర్, కరీంనగర్**

ప్ర: మీరు స్వంత చిత్రం నిర్మిస్తారట నిజమేనా?

జ: నిప్పులేనిదే వచ్చే పొగ అంటే ఇలాంటిదేనేమో!

**వై. శ్రీనివాసరావు, సోంపేట**


ప్ర: సుమలతగారూ! సినిమాలో చేరాలంటే ముందుగా ఏమి వదులుకోవాలి?

జ: స్టేజీ ఫియర్.... సభాకంపము.



రంగయ్య : "మా అబ్బాయికి ఒకే ఒక దోషముంది. నిద్రలో లేచి నడవడం."

సీతాపతి : "భేష్ చక్కగా కుదిరింది సంబంధం మా అమ్మాయికి కూడా ఆ జబ్బు ఉంది. ఇద్దరూ నిద్రలో లేచి, ఒకరికొకరు తోడుగా హాయిగా ఏ పార్క్‌కో చక్కా షికారు కెళ్ళి రావచ్చు."



ఒకడు : అదేమిటండీ, రోడ్డు మీద ఆ పెద్ద మనిషి 'హలో, హలో!' అని గుక్క తిప్పకోకుండా అరుస్తూ, వెళ్తున్నాడేమిటి?

మరొకడు:అతగాడి ఖర్మ కొద్దీ టెలిఫోన్ బిల్ విపరీతంగా వచ్చి పడిందట. దాంతో మతి పోయిందేమో-పాపం.



జడ్జి : ఆ యువకుడ్ని ఢీకొన్న సమయంలో మీ కారును ఎవరు డ్రైవ్ చేస్తున్నారు?

ముద్దాయి : అబ్బే- ఎవ్వరూ లేదండి. అందరం వెనుక సీట్లోనే కూర్చొనున్నాం.


# నాకు నచ్చిన జోక్‌లు



-రాజేంద్రప్రసాద్

ఆయన : మీ అబ్బాయి లెక్కల్లో పులి అన్నారే! మరి నూటికి పది మార్కులే వచ్చాయేమిటండీ?

ఈయన : ఆ మాట కొస్తే పులి ఎక్కడైనా లెక్కలు చేస్తుందటండీ!




"మినిస్టర్ గారూ! ప్రజలు మీ మీద ఎంతో కోపంగా ఉన్నారు."

"ఎందుకు? నేను వాళ్ళకు ఏం చేశానని?"

"ఏం చేయలేదు గనుకే."






వాడు : రేడియోకు రెండు మహత్తరమైన శక్తులున్నాయి.

రెండో వాడు : ఏమిటోయ్ అవి?


వాడు : దూరంగా ఉండే నగరాలను దగ్గరికి తీసుకురాగలదు. అలాగే దగ్గరున్న ఇరుగుపొరుగు వారిని దూరంగా పోయేలా చేయగలదు.




"ఈ ఊళ్లో ఉన్న హోటళ్ళన్నిటి కన్నా ఈ హోటల్లో పదార్థాలు ఎంతో శుచిగా ఉంటాయి."

"నిజంగానా?"

"మరే.... వారానికో సారి షో కేసులలో ఉన్న స్వీట్స్ అన్నీ తీసి శుభ్రంగా తుడిచి, చక్కగా అట్టే పెట్టేస్తూంటారు."



జడ్జి : నేరం రుజువైనందు వల్ల ఇండియన్ పీనల్ కోడ్ 306 సెక్షన్ ప్రకారం నీకు ఆరు మాసాల కారాగార శిక్ష విధించడమైనది.

పాతకేడీ : చిత్తం.... కాని, అది 308 సెక్షన్ ప్రకారం- అని ఉండాలనుకుంటానండి. (జి. వి. జి.)

"దొరగారింట్లో దొంగోడు"లో



శోభన్‌బాబు, రాధ

# సినిమా విశేషాలు

**–జి.వి.జి.**

## కృష్ణ, కె. ఎస్. ఆర్. దాస్‌ల "దొరకని దొంగ" త్వరలో

"తల్లిదండ్రుల, పెద్దల హితవులను పెడ చెవిని పెట్టి, పెడదారి తొక్కిన వారు పెద్దయ్యాక ఎంతో బాధ పడవలసి వస్తుంది. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు బానిసలైన యువకుల కుటుంబాలు ఎంతటి అధ్వాన్న స్థితిలో ఉంటాయో తెలిపే కథ. ప్రత్యేకంగా రూపొందించిన భారీ సెట్స్‌లో, అత్యధిక తారాగణంతో రూపొందించబడిన చిత్రం." అన్నారు కె. ఎస్. ఆర్. దాస్. ఈయన దర్శకత్వంలో పి. బాబ్జీ, జి. సాంబశివరావులు నిర్మించిన త్రిమూర్తి అండ్ శశిరేఖా మూవీస్ వారి పై చిత్రం త్వరలో విడుదలవుతుంది. కృష్ణ, రజని, ద్విపాత్రలలో మోహన్‌బాబు, శరత్‌బాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, త్యాగరాజు, దేవి, కుయిలీ, అన్నపూర్ణ ముఖ్య పాత్రధారులు. శేఖర్‌బాబు, నాగశ్రీ కథకు సత్యానంద్ సంభాషణల కర్త. సత్యం సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ. శీను నృత్యాలు, బండ్రెడ్డి నరసింహారావు సంయుక్త దర్శకత్వం. డి. వెంకటరత్నం కూర్పుతో యాంధీ కథ సమకూర్చి, సమర్పిస్తున్నారీ చిత్రాన్ని.

## ఎ. ఎన్. ఆర్. నటించే ఎస్. ఎస్. క్రియేషన్స్ చిత్రానికి కొత్త దర్శకుడు

"ఏప్రిల్‌లో షూటింగ్ పూర్తవుతుంది. మేం పరిచయం చేస్తున్న దర్శకుడు తరణి ఆ శాఖలో అనుభవజ్ఞుడు గనుక తన బాధ్యతను చక్కగా నెరవేరుస్తున్నాడు," అన్నారు సురేంద్ర. ఈయన అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో నిర్మిస్తున్న ఎస్. ఎస్. క్రియేషన్స్ వారి చిత్రంలో ఎ. ఎన్. ఆర్., జయసుధ, రేవతి, నూతన్‌ప్రసాద్, బ్రహ్మానందంతో పాటు అయిదుగురు బాలబాలికలు నటిస్తున్నారు. మురళీమోహన్ మరో కీలకమైన పాత్రధారి. డి. వి. నరసరాజు సంభాషణలు, చక్రవర్తి సంగీతం, మహీధర్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తున్నారు.


మీ కెయో-కార్పిన్ కేశాలతో ఈ స్టయిల్‌లో
ఆకర్షణీయంగా కనిపించండి.
మీ కేశాలతో ఈ స్టయిల్ ఎలా వేసుకోవాలో గమనించండి.
శిరోజాలను మధ్యలో రెండు భాగాలుగా విడదీయండి. రంగు రిబ్బనుతో రెండిటిని రెండు పోనీటెయిల్‌గా చేయండి.
ప్రతి పోనీటెయిల్‌ని రెండు రెండు భాగాలుగా చేయండి — ఒక భాగం రెండవ దానికన్న పత్తుగా వుండాలి.
తలకి రెండువైపులా గల పోనీటెయిల్‌లోని పతుగల భాగాలను గుండ్రంగా ముడిచుట్టండి. తరువాత పిన్నులు పెట్టండి.
పోనీటెయిల్‌లోని పల్చటి భాగాలను రిబ్బనుతో చుట్టండి. ఇప్పుడు పీటితో ముడికి అన్నివైపులా చుట్టండి. పిన్నులతో కదలకుండా పటిష్టంగా అమర్చండి. అదేవిధంగా రెండవ వైపు కూడా చేయండి.
జిడ్డులేని సున్నితమైన పరిమళముగల కెయో-కార్పిన్ హెయిర్ ఆయిల్‌ను ప్రతిరోజు ఉపయోగించి మీ శిరోజాలకు సంపూర్ణ రక్షణ నివ్వండి.
ఇది మీ కేశాలను ఆరోగ్యవంతంగా, పత్తుగా ఆకర్షణీయంగా వుంచుతుంది.
అప్పుడు మళ్ళీ మీరు కావాలనుకున్న హెయిర్ స్టయిల్ వేసుకొనే ప్రయత్నం చేయవచ్చు — అన్ని విధాలా మీరు మనోహరంగా కనిపిస్తారు!
కెయో-కార్పిన్
మైల్డ్‌లీ పెర్‌ఫ్యూమ్‌డ్
జిడ్డులేని హెయిర్ ఆయిల్
ఆరోగ్యవంతమైన కేశాలు.
అందమైన కేశాలు.
కెయో-కార్పిన్ కేశాలు.
Dey's
డేస్ మెడికల్
నిర్మాణంగా వాడుటకు సిద్ధపడి



"వివాహభోజనంబు"లో అశ్విని, రాజేంద్రప్రసాద్



"చిన్నోడు పెద్దోడు"లో చంద్రమోహన్, ఖుష్బూ

## "స్టేషన్ మాస్టర్" మార్చిలో

"వృత్తి ధర్మాన్ని పాటించడంలో ఆ స్టేషన్ మాస్టర్ తనకు తానే సాటి. సంతానం లేని ఆయన రైళ్ళనే పిల్లలుగా భావిస్తుంటాడు. అవి సవ్యంగా గమ్యం చేరుకోవాలని ఎంతో తహతహలాడుతుంటాడు. విధివశాత్తు ఆయన పెంచి, పెళ్ళిళ్ళు చేసిన ఇద్దరు యువకులు దూరమైనప్పుడు ఆయన పడ్డ బాధ ఇంతా అంతా కాదు. ఇలాంటి విశిష్టమైన పాత్రలో రావుగోపాలరావు విజృంభించి, సమర్పించే ఆర్. జె. ఆర్. ప్రొడక్షన్స్ వారి పై చిత్రం మార్చి విడుదల అని నిర్మాణ సారథి ఎస్. జయరామారావు తెలిపారు. రాజేంద్రప్రసాద్, రాజశేఖర్, అశ్విని, జీవిత, వై. విజయ, అన్నపూర్ణ, చంద్రిక, పి. ఆర్. వరలక్ష్మి, వేలు, వీరభద్రరావు, రాళ్ళపల్లి, చిట్టిబాబు ఆదిగాగలవారు పాల్గొన్నారు. గణేశ్‌పాత్రో, చక్రవర్తి, విజయ్, కమల్‌తేజ్, వి. ఆర్. ప్రతాప్, వెంకట్, చంద్రశేఖర్, శ్రీధర్, తాతాసురేష్ ప్రభృత సాంకేతిక వర్గంతో ఎస్. అంబరీష్ నిర్మించిన ఈ విశిష్టమైన చిత్రానికి కోడిరామకృష్ణ దర్శకుడు.

## "చిన్నోడు–పెద్దోడు"

"తూర్పు గోదావరిలో 24 రోజులపాటు నిరవధికంగా షూటింగ్ కొనసాగించి, పూర్తి చేశాం. మాతృక అయిన తమిళ హిట్ చిత్రం 'చిన్న తంబి – పెరియ తంబి' కన్నా ఎంతో బాగా రూపుదిద్దుకుంది", అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన స్క్రీన్‌ప్లే,



# సినిమా

దర్శకత్వంలో అనితాకృష్ణ నిర్మించిన శ్రీదేవి మూవీస్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్, ఖుష్బూ, తాళ్ళూరి రామేశ్వరి, పి. ఆర్. వరలక్ష్మి, నిర్మల, ప్రభాకరరెడ్డి, నూతన్‌ప్రసాద్, సుధాకర్, వీరభద్రరావు, సాక్షి ప్రసాద్, థమ్ నటించారు.

పతివ్రతలా నటించటం, కనిపించటం చాలా కష్టం కాబట్టి, ఆ వేషం వెయ్యటానికి ఎక్కువ డబ్బు తీసుకుంటాను.



మణివణ్ణన్ కథకు జంధ్యాల సంభాషణలకర్త, వేటూరి గీతాలు, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం, కోటేశ్వరరావు ఛాయ, రమణబాబు సంయుక్త దర్శకత్వం, కూచిపూడి రాజేంద్రప్రసాద్ సహకార దర్శకత్వం, శీను– రేఖ– చిన్ని– ప్రకాష్ నృత్యాలు, జూడోరత్నం – రాజారావు సాహసాలు, చంద్రశేఖర్ – రవికిశోర్ ప్రొడక్షన్, ఎం. వి. రావు నిర్వహణ, డి. రాజన్‌లాల్ కూర్పు తెర వెనుక హంగులు.

## రేలంగి దర్శకత్వంలో "తోడల్లుళ్ళు"

"మా డైరెక్టర్ రేలంగినరసింహారావు, రైటర్ కాశీ విశ్వనాథ్ కలిసి ఓ పటిష్టమైన కథను సమకూర్చారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 26 వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు జి. వి. ఎస్. రాజు. ఈయన సమర్పించే విజయలక్ష్మి మూవీస్ వారి 9వ చిత్రంలో రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్, సత్యనారాయణ, వేలు, శుభలేఖ సుధాకర్, గౌతమి, రాజ్యలక్ష్మి, నిర్మల, శ్రీలక్ష్మి, పి. ఆర్. వరలక్ష్మి వగైరా నటవర్గం. కాశీవిశ్వనాథ్ మాటలు, జొన్నవిత్తుల పాటలు, రాజ్– కోటి సంగీతం, బాలు శిల్పం, కోటేశ్వరరావు ఛాయ, బి. నాగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం, సి. హెచ్. రమణారెడ్డి సహకార దర్శకత్వం, రాజేంద్రరాజు– దశరథరాజు ప్రొడక్షన్, వి రాజగోపాల్ కూర్పుతో జి వి జి రాజు నిర్మాత

## ఉగాదికి "వివాహ భోజనంబు"

రాజమండ్రి, పాపికొండలు, విశాఖపట్నం అరకులోయల్లో పాటలు చిత్రీకరించడంతో షూటింగ్ ముగిసింది," అన్నారు జంధ్యాల ఈయనా జయకృష్ణా కలిసి ప్రముఖ వాణిజ్యవేత్త టి. సుబ్బిరెడ్డి సమర్పణలో నిర్మించిన జె. జె. మూవీస్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్ – అశ్విని, చంద్రమోహన్ – రాజ్యలక్ష్మి వేలు– రమాప్రభ శుభలేఖ సుధాకర్– రజిత, హరి– హరిత వీరభద్రరావు– రత్నసాగర్ విద్యాసాగర్– శ్రీశైలజ బ్రహ్మానందం– పావలా శ్యామల జంటలు ఇంకా భీమరాజు, పొట్టి ప్రసాద్ స్టీల్ ప్లాంట్ ప్రసాద్ కూడా ఉన్నారు బాలసుబ్రహ్మణ్యం సంగీతం విజయకుమార్ ఛాయ యు వి పాణి సంయుక్త దర్శకత్వం ఎస్ బి శాస్త్రి– బత్తుల రామకృష్ణ సహకార దర్శకత్వం యోగానంద్ ప్రొడక్షన్ గౌతం రాజు కూర్పు నిర్వహించారు ఉగాది విడుదల అన్నారు జయకృష్ణ



"సత్తు రూపాయి"లో పి. సుబ్రహ్మణ్యం, అరుణ్‌కుమార్

## దాసరి, వెంకటేశ్ కాంబినేషన్‌లో సురేష్ వారి "బ్రహ్మపుత్రుడు"

"పెద్ద దిక్కు లేని వారిని బ్రహ్మపుత్రుడు అంటూంటారు సాధారణంగా విధి వైపరీత్యం కొద్దీ తండ్రి చిరునామా తెలియని అలాంటి అభాగ్యునికి ఒక పసిబిడ్డ దొరుకుతుంది. ఆ పిల్ల తండ్రి ఎవరో తెలిస్తే, ఆ పిల్ల తల్లి జీవితం బాగుపడుతుంది. అంచేత తనలా ఆ పిల్ల బతక కూడదని ఆ పిల్ల కోసం బలి అయ్యే ఓ బ్రహ్మపుత్రుని కథ. ఇది సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 27 వ చిత్రమైతే, నాకు డైరెక్టర్‌గా 99 వ చిత్రం," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వంలో వెంకటేశ్, మోహన్‌బాబు, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య, వేలు, భీమరాజు, బ్రహ్మానందం, జయసుధ, రజని, శ్రీవిద్య, ప్రభ, వై. విజయ, అనూరాధ బేబీశాలిని నటిస్తున్న పై చిత్రానికి గుహనాథన్ కథకుడు. చక్రవర్తి సంగీతం, పి. ఎస్. ప్రకాశ్ ఛాయ, జి. వి. సుబ్బారావు శిల్పం, వై. ప్రభాకర్ సంయుక్త దర్శకత్వం, కె. వి. మార్తాండ్ కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న డి. రామానాయుడు "ఫిబ్రవరి 5–15 షెడ్యూల్ పూర్తయింది. మార్చి 1–20, ఏప్రిల్ 1–20 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది. మే విడుదల," అన్నారు. □





భారత దేశం అంతటా సంగీత, సాహిత్య విలువలున్న మొదటి సంస్కృత ప్రబంధ కావ్యం, జయదేవుని 'గీత గోవిందం'. ఈ కావ్యంలో వేదాంత, శృంగారాలు రెండూ సమ్మిళితాలు. జీవ బ్రహ్మైక్య, వేదాంతాలు ముఖ్య సారాంశము.

ప్రకృతి రాధ, పురుషుడు శ్రీ కృష్ణుడు. పురుషుడైనవాడు ఆ మాధవుడొక్కడే. మధుర భావస్ఫూర్తి కలిగితే సర్వ జీవులు స్త్రీలే. ఇదే శృంగార భక్తి. అహం వలన భగవంతునికి దూరమై ఆశాంతితో అలమటిస్తున్న జీవతత్వమే- నాయిక రాధ. హితోక్తులు చెప్పి సన్మార్గాన్ని నడిపించే ఆచార్య స్థానీయురాలు- చెలికత్తె- దూతిక. ఈ కావ్యంలో చెప్పబడిన రతి, ఇంద్రియ రతి కాదు కేవలం ఆత్మ రతి.

జయదేవుడు గీత గోవింద కావ్యంలో నాయికల ఎనిమిది అవస్థలను (అష్టవిధ నాయికలను) వివరించేడు. శృంగార రసము యొక్క యవస్థా భేధములననుసరించి నాయికలు- ప్రోషిత పతిక, వాసక సజ్జిక, విరహోత్కంఠిత, ఖండిత, కలహాంతరిత, అభిసారిక, విప్రలబ్ధ, స్వాధీన పతిక అని యెనిమిది విధములు. ఈ కావ్యంలో దూతి, సఖి, చేటి మొదలగు నాయికా సహాయకులు కూడా ఉన్నారు.



చిత్రం : డా. సి. హెచ్

## ప్రోషిత పతిక

'దూర దేశమునకు పోయిన భర్త గురించి విరహంతో బాధపడు కాంతను ప్రోషిత పతిక అందురు.

జాగరము, కృశత్వము, శకునము చూచుట. అస్వరత, తరచు పడకను చేరుట, జాఢ్యము, చింత. మొదలగునవి యీామె మనః ప్రవృత్తులు.

జయదేవుడు గీత గోవింద కావ్యంలోని చతుర్థ సర్గయందు -"సారోమాంచతి సీత్కరోతి..." అనే శ్లోకమునందు యీ నాయికాలక్షణాన్ని వివరించేడు.

శ్రీకృష్ణుని గురించి రాధ, అనుభవించు అవస్థలన్నిటినీ ఆమె చెలికత్తె, శ్రీకృష్ణునితో చెప్పి అతని మస్సును ఆకర్షిస్తుంది.

శ్లో. సారో మాంచతి సీత్కరోతి విలపత్యుత్కంప తేతామ్యతి
ధ్యాయత్యు ద్భ్రమతి ప్రమీల పతత్యుద్యాతి మూర్ఛత్యపి.
ఏతా వత్య తనుజ్వరే వరతనుర్జీవేన్న కింతే రసాత్
స్వర్వైద్య ప్రతిమ! ప్రసీదసి యదిత్యక్తో న్య



ప్రోషితపతిక

వాసక సజ్జిక



విరహోత్కంఠిత



ఖండిత



అష్ట
నాయి
చిత్రాలు



. మురళీ కృష్ణారావు

ధ్యానస్తః

–ఓ శ్రీకృష్ణా! రాధ యిపుడు గొప్ప మన్మధ బాధచే దహింప బడుచున్నది. గగుర్పాటును పొందుతున్నది. కంపమునొందును. అస్థిరతగా

కలహాంతరిత



ధ
కల
బాలి

తిరుగుచున్నది. కనులు మూసుకొనుచున్నది. క్రిందపడి మరల లేచుచున్నది. మూర్ఛిల్లును. యీ చిత్త ప్రవృత్తులన్నీ యీ శ్లోకమునందు జయ వివరించేడు.

## వాసక సజ్జిక

"ప్రియుడు వచ్చే వేళకు నాయిక, కేళీ గృహమును, తన్ను, అలంకరించుకొని నిరీక్షించునది వాసక సజ్జిక" అందురు.

సంపర్కము, మనస్సునందున్న కోర్కె గురించి ఆలోచన, మాటి మాటికీ దూతి గురించి ఎదురు తెన్నులు చూడటం, మనస్సు నూహ, ప్రియుడు వచ్చే మార్గమున మాటి మాటికి చూచుట, మున్నగునవి వాసక సజ్జిక యొక్క చేష్టలు.

జయదేవుడు గీత గోవింద కావ్యంలోని, షష్ఠ సర్గ యందు 12వ అష్టపది- 'నాధ! హరే! జగన్నాధ హరే! యందు యీ నాయికా లక్షణాన్ని చూపించేడు. ఇదే సర్గయందు "అంగేష్వాభరణం కరోతి"...; అనే శ్లోకంలో కూడ యీ వాసక సజ్జికా లక్షణాన్ని వివరించేడు.

రాధ శ్రీకృష్ణ వియోగ దుఃఖముతో ఎటూ కదలలేక, శక్తి లేక కూలబడినది. శ్రీకృష్ణుని కోసం పరితపిస్తుంటే రాధ చెలికత్తె, రాధను ఒక పొదరింటి నందుంచి శ్రీకృష్ణుని దగ్గరకు వెళ్ళి రాధ పడే చేష్టలన్నీ చెబుతుంది–

పశ్యతి దిశి దిశి రహసి భవంతం
త్వదధర మధుర మధూని పిబంతమ్
నాధ! హరే! జగన్నాధ! హరే!
సీదతి రాధా వాస గృహే
త్వదభి సరణ రభసేన వలంతీ

అభిసారిక



పతతి పదాని కియంతి చలంతీ
నాథ!........... గృహే,
..................... –12,వ అష్టపది.

–"ఓ జగన్నాధా! స్వామీ! హరే! రాధ యొక పొదరింటియందు జేరి మిక్కిలి బాధపడుతోంది. నీకోసం బయలుదేరి విరహ బాధతో నడవలేక కూలబడింది. మదన తాపం భరింపలేక, లేత తామర తూడులు వీని కంకణాలుగ ధరించింది. తన ఆభరణాలన్నిటినీ సురత యోగ్యమైనవా, కావా, అని చూచుకొనుచున్నది. నీ కోసం బయలుదేరి



స్వాధీనపతిక

విప్రలబ్ధ



పొదరింటి యందుండు చీకటిని చూసి, నీవే వస్తున్నావని భ్రమపడి, కౌగలించుకుంటోంది. నీ కోసం విలపిస్తున్నదని" రాధ పడే బాధనంతా చెలికత్తె శ్రీకృష్ణునితో చెబుతుంది.

## విరహోత్కంఠిత

"పతి కోసం ఎదురు చూసి విరహ వేదనతో బాధపడు కాంతను విరహోత్కంఠిత" అంటారు.

మనస్తాపము, అవయవ వేదన, అనిష్టత, కన్నీరు విడుచుట, తన గోడు వెల్లడించుట మొదలగునవి విరహోత్కంఠిత లక్షణాలు.

జయదేవుడు చతుర్థ సర్గ యందు 8వ అష్టపది అయిన "నిందతి చందన మిందు కిరణ..."లో విరహోత్కంఠితా లక్షణాన్ని వర్ణించేడు.

రాధ చెలికత్తె యమునా తీరమందలి ప్రబ్బ చెట్ల పొదరింటి యందున్న శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళి రాధ పడే విరహ బాధనంతా చెబుతుంది–

"నిందతి చందన మిందు కిరణ మను నిందతి ఖేద మధీరమ్
వ్యాళనిలయ మిళనే న గరళమివ కల యతి మలయ సమీరం
మాధవ మనసిజ విశిఖ భయాదివ భావనయా త్వయి లీనా
సావిరహే తవదీనా.
అవిరళ ని పతి త మ దన శరాదివ భవదవ నాయ విశాలమ్
స్వహృదయ మర్మణి వర్మకరోతి సజల నళినీ దళ జాలమ్
సావిరహే తవదీనా
............"

–"ఓ శ్రీకృష్ణా! రాధ వృత్తాంతమును వినుము. మన్మధ బాణములు తనపై పడటం వలన దీనురాలై చందనమును నిందిస్తున్నది. ఆ చందన వృక్షాలపై నుంచి వచ్చు మలయ మారుతాన్ని విషముగా భావిస్తున్నది. ఆ విరి శరాలు, తన హృదయంలో నున్న, నీకు తగులుతాయని, తామర రేకుల మొత్తమును కవచంగా ధరించింది. పూల పాన్పుపై శయనిస్తున్నది. కన్నీరు మున్నీరుగా దుఃఖిస్తున్నది. మన్మధ విగ్రహము క్రింద వాహనముగా ఒక మొసలిని, బాణంగా ఓ లే మావి చిగురును, వ్రాసి "ఓ మన్మథా! నన్ను బాధింపకుము" అని నమస్కరించు చున్నది. నిన్ను ధ్యానిస్తున్నది. ఏడ్చుచున్నది. ఎక్కడికో పోవుచున్నది. ఈ గీత మందు విరహిణులు చేయు కామ పూజ వర్ణింపబడినది.

## ఖండిత

"ఇతర స్త్రీలతో సంభోగించి, ఆ భోగ చిహ్నములతో, సమయము దాటి, ఉదయము వచ్చిన నాయకుడు కలది ఖండిత" అనబడును.

చింత, నిశ్శ్వాసము, మౌనము, కన్నీరు

# అష్టపదులలో అష్టవిధ నాయికలు

విడుచుట, భ్రాంతి మొదలగునవి యీ ఖండిత చేష్టలు. యీ నాయికా లక్షణాన్ని జయదేవుడు అష్టమ సర్గమున 17వ అష్టపది అయిన "యాహి మాధవ! యాహి కేశవ...."లో వర్ణించేడు.

రాధ వియోగముతో రాత్రంతా గడిపి, ప్రాతః కాలమందు వచ్చి బ్రతిమాలే శ్రీకృష్ణుని చూసి అసూయతో ఇలా అంటుంది–

"రజని తగురు జాగర రాగ కషాయిత మలస నిమేషమ్
వహతి నయనమను రాగ మి వస్ఫుట ముదిత రసాభి నివేశమ్ (హరి హరి!)....
యాహి మాధవ! యాహి కేశవ! మావద కైతవ వాదమ్
తామను సర సర సీరుహలోచన! యా తవహరతి విషాదమ్
కజ్జల మలిన విలోచన చుంబన విరచిత నీలిమ రూపమ్ .........." –17వ, అష్టపది;

–"ఓ కేశవా! మాధవా! పొమ్ము! నీవు తప్ప అన్యులు లేరని కపటపు మాటలు చెప్పకు. ఏ యువతి నీ విషాదమును పోగొట్టునో ఆ యువతి వద్దకే పొమ్ము. రాత్రంతా జాగరము చేసిన, నీ ఎఱ్ఱని కన్నులు ఏదో ఒక యువతి యందు శృంగార రసమునకు, ఆట పట్టుగ కనబడుచున్నవి. కాటుకచే మలినమయిన ఆ యువతి కనులు ముద్దాడుట వలన నల్లనయిన నీ పెదవులు నీ శరీర కాంతిని కలుగ జేయుచున్నవి. నీ శరీరము ఘోరమగు మన్మధ యుద్ధము నందు తగిలిన వాడి గోళ్ళ గాయములచే, నెఱ్ఱని రేఖలు గలదై బంగారు గీరలు వలె కనబడుచున్నవి. నీ వక్ష స్థలమునందు ఇతర యువతి పాదముల లత్తుక కనబడుచున్నది.

ఓ కృష్ణా! నీ పెదవియందలి దంత క్షతము, నా హృదయమునందెంతయు కష్టమును కలిగించుచున్నది. నీ శరీరము ఎట్లు మలినమో, నీ మనస్సు కూడ మలినమయినది. నన్ను వంచించకు."

## కలహాంతరిత

"ప్రణయ కోపంతో ప్రియుని అవమానించి అతడు వెడలిపోయిన తరువాత పశ్చాత్తాపముతో బాధ పడునది కలహాంతరిత" అనబడును.

భ్రాంతి, సంతాపము, మోహము, నిట్టూర్పు, జ్వరము మొదలగునవి యీమె చేష్టలు.

జయదేవుడు నవ సర్గయందు 18వ అష్టపది అయిన "మాధవే మాకురు మానిని! మానమయే..." అనే అష్టపదిలో యీ కలహాంతరితా లక్షణాన్ని వర్ణించేడు.

కలహాంతరిత అయిన రాధను, సఖి ఊరడిస్తుంది. వసంత కాలం వస్తోంది. శ్రీకృష్ణుడు తిరిగి ఈ వసంత కాలంలో ఈ సంకేత స్థానానికి వస్తున్నాడు. అతనిపై కోపం వద్దని చెబుతుంది–

"మాధవే మాకురుమానిని" మానమయే
హరి రభిసరతి వహతి మధుపవనే
కిమపర మధిక సుఖం సఖి! భవనే!
తాళఫలా దపి గురుమతి సరసం
కిము విఫలీ కురుషే కుచకలశమ్
మాధవే:... మానమయే
కిమితి విషీదసి రోదిషి వికలా
విహసతి యువతి సభా తవసకలా
మాధవే......... మానమయే
..........." –18వ అష్టపది.

–"ఓ మానవతీ! శ్రీకృష్ణుని దూషింపకు. అతడు నీ సంకేత స్థానానికి వస్తున్నాడు. ఇంటిలో నీకింత కన్న యధిక సుఖముందా? "శృంగారానికి ఆటపట్టయిన యీ కుచ కులశములను ఏల వ్యర్థము చేసెదవు? శ్రీకృష్ణుని విడువకుము. ఈ మాట ముందెన్నిసార్లో నీతో అన్నాను. కళాహీనురాలై ఏడవకు. నీ చెలికత్తెలు పరిహాసము చేస్తున్నారు. చల్లని తామర రేకుల పాన్పుపై పరుడిన శ్రీకృష్ణుని సేవించు. దుఃఖింపకు. నా మాట విను. శ్రీకృష్ణుడు నీ దగ్గరకు రాగలడు. నీతో మనోహరముగా మాట్లాడగలడు. విషాదము వద్దు."

## అభిసారిక

మన్మథ బాధతో సంతప్తమయి, వెన్నెలలోను, చీకటి రాత్రియందును, ప్రయాణమునకు అనువయిన దుస్తులు, ఆభరణములు ధరించి ప్రియుని దగ్గరకు పోవు నాయికను అభిసారిక అందురు.

వెన్నెలలో పోవునది జ్యోత్స్నాభిసారిక.

చీకటితో పోవునది తమోభిసారిక.

సంతాపము, చింత మున్నగునవి యీమె చేష్టలు. బెదురు చూపులు కలిగి, ఎఱుపు, నలుపు రంగుల వస్త్రములు ధరించి, అవయవములు ముడుచుకొని చప్పుడు చేయకుండ అడుగులు వేయును. నమ్మకమయిన ఒక చెలికత్తెతో బయలుదేరును.

జయదేవుడు గీత గోవింద కావ్యంలో ఏకాదశ సర్గమునందు, 20వ అష్టపది అయిన-

"ముగ్ధే! మధు మధనం...."లో యీ అభిసారికా లక్షణాన్ని వర్ణించేడు. సాయంకాలం సదరు చీకటి పడిన తరువాత రతి యోగ్యమైన వేషం ధరించిన రాధను, సఖి పొదరింటిలో నున్న శ్రీకృష్ణుని దగ్గరకు వెళ్ళమని ప్రోత్సహిస్తుంది.

"ముగ్ధే! మధు మధనం
అనుగత మనుసర రాధే!
విరచిత చాటు వచన రచనం చరణే రచిత ప్రణిపాతం
సంప్రతి మంజుళ వంజుల సీమని కేళి శయన మను యాతమ్

ఘన జఘన స్తన భార భరే దర మంథర చరణ విహారం

ముఖరిత మణి మంజీరము పేహి విదేహి మరాళని కారం

ముగ్దే!........... రాధే!

..........." -20వ అష్టపది.

-"ఓ రాధా! అభిసారికా సమయమును తెలియని దానా! శ్రీకృష్ణుడు మనోహరమగు ఒక పొదరింటి యందు క్రీడాశయ్యపై పరుండి యున్నాడు కాబట్టి అతని దగ్గరకు త్వరగా పొమ్ము రతనాల యందెలు మ్రోగుచుండగా శ్రీకృష్ణుని శయ్యను చేరుము. తుమ్మెదల ధ్వని విను. కోయిలలు కూస్తున్నవి. శ్రీకృష్ణుడు రతి యుద్ధమునకు సిద్ధపడినట్లు చెలికత్తె లందరకూ తెలుసు. సంశయము వద్దు. కోపము లేదు. మనోహరమగు బంగారు గజ్జెల వడ్డాణము గణ గణ మ్రోయించుచు సిగ్గు వీడి శ్రీకృష్ణుని సన్నిధానమునకు వెళ్ళు."

## విప్రలబ్ధ

"సంకేత స్థలాన్ని ఏర్పరుచుకొని అక్కడకు ప్రియుడు రాకపోగా బాధ పడునది విప్రలబ్ధ"

ఇందు నిర్వేదము, చింత, అశ్రువు, మూర్ఛ నిశ్వాసము మున్నగునవి యీమె చేష్టలు.

జయదేవుడు గీత గోవింద కావ్యంలో సప్తమ సర్గయందు 13వ అష్టపది అయిన "యామిహే కమిహ శరణం"లో యీ విప్రలబ్ధ లక్షణాన్ని వివరించేడు.

చంద్రోదయం అయినా నిర్ణీత సమయానికి శ్రీకృష్ణుడు రాలేదని రాధ వాపోతుంది-

"యామిహే! కమిహ శరణం
సఖీజన వంచి తాహమ్!
కధిత సమయే పి హరి రహహ! నయ యౌవనం
మమ విఫల మిద మమల రూప మపి యౌవనం
యదను గమనాయ నిశిగహన మపి శీలితమ్
తేన మమ హృదయ మిద మసమ శర కీలితమ్
యామి...... వంచితాహమ్.
..........." -13వ అష్టపది.

-"అయ్యో! దైవమా! నేనేమి చేయుదును శ్రీకృష్ణుడు నే చెప్పి పంపిన సమయానికి బృందావనమునకు, రాకున్నాడు అతనితో విహరింపని నా యీ యవ్వనము, సౌందర్యము అన్నీ వ్యర్థములే. సఖీ జనుల మాటలు విని మోసపోయితిని. నేనీ అడవిలో ఎవరిని శరణు వేడుదును? ఈ అడవిలో ఏల వెదకవలయును. మరణమే శ్రేయము. ఎవరో కాముకురాలు శ్రీకృష్ణునితో శృంగార విలాసములు అనుభవిస్తోంది. నేనేమి చేయుదును? శ్రీకృష్ణ విరహంతో దహించుచున్న నా హృదయమునందున్న యీ వలయాది భూషణములు, ధరించుట వలన ప్రయోజనమేమి? నా హృదయ మందు పుష్ప మాలిక సైతము విషమ స్వభావము గల మన్మథ బాణము వలె, నా హృదయములో బాధించుచున్నది. శ్రీకృష్ణుడు నన్ను మనస్సులో నైన తలంపకున్నాడు."

## ఉగాది పచ్చడి

క్రొత్త క్రొత్త ఎప్పుడికీ
మెత్త మెత్తగా తినుడి
యుగాది నుండి వచ్చుచున్న
ఉగాది నాటి పచ్చడి.

వగరు మావి పిందెతో
చిగురు వేప పూతతో
క్రొత్త చింత పండుతో
క్రొత్త క్రొత్త కారముతో
ఉప్పుతో, గుడముతో
ఒప్పిన షడ్రసములతో.

పాతదైన మాలిన్యం
పటాపంచలై పోగా-
అభ్యంగన మాచరించి
అభ్యంతర గృహము నుండి
వెలుపలికి వచ్చి వచ్చి
తిలకించు తినరండి.

పరగడుపున తిన్నవారు
పరవశించ క్రొత్త క్రొత్త
ఖాగాంబర వీధులలో
పయనమగుట నిజం నిజం
ఘనం ఘనం ఘనంగా
జనం చేయు పండుగిదే.

- పైడిపాటి సుబ్బరామశాస్త్రి

## స్వాధీన పతిక

"నాయిక తన రతి విలాసముల చేతను, గుణముల చేతను, తన పతిని స్వాధీన పరచుకొనిన ఎడల అట్టి నాయికను స్వాధీన పతిక" అందురు.

మన్మథ పూజ, జలక్రీడ, పుష్పాపచయము మున్నగునవి యీమె చేష్టలు. నాయికకు లొంగిన నాయకుడు ప్రియురాలి కేశపాశమున మెరుపు వంటి పుష్పమును గుచ్చుట, చెక్కిళ్ళపై కస్తూరితో పత్రల తలను వ్రాయుట, స్తనములపై కుంకుమతో మకరికలను రచించుట, మున్నగునవి యీ నాయిక పొందును.

జయదేవుడు తన గీత గోవింద కావ్యంలో సప్తమ సర్గ యందు 15 వ అష్టపది అయిన "రమతే యమునా పులినవనే......" నందు. 23 వ అష్టపది అయిన "కిశల యశయనే కురుకామిని...." మున్నగు అష్టపదులలో యీ స్వాధీనపతికా లక్షణాన్ని వివరించేడు.

స్వాధీన పతిక అయిన ఒక రమణీమణితో శ్రీకృష్ణుడు అనుభవించిన విలాసములను రాధ, తన చెలికత్తెతో వర్ణించి చెబుతుంది-

"రమతే యమునా పులి నవనే
విజయీ మురారి రధునా
సముదిత మదనే రమణీ వదనే చుంబన వలితా ధరే
మృగ మద తిలకం లిఖిసిత పులకం మృగమివ రజనీకరే
ఘన చయరుచిరే రచయతి చికురే తరళిత తరుణాననే
కురవక కుసుమం చపలా సుషమం రతిపతి మృగకాననే
రమతే...... మురారి రధునా
................." -15వ అష్టపది.


-"ఓ చెలీ! శ్రీకృష్ణుడు యమునానది ఇసుక తిన్నెలచే రమ్యమగు ఒక వనమునందు రమణీ మణితో క్రీడిస్తున్నాడు. ఆమె ముఖ పద్మమునందు కస్తూరీ తిలకము దిద్దుచున్నాడు. తన ప్రియురాలి వెంట్రుకల యందు మెరుపు వంటి గోరింట పువ్వు ఉంచుచున్నాడు. ఆ యువతి చనుదోయి అందు రతనాల హారమును అలంకరిస్తున్నాడు. కోమలములగు భుజములకు మరకత మణి కంకణము తొడుగుచున్నాడు. మిగుల విశాలమగు రతి గృహమైన ఆ యువతి జఘన ప్రదేశమందు, రతనాల మెల నూలనెడి తోరణమును కట్టుచున్నాడు. మరియు ఆ యువతి చరణ కిసలయములందు లత్తుక పైపూతగ పూయుచున్నాడు."

చిరకాలము నుండి "రాధా ముఖ కమల దర్శనమెప్పుడు కలుగును!" రాధతో ముచ్చట తీర ఎప్పుడు మాట్లాడుదునా," అని రాధను చూచిన వెంటనే శ్రీకృష్ణుడు యిలా అంటున్నాడు-

"కిసల యశయనతలే కురు కామిని! చరణ నళిన వినివేశం
తవపద పల్లవ వైరి పరాభవ మిదమను భవతు సువేశం
క్షణ మధునా నారాయణం
అనుగత మనుసర రాధే!
కర కమలేన కరోమిచరణ మహ మాగమితాసి విదూరం
క్షణముప కురుశయనో పరిమామివనూ పురమనుగతి శూరం
క్షణ మధునా......... రాధే!
................" -23వ అష్టపది.

-"ఓ రాధా! నీ పాద కమలములను యీ చిగురు టాకుల పాన్పుపై ఉంచుము. నీ పాద పల్లవములకు శత్రువగు యీ చక్కని పాన్పు పరాభవము పొందును. నీకు అనుకూలుడనగు నారాయణుని క్షణ కాలమునునసరింపుము. నిన్ను బహు దూరము నుండి రప్పించితిని. శ్రమ తీరునట్లు, నా కర పద్మములచే నీయడుగులను మెల్లగా ఒత్తెదను. క్షణ కాలం పాన్పుపై ఉంచు."

-డా. సి. హెచ్. మురళీ కృష్ణారావు


సవాలుగా తీసుకొనే అభిరుచి గలవారి కోసం
PANAMA
పనామా
ఫిల్టర్ డిలైట్
చట్టబద్ధమైన హెచ్చరిక : సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH


## ఈ కాలం పెళ్లిళ్లు

ప్రగతి పథంలో పయనిస్తూ, అన్ని రంగాల్లో అభివృద్ధిని కనపరుస్తూ స్త్రీ పురుషులిరువురు సమాన స్థాయికి ఎదిగినా కూడ వివాహ విషయంలో మాత్రం స్వయం నిర్ణయాలు తీసుకొనే స్థాయికి మాత్రం ఎదగలేదు. వివాహం అన్నది ఇరువురి మనసులకు ప్రాధాన్యం ఇస్తూ జీవితాంతం ఒకరికొకరు బాసటగా నిలవడానికి ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలు పంచుకోవటం ద్వారా జీవితానికీ ఒక అర్థాన్ని చేకూరుస్తుంది. కాని కొందరి పాలిట మాత్రం ఈ పెండ్లి మూడు నాళ్ళ ముచ్చటగా మిగిలిపోతుంది. ప్రస్తుత కాలంలో విద్యాధికులు కూడ తమ సంస్కారాన్ని ప్రక్కకు నెట్టి ఎంతో మంది పురుషులు కట్నం కోసం చకోర పక్షుల్లా అర్రులు చాస్తున్నారు. ఆడపిల్ల తల్లిదండ్రులు ఇస్తున్నారు మీరు తీసుకొంటున్నారు. ఇది ప్రస్తుతం పరిపాటి అయింది. కట్నం ఇచ్చిన అమ్మాయి ఏ మాత్రం తీసిపోదు. ప్రతి ఒక్క పనిలో నేను కట్నం ఇచ్చి చేసుకొన్నాను నా మాట వినక ఏం చేస్తాడు అన్న అహం కనపరుస్తుంది. ఈ భావం ఇద్దరిలో పోవాలంటే ప్రేమ వివాహాలకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలి. కాని పెద్దలు మాత్రం దాన్ని ఆమోదించక చాదస్తంగా కొట్టిపార వేస్తుంటారు. ఆ! ఈ ప్రేమలు ఎంతసేపు పెళ్ళి పేరు ఎత్తగానే మొహం చాటేస్తారు. ఒకవేళ చేసుకొన్నా జీవితాంతం కలిసి ఉంటారా పాడా? అని తేలికగా భావిస్తున్నారు. నిజమైన ప్రేమ ఉంటే ఇద్దరికీ పెండ్లి చేయాలి. కాని దీనికి విరుద్ధంగా చేయటం వలన ఎందరో ప్రేమమికులు మరణించారన్న వార్తలను మనం వింటూనే ఉన్నాం. ఈ ప్రేమ వివాహాల వలన మధ్య తరగతి కుటుంబాలకు కొంత కట్నం ఇచ్చి పుచ్చుకొనే బాధనుండి విముక్తి లభిస్తుంది. కులాంతర, మతాంతర వివాహాలను కూడ పెద్దలు ఆమోదించాలి. అంతే కాని ఎవరికి వారే తమ ఎక్కువ తక్కువ కుల, మతాలను బేరీజు వేసుకోకూడదు.

అదే విధంగా పెద్ద వారు డబ్బుకి ప్రలోభపడి కోడళ్ళను వేధించకూడదు. అందుకు ఫలితంగా ఆత్మ హత్యలకు పాల్పడటం జరుగుతుంది. అత్త ఒకప్పటి కోడలన్న సంగతి ఆమె మరువ కూడదు. ప్రేమగా చూచుకుంటే కన్న తల్లిదండ్రుల కన్నా మిన్నగా ఆదరిస్తుందని నా ఉద్దేశ్యం. ఎందుకంటే ఎన్నో ఆశలతో అత్తింట అడుగు పెట్టిన కోడలు జీవితాంతం తమ ఇంట్లోనే వుంటుంది కనుక. అదే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను సూటీపోటీ మాటలతో వేధిస్తుంటారు. తమకు తమ కన్న కూతురు ఎంతో భారమైనట్లు భావిస్తుంటారు. నువ్వు పుట్టిన తర్వాతే ఈ కొంపకి శని దాపురించింది. నిన్ను పెట్టి పోషించడమే శుద్ధ దండగ అన్నట్లు ఛీత్కరిస్తారు. ఆ ఆడపిల్లకు జన్మనిచ్చింది కూడ ఆడదే అన్న సత్యం మర్చిపోయి కన్న ప్రేమను నోచుకోని విధంగా చేస్తున్నారు. ఇక యింట్లో వారి ప్రేమకు నోచుకోక బయటి వారి ప్రేమకై ప్రాకులాడుతారు. తత్ఫలితంగా జీవితంలో పూర్తిగా ఓడిపోతున్నారు. ప్రేమ పేరుతో మోసపోయిన స్త్రీలు ఎందరో దిక్కుతోచని స్థితిలో గత్యంతరం లేక వ్యభిచార వృత్తిలోకి బలవంతంగా దించబడుచున్నారు. అలా అని అందరి ప్రేమలూ ఇలాంటివని తప్పు పట్టడం లేదు.

కనుక ఈ ప్రేమంటే ఆకర్షణ తర్వాత వికర్షణ అన్న ఊహని మనసులోనికి రానివ్వకూడదు. భార్యా భర్తలిరువురు ఒకరిపై ఒకరు గౌరవ భావంతో మెలగాలి. ఆ ఇద్దరిలో ఒకరు అధికులు, ఒకరు అల్పులు అన్న భావం రాకూడదు. ఆడవాళ్ళు తమ భర్తలను తాహతుకు మించి లేనిపోని కోరికలు కోరి పది మందిలో ఆడంబరంగా ఉండాలనుకోకూడదు. ఉన్నదాంట్లోనే సర్దుకు జీవించాలి. అదే విధంగా ప్రతి పురుషుడు కూడ లేనిపోని వ్యసనాలకు బానిసగా మారి భార్యా బిడ్డలను బాధించకూడదు. అదే విధంగా పెద్దలు కూడ పిల్లల పట్ల ఆదరణ చూపాలి. వారిని ఏ మాత్రం కించపరిచే మాటలు మాట్లాడకూడదు. తప్పు చేస్తే పెద్ద మనసుతో మన్నించాలి. యువతీ యువకులు ఇరువురూ మారాలి. అటు పెద్దలూ మారాలి. ఈ విధంగా ప్రతి ఒక్కరిలో మార్పు వస్తేనే ఈ సమాజంలో మార్పు రాగలదు.

- జె. ఎస్. వర్రె, విజయవాడ. □




### ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

**ఈ కాలం పెళ్లిళ్లు**

పంపిన వారి పేరు..........................................

పూర్తి చిరునామా..........................................

..........................................

..........................................

పిన్ కోడ్:..........................

సీరియల్

# ఆడపిల్లలు-అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

## కొత్త పార్టీ

హరిబాబు వెళ్ళేక సావిత్రి నెమ్మదిగా ఇంట్లోకి వెళ్ళింది. ఈ గొడవల మధ్య ఈ అమ్మాయి ఎవరా అని తల్లీ, కూతురూ చూస్తూ నిల్చున్నారు. జగదీష్ కాస్త తేరుకుని జుట్టు సవరించు కుంటూ "రండి సావిత్రి గారూ, కంగ్రాట్యులేషన్స్, జాబ్ దొరికిందిటగా, జాయినయినారా, చాలా అదృష్టవంతులు. కూర్చోండి. ఏమిటి విశేషాలు, ఈవిడ మా అమ్మగారు జగదాంబ. ఈ గడుగ్గాయి మా సిస్టర్ శ్రీవిద్య. అమ్మా, వీరు సావిత్రి గారు, డిగ్రీ పుచ్చుకుని దర్జాగా ఉద్యోగం చేస్తున్నారు" అన్నాడు.

. సావిత్రిని పరిశీలనగా చూసింది శ్రీవిద్య. మనస్సులో అనేక ఆలోచనలు మరిగి పోతున్నాయి. ఆ రోజున ఆ కట్నం ఇచ్చే సంబంధాన్ని కాదనటానికి కారణం ఈ సావిత్రికామాలను కున్నది.

"నమస్తే సావిత్రి గారూ, కూర్చోండి. కాఫీనా, కూల్‌డ్రింక్సా, ఏం తీసుకుంటారు మినిమమ్ కర్టెసీ అంతేకదా." అన్నది శ్రీవిద్య. నవ్వు ముఖాన నింపుకుని చూసింది జగదాంబ. ఆ రెంటిలో ఏది కోరినా ఇచ్చేందుకు ఇంట్లో ఏదీ లేదు.

"నా క్కావాల్సింది చల్లని గాలి, తెల్లని మనస్సు! మా ఇంట్లో పేడకంపు, దోమల సంగీతం, అందుకని చల్లని గాలి చాలు" అన్నది సావిత్రి.

అర్థంకాక చూశారు ఆ ఇద్దరూ.

"అవునమ్మా, వీళ్ళకి గేదె లున్నయ్యి, పాల వ్యాపారం, అదీ సంగతి. చిక్కటి కాఫీ తాగుతారు. మనస్సు తెల్లని మీగడ తరకలా ఉంటుంది" అన్నాడు జగదీష్.

వంటింట్లోకి వెళ్ళి చల్లని మంచి నీళ్ళు తెచ్చి ఇచ్చింది శ్రీవిద్య. గటగటా తాగింది సావిత్రి. ఆలోచనగా చూడ సాగింది జగదాంబ.

"సావిత్రి గారూ, మా ఇంట్లో లవింగ్ రూం అయినా, లివింగ్ రూం అయినా, ఈ గది ఒక్కటే, ఇంజను కూత డ్రైవరుకే తెలుసన్నట్లు, అదీ సంగతి. మీరు మాట్లాడు కోండి. మేం కాసేపు ఫేడౌట్ అవుతాం" అని తల్లి చెయ్యి పుచ్చుకుని పెరట్లోకి వెళ్ళింది శ్రీవిద్య.

"ఇంటిమేషన్ లేకుండా ఇమిడియేట్‌గా వచ్చేశారు. కాస్త ఇబ్బందిగా ఉంటుంది మీకు" అన్నాడు.

"ఫరవా లేదు, ఆ ఘర్షణపడి వెళ్ళినతను ఎవరు?"

"మంచీ, మర్యాదా, సంస్కారం లేని ఓ దూరపు బంధువు, దగ్గరవుదామని వచ్చాడు, గెంటేశాను" అన్నాడు.

జరిగిన కథ –7 : అభిలాష్, జగదీష్‌ల మధ్య మనస్పర్థ ఏర్పడుతుంది. జగదాంబ జగదీష్‌కు పెళ్ళి చేయాలని తొందరపడుతుంది. పెళ్ళి చూపుల తర్వాత ఆ అమ్మాయిని తాను చేసుకోనని చెప్తాడు జగదీష్. జగదీష్ ఫీజులు సత్యభామ కడుతుంది. జగదాంబకు దూరపు బంధువు అయిన హరిబాబు శ్రీవిద్యను తాను పెళ్ళి చేసుకుంటానని అడుగుతాడు. తర్వాత ఆయన నిజస్వరూపం తెలిసిపోతుంది.

తల వంచుకుని అన్నది–

"ఆ ఉద్యోగం మీకు వస్తే బాగుండేది, నాకూ అవసరమే అనుకోండి, కాని మీరు పోస్ట్ గ్రాడ్యుయేట్ కదా."

"అవును మేడమ్, నేను పోస్ట్ గ్రాడ్యుయేట్‌ని. కాని ఇప్పుడు బీదరికంలో పి. హెచ్. డి. కూడా పుచ్చు కున్నాను, సావిత్రి గారూ, ఈ ఉద్యోగం వస్తుందని చాలా ఆశ పడ్డాను. ఇంటర్వ్యూ కూడా చక్కగా చేశాను. కాని లేడీస్ ఫస్ట్, జంట్స్ లాస్ట్, ప్చ్" అన్నాడు మానసిక వ్యధతో.

ఖిన్నురాలైంది సావిత్రి.

"జగదీష్ గారూ, ఆ ఉద్యోగం కంపెనీ వారు మీకే ఇస్తానంటే నేను రేపే రిజైన్ చేస్తాను, బాధపడకండి ప్లీజ్" అన్నది.

"పోనీ లెండి, దట్సాల్ రైట్, ఇది సినిమా కాదు, రెండు గ్లాసుల జ్యూస్ తాగి, ఆకలి సీనులో నటించ టానికి, ఫేట్ ఈజ్ మై ఫ్రెండ్, పావర్టీ ఈజ్ మై లవర్, ఇంతకీ మీ రొచ్చిన కారణం చెప్పండి." కడుపులో పేగులు అరుస్తున్నాయి.

"మీ సమస్యల్లో భాగం పంచుకోటానికి, మీతో పది మాటలు మాట్లాడటానికి, మీ సిన్సియారిటీకి పాదాభివందనం చెయ్యటానికి, నా చేతిలో చెయ్యి వేసి నేను చెప్పింది మీరు వప్పుకుంటానని నాకు మాట ఇవ్వటానికి" అతని వైపు సూటిగా చూస్తూ అన్నది సావిత్రి.

అతనికి ఏమీ అర్థం కాలేదు.

"సావిత్రి గారూ, నేనేమయినా పొరపాటుగా మాట్లాడానా"

"లేదు, వెళ్ళొస్తాను, నెలాఖరుకు ఇక్కడికి వస్తాను. నేను చెప్పిన మాటలు శ్రద్ధగా ఆలోచించండి" అని పెరట్లోకి వెళ్ళింది. తల్లీ, కూతురూ గోడవారన ఆలోచిస్తూ కూర్చున్నారు.

"శ్రీవిద్యా, ఇక నేను ఫేడౌట్ అవుతాను, మీరు ఫేడిన్ కావచ్చు. నేను మీ కుటుంబానికి స్నేహితురాల్నే కాని విరోధస్తురాల్ని కాదు, మరో విషయం, మేమిద్దరూ ప్రేమికులం కూడా కాదు, ఆ జబ్బు మాలో లేదు" అని వెళ్ళింది సావిత్రి.

ఇద్దరూ ఇంట్లోకి వచ్చారు. జగదాంబ కోపంగా చూసింది, ఏదో అనాలను కున్నది. ఏమీ అనలేక పోయింది. చెట్టంత కొడుకూ చేతికి రాకుండా పోతాడేమోనని ఆవిడ భయం, దిగులు, అనుమానం.

శ్రీవిద్య నవ్వింది, అతను మాట్లాడ లేదు.

"నీ ఫ్రెండూ, మా వదినె, బానే ఉంది.

డడడా డడడా డడాడడా, మ్యావ్, మ్యావ్" అన్నది అభిన యిస్తూ. చాచి లెంపకాయ కొట్టేడు, గూబ గుయ్యి మన్నది, అదిరి పోయింది. కళ్ళల్లో నీళ్ళు, కళ్ళు భైర్లు కమ్మినయ్యి. నిర్ఘాంత పోయింది. చెంప గట్టిగా అదిమి పట్టుకున్నది. తల్లి వచ్చింది–

"వయసొచ్చిన ఆడపిల్ల మీద చెయ్యి చేసుకోటానికి బుద్ధి లేదూ?" అన్నదావిడ.

"బుద్ధి ఉన్నది కాబట్టే కొట్టేను. బుద్ధి ఉన్నది కనుకనే కొట్టాల్సి వచ్చినందుకు బాధపడు తున్నాను. బుద్ధి ఉన్నది కనుకనే ఇంటికొచ్చిన సాటి ఆడపిల్ల మీద అభాండం వెయ్యటం తప్పని బుద్ధి చెప్పాను. బుద్ధి ఉన్నది కనకనే పెద్ద పిల్లని, చిన్న వాడిలా కొట్టినందుకు బాధపడు తున్నాను. శ్రీవిద్యా

క్షమించు" అని ఖిన్నుడయినాడు జగదీష్.

*　*　*　*　*　*

ఒకటో తారీఖు వచ్చింది. జీతం తీసుకున్నది సావిత్రి, పుట్టెడు ఆలోచనలతో ఇంటికి వచ్చింది. సాయంత్రం ఆరు దాటింది. తండ్రి చుట్ట కాలుస్తూ కూర్చున్నాడు. తల్లికి అసిరమ్మ పేలు కుక్కుతున్నది. తల్లికీ, తండ్రికీ దణ్ణం పెట్టింది.

"జీతం ఇచ్చారు, నాలు గొందలు. నా జీతం మీరు వాడుకుంటానంటే ఇస్తాను. కాని నాకు తగిన వరుణ్ణి కొనుక్కోవాలంటే, కట్నం రూపేణా కాకపోయినా...."


"తెలిసింది లేయే సావిత్రీ. డబ్బు దాసుకో. పో. మా గేదెలూ, పిడకలూ సల్లగా ఉండాలిగాని, కూతురు జీతం మా కెందుకే" అన్నాడు తండ్రి.

తల్లి కూడా "సర్లేయే, పో; పెళ్ళి కరుచులకు దాసుకో" అన్నది.

*　*　*　*　*　*

మర్నాడు సాయంత్రం జగదీష్ ఇంటికి వెళ్ళింది సావిత్రి, అతను ఎక్కడికో వెళ్ళబోతున్నాడు. "గుడీవినింగ్ సర్, మీరు వెళ్ళే పని తప్పక అవుతుంది, కన్నె ముత్తయిదువని ఎదురొచ్చాను. మీ సమస్యల్లో భాగం పంచుకుంటానని క్రితం సారి వచ్చినప్పుడు చెప్పేను. ఆచరించాలి కదా, అందుకే వచ్చాను. ఈ డబ్బు తీసుకోండి" అని నాలు గొందలూ ఇవ్వబోయింది. అతని మనస్సు కుతకుత లాడింది.

"సావిత్రి గారూ. సారీ, క్షమించండి. మీ డబ్బు తీసుకొని అంటే మీ జీతం వాడుకొని, నా తల్లినీ, చెల్లెల్నీ పోషించవలసిన దౌర్భాగ్య స్థితి నాకు రావాలనీ, అంతటి దుర్దశ నాకు పట్టాలనీ. మీరు మనస్ఫూర్తిగా కోరుకుంటే తప్పకుండా మీ జీతం నేను తీసుకుంటాను. ఆదరణ పేరుతో నా వ్యక్తిత్వాన్నీ, మనస్సునీ, మీ డబ్బుతో కాల్చేసి, నా ఆత్మ గౌరవాన్ని తగలబెట్టి ఆ మంటతో మీరు చలి కాచుకుంటానంటే ఈ డబ్బు తీసుకుంటాను. నాకు ఉద్యోగం దొరక్కూడదనీ,



నేను ఉద్యోగం చెయ్యటానికి అసమర్థుడిననీ మీరు భావిస్తే ఆ డబ్బు నేను తీసుకుంటాను. ఆదరణ, ఆప్యాయత, స్నేహ భావమూ అనే ముసుగులో నా ఆత్మాభిమానాన్ని మీరు హత్య చెయ్య దల్చుకుంటే ఈ డబ్బుని, మీ జీతాన్ని ప్రతి నెలా నేను తీసుకుంటాను; చెప్పండి మీ ఉద్దేశ్యం అదే అయితే ఆ డబ్బు తీసుకుంటాను" అన్నాడు. సావిత్రి వణికి పోయింది, బావురుమని ఏడ్చి కుప్పకూలి పోయింది.

ఇదంతా శ్రీవిద్య, తల్లి చూస్తూనే ఉన్నా మాట్లాడలేక పోయారు. వీరిద్దరి మధ్యా తాము జోక్యం చేసుకుంటే మళ్ళీ తన చెంపలు ఛెళ్ళు మంటయ్యేమోనని భయపడింది శ్రీవిద్య.

సావిత్రి తేరుకున్నది. కళ్ళు తుడ్చుకున్నది, ఏదో అనిర్వచ నీయమైన అనుభూతి.

"డియర్ సర్, నన్ను దూరం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఘాటయిన పదజాలాన్ని ఉపయోగించారని అనుకుంటున్నాను. కాని ఆ మాటలు సాన్నిహిత్యాన్ని ఇంకా పటిష్ఠం చేసయ్యే కాని దూరం చెయ్యవు. ఆల్‌రైట్" అని వెళ్ళింది సావిత్రి.

జగదాంబ ఇక ఉండబట్టలేక పోయింది. ఆ రోజున నిజంగానే బియ్యం లేవు. చిల్లర అంతా కలిపితే మూడు రూపాయలు కావచ్చు. దారుణమైన ఆర్థిక అవసరాలకు అలవాటు పడిన ఆవిడ మనస్సు ఇంకా ఇంకా ఈ పరిస్థితులకు తట్టుకోలేక పోయింది.


"ఒరేయ్ జగదీష్, ఇదే ఆఖరుసారిగా చెపుతున్నాను. ఎమ్‌కాం పాసయావు, ఎవరి కాళ్ళయినా పట్టుకుని ఉద్యోగం సంపాదించి మమ్మల్ని పోషించు. లేదా అమ్మాయి ఇచ్చే డబ్బు తీసుకో. అదీ కాదంటావా ఏం జరుగుతుందో నువ్వే చూస్తావు" అని గాద్గదికంగా అన్నదావిడ.

జగదీష్ ఆవేశపడుతున్నాడు.

"ఈ కొంపకి మీరు శనిగ్రహాలు, నా పాలిటి మృత్యు దేవతలు, లాభం లేదు. నీతి నియమాల్ని వదిలేస్తున్నాను. మనస్సునీ, మమతనీ తాకట్టు పడతాను. చెడులో నే మంచిని చూస్తాను. అభిమానాన్ని చంపుకుంటాను. ఆదర్శాల్ని తగల బెడతాను. డబ్బు డబ్బు డబ్బు డబ్బూ! నీకు జోహార్. జగదీష్, ఎమ్‌కాం, మరీ అన్యాయ మైన పన్లు చేస్తూ, న్యాయంగా జీవించు. అమ్మా! నన్ను దీవించు, దీవించు" ఆవేశంగా అన్నాడు. ఆవిడ మాటలు తడబడినయ్యి.

"ఏ.. ఏ.... ఏం చేస్తావురా" అన్న దావిడ.

"డబ్బు సంపాదిస్తాను. ధనం కూడ బెడతాను. మిమ్మల్ని లేమి నుంచీ కలిమికి తీసుకు వెళతాను. నా జీవితం ఒక జండా కొయ్య. నా ఆదర్శాలు జండా తాడు, నా దృక్పథమే జండా, దాంట్లో రెండే రంగులు. ఒకటి నారింజ వర్ణం, రెండోది పసుపు వర్ణం. జండా మధ్యలో మండే జ్యోతి, ఆ మంట చుట్టూ ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు. ఒక జంట అక్షరాస్యులు, ఒక జంట నిరక్షరాస్యులు. అమ్మా! నేనొక, నేనొక నూతన చైతన్యాన్ని సృష్టిస్తానమ్మా, సృష్టిస్తాను. శ్రీవిద్యా, నాకు చేదోడుగా నువ్వూ ఉండాలి" అన్నాడు పిడికిలి బిగించి.




ఆ తల్లీ కూతుళ్ళకు ఏమీ అర్థం కాలేదు.

జగదీష్ తన సర్టిఫికెట్లు, బట్టలూ, ఒక చిన్న పెట్టెలోకి సర్దుకొన్నాడు రెండు గ్లాసుల మంచి నీళ్ళు గటగటా తాగేడు.

"అమ్మా! డబ్బు సంపాదించ టానికి వెళుతున్నాను. ఇంతవరకూ చదువూ, తెలివి తేటలూ ఉన్నయ్యి. అదృష్టం లేదు. ఇప్పుడు వీటితో అదృష్టాన్ని కొంటాను. ఎప్పుడు వచ్చేదీ చెప్పలేను. శ్రీవిద్యా జాగ్రత్త. ఈ మాటల్లో అనేక అర్థా లున్నయ్యి. అన్నీ నువ్వే ఆలోచించుకో. డబ్బు పంపిస్తాను. ఇంతకన్నా చెప్పలేను." అని ఆ ఇద్దరికీ నమస్కరించి పెట్టె తీసు కుని బయటికి వచ్చేడు జగదీష్.

రెండు కిలోమీటర్లు నడిచి, అనేక ఆలోచనలతో సతమతమై పోతూ సత్యభామ ఇంటికి వెళ్ళేడు. కుక్క పిల్లతో ఆడుకుంటున్నది సత్యభామ.

"గుడ్, గుడ్ మార్నింగ్ మేడమ్ సత్యభామా దేవీ."

విస్తు పోయింది. మనిషి స్టడీగా నిల్చున్నాడు. కృతనిశ్చయం, దృఢ సంకల్పం, ఆ నిల్చున్న విధానంలో చూసింది.

"మగ మహారాజుని, ఆశీర్వదించ వలసిన వాడిని, నమస్కరిస్తున్నాను, నాన్నగారున్నారా" చేతిలో పాత బ్రీఫ్ కేస్.

"ఉన్నారు, పనున్నదా, రండి" అని దారి తీసింది. వెనకాలే వెళ్ళేడు. నవ్వు ముఖంతో పలకరించా డాయన. "విశేషా లేమిటి, జాబ్ దొరికిందా, ఇన్సూరెన్స్ ఏజంట్‌గా మారేవా, పాలసీ కావాలా" అన్నా డాయన వ్యంగ్యంగా. ముగ్గురూ కూర్చున్నారు.

"నో సర్, మీరా డబ్బూ, ఆస్థీ, అంతస్థు కలవారు. మనిషిని మనస్సు నడపటం లేదు, కరెన్సీ నడుపు తున్నది. నే నొక పార్టీ పెట్టాలను కుంటున్నాను. మీరు కన్వీనర్‌గా ఉండాలి." అన్నాడు.

తండ్రీ కూతురూ మనస్సులో నవ్వు కొన్నారు. 'పార్టీ పేరు, ధ్యేయం, ప్రణాళిక ఏమిటి?"

సిగిరెట్ వెలిగించా డాయన.

"కలిమి లేములు, జండా రంగు నారింజ, పసుపు పచ్చ. పార్టీ ధ్యేయం. మానవు లందరూ ఒకటే. తారతమ్యాలు లేవు, మనిషికి పటాటోపాలు పనికి రావు. నిర్మల మైన మనస్సు. నిశ్చల మైన భావాలూ, ప్రతివారూ ఎవరికి వారుగా నేను ఎవరు అని తెల్సుకోవాలి. ఆధ్యాత్మిక చింతన కాదు, ఆవేదనా చింతన. పావర్టీ ఎందుకు ఉంటుంది. ఉన్నవాడు ఇంకా ఉన్నవాడుగా ఎందుకు ఎట్లా అవుతాడు. దేవుడు ఎక్కడో లేడు. ప్రతివారి హృదయ మందిరంలో ఉన్నాడు. తనను తాను తెల్సుకొని ఆ దైవత్వాన్ని బయటకు తీస్తే పావర్టీ క్రమేపీ కొవ్వొత్తిలా కరిగి పోతుంది. ఈ పార్టీ ఎన్నికల్లో పోటీ చెయ్యదు, మనస్తత్వాలతో పోటీ చేస్తుంది. మనిషితో సంఘర్షణ పడదు. మనస్సుతో సంఘర్షణ పడుతుంది. ఉన్నవాడు లేనివాడిని చూసి జాలిపడేట్లు చేస్తుంది. ఎట్లా సాధ్యపడుతుంది అంటారేమో, ఇది ఆచరణ సాధ్యం. ఈ మార్పు రావాలంటే ముందుగా కార్మిక వర్గాల్లో, వారి మనస్సుల్లో, ఆలోచనా సరళిలో మార్పు రావాలి. మనస్సుని మాటలతో క్షాళన చెయ్యవచ్చు. కార్మికుల భావాల్లో మార్పు వస్తే, యజమానులు వారే మారుతారు. వీటికి మూల కారణం "అహం." ఈ అహాన్ని అందరి మనస్సులో నుంచి తొలగిస్తే ఈ "నేను" అనే ఎగోయిజం పోతే, "నాది" అనే స్వార్థం ఒక్కొక్క మెట్టూ తగ్గితే కరెన్సీ అదే తగ్గుతుంది. ఇది


ఆ బెణుకుకు
స్ట్రాంగ్ చికిత్స
అత్యంతావశ్యం
కొత్త! అమృతాంజన్
స్ట్రాంగ్
మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

# డాక్టర్ సలహాలు

## డా. కె. వెంకటేశ్వరరావు



**జి. డి. – ఆదోని**

నా మిత్రుడి వయస్సు 20 సం. అతనికి 1984 సం మార్చిలో మొలలు (పైల్స్) వచ్చినవి. ఈ మొలలు దిన దినమునకు వాపు అధికమై వారం, పది రోజులకు రక్త స్రావమైనది. నడుచునప్పుడు, కూర్చున్నప్పుడు, బాధ తీవ్రముగా ఉండునట డాక్టర్‌కు చూపమంటే, సిగ్గుగా ఉందని భయపడి డాక్టర్‌ను సంప్రదించలేదు

బలముగా ఉన్న వాడు, మూలవ్యాధి వచ్చినప్పటి నుంచి సన్నబడ్డాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు (3 సం నించి) ప్రతి రెండు వారముల కొకసారి, ఆసనంలో వచ్చిన, ఆ గడ్డ చీము పట్టి, రక్తస్రావం కూడా జరుగునట

సంవత్సరం క్రితం 'పైల్స్ స్పెషలిస్ట్'కు చూపించాడు డాక్టరుగారు పరీక్షించి అతని కున్నది గండమాల అని తేల్చారు మొలలే దీర్ఘ కాలముగా ఉంటే గండమాలగా మారే అవకాశం ఉన్నదా? ఈ గండ మాల హానికరమా? ఇలా డాక్టర్ చెపినప్పటి నించి నా మిత్రుడు చాలా భయాందోళన చెందుతున్నాడు

మీరు వెంటనే మీ మిత్రుడిని నిపుణులైన శస్త్ర చికిత్స నిపుణులకి చూపించండి. ప్రత్యక్షంగా చూడనిదే రోగాన్ని నిర్ణయించడం చికిత్స సూచించటం కష్టం.

**యస్. డి. – దుగ్గిరాల**

క్యాన్సర్ వ్యాధి 18సం. ల ఆడ లేక మగ పిల్లలకు వస్తుందా? క్యాన్సర్ వ్యాధి ఎందువలన ఏ ఏ కారణాల వలన వస్తుంది?

కేన్సర్ రావటానికి లింగ బేధము–వయస్సు బేధము లేదు.

కేన్సర్ ఏఏ కారణాల వలన వస్తుందనేది ఇంతవరకూ తెలియదు. కేన్సర్ రావటానికి దోహదం చేసే కారణాలు మాత్రం కొన్ని ఉన్నాయి. పొగ పీల్చడం, త్రాగుడు, పదునైన పన్ను, పొగాకు నమలటం, మొదలైనవి వీటిలో కొన్ని మాత్రమే!

శరీరంలో ఏదైనా వాపు ఉన్నా, నెప్పి ఉన్నా, ఆరని పుండ్లు ఉన్నా, శరీరంలోని భాగాల నుంచి అసందర్భంగా నెత్తురు వంటి ద్రవాలు వెలువడుతున్నా– వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవటం అవసరం.

**డి. యన్. ఆర్. – గంపలగూడెం**

నా వయస్సు 29 సం. నా వృషణములలో ఒకటి లావుగా ఉన్నది ఎందువలన ఒకటి లావుగా ఉన్నది? లావుగా ఉండటం వలన ఏమైనా ప్రమాదమా లావు తగ్గుటకు ఏ మందులు వాడాలి లావుగా ఉండటం వలన నాకు ఏ విధమైన బాధ లేదు

ప్రకృతి సిద్ధంగానే రెండు వృషణాలకి కొద్దిపాటి బేధం ఉంటుంది. వాపు ఉన్నదీ లేనిదీ – వైద్యులు పరీక్షించి నిర్ణయించవలసి ఉంటుంది. లావుగా ఉన్నంత మాత్రాన "ప్రమాద" మేదీ లేదు. అయితే ఆ వాపు హెచ్చు తగ్గులవుతూ ఉంటే ప్రమాదం ఉంది.

వ్యక్తి గతంగా 'ఇబ్బంది' ఫీలవుతూ ఉంటే శస్త్ర చికిత్స నిపుణులు ఆపరేషన్ చేసే వీలుందని తెలియజేస్తే అలా చేయించు కోవటం మంచిది. □

# ఆడపిల్లలు – అనుభవాలు

ఆధ్యాత్మిక చింతన కాదు భావదాస్యపు విడుదల అహం విసర్జన, మానవత్వానికి మెరుగు పెట్టడం, ప్రభుత్వానికీ కొన్ని సూచనలు చేస్తాం, మంచిని ప్రభుత్వమే గ్రహిస్తుంది" అన్నాడు స్వచ్ఛంగా, ఉద్వేగంగా

చెంపన చెయ్యి ఆనించి విన్నది సత్యభామ. ఆయన మనస్సులో విమానాలు తిరిగేయి.

"అయితే ఇప్పుడు ఏం కావాలి?" ఆయన ప్రశ్న.

"నా యూనివర్శిటీ సర్టిఫికెట్లు తాకట్టు పెట్టుకుని రెండు వేలు అప్పు ఇప్పించండి మూడు మాసాల్లో మీ ఋణం తీర్చుకుంటాను" అన్నాడు జగదీష్.

సత్యభామ ఇవతలకి వచ్చేసింది. తండ్రి మాట్లాడ లేదు ఒక్క నిమిషం కూర్చుని సత్యభామ దగ్గరకు వచ్చేడు జగదీష్

"తండ్రీ, కూతురూ మాట్లాడరేం, నా అభిప్రాయాలు మీకు రుచించనే లేదా" కుర్చీలో కూర్చున్నాడు. మాట్లాడకుండా గోళ్ళు కొరుక్కుంటూ చూసింది సత్యభామ.

"వెళ్ళ మంటారా?' నిరాశగా అన్నాడు

"మీరు కడుపునిండా భోజనం చేసి ఎన్నాళ్ళయింది. రోజూ ప్లేట్ మీల్స్‌లో సగమేగా మీరు తినేది "

"ఆకలి మనిషిని దహించి వేస్తుంది కాని నేను ఆకలిని దహించి వేస్తున్నాను" అతనిలో నిర్లిప్తత

"భోజనం చేద్దాం రండి ముందు ఆకలి తీరాకనే అభిప్రాయాలు."

ఇద్దరూ భోజనం చేసేరు ఎవరూ మాట్లాడుకో లేదు సంతృప్తిగా తిన్నాడు తన గదిలో కూర్చో మన్నది సందేహిస్తూనే కూర్చున్నాడు బట్టలు మార్చుకుని వచ్చింది సజీవ శిల్ప సుందరిలా అలంకరణ, ఖరీదైన బట్టలు, సుగంధ పరిమళ ద్రవ్యాలు, ఓ అప్సరస, ఓ దేవకన్య, అరగంట గడిచాక వచ్చింది స్టైలిష్‌గా చూస్తూ కూర్చున్నది

"భోజనానికి ముందు చాలా విషయాలు చెప్పేరు ఆచరణ సాధ్యం అవుతయ్యా, కాదా అనేది నేనుగా వ్యాఖ్యానించ దల్చుకో లేదు డిగ్రీ సర్టిఫికెట్లు తాకట్టు పెట్టుకుని రెండు వేలు ఇమ్మన్నారు. మీ ఆదర్శాల విలువ రెండు వేలన్న మాట నేను ఇరవై వేలిస్తాను, ఆ మనస్సులోని ఆదర్శాల్ని నాకు అమ్మేస్తారా? అన్నది.

పెదవి కొరుక్కున్నాడు

"నా ఆదర్శాల్ని మీరు కొంటారా?? ఇరవై వేలకా, కొని ఏం చేస్తారు?"

"డబ్బు విపరీతంగా ఉన్నప్పుడు మనిషిలో సూపర్‌డీలక్స్, ఎయిర్ కండిషన్డ్ భావాలు కలుగుతయ్యి. డబ్బు పెట్టి కొన్న ప్రతి వస్తువూ, ఉపయోగం లేకపోయినా అలంకరణగా ఉంటుంది. కొన్నవారు మోజుగా చూసు కుంటారు అమ్మిన వారికి సంతృప్తి ఉంటుంది" అన్నది

"అంటే, నా అభిప్రాయాల్ని ఆదర్శాల్ని ఓ మోడలైజ్ చేసి, నా వ్యక్తిత్వం మీద దెబ్బ తియ్యాలను కొంటున్నారన్న మాట" కసిగా చూస్తూ కోపంగా అన్నాడు

"జగదీష్! కొందరికి ఆదర్శం అనేది ఆకలిలో నుంచీ పుడుతుంది దానికి స్పీడెక్కువ ఆ కసి నుసిగా మారినప్పుడే ఆకలి చల్లారుతుంది అట్లాగే కొందరి ఆదర్శం డబ్బు, హోదాలో నుంచీ పుడుతుంది. ఇదే మనిషి పరపతిని పెంచేది నీకు కావలసింది డబ్బు పాతిక వేలు ఇస్తాను, నీ ఆదర్శాలని సగౌరవంగా నా హృదయంలో దాచుకుంటాను" అన్నది.

మాట్లాడకుండా చూస్తూ కూర్చున్నాడు

"చాలా అహంకారంగా మాట్లాడు తున్నారు' అన్నాడు

"అవును, నాలో అహం ఉన్నది. కారణం డబ్బు, మీలో కారం ఉన్నది, కారణం లేమి, పావర్టీ" లేచి వెళ్ళింది డబ్బు తేవటానికి

(ఇంకా ఉంది)

# షేర్ మార్కెట్‌లలో పెట్టుబడులు



–యన్. రామ్‌జీ, న్యూఢిల్లీ

నేను విజయవాడ నుంచి విశాఖపట్నం రావడం జరిగింది. ఇక్కడ సదరన్ కన్సల్టెన్సీ సర్వీసస్ వారి ఆఫీసులో కూర్చొని వుండగా యధా ప్రకారం ఇరవయి నుంచి ముప్పయ్ మంది వరకు సమావేశం కావటం జరిగింది. ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలో రీడర్‌గా వున్న నా మిత్రుడు రంగనాధరావుగారు





రవి భాత్రా

నన్ను ఒక ప్రశ్న వేశారు. 'ఏమండి మీరు ఢిల్లీలో మొట్టమొదటి సౌత్ ఇండియన్ సబ్ బ్రోకర్ అవ్వటం మూలంగా లాభం ఏమైనా వుందా అని?' చాలా ఆసక్తితో అడిగారు.

ఈయన చాలా గంభీర దేహం కల్గి వుండటమే కాక గంభీరమైన గొంతు కూడా కల్గి వున్నటువంటి వ్యక్తి. కనీసం ఇంత పెద్ద మనిషితో మాట్లాడేటప్పుడైనా సీరియస్‌గా మాట్లాడాలి కదా, కాని పుట్టుకతో వచ్చిన నా సహజ హాస్య ధోరణి పుడకలతో కాని పోదు అని నిరూపించుకుంది.

"మాకు (అంటే షేర్ బ్రోకర్స్‌కి) శ్రీకృష్ణుడు ఇచ్చిన వరం వుంది. అది ఏమిటంటే మా అందరికి చాలా సుఖ మరణం పొందటం".

ఎలాగా అబ్బా అంటూ క్వశ్చన్ మార్క్ పెట్టారు మా రంగనాధరావుగారు.

మీరు గమనించారో లేదో కాని 90% బ్రోకర్స్ ఎప్పుడూ హార్ట్ అటాక్‌తో నే చనిపోతూ వుంటారు. ఎందుకంటే 10% మినహాయించి మిగతా వారందరూ శక్తికి మించి స్పెక్యులేషన్ చేస్తూ వుంటారు. అలాగే ఒక్కసారిగా హెచ్చు తగ్గులు కల్గినప్పుడు మన అందరికీ ఒక రోజు శలవు ఇప్పిస్తూ వుంటారు (వీరి మరణం మూలంగా).

నా ఈ కొంటె సమాధానం వలన కల్గిన ఆశ్చర్యం నుంచి తేరుకొనే లోపు మరల మన సబ్జెక్ట్‌లోకి వచ్చేశాను.


1986 నుంచి శ్రీ రవి భాత్రా అనే ప్రవాస భారతీయుడు, 1990కి అమెరికన్ ఎకానమీ మొత్తం కుప్ప కూలిపోతుంది అని నొక్కి వక్కాణించాడు. తన అభిప్రాయం అందరికీ చాటాలి అని అతడు ఒక పుస్తకం విడుదల చేద్దామని ప్రయత్నిస్తే ఏ ఒక్క ప్రచురణ సంస్థ కూడా ముందుకు రాకపోవటం మూలంగా తనే స్వయంగా పుస్తకం ప్రచురించాడు. ఐనప్పటికీ అమెరికన్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్ కొద్ది నెలలో కూలిపోయే ముందు అంటె చాలా కొద్ది మాసాలు ముందు ఒక పెద్ద ప్రచురణ సంస్థ పుస్తక ప్రచురణకు ముందుకు వచ్చింది. ఇంతటి గొప్ప మేధావి మన హిందూస్తానీ కావటం నిజంగా మనం గర్వించ తగ్గ విషయం కదూ.

ఏమండోయ్ మరీ గర్వించకండి బాబు, మన భారతీయులం మన వారిని ముందుగా మనం గుర్తించడం, ఎవడో ఒక ఎర్ర చర్మం వాడు ఫలానా "రవి భాత్రా" గొప్ప వ్యక్తి అని కితాబు ఇస్తేనేగాని మనం అవునని ఒప్పుకోము కదండి (ఇంతటి ఘనులం కదా మనమంతా).

ఇంతలో రంగనాధరావు కలగ చేసుకొని "అవునవునూ మిమ్మల్ని నార్త్ ఇండియన్స్ అంతా గుర్తించినాకే కదా మన ఆంధ్రా వారు ఈ మధ్య మిమ్మల్ని గుర్తించారు అని ఉదాహరణ ఇస్తూ క్లాసు పాఠంలాగ వివరించాడు (అఫ్‌కోర్స్ అలవాటులో పొరపాటు సుమండి).

ఇకపోతే, ఈ స్టాక్ మార్కెట్లు పడిపోవటానికి గల కారణాలు పరిశీలిద్దాం:

1. 1982 నుంచి పెరగటం మొదలు పెట్టిన ప్రైస్ ఇండెక్స్ ఏదో ఒక రోజున క్రిందికి రావాలి కదా! అంతేగాక 1987 సంవత్సరారంభంలో, 1900 పాయింట్లు వున్న డౌ ఇండెక్స్ ఎక్కడా వెనక్కి తిరిగి చూడకుండా 2700 పాయింట్స్‌కు చేరటం (నాలాటి



# ఉగాదికి ఊపిరి

ఉగాది పండక్కు మాఁవా
ఊడి పడబో తాడంటా!
ఉల్లి పొరలాంటి సీరా
మల్లీ వొగిటి తెస్తాడంటా!

మంచుకొండ సల్లదనఁవూ
మాఁవ గుండె ఎచ్చదనఁవూ
ఉగాది పచ్చడి సవులూరించే
సేదు కలిసిన తీయిందనఁవూ
సవిసూపించగ మాఁవా!
సాగబారి ఉంటాడంటా!

వాఢిజుట్టు ఈడు బట్టి
ఈడి జుట్టును వాడేబట్టి
ఈడూ వోడూ మూడో వాడీ
జుట్టుంద కుంటే కాళ్ళే బట్టి
రంగులరాట్నఁ వెక్కే మణుసులు
రంగులు మార్సే ఊసరెల్లులూ

ఊసరెల్లులూ ఉలిక్కి పడగా
ఉగాది పండక్కు మాఁవా!
ఊడి పడబో తాడంట!!
ఎలలు మండి పోతుండాయని
ఎవురెవురో మొత్తుకుంటారు
గుండె మండి పోతుండాదని
ఎంత జెప్పినా యిన్నంటారూ!
ఎలల కూత కూసే నోళ్ళు
గుండె కోత తీర్సేవాళ్ళా?
గుండె బాద ఆర్సే వాళ్ళా??

మణిసి మణిసికి బతుకొకటుంది
బతుకు బతుకులో ఎతికిసూస్తే
సేదు తీపులా రుసులుంటాయి

మణిసి మణిసికి గుండె టొకటుంది
గుండె గుండెనే తోడిసూస్తే
అంతే తెలియని లోతుంటుంది!
బతుకు బొరువులో గుండెలోతులే
బండ బారితే బతుకేఁవుంది?

కుంగి పోయినా బతుకుల్లోనా
ఎలుగు తొంగి సూస్తాదంటా
నింగి కెగిరిన దరవరలన్నీ
నేల మిందికే దిగతాయంటా!

కాలే కడుపుల బతుకుల్లోనా
పాలు పొంగి పొర్లేనంటా!
పావలా కాసు దక్షిణ పెడ్తే
పంచాంగఁ విప్పి సెప్పే మణిసీ

ఎడద తలుపు తట్టే మాఁవ
ఎప్పుడొచ్చునో సెప్పలేదంటా!

ఉల్లిపొర సీరనే గట్టి
మల్లిసెండు సిగలో తుఁరిఁపీ
ఊరి ముందర మావిసీడలో
కోయిలమ్మ పాట జాడలో
మాఁవ కన్నుల్లో కురిసే ఎన్నెల
సిగలో యిరిసిన పూల వన్నెలై
ఉగాది పండక్కే–
ఊపిరింత పోసేనంట!
ఉగాది పండక్కు మాఁవా
ఊడి పడబో తాడంటా!
ఉల్లి పొరలాంటి సీరా
మల్లీ వొగిటి తెస్తాడంటా!

—పులికంటి కృష్ణారెడ్డి

వారి ఊహ ప్రకారం ఈ స్టీప్ రైజ్ రాబోయే పతనానికి ఇండికేటర్ గా భావిస్తాము). డౌ థియరీ ప్రకారం పెరిగిన దానిలో కనీసం 1/3వ వంతు పడాలి కదా అంటే సుమారు 267 పాయింట్స్. లేకుంటే 1982 నుంచి మొదలయిన పెరుగుదలలో 1/3 పడాలి కదా? మరి ఈ టెక్నికల్ కనెక్షన్ చాలదూ ఇన్వెస్టర్స్‌ని భయ కంపితులను చేసి హెవీ సెల్లింగ్ ప్రెషర్ తేవటానికి.

2. చాలా వరకు అమెరికన్ పరిశ్రమలు, ప్రొడక్షన్ మరియు సేల్స్ పెంచగా వచ్చే లాభాలు కాకుండా ఇతర కంపెనీలను టేక్ వోవర్ చేయటం గాని లేక మరొక కంపెనీని మెర్జర్ చేయటం వలన బుక్స్‌లో వచ్చే లాభాలను ప్రజలకు అసలు లాభాలుగా వివరించి ప్రజలను మభ్య పెట్టటం వలన.

3. సినిమా ఫక్కీలో అన్నీ సాధించవచ్చుననుకునే శ్రీ రీగన్‌యొక్క ఆర్థిక ప్రణాళికలన్నీ నిష్ఫలమైనవిగా కాలగతిలో నిరూపించబడేసరికి ప్రజల వెన్నుముకలో ఒక్కసారిగా వణుకు, భయం, కంపరం మొదలయినవన్నీ ఒక్కసారిగా కల్గటం, అంత వరకు తమను పాలిస్తూ ఉన్నది ఒక రాంబోగా భావించిన ప్రజలు అతడు రాంబో కాదు రెయిన్‌బోలాగా క్షణ కాలం మాత్రమే ప్రకాశించేవాడుగా గుర్తించేటప్పటికే కొంపలు మునిగిపోయినాయి. ఐస్‌క్రీం లాగా పెట్టుబడి కరిగిపోయింది. సాధారణ ఇన్‌వెస్టర్ యొక్క నమ్మకం నీరుగారిపోయింది.

4. అక్టోబర్ 14న అమెరికా వాణిజ్య శాఖ విడుదల చేసిన 15.68 బిలియన్ డాలర్ల లోటు బడ్జెట్ విడుదల కావటం.

5. ఇన్ని కారణాలు మైనస్ పాయింట్స్‌గా వున్నప్పుడు ఏదో ఒక రోజు ప్రాఫిట్ టేకింగ్ (అంటే కొంత మేర పడిపోవటం) వస్తుంది అని ఎదురు చూస్తున్న తరుణంలో.

## షేర్ హార్ట్ క్

6. అక్టోబర్ 19న అమెరికన్ డిస్ట్రాయర్స్, పెర్షియన్ గల్ఫ్‌లో వున్నటువంటి మిలటరీ ప్లాట్ ఫారమ్స్ మీద దాడి చేయటంతో ప్రజలకు ఒక్కసారిగా యుద్ధ ఛాయలు కనబడేసరికి భారీగా సెల్లింగ్ ప్రెషర్ స్టాక్ ఎక్స్చేంజీల మీద పడటంతో ఉదయం, ప్రారంభమే, క్రితం రోజు కన్న తక్కువ ధరలతో ప్రారంభమై ఉదయం పదకొండు గంటలకల్లా 200 పాయింట్లు పడిపోయింది. వూహించని ఈ విపరీతమైన పతనం చూసి బ్రోకర్స్, ఇన్‌వెస్టర్స్ దిక్కు తోచని వారైపోయారు. అందరూ అమ్మే వారే ఏ ధరలో కూడా కొనే నాథుడు మైక్రో స్కోప్‌లో కూడా కనబడలేదు. అందరిలో మరింత నిస్తేజం క్రమ్ముకుంది. ఇంతలో ఒక అద్భుతం

ఈఏడాది న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. బెటాలియన్ తరపున పాల్గొన్న విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాల బి. ఎ. విద్యార్థిని కుమారి ముక్కామల పల్లవి జాతీయ స్థాయి షిప్ మోడలింగ్‌లో రజత పతకాన్ని పొందింది. దీనితో పాటు యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో విదేశ పర్యటన చేయడానికి అదనపు అర్హత పొందింది.



జరిగింది. స్టాక్ మార్కెట్‌లు తమ సైన్స్ ప్రకారం నడుచుకుంటాయి కాని ప్రజల యొక్క భయాలకు, ఆశలకు సంబంధం లేకుండా తన గమనాన్ని సాగిస్తాయి అని నిరూపించటానికా అన్నట్టు ఒక్కసారిగా ఇండెక్స్ 100 పాయింట్లు పెరిగి ఇటు బ్రోకర్స్‌ని, ఇన్వెస్టర్స్‌ని చూసి నవ్వింది. మీరు నన్ను నా గమనాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారే అన్నట్లు చూసి నవ్వింది. (డౌగారూ మీకు జోహార్లు).

కాలం గడుస్తూ వున్నది. ఇంతలో టైమ్ 2.10 అయినది. పెరుగుతున్నట్టు కన్పిస్తున్న ధరల సూచి 300 పాయింట్స్ పడిపోయింది మరల. చూశారా ఎంత మాయగా వుందో. ఎవరూ ఏ ధరకు కొనని పరిస్థితిలో 100 పాయింట్సు పెరిగిన మార్కెట్, హమ్మయ్య మార్కెట్‌లో బయ్యర్ దొరికాడు అనుకొంటున్న సమయంలో 300 పాయింట్స్ పడిపోయింది. ఇలా ప్రవర్తించి ఓ మనిషినీ 'ఇంటెలిజెన్స్' నా ముందు బలాదూర్. నేను 'సూపర్ ఇంటెలిజంట్'ని నాకన్నా ఇంటెలిజెంట్ ప్రపంచంలో ఎవ్వరూ లేరు ఎందుకంటె మీలాటి కొన్ని పందల, వేల, కోట్ల ఇంటెలిజంట్ ప్రజల ఆలోచన యొక్క రిఫ్లెక్షన్‌ని నేను. కాబట్టి ఎప్పుడూ నన్ను ఫాలో అవ్వటానికి మాత్రమే ప్రయత్నించు. కాని ఎప్పుడైనా సరే "నేను" అన్న అహంభావం చూపితే, అంటే నేను చెప్తున్నా పెరుగుతుంది అని, లేక నేను చెప్తున్నా పడిపోతుంది చూడండి అన్నావంటె నా ఈ రథ చక్రాలలో రోజా నీలాంటి వారు మాడి భస్మమై కనీసం బూడిద కూడా మిగలదు అని హెచ్చరిస్తూ వుంటుంది.

అందరూ చాలా ఉత్కంఠతతో వింటున్నారు. ఇంతలో సదరన్ కన్సెల్టెన్సీ సర్వీసెస్ మేనేజర్ శ్రీ రత్నమాలగారు కూల్‌డ్రింక్స్ మా అందరికీ ఆఫర్ చేసేటప్పటికి తప్పనిసరిగా ఈ టాపిక్‌ను బ్రేక్ చెయ్యాల్సి వచ్చింది. ఇంక శెలవా! మీ రామ్‌జీక. □

సీరియల్

# డి.ఎస్.పి.విజయ్

## అమారి సావిత్రి



(గత సంచిక తరువాయి)

మధ్యలో వింధ్య లేచి, రంగారావు చెవిలో ఏదో చెప్పింది.

చిరునవ్వుతో తల ఊపి అభినందిస్తున్నట్టుగా చూశాడతను.

చకచకా విజయ్ బంధింపబడ్డ గదివేపెళ్ళిందామె. ఆమె కళ్ళు కసితో ఒక రకమైన పైశాచికత్వంతో వెలిగిపోతున్నాయి .. ఆమె చేతిలో ఉన్న చాకు, యాసిడ్ సీసాలలాంటి వస్తువుల్ని చూసి అక్కడున్న కాపలా వాళ్ళ కళ్ళు కూడా వెలిగాయి...

వాళ్ళను బయట నిలబడమని తను లోపలికెళ్ళింది వింధ్య

విజయ్... చందర్ వైజయంతిల్ల భయంకరమైన ఆర్తనాదాలు ఆ గదిలో గుండెలవిసేలా ప్రతిధ్వనించసాగాయి..

"నువ్వు మనిషివా రాక్షసివా?" వైజయంతి గొంతు....

"యూ డెవిల్ .." విజయ్ గర్జన

తిరిగి బాధతో కూడిన అరుపులు...

నవ్వుతూ బయటకొచ్చేసింది వింధ్య...

నల్లగా మాడినట్టున్న వాళ్ళ ముగ్గురి మొహాల్నీ ఆనందంగా చూస్తున్నారు కాపలావాళ్ళు.

"నీళ్ళు" అన్నట్టు సౌంజ్ఞ చేశారు ముగ్గురూ. వాళ్ళ కళ్ళు మూసుకొనే ఉన్నాయి తెరిపిడి పడకుండా

"కళ్ళు పోయాయా?" కుతూహలంగా వాళ్ళ దగ్గరకొచ్చిన కాపలా వాళ్ళకి వెంటనే వచ్చింది చందర్, విజయ్‌ల దగ్గర్నుంచి సమాధానం. .

కిక్కురుమనకుండా అయిదుగురూ నేలకొరిగారు

"చేతులెత్తి ఎక్కడి వాళ్ళక్కడే నిలబడండి". విజయ్, చందర్ కాన్ఫరెన్స్ హాలు గుమ్మంలో కొచ్చి నిలబడ్డారు .

అంతా నిర్ఘాంతపోయినట్టు నిలబడ్డారు ..

ఒక వ్యక్తి చెయ్యి నెమ్మదిగా కోటు జేబులోకి పోబోతోంది

విజయ్ చేతిలో రివాల్వర్ ధన్‌మని గర్జించింది ఆ వ్యక్తి నేలకొరిగాడు

విజయ్ నుంచి విడిపోయి మరో చోటుకెళ్ళాడు చందర్ అటు నుంచి పారిపోబోతున్న వాళ్ళనెటాకవటానికి . విజయ్ చూపు కార్పెట్‌ను కాలికి చుట్టుకుంటున్న వ్యక్తి మీదకి మళ్ళింది.

ఆ చిన్న అవకాశం చాలు రంగారావుకి .

జరిగిన కథ -28 : విజయ్ చెంచులతో వాళ్ళ గూడానికి వెళ్ళి రంగారావు గురించి పరిశోధన ప్రారంభిస్తాడు. నానీ అడవిలోకి వెళ్ళి దారి తప్పుతాడు నానీతప్పిపోయాడని తెలిసి విజయ్‌లో ఆందోళన పెరుగుతుంది అడవిలో చాలాసేపు వెతికిన తర్వాత నానీ దొరుకుతాడు. రంగారావు స్థావరం వివరాలు తెలుస్తాయి. అన్ని ఏర్పాట్లతో ఆ స్థావరానికి వెళ్ళిన విజయ్‌ను రంగారావు బంధిస్తాడు

విజయ్‌కి రివాల్వర్ గురిపెట్టి కాల్చాడు. అసాధ్యమైన వేగంతో రివాల్వర్ లాగాడతను.

ఈ అదునులో ఇంకో నలుగురి చేతుల్లో రివాల్వర్‌లు కూడా విజయ్ వేపు తిరిగి ధన ధనా పేలాయి.

విజయ్ శరీరం తూట్లు పడిపోవాల్సింది

ఆశ్చర్యంగా విజయ్ అలాగే చిరునవ్వుతో నిలబడి వున్నాడు

తమ చేతుల్లో ఉన్న రివాల్వర్లలో గుళ్ళు డమ్మీవని తెలియగానే దిగ్భ్రాంతులయ్యారు వాళ్ళు

ప్రాణభయం వెర్రిగా ఆవహించింది వాళ్ళని...

చెయ్యి చాపి ఒక స్విచ్ నొక్కాడు రంగారావు వాళ్ళంతా నిలబడి వున్న కాన్ఫరెన్స్ హాలు నేల లిఫ్ట్‌లా వేగంగా కదులుతూ కిందికి వెళ్ళిపోసాగింది. .

గుమ్మంలో నిలబడ్డ విజయ్ రివాల్వర్ పేల్చాడు . అప్పటిగా ఆ నేల రేంజిని దాటేసింది తను దూకటం ఎంత ప్రమాదమో అతనికి తెలుసు

"షిట్!" అనుకున్నాడు ఉద్వేగంగా

వున్నట్టుండి అదే వేగంతో పైకి వచ్చేస్తోంది హాలు.. ఈసారి వింధ్య చేతిలో ఉన్న రివాల్వర్ రంగారావుకి గురిపెట్టబడి వుంది

గురప్ప నాయకత్వంలో ఉన్న చెంచులు గగనాంగనను అన్ని వేపుల్నుంచీ చుట్టుముట్టటంతో రంగారావు ముఠాకి పారిపోయే అవకాశం ఏం కొంచెం కూడా మిగల్లేదు. . మొత్తం అందరూ పట్టుబడ్డారు

అక్కడ దొరికిన డాక్యుమెంట్స్ బ్లూ ఫిల్మ్ కాసెట్స్ . చందర్ వశపరచుకున్న కాగితాలు ఫోటోలు ఇవన్నీ తిరుగులేని సాక్ష్యాలుగా రంగారావు మీద కోర్టులో దాఖలు చెయ్యబడ్డాయి మిస్ ఎక్స్‌ను అతనే హత్య చేశాడు రంగారావు ఆంధ్రప్రదేశ్ వెన్ను మీద లేచిన రాచపుండు లాంటివాడు

ధనవంతుల ఇళ్ళలోను . పెద్ద పెద్ద దేవస్థానాల్లోనూ దోపిడీలు చేయించి, బంగారం రూపురేఖలు మార్చి బొంబాయి తరలిస్తాడు

రంగారావు థీవ్స్ మేకర్

దొంగతనం చేసిన వాడికి శిక్ష పడుతుంది గానీ దొంగల్ని తయారుచేసి దొంగతనం చేయించిన వాడికి శిక్షపడదు

బ్లూ స్టార్ హొటల్ ముసుగులో అమ్మాయిలతో బలవంతంగా వ్యాపారాలు చేయించి రకరకాల లాభాలు పొందుతాడు దొంగనోట్లు ముద్రించి చలామణీ చేయిస్తాడు .. అందమయిన అమ్మాయిల్ని ఎత్తుకొచ్చి విదేశాల కెగుమత చేస్తాడు .

పసిబిడ్డల్ని తీసుకొచ్చి బానిస వ్యాపారం చేస్తాడు తనకు పోటీ అనుకున్న వాడిని అడ్డు వచ్చిన వాడినీ నిర్దాక్షిణ్యంగా కాల్చి పారేస్తుంటాడు

'ఇంతవరకూ అతన్ని ఏ పోలీసాఫీసరూ ఎదుర్కోలేక పోయాడు ఇందుకనేక కారణాలు

పై నుంచి ప్రెషర్స్ తేవటం... భార్యను చెరబట్టటం బిడ్డల్ని చంపి బహుమతిగా పంపటం. మంచినీళ్ళు పుట్టని మారుమూల ప్రదేశాలకు విసిరెయ్యటం.. వీలయితే శారీరకంగా, లేకుంటే మానసికంగా చిత్రహింసలు

పెట్టటం .

ఇలాంటి అనేక పద్ధతుల్ని ఉపయోగించి పోలీసాఫీసరుల్ని లొంగదీసుకుంటాడు రంగారావు

ఆతని మీద తన సహచరుల్లో కొందరికి ఇంట్రెస్టుందనే విషయాన్ని కనిపెట్టిన ముఖ్యమంత్రి రంగారావు మీద తగిన చర్య తీసుకోమని అతి రహస్యంగా డి ఐ జి కి ఆదేశాలిచ్చారు .

సి బి ఐ ఏజెంటు చందర్, వింధ్య, డి ఎస్ పి విజయ్‌కి ఆ కేసును అప్పగించబడింది

నిగ్రహాన్ని, చాకచక్యాన్ని, ధైర్య సాహసాల్ని ప్రదర్శించి దిగ్విజయంగా ఆ కేసును పరిష్కరించిన విజయ్‌కి ప్రత్యేక అభినందనలతో పాటు ప్రమోషన్ కూడా వచ్చింది ఆ తరువాత జరిగిన పోలీస్ మీట్‌లో విజయ్ ఆ రాకెట్‌ను ఛేదించిన



## నాకు నచ్చిన సన్నివేశం

మురళి సౌందర్య దగ్గర పెళ్ళి ప్రస్తావన తెస్తూ, తనను గురించి వివరాలు చెప్పి, ఆమె అభిప్రాయం అడుగుతాడు. అపుడు సౌందర్య తనకు




జరిగిన దారుణమైన, జుగుప్సాకరమైన అనుభవాన్ని గురించి ఎలా చెప్పాలో తెలియక బాధపడుతున్నపుడు మురళి అన్న మాటలు. అవి విన్న సౌందర్య భావనలు, ఆమెపడ్డ ఆనందం, సంభ్రమం, కృతజ్ఞత సున్నిత మనస్కులు అయినవారి కెవరికైనా కంటనీరు తెప్పించకమానవు. వాటితాలూకు ఉద్వేగంలో సౌందర్య వెక్కి వెక్కి ఏడుస్తుంది. ఆ సందర్భంలో రచయిత్రి వ్రాసిన "అంతగా ఎందు కేడుస్తోందో, ఏ భావం ఆమె నలా కుదిపేస్తోందో, మురళీధర్ మంచితనం ఏ భాగాన్ని తాకి కళ్ళకూ, మనసుకూ ఇలా గండి కొడుతోందో, ఆమెకే అర్థం కావటంలేదు. ఆగకుండా ఏడవాలనిపిస్తోంది. అదొక్కటే ఆమెకు తెలుస్తోంది" అన్న వాక్యాలు చదువుతుంటే నాకు కూడా ఆగకుండా కన్నీళ్ళు వచ్చాయి ఆనందంతో. నాకు అంత బాగా నచ్చిందా సన్నివేశం.

ఎమ్. స్వయంప్రభ, రాజమండ్రి

* * *

"లతా నాట్య మండలి" అనే పేరుతో బాటు, "సీతా, సావిత్రి, అనసూయ" లాంటి పతివ్రతల పేర్లు పెట్టుకొని, అటు మహోన్నత మైన కళారంగానికే కాక, ఇటు పరమ పవిత్రమైన స్త్రీ జాతి మనుగడకే తలవంపులుగా వ్యభిచార గృహాన్ని నడుపుతూ, సంఘంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతూ, సమాజాన్నే తొలచి వేస్తున్న చీడ పురుగుల్ని, తన యొక్క ధైర్య సాహసాలతో పట్టుకొని న్యాయాని కప్పగించి, "కంచే చేను మెయ్యటం" అనే నానుడికి ప్రతి కూలంగా ప్రవర్తించి– ఆ నరక కూపం నుండి అమాయకు రాలైన "అనసూయ"ను, ఇతరుల్ని రక్షించి నందుకు డి. ఎస్. పి. విజయ్‌కు, సహజ మైన రీతిలో



వాస్తవాన్ని కళ్ళకు కట్టినట్టుగా సన్నివేశాన్ని రూపొందించిన రచయిత్రి గారికి నా అభినందనలు.

– పి. గోపాల్, తిరుపతి

* * *

లతా నాట్యశాలలో వ్యభిచారం జరుగుతోందని తెలియగానే విజయ్



సడెన్‌గా దాడి చేయకుండా తన జాగ్రత్తలో తను వెళ్ళి, తనకు కాటుక తిలకం వ్రాసిన అమ్మాయిని కనుగొనడం, అన్యాయంగా హేమలత లాంటి వాళ్ల చేతుల్లో చిక్కి బయట పడటానికి వీలు కాక జీవితాన్ని నరక ప్రాయంగా మార్చుకుని నాలుగ్గోడల మధ్య బలైపోతున్న అబలల బ్రతుకులను అనసూయ, విజయ్‌ల సంభాషణ ద్వారా పాఠకులకు వర్ణించి చెప్పారు రచయిత్రి. నాకు నచ్చిన ఈ సన్నివేశంలో "ఈ దేశంలో ఉండే ఒక దరిద్రమయిన ప్రత్యేకత ఏమిటంటే ఆడదాని మీద తోటి ఆడదే దౌర్జన్యం చేసి ఆమె సర్వనాశనానికి కారకురాలవడం" అన్న డైలాగ్ హైలైట్.

– గుత్తుల సుభాష్, ద్రాక్షారామ

* * *

"కళ్ళు మిరిమిట్లు గొలిపేలా.... ఒక మెరుపు మెరిసినట్టు, ఆకాశం నుండి ఒక ఉల్క జారిపడినట్టు, కాంచనమాల డయాస్ మీద కొచ్చి అభివాదం చేసింది.

అందరు ఆమెను నిశ్చేష్టులై చూశారు.

ఒక రెప్ప వేస్తే, ఒకింత ఊపిరి తీస్తే, ఇంచు కంత కదిలితే, ఆమె ఏ విన్యాసాన్ని మిస్సవుతామో అన్నంత ఉద్వేగంగా ఉన్నారంతా.

వెయిటర్స్ కదులుతుంటే అయ్యో అతి చిన్న శబ్దాన్ని కూడా భరించలేనట్టు విసుగ్గా చూస్తున్నారు.

కస్టమర్స్ మానసిక స్థితిని గుర్తించిన వాళ్ళలా వెయిటర్స్ "కదలటం మానేశాం" అన్నంత నిశ్శబ్దంగా మారి పోయారు. హఠాత్తుగా అక్కడ పిన్ డ్రాప్ సైలెన్స్ ఏర్పడింది.



## డి. ఎస్. పి. విజయ్

విషయం గురించి చెపుతూ... ప్రతి పోలీసాఫీసరూ అలా నిజాయితీగా ప్రవర్తించాలనీ... ఏ ఒత్తిడులకూ లొంగకూడదని... డిపార్ట్‌మెంట్ ప్రతిష్ఠ పెంచటానికి అందరూ కృషి చెయ్యాలనీ అన్నారు డి. ఐ. జి....

* * * * * * * * *

వైజయంతి తన కథ విజయ్‌కి చెప్పసాగింది....

"వరదల్లో కొట్టుకు పోయిన నేను ఒక ఒడ్డుకు సురక్షితంగా చేరాను. కొట్టుకుపోవడంతో పాటు, క్షేమంగా ఒడ్డు చేరటం కూడా విధి వైపరీత్యమే....

స్పృహ వచ్చేసరికి నేనొక హాస్పిటల్‌లో ఉన్నాను.... వాలంటీర్లు నానీని తీసుకొచ్చి "మేడం... ఈ పసివాడు కూడా మీతో పాటు కొట్టుకొచ్చి మీ పక్కనే పడున్నాడు. అంతటి ప్రవాహ వేగానికి కూడా తట్టుకుని ఈ పిల్లవాడు క్షేమంగా బయటపడటమే ఆశ్చర్యం.

ఇతను మీ తాలూకా?" అని అడిగారు.

నోట్లో వేలేసుకొని పెద్ద పెద్ద కళ్ళతో అమాయకంగా నన్నే చూస్తున్న నానీని చూసి అప్రయత్నంగా "ఔను". అన్నాను. ఎందుకలా అన్నానో నాకే తెలీదు. అసంకల్పిత ప్రతీకార చర్యలా జరిగిందది.

నాకేం కాడని చెప్పి వాడిని ఏ శరణాలయంలో నో ఊహించలేక పోయాను...

నానీని తీసుకొని... ఆ పేరు వాడికి నేనే పెట్టుకున్నాను...

హైదరాబాదు బస్సెక్కాను. మీ దగ్గరికి రావాలని... అలసటగా... నిద్రొస్తున్నట్టుగా ఉంది నాకు.

నేను బస్సు ఎక్కగానే ఒకామె ఆదరంగా పిలిచి తన పక్కన సీటు చూపించింది. సంపన్నవంతురాలయిన గృహిణిలా ఉందామె. నాతో అతి చనువుగా ప్రవర్తించసాగింది. నేను దీన్నంత సీరియస్‌గా తీసుకోలేదు....

ఆమె నాపట్ల ఎంతో బాధ్యతను ప్రదర్శిస్తోంది.

"నా కూతురు అచ్చం నీలాగే ఉండేదమ్మా. గోదావరి వరదల్లో కొట్టుకు

ఆమె పెదవి విరుపులో ఒక అందం, కంటి కొసలో ఒక అందం, చిరు పాదపు గజ్జెల సవ్వడిలో ఒక అందం, బుగ్గ మీదున్న నునులేత ఎరుపులో, తల వెంట్రుకల నిడివిలో, కొన గోటి కదలికలో, లయబద్ధంగా వేసే ప్రతి అడుగులో అందం.... అందం.... అందం!

ప్రపంచంలో ఉన్న సౌందర్యాన్నంతా దూసుకొచ్చి అక్కడ కుప్పబోసినట్లుంది.

ఆమెమనిషా.... దేవతా!

కుబుసం విడిచిన పాములా ఉందామె.


ఈ సన్నివేశంలో సావిత్రిగారు వాడిన భాష, శైలి అత్యంత సుకుమారంగా ఉండి నా మనస్సును ఆకట్టుకున్నాయి.

– వై. లక్ష్మీరామ తులసి,
జగ్గయ్యపేట

★ ★ ★

సాధారణముగా ఈ సమాజములో ధనవంతులు అమాయకులను తమ యొక్క ప్రయోజనాల కొరకు వాడుకొని, తమ అవసరము తీరిన తరువాత వారిని ఏవగించు కొంటారు. అంటే వారి ప్రయోజనాల కొరకు అమాయకులయిన ప్రజలను బలి చేస్తున్నారు.

డి. యస్. పి. విజయ్‌లో రచయిత్రి ఈ సన్నివేశాన్ని చక్కగా చెప్పారు. రాజేందర్ మధుని రెచ్చ గొట్టడము, కానిస్టేబుల్‌తో గొడవపడడము, రాజేందర్ విసిరిన రాయి మురళికి తగలడము ఈ మధ్య, తరువాత,



సన్నివేశాలు రచయిత్రి చక్కగా వివరించారు. ఈ సహజమైన సన్నివేశము నాకు బాగా నచ్చింది.

– రావాడ భాస్కర రవి శర్మ,
రాంధియా (ఒరిస్సా)

★ ★ ★

హఠాత్తుగా అక్కడ పిన్ డ్రాప్ సైలెన్స్ ఏర్పడింది.

ఆమె పెదవి విరుపులో ఒక అందం.... కంటి కొసలో ఒక అందం.... చిరు పాదపు గజ్జెల సవ్వడిలో ఒక అందం.... బుగ్గల మీదున్న నునులేత ఎరుపులో.... తల వెంట్రుకల నిడివిలో.... కొన గోటి కదలికలో.... లయబద్ధంగా వేసే ప్రతీ అడుగులో –

అందం.... అందం.... అందం....!

ప్రపంచంలో ఉన్న సౌందర్యాన్నంతా దూసు కొచ్చి కుప్పబోసినట్లుంది.

ఆమె మనిషా.... దేవకన్యా??!!

హఠాత్తుగానే మళ్ళీ ప్రారంభమయిన మ్యూజిక్‌తో తెప్పరిల్లారంతా, కుబుసం విడిచిన పాములా ఉందామె.

డయాస్ మీద ఆమె కదుల్తుంటే ఆ విన్యాసాల వేగం కంటి చూపులకు దొరకటం లేదు.

ఆమె బట్టలు ధరించిన తీరు ఆమె అందాన్ని రెట్టింపు చేస్తూంది. ఆమె వంటి రంగు పాలు.... గంధం.... గులాబీ రేకులు కల గలిపి నట్లుంది. కళ్ళు మిసాల్లా తళతళ లాడుతున్నాయి....

వింధ్య "అందం" గురించి చాలా అందంగా, రమ్యంగా ప్రత్యేకంగా



వర్ణించిన ఆ సన్నివేశం నా కెంతో నచ్చింది.

"శ్రీహిత, నేలకొండపల్లి
(ఖమ్మం)

★ ★ ★

"మమ్మీ అంటే నాకు ఇష్టం అంకుల్. నాకు మమ్మీ కావాలి." ఇహ నిగ్రహించుకోలేనట్లు విజయ్ గుండెల్లో తల దూర్చుకొని ఏడుస్తున్నాడు నానీ.

విజయ్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి....



నానీ వీపు మీద ఆప్యాయగా చెయ్యి వేశాడు. ఆ స్పర్శలో ఎన్నో మూగ భాషలు. అణచి పట్టుకొంటున్న ఆవేదనా ఛాయలు.... వాడి ఒళ్ళు నిప్పులా కాల్తోంది.

ఆ వేడి విజయ్ ఒంటినీ.... వైజయంతి జ్ఞాపకాలు అతని మనసుని కాల్చేస్తున్నాయి.

కిటికీ వేపు ఎందుకో చూసిన విజయ్ అదిరి పడ్డాడు. అమాంతం నానీతో సహా అవతలికి దొర్లి ఆ ప్రక్క నున్న ద్వారం గుండా దూరంగా పరుగెత్తాడు.

చెవులు చిల్లులు పడేలా ఆ గదిలో ప్రతిధ్వనించిన శబ్దంతో పాటు బిర్యా క్రౌర్యంతో కూడిన అరుపులు.... వెను వెంటనే బాధతో కూడిన ఆర్తనాదం, మూలుగు వినిపించాయి. విజయ్ నానీని తీసుకొని మెరుపులా గేటు వరకు పరిగెత్తాడు.

ఈ సన్నివేశం నాకు బాగా నచ్చింది.

– కె. రమాశాంతి,
మచిలీ పట్నం □

---

పోయింది". అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

"నన్ను 'అమ్మా' అనే పిలు తల్లీ". అంది.

నాకు అమ్మ గుర్తొచ్చి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. చచ్చిపోయిన చెల్లి, తమ్ముడు, నాన్నగారు... వీళ్ళను తలుచుకొంటే భరించలేనంత దుఃఖమొచ్చింది.

ఓదార్పుగా నా తలను భుజానికానించుకుందామె.

ఎవరో అడిగితే "నా కూతురు, మనవడు" అని చెపుతోంది. ఆమె చర్యలు ఏమాత్రం అనుమానాస్పదంగా లేవు. చాలా నాటకీయంగా నడుపుతోంది వ్యవహారాన్ని.

"ఉండమ్మా. నీరసంగా ఉన్నావు" అంటూ ఫ్లాస్క్‌లో ఉన్న 'టీ' నాచేత బలవంతాన తాగించింది.

బస్సులో లైట్లు ఆరిపోయాయి....

నాకు ఏమిటో గా అనిపిస్తోంది. కళ్ళు కూరుకుపోతున్నాయి. నా శరీరం నాతో సహకరించటం మానేసింది....

జరిగిన మోసం అర్థమయినా ఎవరికీ చెప్పుకొనే దశలో లేను నేను. తరువాత కొద్ది సేపటికే స్పృహ కోల్పోయాను.

"నా కూతురుకు ఒంట్లో బాగుండలేదు" అంటూ నన్ను తీసుకుని దారిలో నే ఎక్కడో దిగిపోయిందామె. నానీ మాతో నే ఉన్నాడు....

మా ఇద్దరి సాన్నిహిత్యం చూస్తూనే ఉన్నారు గనక బస్సులో ఎవరూ అనుమానించలేదు.

ఆమె రంగారావు మనిషి!

అందమయిన అమ్మాయిల్ని రకరకాల మోసాలతో ఎత్తుకొచ్చి అతనికి అప్పగించటం ఆమె వృత్తి.

ఆ తరవాత అనేక సంఘటనలు చక చకా జరిగిపోయాయి. నా ఉనికిని గురించి మీకు తెలియజెయ్యాలనే నా ప్రయత్నాలను వాళ్ళు సాగనియ్యలేదు.

అనుక్షణం వెయ్యి కళ్ళతో నన్ను కాపలా కాసే వాళ్ళు. .

వాళ్ళ మాటలు విననందుకు రకరకాలుగా నన్ను హింసించే వాళ్ళు .. నా మీద వాళ్ళకు చాలా ఆశలుండేవి

ఆ రోజు మొదటిసారిగా నన్ను బ్లూస్టార్‌కి తీసుకొచ్చారు .

ఆ ప్రయత్నం పూర్తి కాకముందే మీరు ఆ హోటల్ మీద దాడి చేశారు తరువాత జరిగిందంతా మీకు తెలిసిందే'' అంటూ ముగించింది వైజయంతి

* * * * * * *

''నేను నే వెళ్ళిపోతానింక'' అన్నది వైజయంతి

''ఎక్కడికి?'' ఆశ్చర్యంగా అడిగాడు విజయ్

తల వంచుకొని గోళ్ళ వైపు చూసుకుంటూ మౌనంగా ఉండిపోయిందామె

''నా ఉనికిని భరించటం అంత కష్టంగా ఉందా జయా?''

''ఛ! అది కాదండీ .

రావణుడు సీతను ఏమీ చెయ్యలేక పోయాడని . ఆమె పతివ్రతే అని తెలిసి కూడా రావణుడు చెరపట్టిన నేరానికే ఆమె మీద నిందవేసి, అలాంటి దాన్ని తెచ్చి ఏలుకున్న రాముణ్ణి విమర్శించి, అతను వెర్రివాడన్నారు లోకులు ఆ నిందకు విలువనిచ్చి అతను సీతను వదిలేశాడు

అలాంటి సమాజం మనది

రావణుడి కన్నా అన్ని విధాలా నీచుడైన రంగారావు బందిఖానాలో నేను కొన్ని సంవత్సరాలు ఉన్నాను

నన్ను తిరిగి మీ భార్యగా ఆహ్వానించటం మీకే మంచిదికాదు మీకు మనశ్శాంతి ఉండదు అందుకే నానీ నేనూ వెళ్ళిపోతాం'' రుద్ధమైన స్వరంతో అన్నది వైజయంతి

# ఉగాది ఏమన్నది?

ఉగాది శుభ ఉదయం జగతికి ఏమన్నది??
తరిగిపోని సుఖశాంతులు ధరణికి కావాలన్నది
పెరిగిపోతున్న ఆయుధ సేకరణ తరిగి పోవాలన్నది
నక్షత్ర యుద్ధ బెడద నుంచి రక్షణ కావాలన్నది
మానవాళిని మసి చేసే మారణాయుధాలు వద్దన్నది
రాజ్యాలను ధ్వంసం చేసే రాకెట్లు రద్దన్నది
అణు నిరాయుధీకరణ అవనికి కావాలన్నది
ప్రపంచ శాంతికి పడిన పాట్లు స్వల్పమన్నది
విశ్వమానవ శ్రేయస్సుకు కృషి సల్పమన్నది
ఉగాది శుభ ఉదయం ఉర్విజనులకేమన్నది??
తరిగిపోని సుఖశాంతులు ధరణికి కావాలన్నది
పెరిగిపోతున్న ధరలు తరిగి పోవాలన్నది
దారిద్ర్య రేఖ తొలగి సౌభాగ్య రేఖ వెలగాలన్నది
సాంఘిక దురాచారాలు సమసి పోవాలన్నది
దేవరాల దహనకాండ తలంచుకోమన్నది
సతికి పట్టిన గతికి సిగ్గుతో శిరస్సు వంచుకోమన్నది
ఉగాది శుభ ఉదయం ఇంకా ఏమన్నది??
అమానుష హత్యాకాండలు మానుకోవాలన్నది
గతం విస్మరించి వర్తమానం స్మరించమన్నది
సమతా మమతల సౌధం నిర్మించమన్నది
మంచిని పెంచి మానవాళికి పంచమన్నది
తరగని శాంతి ధరణికి వుంచమన్నది.

–నూలు చెన్నకేశవులు

# కృతజ్ఞతలు

పాఠకులకు నమస్కారం.

"డి. ఎస్. పి. విజయ్" ధారావాహికంగా ఇరవై తొమ్మిది వారాలు నడిచి ఈ వారంతో పూర్తయింది. ఈ సీరియల్ పట్ల అసంఖ్యాకులైన పాఠకులు విపరీతంగా స్పందించి తమ అభిప్రాయాలు.... పొగడ్తలు.... సలహాలు అందించారు. కొందరు పెద్దలు "తీసుకున్న థీమ్.... శైలి.... సన్నివేశాలు మలిచిన తీరు బావుందని మెచ్చుకుంటూ ఆశీస్సులంద జేశారు.... పోలీసు డిపార్ట్‌మెంట్‌లోని వ్యక్తులు చాలా మంది తమ స్పందనను.... కృతజ్ఞతను తెలియ జేశారు. ఈ సీరియల్ ఇంత మంది అభిమానాన్ని చూర గొనటం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. మీ అందరికీ నా ధన్యవాదాలు.

"నాకు నచ్చిన సన్నివేశం" శీర్షికలో ఊహించ నంతటి పెద్ద సంఖ్యలో పాఠకులు ఉత్సాహంగా పాల్గొని నాకెంతో స్ఫూర్తిని కలిగించారు.... అందరి ఫొటోలు, రచనలు వెయ్యటం సాధ్యం కాదు. అయినా.... వీలయినంత వరకూ ప్రయత్నించటం జరిగింది. ఈ శీర్షికలో పాల్గొన్న పాఠకులకు కృతజ్ఞతలు.

తిరువూరు నుంచి టి. శశిధర కుమార్,

తిరుపతి నుంచి బి. సావిత్రి,

హిందూపురం నుంచి చంద్రశేఖర్, బి కె. గార్లు విజేతలుగా ఎన్నికయ్యారు. వీరికి నా అభినందనలు "డి. ఎస్. పి. విజయ్" నవల కాపీలు "శ్రీ నాగేశ్వరీ పబ్లికేషన్స్" వారు ఈ ముగ్గురికీ పంపుతారు. నవలలో వీరి ఫొటోలు, ఉత్తరాలు ప్రచురింప బడతాయి. శశిధరకుమార్. సావిత్రి, చంద్రశేఖర్ గార్లు తమ ఫొటోలు, బయోడేటాలను "ఆదూరి సావిత్రి, నెహ్రూ బజారు, మార్కాపురం, ప్రకాశం జిల్లా"కు వెంటనే పంపవలసిందిగా

## డి. ఎస్. పి. విజయ్

నానీ వైజయంతిని ఒక్క క్షణం కూడా వదలకుండా కరుచుకుపోయాడు

''నేను రాముడిని కాదు నా పాలసీ నాది భర్తగా నీ మీద నాకు కొన్ని బాధ్యతలున్నాయి లోకుల మాటల కన్నా ఆ బాధ్యతలకే ఎక్కువ విలువనిస్తాను నేను

కష్టసుఖాల్లో ఒకరికొకరం తోడుగా ఉంటామని పెళ్ళినాడు ప్రమాణాలు చేసుకున్నాం

సుఖంగా అన్నీ సవ్యంగా వున్నప్పుడు నీతో ఎంజాయ్ చేసి, నువ్వు కష్టంలో ఉండగా మొహం చాటు చేసుకొనే నీచుడు కాదు విజయ్

ఇలాంటి కష్టం తన తల్లికో, చెల్లికో, కూతురుకో వస్తే మగాడు ఇంత క్రూరంగా ప్రవర్తించగలడా? ప్రవర్తించడు కొంతవరకూనయినా బాధ్యతగా ఆలోచిస్తాడు

అలాంటి బంధం బాధ్యత విచక్షణ భార్య పట్ల మాత్రం చూపక్కర్లేదు అనుకొనే మూర్ఖుల కోవకు చెందిన వాడిని కాదు నేను

నన్ను కాదని వెళ్ళిపోయి ఇలాంటి పరిస్థితిలో చిక్కుకుంటే అప్పుడు నేను



కోరుతున్నాను.

కె. ఆంజనేయులు కుమార్, కొల్లేపల్లి రత్న, బి. ఎన్. కృష్ణమోహన్, మరువాడ నాగరాజ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ సీరియల్ రాసేటప్పుడు తమ అభిప్రాయాలను ఉపయోగించుకోటానికి సహృదయంతో అంగీకరించిన "ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్, శ్రీ కె. విజయరామారావుగారికి 'సురక్ష' సంపాదకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నాకీ అవకాశాన్ని కల్పించిన.... ఎప్పటికప్పుడు నాకు చేయూత నిస్తూ ప్రోత్సహిస్తున్న ఆంధ్రపత్రిక సంపాదక వర్గానికి కృతజ్ఞతాభి వందనాలు. – ఆదూరి సావిత్రి

నీ గురించి ఆలోచించక్కర్లేదు. ఆ కష్ట నిష్ఠూరాలకు బాధ్యత వహించాల్సింది నువ్వే.

కానీ ... విధి మన జీవితంతో చెలగాటమాడింది. నీ ప్రమేయం లేకుండా బలవంతంగా నువ్వు కొందరు కిరాతకుల చేతికి చిక్కావు. ఇందులో నీ బాధ్యత ఏ కొంచెం కూడా లేదు. ఇలాంటి ఏ అనివార్య సంఘటనలనయినా మగాడికి ఎదురయితే భార్య అతన్ని వదలి పెట్టకుండా వెంటే ఉంటుంది. మగాడు మాత్రం ఇందుకు భిన్నంగా ఎందుకు ప్రవర్తించాలి?

దీపం మీద పురుగు పడి దీపాన్ని ఆర్పేస్తే... ఆ తప్పు దీపానిది కాదు.

ఆ పురుగు పడకుండా దీపాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత దాన్ని వెలిగించిన స్వంతదారుది.

విధి వైపరీత్యం వల్లో... దురదృష్టంవల్లో అతనా బాధ్యత నెరవేర్చలేకపోతే... జాగ్రత్తగా పురుగును తీసేసి ఆ దీపాన్ని తిరిగి వెలిగించాల్సిన బాధ్యత కూడా ఆ స్వంతదారుదే..."

పోతే... నానీని ఏ మానవత్వంతో నువ్వు కొడుకుగా ప్రకటించావో... అదే మానవత్వంతో నేను కూడా వాడిని నా కొడుకుగా అంగీకరిస్తున్నాను.

నీ జడలో నుంచి జారిపడిన పువ్వు కూడా నాకు అపురూపమైనదే.

నీ ఒళ్ళో పెరిగిన నానీ నాకూ ప్రియాతి ప్రియమైనవాడే". అన్నాడు విజయ్.

"కానీ.... లోకం మిమ్మల్ని..." అనబోతున్న వైజయంతిని దగ్గరకు లాక్కుని "ఈ డి. ఎస్. పి. విజయ్ లోకానికెప్పుడూ జంకడు. అదే నన్ను చూసి భయపడాలి

నా భార్యను గురించిన ఏ నిర్ణయం తీసుకోటానికైనా నాకు హక్కుంది అది నా పర్సనల్ మేటర్.

నా పర్సనల్ మేటర్‌లో జోక్యం చేసుకొనే హక్కును నేనెవరికీ ఇవ్వను' దృఢంగా అన్నాడు విజయ్.

"మీరిప్పుడు డి. ఎస్. పి. కాదు... ఎస్. పి. విజయ్ స్వచ్ఛంగా నవ్వుతూ అన్నది వైజయంతి.

"ఔను కదూ" అంటూ అతనూ నవ్వాడు....

విజయ్ కోరిక మీద జగదీష్, సౌందర్య, మురళీధరరావు వచ్చి అతని ఆతిథ్యాన్ని స్వీకరించారు.

సౌందర్యా మురళీల వివాహానికి ఏ విధమయిన అభ్యంతరమూ చెప్పలేదు జగదీష్.

"నువ్వు నా స్నేహితుడివని చెప్పుకోవటానికి నిజంగా నేనిప్పుడు గర్వపడుతున్నాను". అన్నాడు జగదీష్.

"నీ విషయంలో నేనూ అంతే". అన్నాడు విజయ్

"విజయ్, మురళీల లాంటి మగాళ్ళు నూటికి ఒక్కరున్నా ఎందరో ఆడపిల్లల కన్నీళ్ళు తుడిచి, జాతి గౌరవాన్ని నిలబెట్టగలిగే వారు అన్నది సౌందర్య....

"మమ్మీ"... అంటూ వచ్చిన నానీని దగ్గరకు తీసుకొంటూ అప్రయత్నంగా విజయ్ వేపు చూసింది వైజయంతి.


ఆ చూపులు కృతజ్ఞతగా... స్నేహంగా... ప్రేమగా విజయ్‌ని తాకాయి

(అయిపోయింది)

# శ్రీ విభవనామ సంవత్సరంలో మీ రాశిఫలం

**మేషం:** ఇదివిభవనామ సంవత్సరం. మీది మేషరాశి. అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదంలో జన్మించినవారు మేషరాశి జాతకులు. మధ్యమ ఫలదాయకరాశి. రాశియందే 'గురునకు స్థితి' భాగ్యంలో శని. రాహు కేతువులు కూడ పూర్వార్థాన అనుకూలురు. సంవత్సర నాయకులు మీకు అనుకూలురు. విజయవంత కాలం. ఆనందంగా ఆచార వ్యవహార, ధనాదాయములుండును. గృహ నిర్మాణమునకు ఆస్కారమున్నది. ఆరోగ్య లోపంలేదు. విద్యా వికాసమున్నది. కళారంగాన సర్వానుకూలత యున్నది. విభవాంఛిత, ధనలబ్ధి, వృత్తి వికాసం, ధన ధాన్య వసతి యున్నను, అధికంగా శుభనిమిత్తం 'ఆగస్టు' నుండి వత్సరాంతం అధిక వ్యయం చేయవలసిన కాలం. రాశిఫలాధిక్యతకు ఆస్కారం. ఆదాయం 2, వ్యయం 8గా నిర్ణయం.

**వృషభం:** పండ్రెండు రాశులందు విభవలో, మీ వైభవానికి ఆస్కారం. చక్కని ఆదాయం. చిక్కనైన సంపత్తు. బంధు వర్గీయులతో సామరస్యం. వ్యయ రాశియందు 'గురుడు' అష్టమ రాశియందు 'శని' స్థితి కొంత బాధాకరంగా ఉన్నా అధిక వ్యయదాయకంగా, మిత్ర వర్గానుకూల్యత వలన




కొంతలో కొంత మేలైన వత్సరం. ఆదాయం 11, వ్యయం 14 పాళ్ళు, గ్రహబలం చెప్పక చెప్పుచున్నది. వత్సరమంతా గౌరవప్రదం. నక్షత్ర రీత్యా రాజపూజ్య వత్సరం. అధికంగా, అనుకోకుండా ఏదో కారణంగా ప్రయాణం చేయవలసి ఉంటుంది. అధిక వ్యయానికి ఆస్కారం. గత మూడు సంవత్సరములకన్నా, ధనాగమం మిన్న. మేష చైత్రారంభమున కొందరకు గృహవసతి. కృత్తిక 2, 3, 4 పా, రోహిణి 4 పా, మృగశీర్షి 1, 2 పా.లలో జన్మించినవారు వృషభ రాశి జాతకులు. వ్యవసాయ వృద్ధి. వ్యాపారానుకూల్యత గల వత్సరం విభవ.

**మిధునం:** మృగశీర్ష 3, 4 పా, ఆర్ద్ర 4 పా, పునర్వసు, 1, 2, 3 పా.లకు చెందిన వారు మిధునరాశి జాతకులు. ఆదాయం 14 పా, వ్యయం 11 పాళ్ళు. అంటే కొంత దాచుకోవచ్చు. బ్యాంకులో ఉంచుకోవచ్చు. ఎలాగైనా లాభమే. గృహ నిర్మాణ వసతియుండును. 'గురుని' స్థితి ఏకాదశమున 'శని' సప్తమమందు సంచారం. లాభప్రదం. ఆనందదాయకం. ఆరోగ్యదాయకం. వ్యాపారానుకూలం. వత్సర రెండవ భాగం లాభదాయకం. కళారంగానుకూల ముంటుంది. వృత్తియందు అధిక వృద్ధి, ఉద్యోగ లాభం. సుఖానందదాయక వత్సరం విభవవత్సరం.

**కర్కాటకం:** పునర్వసు 4వ పా, పుష్యమి 4 పా, ఆశ్రేష 4 పా. లందు జన్మించినవారు కర్కాటక రాశి జాతకులు. రాజ్యమున గురుడు సువర్ణమూర్తి. షష్మమ రాశియందు 'శని' లోహమూర్తి అర్థశుభుడు. 'రాహు కేతువులు' 8-2 రాశులందు సామాన్య శుభులు. వేధగోచారమునా వారు పాపులు. వ్యయ ప్రయాసములగాని కార్యములు సాగవు. ఆదాయం ఎంత ఉన్నా ఏమీ లేదనిపించును. కాని వారుంటారు. చిక్కినట్లే చిక్కి అవకాశాలు అంతర్థానాలగును. అందినట్లే అంది డబ్బు అధికంగా వ్యయమగును. ఆటపాటలందు అభిరుచిగల వారికి లాభం. వత్సరాంతం లాభదాయకం.

**సింహం:** మఘ 4 పా.లు పూర్వ ఫల్గుని 4 పా, ఉ. ఫల్గుని 1వ పా. మున జన్మించినవారు, సింహరాశివారు. విభవమందు హాయిగా ఆనందంగా ధన ధాన్య వస్తు వాహన కళారంగావకాశాలు గలవారుగా, గృహనిర్మాణ దక్షులుగా, కళా సాహిత్య రంగాభివృద్ధి గలవారుగా, అందంగా ఆనందంగా కాలం వ్యయించువారుగా ఉంటారు. ఆదాయం 11, వ్యయం 5 పాళ్ళుగా ఉంటుంది. శుభ కార్యానుకూలత గల వత్సరం. ఆగస్టు నుండి వత్సరాంతం లాభదాయకం. వ్యాపారమందు వృద్ధి, వృత్తి యందు అనుకూలం. శుభ కార్యాచరణం, రాజకీయానుకూలతా, వివాహ కార్యాదులతో, ధనలాభ ప్రదాయక వత్సరం.

**కన్య:** కన్యారాశి జాతకులు, ఉ. ఫల్గుని 2, 3, 4 పా, హస్త 4 పా, చిత్త 1, 2 పా. లందు జన్మించినవారు. వ్యాపార దక్షులు. ఉద్యోగ మందు నేర్పరితనము గలవారు. కళారంగానుభవం గలవారు. వృత్తియందు వికాసమున్నవారు. ఆదాయం 14, వ్యయం 11 పాళ్ళు గలవారు. నటగాయక వర్గమునందు లాభార్జన గలవారు. 'అర్థాష్టమ' శని. అష్టమ రాశియందు గురుభగవానుని సంచారం గలవారు. వత్సరమంతా రాహు కేతుగ్రహాలు శుభులు. శుభ కార్యానుకూలత. అధిక ఆదాయం, విద్యాభివృద్ధి, దూర ప్రయాణానుకూలత, విదేశ గమనం. వత్సర ప్రథమభాగమున అత్యధిక వృద్ధి గలవారు.

**తుల:** చిత్త 3, 4 పా.లు. స్వాతి 4 పా,లు. విశాఖ 1, 2, 3 పా.లందు జన్మించినవారు ఈ రాశి జాతకులు. సప్తమ, అష్టమ రాశులందు గురుడు. 'శని' తృతీయమున సువర్ణమూర్తి. శని రాహు గ్రహాలు శుభులనే శాస్త్రం. ఆరోగ్యము మేలుగా ఉండును. శుభ కార్యములు కలిసి వచ్చును. వృత్తియందు వికాసం. రాజకీయాలందు మేలు. కళా సాహిత్య రంగానుభవం గలవారికి అనుకూలం. వ్యయసాయవృద్ధి. 'సినీ' రంగాన ప్రశస్తి గలవారికి, ముద్రణా యంత్రాంగాన పనిచేయువారికి, పత్రికా రంగానుభవం గలవారికి, లాయర్లకు, డాక్టర్లకు అధికంగా అనుకూలమైన వత్సరం 'విభవ, వత్సరం.

**వృశ్చికం:** విశాఖ 4వ పాదం, అనూరాధ 4 పా.లు. జ్యేష్ఠ 4 పాదాలందు జన్మించినవారు వృశ్చిక రాశివారు. సహజంగా చాకచక్యం గలవారు. షష్మమ, సప్తమము లందు గురుడు, రజితమూర్తి. ద్వితీయశని. వ్యవసాయానుకూలం. ఉద్యోగవృద్ధి. ఇంట శుభ కార్యాలోచనలు. కుటుంబానందం. స్వల్ప భయాందోళన, కొందరకు ఔషధ సేవ తప్పదు. ఆరోగ్యమందు శ్రద్ధ అవసరం. సంవత్సరాంతమున శుభం జరుగును. శత్రువర్గీయుల బాధ. అధిక వ్యయం తప్పదు. ప్రయాణానుకూలత గల సంవత్సరం. అధికారుల ఆగ్రహానికి గురికాగలరు కొందరు. శని రాహు గ్రహాలకు జపం అవసరం.

**ధనుస్సు:** మూల 4 పా.లు. పూ. షాఢ 4 పా.లు. ఉ.షాఢ 1వ పాదమందు జన్మించిన వారు ఈ రాశి జాతకులు. ఆదాయం 5, వ్యయం 14 పాళ్ళు. 7న్నర సం.

వేధలోనున్నవారు. పంచమ షష్ఠ రాశులందు గురుడు లోహమూర్తి, పూర్తి పాపి, రాహుకేతువులు తామ్రమూర్తులు. అనుకూలురుగారు వ్యయసాయదారులకు అధిక శ్రమం. విద్యార్థులకు శుభా శుభ మిశ్రమ ఫలం. మధ్య మారోగ్యం. రాబడి తగ్గిపోవుట చాలమంది ఈ రాశి జాతకులు గమనించనున్నారు. శత్రువుల అలజడి అధికమగును వివాహాది శుభకార్యములకు ఆటంకములు కనిపించుట గమనించగలరు. ఉద్యోగమందు ఎంతో జాగరూకత అవసరం. పంపిణీదారులు 'సిని' నిర్మాతలు జాగ్రత్తపడుట ఎంతైనా అవసరం. వత్సరాంతమున అనవసర ప్రయాణములు చేయవలసి రావచ్చు. అవియును శ్రమకరమనిపించును. రాజకీయములందు మేలుగాదు గ్రహించాలి

**మకరం:** ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం 4 పా లు. ధనిష్ట 1, 2, పా. ములందు జన్మించినవారు మకర రాశి జాతకులు. అర్ధాష్టమ, పంచమ గురుడు వత్సర ప్రథమ భాగమున శ్రమకారి. వత్సరాంతమున లాభ ప్రధాయకుడు. వత్సర మంతయు 'శని' తామ్రమూర్తి పూర్ణ పాపి. తారాబలం దుర్బలమగుట ఉద్యోగ రీత్యా అనానుకూలం. వృత్తియందు వికాసముండును. రాజకీయాలందు ఎలాంటి మేలులేదు. శ్రమకరమైన వత్సరం. అధికారులతో ఎంత జాగ్రత్తగా సంచరిస్తే అంత మేలు కుటుంబ కలతలు రావచ్చు. శృత్రువృద్ధి అధికం రుణభారాన్నుండి విముక్తి అగుట శ్రేయోదాయకం వత్సరాంతమున ధనవృద్ధి, ఉద్యోగవృద్ధి, పత్రికా రంగానుకూలత, గౌరవవృద్ధి, కొలది ధనాభివృద్ధి చెప్పదగిన సమయం సుఖానందమున్నది. ఆదాయ వ్యయములు సమానమే అని గ్రహించాలి.

**కుంభం:** ధనిష్ట 3, 4 పా. లు. శతతార 4 పా లు పూర్వాభాద్ర 1, 2, 3 పా లందు జన్మించినవారు కుంభరాశివారు. విభవవత్సరం, ఈ రాశి వారికి అధిక వైభవోపేతం గురుశనులు, రాహు కేతు గ్రహాలు అనుకూలదాయకములు ఉద్యోగమందు 'ప్రమోషన్' లభించవచ్చు. వృత్తియందు వికాసం చెప్పదగియున్నది. రాజకీయములందు, యత్నించితిరా, మీకు అనుకూలమే వివాహ యోచనలుండును కుటుంబానందమునకు కొరత యుండదు. దూర ప్రాంతాలకు ప్రయాణములుండును. కొందరకు విదేశయానం చెప్పదగిన అంశం వ్యాపారం లాభసాటిగా జరుగును. చిత్ర నిర్మాణ దక్షులకు, రచనా ప్రవీణులకు, గాయక వర్గానికి అనుకూల వత్సరం. కుంభరాశి జాతకులు అనేక విధాల పుంజుకొనగలరు. సుఖ శాంతులతో ఆనందంగా వత్సరం సాగిపోవును

**మీనం:** రాశి చక్రంలో 'మీనం' చివరి రాశి పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 4 పా లు రేవతి 4 పాదాలందు జన్మించిన వారు మీనరాశి జాతకులు ద్వితీయ, తృతీయ రాశులందు గురుని సంచారం. వత్సరమంతయు 'శని' లోహమూర్తి రాహుకేతువులు 12, 6 రాశులందు తామ్రమూర్తులు, పెద్దగా ఉపకరించరు వ్యవసాయదారులకు, వ్యాపారస్థులకు అనువైన వత్సరం. విద్యార్థులకు అనుకూలం. విదేశ పర్యటనకు ఆస్కారమున్నది కొందరకు ఈ రాశివారికి కొందరకు కళారంగానుకూలత గలదు. యత్న కార్యానుకూలతగలదు. 'లాటరీ' రేసు, స్పెక్యులేషన్' లందు కొందరకు అవకాశమున్నది కళారంగాభివృది గలదు. పత్రికా రంగాన పని చేయు వారికి, గ్రంథ, పత్రికా ప్రకటనకర్తలకు అనుకూల సమయం. కీర్తి అభివృద్ధినందుటకు కుటుంబానందమునకు అవకాశం. ఆరోగ్యమందు అభివృద్ధి కనిపించును. సుఖసంతోషములుండును. పలుకుబడి హెచ్చును. స్త్రీ జనసల్లాపములతో, వృత్తి రీత్యా అభివృద్ధితో విభవ వత్సరం వైభవోపేతంగా ఈ రాశివారికి ఆనందదాయకంగా జరుగును

—శుభం భూయాత్,
ఆరోగ్యమస్తు,
స్వస్తిర్భవతు

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

# వానప్రస్థం

## కప్పగంతుల మల్లికార్జునరావు

'ఒరేయ్ రామూ. ఆ ఉత్తరం నాకేనా?'

'కాదండీ. పార్వతమ్మగారికి '

సావిత్రమ్మ కడుపు మండింది

కాస్తో కూస్తో వంటచేసే నైపుణ్యం తప్ప పార్వతమ్మకు ఏమీలేదు ఆమెచేత వంటలు చేయించుకొన్నవారు తప్ప నా అన్నవారు లేరు.

మరి తనలాకాదే? అందం, ఐశ్వర్యం, విద్య కొడుకు, కూతుళ్ళు, మనవలు, మనవరాళ్ళు తన నుంచి సహాయాలు పొందినవాళ్ళు... ఓహ్! తన కెంత చరిత్రవుంది? అటు తండ్రి, యిటు మామగారు స్వాతంత్ర సమరయోధులు!

అయినా పార్వతమ్మకు పది రోజుల కో ఉత్తరం వస్తోంది.

ఆరు నెలలయినా తనకి వొక్క ఉత్తరం రాసినవాళ్ళు లేరు

చీ.... ఛీ.... తల్చుకొంటే ఆమె గుండె దహించుకుపోయింది.

'ఒరేయ్ రామూ. ఆ ఉత్తరం దాని మొహానపడేసి నా దగ్గరికి రారా నీతో కొన్ని ముఖ్యవిషయాల చెప్పాల.

అట్టాగేనమ్మా. కానీ అమ్మగారూ మీరేమీ అనుకోనంటే వొక్క అభ్యర్థన. నిముషానికి అర్ధరూపాయి గిట్టుబాటు కావడం లేదమ్మగారూ. రూపాయికి పెంచండి. అలాగయితే వెంటనే వస్తాను లేకపోతే ఎప్పుడో తీరికున్నప్పుడు వస్తాను'

'వద్దొద్దు ఇప్పుడే రావాలి. వెధవ డబ్బు నా కో లెక్కనుకొన్నావా?'

డబ్బంటేనేకాదు సావిత్రమ్మకు ఎవరన్నా లెక్కలేదు. ఎవరితోనూ యిమిడే తత్వంలేదు. ఆమెకు అనేకరకాల కాంప్లెక్సులు వున్నాయి

భర్త బతికున్నంత కాలం, తను భర్తకన్నా అందగత్తె నన్న అతిశయం వుండేది అందహీనుడైన అతను తనని ఆరాధిస్తూ అణిగిమణిగి పడివుండా లనుకొనేది. కానీ ఆమె భర్త గురుమూర్తికి తను పురుషుడినన్న గర్వం వుండేది. అంచేత అతను భార్య ఆటల్ని సాగనివ్వలేదు. తన చెప్పుచేతల్లో ఆమెను నడిపించాడు.

గురుమూర్తి మరణ సమయంలో ఆస్తంతా మెల్లగా తన పేర రాయించుకుంది సావిత్రమ్మ.

అప్పటినుంచి తను ధనవంతురాలినన్న అతిశయం పెరిగిందామెలో. ధనవంతురాలైన తనకు అందరూ లోబడివుండాలనుకొంది.

సావిత్రమ్మకు యిద్దరు కూతుళ్ళు, వొక కొడుకు.

గురుమూర్తి బతికుండగానే యిద్దరు కూతుళ్ళకు పెళ్ళిచేసేడు. అల్లుళ్ళిద్దరు మంచి ఉద్యోగాలల్లో వున్నారు. ఆస్తి ఎరచూపి కూతుళ్ళనే కాక అల్లుళ్ళని కూడా తన అధికారం కిందికి తెచ్చుకోవాలని ప్రయత్నించింది సావిత్రమ్మ.

'అమ్మా! ఆడదానికి అంత అతిశయం, అధికార కాంక్ష మేలుచేయవు. నాన్నను లొంగదీసుకోలేక బ్రతికి నంతకాలం ఆయన్ని సాధించావు. నువ్వు సుఖపడలేదు. ఆయన్ని శాంతంగా బ్రతకనివ్వలేదు ఇప్పుడు నీ మూలంగా నాకూ నా భర్తకు మధ్య. గొడవలొచ్చేలాగున్నాయి. నీ డబ్బుకు ఆశపడి నీకు లొంగి, ఆడంగిలా పడివుండటానికి నా భర్త అంత చాతకానివాడనుకొన్నావా? నా కాపురంలో నిప్పులుపోయకమ్మా – నీకు పుణ్యం వుంటుంది.'

ఇద్దరు కూతుళ్ళు అలా అన్నాక సావిత్రమ్మ తన సర్వశక్తుల్ని చిన్నవాడైన కొడుకుమీద కేంద్రీకరించింది. అప్పటికి ప్రభాకరంకు పదిహేడేళ్ళు. అయినా అతడిని తల్లిచాటు బిడ్డలా పెంచింది.

వస్తుతః ఇంట్లోదద్దే అయిన ప్రభాకరం డిగ్రీ పాసయ్యాక కూడా తల్లి ఎంతచెప్తే అంత. పొద్దున టిఫిన్ ఎంత తినాలన్న దగ్గరినుంచి రాత్రి ఎప్పుడు పడుకోవాలన్న దానిదాకా తల్లి పర్మిషన్ లేకుండా చేసేవాడుకాదు.

'ప్రభా! నువ్వు నేను మల్చుకొన్న శిల్పానివి. తను మల్చుకొన్న శిల్పాన్ని ఎవరో వికృతంచేస్తే ఏ శిల్పి కూడా భరించలేడు. నువ్వు ఎప్పటికీ యిలాగే వుండాలి. నా ఆస్తి అంతటికీ నువ్వొక్కడివే వారసుడవవుతావు. గుర్తుంచుకో పీజీకి పంపిస్తూ సావిత్రమ్మ కొడుక్కి గుర్తు చేసింది.

పీజీ అయ్యాకేకాదు ఉద్యోగం వచ్చాక కూడా ప్రభాకరంలో మార్పులేదు తల్లి అనుమతి తీసుకోనిదే ఏం చేసేవాడు కాదు.

తల్లి తనకి పెళ్ళిచేస్తుందని చూచిచూచి విసిగిపోయి ఆఖరికి అడిగాడు.

'అమ్మా! నా క్లాస్‌మేట్ సత్యం లేడూ? వాడి పెళ్ళికి కూడా నేను వెళ్ళేనుకదా? వాడికి కొడుకు పుట్టేడమ్మా!'

తనకాలికింద భూమి కదిలిపోతున్నట్టు ఫీలయింది సావిత్రమ్మ.

పెళ్ళిచేస్తే కోడలు తన కొడుకును కొంగుకు ముడివేసుకొంటుందన్న భయంతో కావాలనే ఆమె అతడి పెళ్ళి ప్రయత్నం చెయ్యలేదు

'నీకు మనవడినో, మనవరాలినో యివ్వాలన్న కోరికగా వుందమ్మా నాకు. పెళ్ళి చెయ్యవూ? నువ్వు చేసుకోమన్న పిల్లను చేసుకొంటానుగా!'

ఆమె అనేక సంబంధాలు చూచింది ఆడపిల్లకు, ఆమె తలి తండ్రులకు కూడా అనేక పరీక్షలు పెట్టింది. ఆఖరికి ఆమె పరీక్షలో నెగ్గి సుశీల ప్రభాకరం భార్య అయింది.

సుశీల తలితండ్రులు పూటకు గతిలేనివాళ్ళు అందగత్తె నని చెప్పుకోగలిగినంత రూపసికాదు పదో క్లాసుదాకామాత్రమే చదివింది

అయితే ఆమె కాపురానికొచ్చిన వేళావిశేషమేమిటో కాని ప్రభాకరంకు ప్రమోషన్లమీద ప్రమోషన్లు వచ్చాయి నాలుగేళ్ళలో పెద్ద ఆఫీసరయ్యాడు సుశీల మగపిల్లవాడిని కన్నది. యింతలో సావిత్రమ్మ ఆరోగ్యం క్షీణించింది.

అంతవరకు అత్తగారికి అణిగిమణిగి పడివున్న సుశీల అప్పుడు కాస్తకాస్తగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోసాగింది దాంతో అత్తా కోడళ్ళ మధ్య స్పర్ధ ఆరంభమయింది.

'అత్తగారూ .... మీ కెన్నేళ్ళు?'

'ఏం? నా వయసుతో నీకిప్పుడేం పనొచ్చిందట!'

'బహుశా అరవై దాటి వుంటాయి. నాకు ముప్పై సంవత్సరాలు. అనుభవించాల్సిన వయసంతా మీ ఆరడితోనే గడచిపోతే ఎలా? మీరు అత్తరికం నుంచి రిటైర్ కావటం మంచిది '

సావిత్రమ్మ కోడలి మీద అగ్గి బుగ్గయింది. కొడుకును నిలేసి పెద్ద అల్లరిచేసింది

'ఒరేయ్ ముచ్చు వెధవా. పెళ్ళాన్ని అదుపులో పెట్టుకొటం చాతకాకపోతే ఎలారా? ఈ ఆస్తంతా నా పేరవుందని గుర్తుంచుకో రెండు వాయించుదాన్ని'.

'దాని తప్పేముందమ్మా పెద్దదానివయ్యావు. నువ్వే కాస్త సర్దుకు పోవటం నేర్చుకొంటే మంచిది.

ఎప్పుడో నువ్విచ్చే ఆస్తికి ఆశపడి సుఖ శాంతుల్ని ఎవరు పోగొట్టుకొంటా రిప్పుడు.'

'అయితే నాకు పిల్లలే పుట్టలేదనుకొంటా. పుట్టినా పురిటిలో నే చచ్చారనుకొంటా. సరేనా?'

'నేనేం చెప్పనమ్మా? అది నీ సంస్కారం మీద ఆధారపడి వుంటుంది. సుశీలతో నువ్వు సర్దుకోకపోతే నేను వేరే కాపురం పెట్టటం మాత్రం తధ్యం'.

అప్పుడామెకు వృద్ధాశ్రమాల గురించి తెల్సింది.

'మీరు లేకపోతే నేను బ్రతకలేననుకొన్నారా? డబ్బు పడేస్తే వృద్ధాశ్రమాలలో నన్ను మహారాణిలా చూచుకుంటారు తెల్సా? అంటూ ఆమె వచ్చి వృద్ధాశ్రమంలో చేరింది.




★ ★ ★ ★ ★

'పార్వతమ్మకు పది రోజుల కొకసారి ఉత్తరాలు ఎక్కడి నుంచి వస్తాయో నీకు తెల్సునట్రా రామూ? నేను తెల్సుకున్నానులే. వయసులో వుండగా వంటలు చేస్తూ చాలా కథలు నడిపిందిటలే. ఆ పాత చుట్టరికాలు ఎక్కడికి పోతాయి? వాళ్ళంతా రాస్తుంటారు మన దేశంలో యింకా సలీసుగా దొరికే వొకేవొక్క వస్తువు పోస్టల్ కార్డు కదా? ముప్పై అయిదు పైసలు పెడితే ఇన్‌లేండ్ కవరు వస్తుందాయె! హాయిగా ఎన్ని పురాణాలైనా రాసుకోవచ్చు అయినా వృద్ధాశ్రమమని పేరు గాని యిక్కడి ముసలాళ్ళందరికీ చాలా పెద్దపెద్ద పురాణాలే వున్నాయిరా' అంటూ సావిత్రమ్మ రాము దగ్గర ఆ పురాణాలన్నీ చెప్పసాగింది.

వృద్ధాశ్రమంలో చేరిన కొద్ది రోజుల్లోనే సావిత్రమ్మ తత్వం అందరికీ బోధపడింది.

ఆ ఆశ్రమంలో ఎనభైఅయిదు సంవత్సరాల వృద్ధుల నుంచి అరవై సంవత్సరాల వృద్ధుల వరకు వున్నారు పెద్దపెద్ద ఆఫీసర్ పదవుల నుంచి రిటైరయిన పురుషుల నుంచి బాల వితంతువులుగా చాలా కాలం గడిపిన స్త్రీలదాకా అనేక రకాల వారున్నారు. కొందరు దంపతులు కూడా వున్నారు

ఎవరో పార్వతమ్మ లాంటి వొకరిద్దరు తప్ప అందరూ డబ్బున్నవారే ఇంటిదగ్గర కొడుకులు, కూతుళ్ళు, మనవలు, మనవరాళ్ళు వున్నవాళ్ళే

అయినా వాళ్ళకి 'బరువు' అయి, వారిలో యిమడలేక ఆశ్రమంలో చేరేరు. ఒక్కొక్కరికి వొక్కొక్క సమస్య ఆ సమస్యలను మర్చిపోవటానికి మార్గం? పాటలు, పద్యాలు, భజనలు. ..

అలా , ఎవరి సమస్యలతో వారు, ఎవరి అన్వేషణలో వారువుంటే, సావిత్రమ్మ తన సమస్యను అందరినెత్తిన రుద్దాలని ప్రయత్నించింది. కొడుకు, కోడలు, కూతుళ్ళు, అల్లుళ్ళ మీద చాడీలు చెప్పింది తన గొప్పతనాన్ని కీర్తించుకొంది

పాపం ఆ ముసలాళ్ళు ఆమె సోదిని ఎంతకాలం భరించగలరు?

'సావిత్రమ్మా! అలాంటి కథలు యిక్కడ ఎవరికి

లేవు చెప్పు? మన పిల్లలకి మనం బరువుకాకపోతే యిక్కడికి వచ్చే కర్మ ఎందుకు పట్టింది మనకు?అనవసరంగా వాటిని తల్చుకొని బాధపడి లాభం ఏమిటి చెప్పు. మర్చిపోయిన మనశ్శాంతితో బతకటానికి మార్గం ఆలోచించుకోవాలిగాని '.

అలా అన్నందుకు సావిత్రమ్మ ఆశ్రమంలో వాళ్ళని వొక్కొరిని శత్రువులుగా చేసుకొంది.

అప్పుడు ఆశ్రమంలో బాయ్ రాము ఆమె దృష్టిలో పడ్డాడు. వాడికి డబ్బిచ్చి తన గోడు చెప్పుకొని తృప్తిపడేది.

కానీ యితీవల ఆ ఆశ్రమంలో వొక ముసలాయన మరణించిన దగ్గరనుంచి ఆమెకు భయం పట్టుకొంది.

ఆ ముసలాయనకు యింటి దగ్గర చాలా మందివున్నారు అయితే చచ్చిన తర్వాత వొకరోజు దాటినా ఎవరూ రాలేదు. అంత్యక్రియలకు సరైన ఏర్పాట్లు చేయలేకపోయింది ఆశ్రమం. చచ్చిన

## వానప్రస్థం

వ్యక్తి కోసం కన్నీటి బొట్టు వొక్కటి కార్చినవారు లేరు చివరికి ఎలాగో ఆశ్రమంవారు అంత్య సంస్కారం జరిపించారు.

కానీ దిక్కులేనట్లు ఆచావేమిటి? ఆ అనాథ సంస్కారమేమిటి?

ఆశ్రమాలు అన్నం పెడతాయి. ఆశ్రయం యిస్తాయి. మందులిస్తాయి. సేవల్ని చేయవచ్చు కానీ ఆత్మీయతను యివ్వగలవా?

ప్రభాకరం ఉత్తరం రాస్తే ఎంత బాగుండును?

'అమ్మగారూ! నలభై అయిదు నిముషాలయింది' సావిత్రమ్మ తన కడుపుబ్బరాన్నంతా తగ్గించుకొని 'ఆగేక రాము చేతి గడియారం చూస్తూ అన్నాడు

'అయితే. యిదిగో యీ యాభై తీసుకో

'అయిదు రూపాయల చిల్లర లేదు అమ్మగారూ దానిబదులు మీ కో మంచివార్తను చెప్తాను మన ఆశ్రమానికి కొత్త ఇన్‌మేట్ వస్తున్నాడు

★ ★ ★ ★ ★

కొత్తగా ఆ ఆశ్రమాని కొచ్చిన రామనాథం తొలి దర్శనంలో అందరినీ ఆకర్షించాడు. ఎర్రగా నిండుగా, నవ్వుతూ, ప్రసన్నవదనంతో వున్న ఆయన రూపం సావిత్రమ్మను కూడా ఆకర్షించింది.

ఈ వ్యక్తిని నే నెక్కడ చూచాను?' గింజుకోగా ఆమె కళ్ళముందు వొక దృశ్యం మెదిలింది.

సావిత్రీ! అంత సిగ్గయితే ఎలా? వొక్కసారి తలెత్తి మా అబ్బాయిని చూచుకో మీ యిద్దరు యిష్టపడితేనే యీ పెళ్ళి జరుగుతుంది'

సావిత్రి దొంగచూపులో అతడి నెప్పుడో చూచింది అతను చాలా అందంగా వున్నాడు ఆమెకు నచ్చాడు

మరి తను అతనికి నచ్చినట్లేనా?

అది తేల్చుకోటానికి ఆమె తలెత్తి అతనివైపు చూచింది. కానీ ఆమెకళ్ళు అతని కళ్ళను కలవలేదు అతనెటో చూస్తున్నా డా సమయంలో – –

'నువ్వింక లోపలికి పోమ్మా' లోపలికి వెళ్ళినా సావిత్రి చెవులు అక్కడే వున్నాయి.

వాళ్ళకు సావిత్రి నచ్చింది. ఆ సంబంధానికి యిష్టాన్ని ప్రకటించారు.

'మిగతా విషయాలు మాట్లాడుకొంటే ముహూర్తాలు పెట్టుకోవచ్చు బావగారూ' పెళ్ళికొడుకు తండ్రి సావిత్రి తండ్రితో అన్నాడు

మాట్లాడుకోటానికేముంది? మీకు తెల్సుకదా? నేను స్వాతంత్ర్యసమరయోధుడిని. నాకు కొన్ని ఆదర్శాలున్నాయి. నేను కట్న కానుకలు ఏమీ యివ్వను.


'మిమ్మల్ని మేము కట్న కానుకలు అడిగేమా? మీతో సంబంధమే మాకు పదివేలు. మేము బీదవారిమైనా వొకరి డబ్బుకు ఆశించేవాళ్ళంకాదు

'కానీ నా దొక్క కండిషన్ వుంది. అబ్బాయి ఉద్యోగానికి రిజైన్‌చేసి స్వతంత్రంగా బ్రతకాలి. నే నెవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నానో ఆ బ్రిటిష్‌వారి బానిస లాగా నా అల్లుడుపడివుండటం నేను భరించలేను.'

సావిత్రి తండ్రి ఆ కండిషన్ విన్నాక అంతా ఆశ్చర్యపోయారు.

'నే నీ కండిషన్‌కు అంగీకరించను. ఎందుకంటే నా జీవితాన్ని నా యిష్టం వచ్చిన రీతిన మల్చుకొనే స్వేచ్ఛా స్వాతంత్రాలు నా కున్నాయి. ఆ విషయాన్ని

## ఆటలు – అద్భుతాలు



### సుదూర నడక పందెం


ప్రతి ఏటా జరిగే సుదూర నడక పందెం స్ట్రాస్‌బర్గ్ – పారిస్‌ల మధ్య జరుగుతుంది. ఈ రెండు నగరాల మధ్య దూరం 313-344 మైళ్ళు (504-554 కిలోమీటర్లు) ఫ్రాన్స్‌కు చెందిన గిల్బర్ట్ రోగర్ ఆరు సార్లు విజేతగా ఎన్నికయ్యాడు.

DIST BY ASIA FEATURES

## పల్లెల్లో వసంతం!!

చిఱు చలిగాలి వెచ్చనయి చిత్తము హత్తగ; కొత్త పూతలన్
తఱుచయి వేపచెట్లు శతధాకనుపింపగ; కొత్త తీపియై
చెఱకు పొలాలు వెన్నెల హసింపగ; కోయిల కొత్త పాటలన్
మఱి మఱి పాడ; పల్లియలు నందన భూములవోలె వెల్గెడిన్
తెలవాఱ మునుపె రెక్కలు విచ్చి సవరించి
  క్రమ రాగాలతో గళము విప్పి
తెలతెలవారు వేళల మనోజ్ఞాలాప
  గతులకు నూత్న సంగతులు తెలిసి
పగటివేళల యాత్మ భావంబునకు చొక్కి
  ఉండుండి యొకసారి ఒదిగి కూసి
మఱల సాయం సంధ్య – మలయానిలంబుతో
  చల్లగా కంఠంబు సాగనిచ్చి
పరమ వాసంత కావ్యంబు ప్రతిపదంబు
శ్రద్ధగా గాంచి పఠియించి సహృదయమున
గాఢతన్మయుడై వేడ్క పాడుకొనును
పరభృతస్వామి – రస లుబ్ధ భావుకుండు!
ప్రభు శిరమ్మున జార్పవైదేహి దాల్చిన
  తలబ్రాలబోలి జాజులు హసించె
చెలులాట పట్టింప సిగ్గిల్లు సీతన
  వ్వులఁబోలి బొండుమల్లెలు హసించె
విభుపేరు సెప్పెడు వేళ సీతమ్మ చె
  క్కులఁబోలి మందారములు హసించె
ప్రథమ దర్శనవేళఁ బతి చూచుసీత చూ
  పులఁబోలి పొగడ పూవులు హసించె
చైత్ర శుద్ధ నవమి చనుదెంచు వాసంత
ప్రథమవేళలందె ప్రసవరాజి
కోరి కొత్త పెండ్లి కూతురు సీతమ్మ
కులుకులెల్ల నేర్చుకొని హసించె!!

—బులుసు వేంకటేశ్వర్లు




గుర్తించలేని స్వాతంత్ర్యయోధుడైన మామగారిని నేను భరించలేను.

అదిగో – అతనే యీ రామనాథం.

అనాడు తన తండ్రి ఆ కండిషన్ పెట్టకపోతే తన భర్తగా యీ రామనాథం వుండేవాడు. యీనాడు తనకీ వైధవ్యం. .వొంటరితనం వుండేదికాదు.

తనకి పెళ్ళయ్యాక కూడా ఎన్నిసార్లు యీతను గుర్తుకు రాలేదు?

తన భర్త అందగాడు కాదన్న భావన కలిగినప్పుడల్లా గుర్తుకొచ్చేవాడు.

'నాన్నా! నువ్వు నీ ఆదర్శంతో నా కొంప కూల్చేవు నా భర్త అందగాడని చెప్పుకొనే యోగ్యత లేకుండా చేసేరు. పోనీ నీ ఆదర్శమన్నా నిల్చిందా అంటే అదీ లేదు కట్నానికి కట్నమూ యిచ్చావు నా అందాన్ని కూడా గుర్తించి ఆరాధించలేని అనాకారిని నాకు కట్టపెట్టేవ్ నా భర్త సంపాదించే ధనం యీ లోటును పూడ్చగలదా?' తండ్రితో నే అందికూడా వొకసారి.

ఇన్నేళ్ళ తర్వాత అతనిక్కడ తారసపడటం చిత్రం కాదూ?

పాపం అతని భార్య చనిపోయి వుంటుంది. పిల్లలున్నారో లేరో?

ఆమె రాము ద్వారా తనని అతడికి పరిచయం చేయించుకొన్నది

నాలుగు రోజులపాటు అతడిని జాగ్రత్తగా గమనించింది.

అతడెవ రేం చెప్పినా వింటాడు చిరు నవ్వులు తప్ప అతిగా ఎవరితో మాట్లాడడు. ప్రత్యేక గదిలో కాక మరో నలుగురితో కల్సి ఉచితంగా యిచ్చే హాలులో వుంటున్నాడు. ఫేను సౌకర్యం కూడా లేకుండా ఎలా వుంటున్నాడో పాపం!

అతనిమీద జాలితో పరిచయాన్ని పెంచుకొంది.

'నన్ను చూస్తుంటే మీ కేమీ గుర్తురావటం లేదా?' అంటూ ఓ రోజు తనెవరయిందీ చెప్పింది.

'అలాగా? నేను గుర్తుపట్టలేకపోయాను సుమండీ. మీరు చెప్పేక యిప్పుడు గుర్తుకొస్తోంది.' నవ్వుతూ అన్నాడతను.

అమె తన కథంతా చెప్పుకొంది. బాధ చెప్పుకొంది. ఉక్రోషాన్ని వెళ్ళగక్కుకుంది. అతను వోపిగ్గా విన్నాడు. అప్పుడతని మొహం చూస్తుంటే ఆమెలో ఏవో ఆశలు కలిగాయి.

'మీ కథ చెప్పలేదు నాకు. కానీ చూడబ తే మి కెవరూ లేనట్లుంది. డబ్బుకూడా పెద్దగా సంపాదించలేదా ఏమిటి? అయినా డబ్బు, నా అన్నవాళ్ళు వుండి నేను మాత్రం పావుకున్నదేముంది లెండి?'

అతను నవ్వేడే కాని ఏం మాట్లాడలేదు. ఆమె కోరుకొనేది అలాంటి వ్యక్తినే.

'ఏమండీ నేను బాగా ఆలోచించి వొక నిర్ణయానికొచ్చాను. మీరు ఏమీ అనుకోనంటే చెప్తాను.

"చెప్పండి. అనుకొనే దేముంది?"

"ఆనాడు పెళ్లి అయినట్లయితే మనిద్దరం యివాళ కల్సి జీవించేవాళ్లం అవునా?"

"ఊఁ!"

"యిప్పుడు మనిద్దరం ముసలి వాళ్లమయ్యాం. వొకరి కొకరి తోడు కావల్సిన వయసు మనది. కానీ దురదృష్టవశాత్తు మీ కెవరూ లేరు. నాకు వుండీ లేనట్లేనని చెప్పేను కదా? హోటళ్లలో వున్నట్లు యీ వృద్ధాశ్రమాలలో గడపటం నా కెందుకో బాగా లేదు ఎంతైనా మన యిల్లు మన యిల్లేకదా? పోనీయ్. నాకు డబ్బు కేమయినా లోటా అంటే అదీ లేదు. కావాలంటే మనిద్దరికీ యిష్టమయిన చోట హాయిగా యిల్లు కట్టుకోవచ్చు. కనుక. ,'

అమె ఆగి అతని మొహంలో భావాలని స్టడీ చేసింది. నిశ్చలంగా, ప్రసన్నంగా వుందాతని వదన

"కనుక మనిద్దరం కల్సి ఎందుకు శేష జీవితాన్ని వొకరి కొకరు తోడుగ గడప కూడదు ఐమీన్– కేవలం ఫ్రెండ్స్‌లాగా. యీ వయసులో మనం లోకానికి భయపడాల్సిం దేమీ లేదు కదా?

రామనాదం తన ప్రపోజల్ విని ఎగిరి గంతేస్తా డనుకొంది సావిత్రమ్మ

"మీకు నా అభిప్రాయాన్ని రేపు చెప్తాను. అంతవరకు క్షమించండి' అంటూ రామనాథం కళ్ళు మూసుకొన్నాడు

రామనాథం తెల్లవారు ఝామునే లేచి వాకింగ్‌కు వెళ్లి వచ్చి స్నానం చేసి తెల్లవారేసరికి పూజాపునస్కారాలు ముగిస్తాడని ఆమెకు తెల్సు. అంచేత తను కూడా పెందరాడే లేచి తయారయింది.

తలుపు శబ్దమయింది. తీస్తే రామనాథమే!

అంటే రాత్రంతా ఆయనకీ నిద్ర లేదన్న మాట! ఎప్పుడెప్పుడు తన ప్రపోజల్‌ని అంగీకరించానని చెప్పటానికి ఆరాట పడుతున్నాడన్న మాట!

"హోటళ్లలో వున్నట్లు వృద్ధాశ్రమాలలో వొంటరిగా గడపటం బాగా లేదన్నారు మీరు. ఆ మాట నాకు చాలా నచ్చింది వృద్ధాప్య సమస్యకు

## ఫాలాక్షుని డైరీ

### అదృశ్యంతో ఆంతర్యం!

సేలం కిచ్చిపాళయంకు చెందిన కుంజారామన్ నంబియార్ అనే ఆయన కూతురు 17 ఏళ్ళ జయ అనే ఆమె వున్నట్టుండి కనబడుట లేదట. తన కూతుర్ని ముస్తఫా అనే అతను బహుశా లేవదీసుకుపోయి వుండవచ్చుని ఆ తండ్రి తన ఫిర్యాదులో పోలీసులకు చెప్పాడట

### భర్తను బెదిరిస్తున్న భార్య!

సేలం దాదగాపట్టికి చెందిన బాలసుబ్రమణ్యం అనే అతనికి రెండేళ్ళ క్రితం శాంతి అనె ఆమెతో వివాహం జరిగిందట పెళ్ళయినది లగాయితు ఆ శాంతి ఇంట్లో అశాంతి రేపి, పుట్టింటికి వెళ్ళిపోతూ వుండేదట. మగడు పోయి, బ్రతిమాలి ఆమెను తీసుకు వస్తూండేవాడట. ఒకసారి ఆమె ముట్టయి,




ఆ స్థితిలో కూడా మగడితో పోట్లాడి పుట్టింటికి వెళ్ళి పోయిందట అతనిక్కోపం వచ్చి ఆవూరెళ్ళి యీసారామెను పిలుచుకు రాలేదట నాలుగు నెలలు పోయాక తాను నెల తప్పినట్టు కనుక తనను వచ్చి తీసుకు వెళ్ళమని మధ్యవర్తితో మగడికి ఖబురెట్టిందట ఆమె గర్భానికి తాను పూచీకాదనీ, ఆమె శీలం మీద తనకెప్పుడో అనుమానం వచ్చి పూరుపంచాయితీలో చెప్పి ఆమెకూ తనకూ విడాకులిప్పించమని తాను వేడుకున్నాననీ ఆమె మగడు పోలీసులకు రిపోర్టు యిచ్చి, యీ కథంతా చెప్పి వరకట్నసంబంధంగా తాను తన భార్యను నానా బాధలూ పెడ్తున్నట్టు పోలీసుకు రిపోర్టిస్తానని ఆమె తనను బెదిరిస్తోందని కూడా ఆ మగడు పోలీసులకు తెలియ జేశాట్ట. కలికాల మహత్యం య్యా కొత్త మలుపు తిరిగిందా!

### మొలత్రాడు కోసం హత్య!

జలకంఠాపురం అనెవూరికి చెందిన 10 ఏళ్ళ శ్రీనివాసన్ అనె కుర్రాడి మొలకు వెండి మొలత్రాడు వుందట. దానికి ఆశపడి అతని చిన్నాన్న 19 ఏళ్ళ చిత్తయ్యన్ ఆ కుర్రాడిని చంపి ఆ మొలత్రాడు కాజేసి పారిపోయాడట పోలీసులు అతన్ని వెతికే సమయంలో అతనికి వున్న మూర్ఛ రోగం తిరగ బెట్టి ఆసుపత్రిలో చేర్చినా ఫలితం లేక చనిపోయాడట.

### పెనుగులాటలో ఊడిన వేలు!

మద్రాసు తిరునిత్తివూరుకు చెందిన 40 ఏళ్ళ శాంతి అనె ఆవిడ సాయంత్రం ఆరుముప్పావుకు బజార్నుంచి కూరలు తెస్తుండగా మధ్య మార్గంలో వో ఆగంతకుడు ఓ కారు దిగి ఠక్కునామె మెడలోని మంగళసూత్రం బంగారు గొలుసు తెంపుకు పోవడానికి ప్రయత్నించే సరికామె అతని చేయి పట్టుకుని, పెనుగులాడి, కుడిచై ఉంగరం వేలు కొరికిందట. అతడు పెనుగులాడి పారిపోవడంలో ఆమె నోట్లో ఆవేలు వుండిపోయిందట–

### వధూవరులకు డి. ఎస్. పి. ఆశీర్వాదం!

సేలం అణ్ణానగరుకు చెందిన సికిందర్ అనే అతని కూతురు 19 ఏళ్ళ దిల్‌షాద్ ఎదురింటి బాబు అనే ఒకతన్ని ప్రేమించి, ప్రేమింప జేసుకుని, అలా రహస్య ప్రేమాయణంలో వో నాలుగేళ్ళు గడిపిందట. ఈ విషయం తెలిసిన తలిదండ్రుల నస భరించలేక ఆ బాబుతో తన బాబుకు తెలియకుండా పారిపోయి, ఉళుందూర్ పేటలోని వో గుడిలో పెళ్ళి చేసుకున్నదట. అనక యిద్దరూ సేలం వచ్చి డిప్యూటీ ఘాపరింటిండెంట్ ఆఫ్ పోలీసును కలసి, తమ కథ చెప్పి శరణు కోరారట. ఆయన ఇరు పక్షాల తలిదండ్రులనూ పిలచి సమాధాన పరచి, దంపతులను తా నాశీర్వదించి, వారిచేతా అంత పనీ చేయించారట!

### ఆట సామాను కొట్టు తెచ్చిన అదృష్టం!

అమెరికాలో జూలీ అనే వో గర్భిణీ స్త్రీ వో ఆటసామానుల షాపుకు వెళితే అక్కడా షాపు మేనేజరు ఆమె వో బ్యాస్కెట్ బాల్ దొంగిలించి గర్భం వున్నట్టు పెట్టుకున్నదని నేరం ఆరోపించి, ఆరుగురు మగాళ్ళ ఎదుట తనపై బట్టలు విప్పించి మరీ తనిఖీ చేయించి, వో గంట సేపుంచి వదిలాడట. బయటికి వచ్చిన ఆ జూలీ ఆ షాపు వోనరు మీద 60 వేల డాలర్ల పర్షువు నష్టం దావా వేసి కేసు గెలిచిందట– భళి భళి! □

## వానప్రస్థం

వృద్ధాశ్రమ నిర్మాణాలు సమాధానం కాదని నాకూ అనిపిస్తోంది అందుకేనేమో మనవాళ్ళు వృద్ధాశ్రమాలను నెల కొల్పకుండా ప్రతివారికీ ఆశ్రమ ధర్మాలనునిర్దేశించింది"

"ఆశ్రమధర్మాలా? అవేమిటి?"

"బ్రహ్మచర్య, గార్హస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమాలు తెల్సో తెలియకో మొదటి రెండు ధర్మాలను ఏదో విధంగా అందరూ అనుసరిస్తున్నారు. కానీ మిగతా రెండు ఆశ్రమాలను పట్టించుకొనే వారే లేరు కాషాయ గుడ్డలు కట్టి, ముక్కు మూసుకు కూర్చోటం, ముష్టెత్తు కోటం సన్యాశ్రమ లక్షణం కాదు. మనోవాక్కాయ కర్మల ద్వారా యింద్రియాలను జయించాలి అరిషడ్వర్గాలైన కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యాలను అదుపులో వుంచు కోవాలి మహామహులకు సైతం సులభ సాధ్యం కాదిది అంచేతనే గృహస్థాశ్రమానికి, సన్యాసాశ్రమానికి మధ్య వాన ప్రస్థాశ్రమాన్ని పెట్టేరు పెద్దలు యీ దశలో, తన వాళ్ల మధ్య వుంటూనే కాస్త కాస్తగా భవ బంధపు సంకెళ్లను తెంచు కోవాలి కోరికల్ని, అరిషడ్వర్గాలని అదుపులో పెట్టే ప్రయత్నం చేయాలి యీ స్ఫురణ లేకనే జీవితంలో నుంచి రిటైర్ కావల్సిన తరుణంలో, వృద్ధులు తమ పిల్లలతో అధికారం కోసం పోటీ పడుతున్నారు సర్దుకు పోవాల్సిన తరుణంలో స్పర్థకు దిగుతున్నారు. వృద్ధాశ్రమాలకు వచ్చి వొంటరితనంతో, ఆత్మీయత లభ్యంకాక బాధ పడుతున్నారు.

"అయితే యింతకీ మీరనే దేమిటి?'

"నేను చెప్పను మీరు నిదానంగా ఆలోచించి తెల్సుకోండి కానీ నేను వోడిపోయాను. నా కొడుకులు, కోడళ్లే గెలిచారు.

"కొడుకులు, కోడళ్ళు వున్నారా మీకు?"

'చాలా మంది వున్నారు. ఆ మధ్య పత్రికల్లో వృద్ధాశ్రమాలను గురించిన వ్యాసాన్ని చదివేను వాటి అవశ్యకతను గురించి వాళ్లకు లెక్చర్ యిచ్చాను తన వాళ్లతో సర్దుకు పోవటం వృద్ధుల సమస్యలకు పరిష్కారం కాని వృద్ధాశ్రమాలు కావని వారు వాదించారు 'అనుభవం కోసం యిక్కడి కొచ్చి చేరెను ఆరు నెలల్లో నా వాదనలోని తప్పుల్ని గ్రహించాను మన ప్రాచీనులకి దివ్య దృష్టి వుందని తెల్సుకొన్నాను అంచేత వాన ప్రస్థాశ్రమ ధర్మ నిర్వహణకు నా వాళ్ల మధ్యకు మళ్లీ వెళ్తున్నాను. మీ కోరికను కాదంటున్నందుకు మన్నించండి బంధాల్ని తెంచుకోవాల్సిన తరుణంలో కొత్త బంధాలను తగిలించుకో లేను'

. హుందాగా నడిచి వెళ్తున్న అతడిని అలాగే చూస్తూ ఆలోచనలో పడింది సావిత్రమ్మ □



1వ వారం
2వ వారం
3వ వారం
4వ వారం
5వ వారం
6వ వారం
చూడండి!
కేవలం 6 వారాల్లో త్వరగా
మీ చాయ మెరుగవుతుంది
క్లియర్•టోన్
ద్వారా చాయ మెరుగయ్యే పథకం
అద్వితీయమైన తీరులో చర్మపు చాయని మెరుగు
పరిచే పదార్థం
సూర్యకిరణాలను వడగట్టగల ప్రత్యేకమైన పొర మీకు
సమృద్ధవంతమైన మాయిశ్చరైజర్ మీ చర్మాన్ని అలా
నెలలు తిరిగే సరికల్లా చర్మంపైన మచ్చలలా
మాసిపోతాయి.
Clear•tone
the perfect fairness cream
క్లియర్•టోన్ తెచ్చే మెరుగైన చాయను మీరూ చేజిక్కించుకోవాలిక కదూ?

సావిత్రమ్మగారు వృద్ధురాలయినది అరుంధతియే రెండు పూటలును వంట. అంత ప్రొద్దుపోవువఱకు వీధి తలుపు వేయబడి ఉండెను. ధర్మారావు తలుపుతట్టి పిలిచెను. పది పిల్పులదాక పిలువందలేదు. అరుంధతి వచ్చి తలుపుతీసి, కన్నులు నులుము కొనుచు "యింత పెందలకడ వచ్చితిరేమి? అనెను. ధర్మారావు బదులు చెప్పక పోయి పాదప్రక్షాళనము చేసికొని అతీత సంధ్యావందన మారంభించెను. అరుంధతి "ఇప్పుడు కాదు, కోళ్లు కూయనిండు, సంధ్యావందనము చేయవచ్చును." విస్తరి వేయుచు "పిల్లవాడు బ్రతుకనిచ్చుటలేదు. ఒక్కటే ఏడుపు. నేనిటు వంట చేయుదునా, అటు వానిని సర్దుకొందునా." అన్నము వడ్డించుచు "ఎప్పుడు ఇల్లే పట్టదాయెను. ఇటువంటివారు పెండ్లిండ్లు చేసికొనుట ఎందులకు? ఇప్పుడు చాలమంది చక్కగా అట్లేయుండిరట. ఒక యింటికి మేలు చేయుట ఎందులకు? దేశమునకే మేలు చేయవచ్చును" నేయి వడ్డించుచు "నేనెరిత మొత్తుకొనిన నేమి? మఱు మాటయైన లేదు." అనెను ధర్మారావునకు పొట్ట చెక్కలగునట్లు నవ్వువచ్చెను. "ఏమి చేయమందువే! నన్ను కూడ సాధించు మందువా! అయినచో నిదిగో! ఎప్పుడు భార్య నన్ను బ్రతుకనీయదమ్మా! వాకిలి మొగము చూడనీయదు. ప్రాణములు వేచుకతినుచున్నది. ఇతరులతో మాటాడనీయదు. నేనెప్పుడు ఇల్లు వదిలి పోరాదు." ధర్మారావు ధోరణి మొదలు పెట్టెను. అరుంధతి పకాలున నవ్వెను. ధర్మారావు భోజనమై లేచెను, అరుంధతికి నిద్రమత్తు వదిలెను. పిల్లవాడు లేచి యేడ్వనారంభించెను.

అరుం: నేను నాలుగు మెతుకులు తిందును. పిల్లవానిని దీసికొనుడు.

ధర్మా: అమ్మ ఫలహారము చేయదా?

అరుం: నేడు శనివారము.

ధర్మా: నేను పిల్లవానినో తీసికొనను. ఇందాకటినుండి నన్నంత సాధించితివి. నేను తీసికొనను పో". అరుంధతి విస్తరిలో అన్నము వడ్డించుకొనుచు, వడ్డించుట ఆపి అతని వంక చూచి "మీరు చాల మంచివారు. కొంచెము పిల్లవానిని సముదాయించుడు. ఇంక మిమ్మేమియు అనను. మీరు పెందలకడ మాత్రమింటికి రావలయును అనెను.


ధర్మారావు: "నీవు నాకు జేసిన మేలేమో కనిపించలేదు." అని పిల్లవానిని తీసికొనివచ్చెను. వాడేడ్చుచు తల్లి మీది కుఱికెను.

అరుం: నేను చేసిన మేలు కనిపించలేదా?

ధర్మా! కన్పించినది. మఱల నీవద్దకే వత్తునను చున్నది.

అరుం: నేను మడి. ధర్మా: నేను మ్రింగరాలేదు.

## నిత్య నూతన సీరియల్




ధర్మారావు జాతీయ కళాశాలలో ఉద్యోగము మానివేసి దగ్గఱ దగ్గఱ ఏడాది కావచ్చినది. ఆ యేడాది గడిచెను. హేమంత శిశిర వసంత గ్రీష్మములు హిమానీబిందు శైత్య కుసుమోద్గమతీక్ష్ణాతపము లిచ్చి జనములను– వరికి పొట్టలిచ్చి, జనుము పెంచి మా కందతరువులు ఫలింపించి, భూమి మఱల ఎండ గట్టి నెఱియలు వారవేసి మఱల బీజ నిక్షేపమునకు పదనుతెచ్చి– సంతోష పెట్టెను. మఱల నాషాఢమాసము క్రొక్కారు మెరుగులతో, కాటుక కన్నులవంటి మొగిళ్లతో నాకాశము నుండి భూమి కవతరించెను. భూమి యుచ్చిలీంధ్రమయ్యెను. ఆర్ద్ర పురుగులు విరహిణి హృదయ రక్తబిందువుల వలె నేల అంతయు ప్రాకులాడెను. ప్రాత పందిరి స్తంభములకు కాకి బొద్దు వేసెను.

ధర్మారావు రాజాగారి కాలేజీలో ఆంధ్ర పండిత పదవికై అభ్యర్థి అయ్యెను. ఈట్సును దొర ధర్మారావు నెరుగును. ఇర్వురును కలసి మాటాడకపోయినను హరప్ప కతడు తెలుగు చెప్పెననుట అతనికి తెలిసిన విషయమే. నాగేశ్వరరావు ధర్మారావు ఎడల ఇష్టము లేని వాడనుటయు ఈట్సునకే తెలియును. ధర్మారావు యొక్క అభ్యర్థనా పత్రము దొరకు చేరినంతనే ధర్మారావతనిని పోయి చూచి వచ్చెను. అతని ఎడల ఈట్సును భావము లెటులున్నను, ధర్మారావాంధ్రమున సమర్థుడని తీతడనుకొను చుండెను. అందుచే ధర్మారావుతో "మీకు తప్పక యిప్పించెద"నని వాగ్దానము చేసెను. ధర్మారావు కాలేజీలో ప్రయత్నించు చున్నాడని నారాయణరావునకు తెలిసి కళాశాలాధ్యక్షుడుగా అతడు దొరకొక ఉత్తరము వ్రాసెను. "ధర్మారావు తోడి ఉపాధ్యాయులతో పోరాడును, శిక్షా వ్యవస్థకు లొంగడు. విద్యార్థులతో ఎక్కువ చనవుగా ఉండును. బిగ్గరగా పద్యములు చదివి క్లాసులో ననే గోల చేయును. కాలేజి బాగుపడవలయునన్నచో అట్టి వానిని తీసికొనరాదు" ఈ ఉత్తరము చూచినంతనే ఈట్సును తన ఊహ మరలుకొనెను. "గుర్రమును చూచి గుర్రము" సకిలించునట్లు భిన్న పాఠశాలాధ్యక్షులొకరితో ఒకరు పదికు. ఈ కాలమున ఇది ఒక చిత్రమైన వ్యూహము. అధికారులు దుర్మార్గములు చేయుదురు. క్రింది వారు వానికి "సై" అనిన "సై" అనవలెను. ఒకడు స్వతంత్రుడుండి అన్యాయమున కెదురు తిరిగెనా, వాడు పై అధికారుల కెదురు తిరిగినట్లు. ఒకని యొద్ద నుండి యీ వార్త మరొకని యొద్దకు నడచును. ఎచటికి పోయినను తోక వలె ఈ వార్త యొకడు వెన్నడి వచ్చును. ఆహా! లోకము యొక్క న్యాయమా? మనిషి యొకవేళ దోషము చేసినను కాలము వెంట

**జరిగిన కథ –43 :** రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటాడు. గవర్నరుగారు సుబ్బన్నపేటలో పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తాడు. దేవదాసి గిరిక ప్రతిరోజూ ఆలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. కిరీటికి శశిరేఖకు వివాహం జరుగుతుంది. దొంగనోట్ల కేసులో చలపతికి రామేశ్వరానికి జైలు శిక్ష పడుతుంది. ధర్మారావుకు కొడుకు పుడతాడు. రాఘవరావు ధర్మారావు మిత్రుడు స్వాతంత్ర్య ఉద్యమంలో రాఘవరావు తిరుగుతూ ఉంటాడు. మద్యపాన నిషేధం గురించి రాఘవరావు ప్రచారం చేస్తూ ఉంటాడు. గూఢచారులు రాఘవరావు మీద ఒక కన్నేసి ఉంచుతారు. రాధాపతి ధర్మారావుకి సుబ్బన్నపేటలో కనబడతాడు. పంకజమ్మ రాధాపతి వ్యవహారం అంతా చిలవలు పలవలుగా ధర్మారావుతో చెబుతుంది. రాఘవరావు తన పని తాను చేసుకుంటూ ఉంటాడు.

మారవచ్చును గదా! ఒకనాడు దుష్టుడైన మరి యెల్ల కాలము దుష్టుడే కానక్కరలేదు. ఈ మానసిక విధానము సమగ్రముగా తెలిసికొని, యీ కఠినాధికారిలోకము సముద్రములో పడి వచ్చిన బాగుండు నన్నంత కోపము వచ్చినది. "విక్టరుహ్యూగో"కు, లోకమున జనుల అపరాధములు, దోషములు దుష్టులైన అధికారుల మూలముననే వృద్ధి పొందుచున్నవి. లోకములో మొత్తము మీద మంచి మార్గమున పెట్టినచో సత్పురుషులు కానివారు చాల తక్కువ. ఒక కచేరీలో ఒక గుమాస్తా ఒక తప్పు చేసెనను కొందము. ఆ పైని కల అధికారి తప్పులను సర్ది "నాయనా! ఇట్లు చేయరాదు!" అని దిద్దినచో ఆ దోష మంతటితోనే అంతరించును. అట్లు నాలుగైదు సారులు దిద్దిన తరువాత కూడ ఆ దోషము బుద్ధిపూర్వకముగా చేయబడుచున్నదని తెలిసినచో అప్పు డతడు శిక్షార్హుడు కావచ్చును. దురధికారిలో నున్న అహంకారము, సహజక్రౌర్యము, ఓరిమి కలిగించదు, సూది తీసి దూలమునకు గ్రుచ్చి పరమానందయ్య శిష్యులు పది మందియు పట్టియెత్తిరన్నట్లు, ఒక చిన్న దోషము పదిమంది అధికారుల షరావాక్యములతో వ్యవహారపు కట్ట పెరిగిపోయి, చివరకు వాని నెత్తిన విరుచుకొని పడును. ఇది అధికారుల ప్రతాపభా నూదయ కథా పరిష్కరణము. ఒక్కొక్కప్పుడు దోషము కానిదే దోషమగును వాడు నిజముగా తప్పు చేసెనో చేయలేదో తన కెందులకు? తానేమి న్యాయాధికారియా? ఒకనిని గురించి అనుమాన మున్నచో వాడు మా కక్కరలేదందుము. ఇది యేమి బందియా? ధర్మారావు కాలేజి పండిత పదవి కభ్యర్థియైనట్లు దివానునకు, రాజునకు తెలిసెను నారాయణరావు ఉత్తరము కూడ వారు చూచిరి వారికి ధర్మారావు ఎడల గల అభిప్రాయమునకు, లేఖకును సరి పోయినది దానితో ధర్మారావునకు కాలేజి వంకకైన తిరిగి చూడ వీలులేకపోయెను. ఒక నెలనాళులాశ పెరిగెను. వర్షర్తువు చక్కగా ముసురుకొని వచ్చునప్పటి కాశ విడిపోయెను హరప్ప దయ వలన ఇంటిలో తిండికి వెదుకుకొన నక్కరలేకపోయినది చేతిలో మాత్రము దమ్మిడీ లేదు. "ఊరు వదలిపోయిన గదా చేతిలో పైస కనబడవలయును. నేనూరే వదలిపోను" అన్నట్లున్నది ధర్మారావు వ్యవహారము. అతడొక్కొక్కసారి మనసులో అనుకొనును – ఎవని బ్రతుకు వాడు బ్రతకవలయును లోకము చూడుము. బ్రతక నేర్చిన వారెంత అనుసరింతురో భగవంతుడే ఆశ్రిత పక్షపాతి అట తన భక్తులకు గాని మోక్షమియడట. ఇతర మతముల వారు ఇంతే పశ్చాత్తప్తుడైనచో, విశ్వాసమున్నచో మోక్షము. జనులందరికి మోక్షమేల యీయరాదు. ఆ మోక్షమంత పినాసితనముగా స్వార్థపరముగా వాడుకొని తుద కెవరికి, కట్టిపెట్టును. ఆ తండ్రికి కొడుకన్నట్లు, ఆ దేవుని చేత సృష్టింపబడిన యీ మనుషులు ఇంతియే. తమ్మాశ్రయించిన వారికే తలకొరవి పెట్టుదురు. పై యధికారులలో క్రింది సేవకులలో ఎక్కువ భేదమేమున్నది? వారికెక్కువ జీతము, వీరికి తక్కువ జీతము. వారు యానముల మీద నడతురు. వీరు పాదముల మీద నడతురు. వారికి పుస్తకజ్ఞానమున్నది వీరికి లేదు. ఇవి అన్నియు అప్రధాన విషయములు. ప్రధానమైన కామక్రోధాదులు, మదమాత్సర్యాదులు పైవారికే ఎక్కువ. ఏలయనగా అవి ధనాదుల వలన సమకూరిన శక్తిని బట్టి వృద్ధి పొందును గనుక



ఎక్కువ దుష్టులు తక్కువ దుష్టు మీద కసి తీర్చుకొనుట వంటిదీ వ్యవహారము తక్కువ దృష్టునకు అది మంచి గుణమునుగాదు; ఎక్కువ వానిది ప్రయోజకత్వమును కాదు వారి , భాగ ధేయములు వారి నట్టట్టు చేసెను.

రాధాపతి, ధర్మారావులు మనసులు కలియక పోయినను సామాన్యమైన సారస్వత విషయమును పురస్కరించుకొని స్నేహితులైరి. ఒకరినొకరు గౌరవించుకొందురు. ఒకరి యింద్లకొకరు పోదురు. సామాన్యముగా కలసి తిరుగుదురు. శివరావు, జాతీయ కళాశాలలోని సీతాపతి మొదలగు విద్యార్థులు, ఇటు కిరీటి, యెల్లరును పట్టణము వదలి పోవుట చేత, వేరే పని లేకపోవుట చేత ఇంటిలో చదివినంత సేపు చదువును అరుంధతితో గడిపినంతసేపు గడుపును. ఆలయము వంకకు పోవును; హరప్పను కలసికొనును. దేవదాసిని పరామర్శించును. ఇంకను కాలము మిగిలి ఉండును. ఆ కాలములో ఏమి చేయవలెను? అపుడు రాధాపతి యొద్దకు పోవును; ఇరువురు నొకరికొకరు సారస్వత విషయములలో పట్టి చూచుకొందురు. ఒకరిని మించవలయునని ఒకరి ప్రయత్నము. రాధాపతికి తనయందు మహా ప్రత్యయము- వాఙ్మయమనిన తరువాత తనకు తెలియని విషయము లేదని ధర్మారావునకు మరియొక ప్రత్యయము- తాను ప్రతి విషయమును చక్కగా ఆలోచించితినని. ఇరువురును ఒకనాడు కూర్చుండి మాట్లాడుచుండిరి

రాధాపతి – నాకు గునుగు సీసములు బాగుండవవి వంకరగా నుండును కవిత్వము హాయిగా, చక్కగా ధారగా నడువవలయునుగాని డొంక తిరుగుళ్ళతో రమ్యముగా నుండదు.సీసపద్యమును శ్రీనాథుడు హాయిగా నడిపించినాడు శ్రీనాథుడు మహా కవి అతనిని మించిన కవి ఆంధ్ర వాఙ్మయమున లేదు మీరేమందురు?

ధర్మా: నేనేమియుననను

రాధా మీ యుద్దేశ్యము వేరుగా ఉన్నట్లున్నదే?

# ఆశలకిసలయాలు

రాలిన ఆశల ఆకులు కప్పేసిన
కూలిన ఆశయాల అవశేషాల ముల్లులు–
మత్తు... మరభిమానపు నిద్రలో
స్పృహలేని గురకలు–
అగ్నిమాపక దళం వారి
గంటల కార్ల గణగణ మ్రోతలు–
టిర్రిరిస్సు మరతుపాకుల
ప్రాణాంతక ప్రేలుళ్ళు–
నక్సలైట్ హత్యల
హాహాకార దీనఘోషలు–
కట్నాల చావుల కరుణామయ
కన్నీటి ప్రవాహాల రొదలు
బంద్‌లు, ధర్నాలు, రాస్తారోకోలు
వివిధ వృత్తుల సమ్మెలు, సమ్మెలు...
అనావృష్టుల, తుపానుల
వరదల బీభత్సాలు–
కరువు కాటకాల
అనారోగ్యాల ఆక్రందనలు–
స్వార్థ రాజకీయాల
స్వరభేరుల కర్కశ రవాలు–
వాన కురియని వాగ్దానమేఘాల
ఉరుముల బడబడలు–
అన్నిటినీ భూదేవిలా భరిస్తూ
బ్రతుకు బరువు మోయలేని
మధ్య తరగతి వినియోగదార్ల
మౌన ఘోషలు–
ఇన్ని భయానక బీభత్స
రణగొణ ధ్వనుల మధ్య
నిద్రకోసం, భద్రత కోసం
శాంతికోసం, క్రాంతి కోసం
శిశిరం పోక కోసం
వసంతం రాక కోసం
ఎదురు చూపు...
మాడిపోయిన మావి చిగురుతిని
అపస్వరం పాలైంది కలకంఠం!
అయినా
అవులేని అరాకుల చక్రంలో
ఆమని వచ్చి నిలిచింది
ఏ విభవం తెచ్చిందో
ఆహ్వానించక తప్పదు.
జనాల మనోవనాల
ఆనంద సురభిళాలు వీయరాకపోయినా–
కాలే అగరొత్తుల ప్రేలే బూడిద తీగల్లా
మాడే జీవితాన ఆశల కిసలయాలు
'మోడే చిగుర్చు– మోద మొనగూర్చు'నని!!
ఈ ఉగాదైనా దగా చేయదనే ఆశ–
అదే అందరిలో నూ శ్వాస.

**- మేకా సుధాకరరావు**

# వేయిపడగలు

చెప్పుడు, వినెదము.

ధర్మా: చెప్పుటకేమున్నది? మీ యుద్దేశ్యము మీది. దానికి నా అభిప్రాయమెందులకు?

రాధా: మన మిర్వురము ఏమి వాగ్వాదము చేయుచున్నామా? మీ యభిప్రాయమును మీరు చెప్పుడంటిని. దాని వలన వచ్చు పెద్ద నష్టమేమున్నది?

ధర్మా: లోకములో విరోధ మనగా భిన్నాభిప్రాయమే.

రాధా: నా విషయములో అట్లు కాదు!

ధర్మా: మొదట ప్రతి వారు అట్లే అందురు. ఈర్ష్యాభిమానములు సర్వజంతు సామాన్యములు, వానిని గెలిచిన వారెవ్వరు?

రాధా: మనమింత చదువు కొనిన తరువాత ఆ మాత్రము లేకపోయినచో ఎట్లు? మఱియు అవిద్యావంతులవలె అవివేకులవలె పోట్లాడు కొందుమా? ధర్మారావు మనసులో అనుకొనెను. వారే నయము. వెంటనే తేలిపోవును. వీరు నాగరికులమని విద్యావంతులమని పేరు పెట్టుకొని, క్రోధములు చక్కగా పెంచుకొని ఒకరి జీవనోపాయము లొకరు, ఒకరి యశః పథములొకరు నిర్మూలించుటకు ప్రయత్నించుచుందురు.

రాధా: మీరు మాటాడకూరుకున్నారు. మీ అభిప్రాయమేమో చెప్పినారు కాదు.

ధర్మా: శ్రీనాథుడే మన సీసమును పాడు చేసెనది

రాధా: మీ అభిప్రాయము చాలా విపరీతముగా ఉన్నదే? లోకమందఱు అనుకొనునది యొకటి: మీరనునది యొకటి

ధర్మారావొక విషయము చెప్పవలసి వచ్చినచో ఆవేశము పొందిగాని చెప్పలేడు. అతని నెరుగని వారది విన్నచో అతడు కోపముగా మాట్లాడుచుండెననుకొందరు. కాని అతని స్వభావమే అది. రాధాపతి యట్లడుగగా ధర్మారావొక అఱ గంటసేపు తన వాదమును నిలబెట్టుచు ఉపన్యసించెను.

ధర్మారావు చెప్పినదంతయు విని రాధాపతి యిట్లనెను- "మీ వాదము నాకు రుచించలేదు. పైగా మీకంత ఆవేశమెందులకు? నేను సీస పద్యమును గుఱించి అడిగితిని. మీరు దానితోపాటుగా అక్కఱలేని పది విషయములు చెప్పితిరి."

ధర్మా: ఒక్కొక్కడు .మహా నది వంటివాడు. పొలములు "నాకు నీరే కావలయును, తక్కినవేమియు అక్కఱలే"దనును. నదీ తీరము వెంట అనేకములు కొట్టుకొని వచ్చును. అది నదీ వేగ లక్షణము. నాకు తక్కిన వక్కఱలేదనగా అసలు నీరే అక్కఱలేదని అర్థము.

రాధాపతి మఱల మాటాడలేదు. కొంచెముసేపటి వరకిద్దఱును మొగములలో విషాదపడిన వారి వలెనే కన్పించిరి. పది నిమేషములలో మరల తమాయించుకొనిరి. అనాటికి ధర్మారావు వెడలెను. రాధాపతి "తేవు దయ చేయవలయును. మా మిత్రుడు రంగావధాని అని వచ్చుచున్నాడు. అతనిది నెల్లూరు. కలసి కొంత కాలక్షేపము సేయుదము" అనెను. అనాటి సాయంకాలము ధర్మారావు మఱల పంకజమ్మగారింటికి పోయెను. శ్యామలా కొంచెముసేపు వీణ వాయించెను. ధర్మారావు మునుపటికన్న బాగున్నదని" మెచ్చుకొనెను. పంకజమ్మ వచ్చి, "ఏమండోయి! మరల చాలనాళ్ళకు వచ్చినారు?"–

ధర్మా: ఈ మధ్య ఉద్యోగాశలు బలిసినవి. దానితో గాలి త్రిప్పటయైనది.

పంక: అయినను ఈ రోజులలో చదువుకొనిన వారక్కరలేదు. చదువు చెప్పనక్కరలేదు. ప్రతి ఉద్యోగమునకు సిఫారసులు కావలయును. కావలసినది తెలుగు పండితుడు. ఎవరు బాగుగా చదువుకొన్నారో నిర్ణయించునది తెలుగు మొగమెఱుగని పెద్దలు.

ధర్మా: ఒకడు దొర, ఒకడు "కార్డొయిలు" కంఠతః అప్పజెప్పగలగినవాడు, మరియొకడు కేషబ్జీ మతానుయాయి, రాజు.

పంక: అవునండీ! మన తెలుగుకు పట్టినదీ గతి. తక్కిన విషయములను బోధించు వారికి నూట యేబదులు, రెండు వందలు జీతములు. తెలుగు వద్దకు వచ్చు వరకు యేబదులు అరువదులు.

ధర్మా: అడిగెడివాడు లేకపోయిన సరి. కళాశాలలో ఉపన్యాసమునకు ఏ విషయము బోధించుచున్న వాడైనను సరే, అందరకు సమానముగా ఇంత కన్న తక్కువ యీయరాదని విశ్వ విద్యాలయము నిర్ణయించరాదా? తాను చేసిన నిర్ణయము సముల్లంఘింపబడకుండ చూచుకొనలేదా? ఎవరికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి యేడ్చునదన్నట్లు ఉన్నతోద్యోగులందఱకు తమ జీతములు తమకు చక్కగా ముట్టినచో నల్పవైతనికు లెట్లు పోయిన ఎవరికేమి?

పంక: మనకెందుకు వచ్చిన గోల? మీకా ఉద్యోగము వచ్చునది లేదు నాకు వచ్చునన్న ఆశయు లేదు.

కుమా: తేవు మంగమ్మ వచ్చునటండీ!

శ్యామల: నెల్లూరు నుండి వచ్చుచున్నదట! రంగావధానిగారును, ఆమెయు కలసి వత్తురట!

పంక: ఈ మధ్య ఆమె పుణ్య క్షేత్రములు సేవించినదట! రామేశ్వరము వెళ్ళినదట.

కుమార: అది యిచ్చుటనే వెళ్ళినదిగా?

ధర్మా: తల బోడి చేయించినదా?

కుమార: ఆమె వద్దకు వచ్చిన వారికే తప్ప ఆమెకు బోడి లేదండి! ఆమె నిత్య సువాసిని, సనాతని.

ధర్మా: రాధాపతిగారికి, ఆమెకు ఎట్లు కలసినది?

పంక: ఆ కథయే నేను నెలనాళ్ళ క్రింద చెప్పరాగా

మీరింటికి తొందరపడి పోయితిరి.

ధర్మా: నేడు చెప్పుడు. వారి కథ "వినం గౌతూహలం బయ్యెడిన్"

కుమార: ఇది యేమి రుక్మిణీ కళ్యాణమా ఏమండోయి?

పంక: ఇచ్చట నుండి మంగమ్మగారు బ్యాంకులో నున్న డబ్బంతయు తీసికొని యెకాయెకి బెజవాడు చేరినదట, బెజవాడ మిత్ర బృందమునకు పీఠము అచ్చట వీరందరును కలసి "అనాథ శరణాలయ"మొక టేర్పఱచిరి. అన్ని రకముల స్త్రీలును అచటికి పోవచ్చును. ఏస్త్రీ అయినను ఎట్టి ఆపదలో ఉన్నను మిత్ర బృందము వారు తమ ఖర్చుల మీద ఆ స్త్రీ వ్యవహారము చేసి పెట్టుదురు దానినే "విడి ప్రేమ సంఘ"మందురు. విడి ప్రేమ యన "ఫ్రీ లవ్" భార్యా భర్తలు గాకుండ విడి విడిగా ఉన్న వారి మధ్య ప్రేమయే ప్రేమ అని వారు వాదింతురు ఈమె అచ్చటికి పోయినది రాధాపతిగారు శరణాలయమున కధిపతి.

కుమార: ఒకటి, మిత్ర బృందమున కధిపతి; రెండు శరణాలయమున కధిపతి; మూడు మంగాంబాధిపతి.

శ్యామల. ఆయన యిట్లని తన ఉత్తరములకు "హెడ్సు" కొట్టించెనట!

పంక: ఆయనను చూచి మంగమ్మ తొలుత నా యేలూరు పంతులమ్మెట్లయినదో అట్లయినది. ఎంత చెడినను సుబ్బన్నపేట నీళ్ళు లోదల బట్టినవి గనుక ఆయన యెత్తులలో పడలేదు. తన దగ్గఱ నున్న దమ్మిడి ఆయన చేతికీయలేదు. రామేశ్వరముగారు చెఱసాలకు పోయినప్పటి నుండియు ఈమె మిత్ర బృందముతో నే కాలక్షేపము చేయుచున్నది రాధాపతికి ఆమెకు ఇప్పుడు ప్రబల మైత్రియట. ఇచ్చట తన యింటిలో ఉండుటకు రాధాపతి కనుజ్ఞ యిచ్చెను. స్త్రీ పురుషులు భార్యా భర్తల వలె ఉన్నను మిత్రులమని, స్నేహితులమని చెప్పుకొనుట యిప్పుడాచారమట గదా! వారిద్దఱు అట్టి మిత్రులు రేపామె వచ్చును. మీరింకను రాధాపతిగారింటికి పోదురా.

ధర్మా: నాకేమి నష్టము అతనితో మాట్లాడుటకు పోదును. నా మనస్సు నా వద్దనుండగా నేనెచ్చట ఉన్ననేమి?

ధర్మారావు ప్రొద్దు పోయి యింటికి పోయెను అరుంధతి వీధి తలుపు వేయలేదు. ఇంటి తలపును వేయలేదు. తలుపులన్నియు దగ్గరగ వేసి ఉన్నవి ధర్మారావు లోనికి పోయి కాళ్ళు కడుగుకొని వేసిన పీట మీద కూర్చుండెను. అన్నము తెచ్చి తానే వడ్డించుకొనుచుండెను. ఇల్లు పాతదై ఎలుకలు బహుధా యింటిలో తిరుగుచుండెను అందుచే అరుంధతి కనులు మూసికొనియే యెలుకలను కొనియే వానిని తోలుచున్నట్లు ధ్వని చేసెను ఎలుకలు ధ్వని కలుగకుండ అన్నము వడ్డించుకొనెను. ధ్వని లేకుండా నేతి గిన్నె దగ్గఱ పెట్టుకొనెను. మజ్జిగ తప్పెల దగ్గఱ బెట్టుకొనెను అన్నమంతయు చప్పుడు కాకుండ తినెను. విస్తరి అంతయు మెతుకు లేకుండ చక్కగా తుడిచెను లేచిపోయి, సవ్వడి కాకుండ తలుపు తీసి చేయి కడుగుకొని వచ్చి గదిలో రామేశ్వరశాస్త్రి యొద్ద పండుకొనెను శాస్త్రికి రెండేండ్లు వచ్చినవో, వెళ్ళినవో అతడు నాన్న, అమ్మ, అత్త, మామ్మ మొదలైన శబ్దములు వాచక పుస్తకములకు సిద్ధము చేసి అట్టి పెట్టెను. ఏ పుస్తక ప్రకటనకర్తలైనన వెల యిచ్చి కొందురేమో అని ఎదురు చూచుచుండెను. వారు "నీవు డి ఇ.ఒ. కాని, ఎల్.టిగాని కాదు అయినప్పుడు నీ మాటలు వెలకు దీసికొందు" మనుచుండిరి. తండ్రి దగ్గఱ పడుకొనినంతనే కుఱ్ఱవాడు మెలకువ వచ్చి యేడ్వనారంభించెను. తండ్రి జోకొట్టి నిదుర పుచ్చెను. అరుంధతి పిల్ల వాని ఏడుపునకు లేచి మఱల అతడు నిదుర పోవుట చేత గదిలోనికి వెళ్ళ

పిల్ల వానిని చూడకయే భర్త యింకను రాలేదని మఱల నిదురించబోయి నిద్ర పట్టక లేచి కూర్చుండెను కూర్చుండి, పైకి వినబడునట్లు తనలో తానారంభించెను. "అబ్బా! ఇట్లు కాదు ఈపటి నుండి వచ్చినను సరే, రాకపోయినను సరే నేనే ముందు తిని కూర్చుందును, ఉద్యోగము పోయిన తరువాత ఆలస్యము మఱీ ఎక్కువగుచున్నది. ఆడవాండ్రు చచ్చిరో, బ్రతికిరో విచారణ లేదు. అసలీ వేళ వచ్చునో, రారో! అత్తయ్యను లేపి మేమిర్వురము కానిత్తము" అని పోయి అత్తగారిని లేపెను ఆమె లేచి "కొంచెము వేన్నీళ్ళు పెట్టితివా!" అని అడిగెను. అరుంధతి "పెట్టితిని. చల్లారిపోయి ఉండును. ఎక్కడి కేదరి? సంధ్య వేళననగా వంట చేసితిని, ఇప్పటికి దిక్కు దివాను లేదాయెను. ఆ వేళ భోజనములతో నాకేదో పెద్ద వ్యాధి పుట్టి నేను బ్రతకను లెండు. అదియును దగ్గఱకు వచ్చినట్లే ఉన్నది."' అనెను. గదిలో వినుచున్న ధర్మారావునకు తన చమత్కారములోని సగము సరదా చచ్చినది. అరుంధతి "మఱల నిప్పు రాజేయమందురా!" అనెను.

సావిత్రమ్మ: అబ్బాయి భోజనము చేసెనా?

అరుం: ఇంత వఱకు వేంచేయలేదు

సావి: వాడు రాకుండనటే మనము తినుట?

అరుం: వారిక రారు వచ్చినచో ఈవరకే వచ్చి యుండవలయును. ఊరిలో ఎంత మంది బంధువులు! ఎక్కడ భోజనము చేసి పండుకొనిరో! వంద పిలుపులు పిలువగా సావిత్రమ్మగారు లేచి చన్నీళ్ళు పోసికొని వేరే విస్తరి వేసికొని కూర్చుండెను. సంక్రాంతి పోయి నెలనాళ్ళయినది. చలి మిక్కిలిగా వేయుచున్నది. "ఉహూహూ" అని వణుకుచు సావిత్రమ్మగారు ఫలహారము చేసెను. అరుంధతి తాను వడ్డించుకొనుచు అన్నము గిన్నెకు సగమైనది. పిల్లి యేమైన తిని పోయెనా యేమి? మూత మూతగానే ఉన్నదే? విస్తరి అంతయు తడిగా ఉన్నది. బ్రద్దలూడిపోయినవి, మీ కుమారుత

# వేపపూతకొరత !!

తక్కువగా పూచింది
వేపచెట్టుకు తెగుళ్ళు
ఏమిటి చోద్యం??
అవును కలి మందుల మహత్యం
విభవనామ సంవత్సరం
వైభవంగా వచ్చింది
గ్రహణం ముందు
తర్వాత పండుగ
రాజా శుక్రః
చూసుకో నా రాజా
పురోహితుడు శని
మంత్రికి వ్యాపారం
లక్ష్యం, బుధుడు
ఇక ఫలితాలు చూద్దాం అంటే
పెద్ద దేశాలలో ఒకరంటే
ఒకరికి పడదు
రోజులన్నీ దుర్మార్గులవి
రాజకీయ కల్లోలాలు
విద్యుత్ కోత పెరుగుదల
ధరలు అగ్ని జ్వాలలవలె
ఆకాశం వైపు పరుగెత్తును
విభవా, విభవా ఎంత
వైభవంగా వచ్చావు
నిన్నటిదాకా చలి, చలి
నేడుకూడా చలి
ఎండ అన్నీ ఎక్కువే–
ఋతువుల గుర్తులు
కనిపించక కవులు
బిత్తర పోతున్నారు
కోకిలలు కూయడంలేదు
అసలే వాటి సంఖ్య కొద్ది
కాకుల అరుపుల మధ్య
కోకిల గానం వినపడటంలేదు
బెల్లం ఉప్పుగా ఉంది
ఉడుతాభక్తితో
విభవకు నా ఈ చిన్న గీతం
సమర్పిస్తున్నాను

–ఎం. ఎస్. ఎం.

## వేయిపడగలు

వచ్చెనా?" అనెను. సావిత్రమ్మగారు "నేను చూడలే"దనెను.

అరుం: నేతి గిన్నెయు, మజ్జిగ తప్పెలయు ఎచట నున్న వచట లేవు. వారు వచ్చి అన్నము పెట్టుకొని తినిరి కాబోలు! అయ్యో! నన్ను లేపరాదా! తాము పెట్టుకొని తినుట ఎందులకు? నేనిచ్చుట దేనికున్నది?


సావిత్రమ్మ: వానిని సాధించుచున్నావు. వాడు వచ్చినాడో లేదో! అరుంధతి "ఇంకను అనుమానమేనా" అని దీపము తీసికొని పోయి గదిలో చూచినది. ధర్మారావు పకాలున నవ్వెను

అరుం: "నేను మడి. నన్ను ముట్టుకొనకుడు ధర్మారావు తాకనే తాకెను.

అరుం: అంత దొంగతనమెందులకు? మీ యిష్టము వచ్చినంత ప్రొద్దు పోయి రండు! ఆకలి అందఱకు ఒకటియే. మీకు లేని ఆకలి నాకా?- ధర్మారావు కౌగిలింతలో అరుధతి నలిగిపోయెను.

అరుం: అన్నిటికొక్కటే మందు. ఏమున్నది? ఎన్ని తప్పులయినను దీనితో సమసిపోవును. బదులు చెప్పినగదా! ఊరక నవ్వుటయే- తిరిగి వచ్చిన అరుంధతిని సావిత్రమ్మగారు "జాడీలో నుంచి తీసి కొంచెము నిమ్మకాయ వేయు"మనెను ఆమె "నేను మడి కాదు" అనెను.

మిగిలిన శిశిరము సర్వధా విజృంభించెను. పగలు రెండు జాములప్పుడు సూర్యాతపము మండిపోవుచుండెను. ప్రాణములు సేలువలు కప్పుకొనుట వాంఛించును. పూర్వర్తుల యందు తెలుగు దేశములో నేసిన గుడ్డలు మాత్రమే కట్టుకొనిన వారు శిశిరర్తువు రాగానే కాశ్మీరపు సేలువల కొఱకు పంజాబు రగ్గుల కొఱకు బయ ... ఈ అయ్యలు వేసగి నాటికి గ్లాస్గో దాక పరుగెత్తరని యేమి నమ్మిక? ఒడళ్ళు పగిలి నిత్య తైల సంస్కారమును వాంఛించెను. పెదవులకు పేరు నేయి మిక్కిలి ప్రియతమమైపోయెను. పొలాలు కొన్ని పనల మీద ఉన్నవి. కొన్ని కుప్పలు వేసిరి. హేమంత ఋతువు తన దారిలో వెనుక పట్టినను, శిశిరము కొంత



# కోహినూర్



సుతిమెత్తని నీ చిరునవ్వుల వెల్లువలు
సుగమం చేస్తాయి నా భవితవ్యాన్ని
జీవిత సోపానాల అధిరోహణలో
నేను ఒంటిగాడు జంటగా నీ బాహుబంధం
అనురాగం చిందే నీ హృదయం నాకు వేయి వీణల పలుకులు

**KOHINOOR**®

గులాబీరంగు
సుఖదాయకమైన లూబ్రికేటెడ్
కాండోమ్ ఎలెక్ట్రానిక్
ఉపకరణాలతో పరీక్ష
చేయబడినది




ttk తయారీ

MAA (S) LRC 4 A TEL 86

మంచును కురియుచునే ఉండును. వరి కోసి మ్రోళ్ళు, రేల కురిసిన మంచు నిండి నడచుచున్నప్పుడు కాపుల పాలేళ్ళ పాద తాడితములై జానువుల వరకు పాదములు తడిసెను. కడచిన యేటి ధాన్యము నిలువలేని రైతులు కుప్పలు కొట్టుకొననారంభించిరి. పచ్చి నేల మీద పాలేళ్ళకు గళ్ళము చేయుట తేలికయ్యె మఱునాడే కుప్ప పడ్రోసిరి. కుప్ప నూర్చి, చుట్టు కడియము వేసి, తూరుపోత బోసి ధాన్యము రాశి వోసి, ఆనాటికి ప్రొద్దు కుంకుటచే మఱునాడుగాని కోమటి వచ్చి కొలుచుటకు వీలు లేదు కనుక గొంగళలు కప్పుకొని కాపులు కడియములలో దూరి పండుకొనిరి. శిశిరము సర్వ జంతువులను వృద్ధములుగా చేసెను. ఒడళ్ళు ముడతలు, తనూ శిరః కంపనము నాపాదించెను. జనుము చక్కగా మొక్క యెత్తెను.

ఒకనాటి ప్రొద్దున గణాచారి స్నానమాడి, కుంకుమ బొట్టు పెట్టి, తెల్లని చీర తాల్చి, జపావసానమున నెండిన వేప మండ నొకదానిని పుచ్చుకొని బయలుదేఱెను. పరి శుష్కమైన యీ వేపమండ ఎందుకో! ధర్మారావనుకొన్నట్లు రామేశ్వరము గ్రామములో లేకపోవుట గణాచారికి ప్రియమైన విషయముగానే తోచినది. కాని ఆమె ప్రాణమునకొకటి, రెండు, మూడు, నాలుగు బెదదలయ్యెను. ఆమె దారి వెంట పోవుచుండగా రాధాపతి ఎదురుగా వచ్చెను. ఆమె దూరముగా తొలగిపోయెను– "ఎఱ్ఱని వాడు, మల్లెపూవు వంటి వాడు, పరిమళ మిళితమైన తైల సంస్కృత కేశ బంధము వాడు, నిరంతర హసీ గరుచ్చటాసిత వర్ణ వసనములవాడు తన్ను చూచి యీ పిచ్చిది దూరముగా పోవునేమి? అధ్యయనములు చేసి, వైశ్వ దేవాదుల నెఱపి, ఉభయ సంధ్యల స్నానమాడి, అగ్నిహోత్రమును చేసిన మహానుభావులును క్రామ క్రోధాదులు వుడియలేదు. ఇతరులను నిందించుటయేగాని, సనాతన మతానుయాయులంత ఘోర కల్మషులు సృష్టిలోనే లేరు. వారన్నిసార్లు స్నానము చేసి కట్టుకొన్న మడికన్న పరిశుభ్రములైన వస్త్రముల తోడి తానే ఎక్కువ శుచిగా ఉన్నాడు. ఈ పిచ్చిది దూరముగా పోవుట ఏలనో మనస్సు ప్రధానము. మనస్సు నిష్కల్మషముగా నుండిన చాలును. తన మనస్సు నిష్కల్మషమా? ఏం కాదు? ఒక్కొక్కప్పుడు కామావిష్టమై యొడలు తెలియక ఏమియో చేసి యుండును. ఆ మత్తు పోవు వఱకే కాని, తరువాత తన మనస్సుకన్న నిర్దుష్టమైనది లేనే లేదు. అసలు కామమే గోమయము వలె సహజముగా పునీతమైనది. దానికి ఉపాధి బేధము వలన ఉచ్చ నీచములు కల్పించరాదు- గణాచారి తన దారిని తాను పోవుచుండెను. కోట ముందుగా పోయి, పురపాలక సంఘ సౌధము ముందు నిలుచుండి, యెండిన వేప మండ నచట వదలి, సౌధము వంక ఆశ్చర్య దృక్కులతో చూచుచుండెను. చంద్రారెడ్డి లోనుండి వచ్చుచుండెను. ఆమె అతనిని సమీపమునకు రానిచ్చి వేప మండ కాలితో కదిపెను. చంద్రారెడ్డి చూచెను. "ఏమిటో, యీ ముసలిదాని కథ! యేమియునర్థమగుట లేదు. పురపాల సంఘము మీద పట్టించినదేమి? తననేమి కాదంటిమా అవునంటిమా? మా గోల మేము పడుచుండగా ఈమెకెందులకు? ఈమెనే పైన ననినచో నేమి వచ్చునో? వెనుక పాపము కాలు వాచి బాధ పడుచుండగా నెమ్మదింపించినది. ఈ అధ్యక్ష పదవి మిథ్యా గౌరవ మాత్రమేగాక, మొరగించునదేమియు కనిపించుటలేదు. ప్రజలకు మేలు చేసినట్లు తీర్మానములపై తీర్మానములు. నాకు వాని వలన లాభమేమియు కన్పించుట లేదు. ఇంక నాలుగు దినములలో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానము తీర్మానము ప్రవేశపెట్టబడును. దీని వల్ల ప్రయోజనమేమో భగవంతునకు తెలియవలయును. నేనిన్నాళ్ళూ అధ్యక్షుడుగా నుండి, యిప్పుడు పురపాల సంఘములోని బోలుతనము బయటికి వెల్లడించినచో నాకే తప్పు. ఈ గణాచారి ఊరి మేలంతయు తనకు పట్టినట్లు దేవులాడునేమి? ఇంక మఱొక ఊరికి నీ యిబ్బంది లేదు. సర్వ దేవతలను మమ్ము పట్టుకొని దేవులాడెదరేల? "తురకవాడు వచ్చి గంగానమ్మ నెత్తిన చేయి పెట్టగా గావు వానిపై బడి యేడ్చినదట!" శాఖోపశాఖలుగా దేశమెల్లెడ నీ . నాగరికత ప్రబలి పోవుచున్నది. నిర్బంధ ప్రాథమిక విద్యా విధానము చాల శ్రేష్ఠమైనది. గవర్నరుగారు మొదలైన వారు మెచ్చుకొనదగినది. పురపాలక సంఘము పట్టణమునకు చేయు మేళ్ళలో ఇది యొకటి. తప్పకుండ మా పురమునకు మంచి దినములు వచ్చెననియే అనుకొనవచ్చును". ఇంత వఱకూ వచ్చు వఱకు చంద్రారెడ్డి తన యింటి ముంగిటికి వచ్చెను. వాకిట నాగన్న సెట్టి కొడుకు వేంకటరత్నము కూర్చుండి యుండి, రెడ్డి వచ్చుటతోడనే లేచి నమస్కరించెను. రెడ్డి అన్నాడు: ఏమయ్యా! షావుకారు! ఇది అంతయు మీకును మాకును బట్టినది.

వేంకట: చిత్తము, చిత్తము.

రెడ్డి: ఏదో పని మీద వచ్చినావు?

వేంకట: ఏమియు లేదండి! దేవాలయమ్ములందు పందిళ్ళు వేయించదలచుకొన్నాను. సప్తాహము మొదలు పెట్టినాము. ఆలయమున కెదురుగా ఉన్న రామావధానిగారి పెద్ద చావడిలో వంటలు. ఇంక భజనలు, నాటకములు భోజనములు అన్నియు పందిళ్ళలో. పందిళ్ళు కోట రోడ్డు వరకును వచ్చునండి?

చంద్రా: ఈ రెండు వందల గజములు పందిళ్ళే!

వేంకట: అవునండి. నాటకములు, పగటి వేషాలు, హరి కథలు, సేవ మేళాలు- లక్షలు వచ్చునండి.


రెడ్డి: అయినచో స్వామి కళ్యాణమును కూడ కలుపరాదా?

వేంకట: దొరగారు కలసి రావలదా అండి. వారికి దేవుని మీద ఇంత శ్రద్ధ లేదనెదరండి! అది యెంత మట్టుకు నిజమో తెలియదు.

రెడ్డి: ఎట్లయినను కోమటి బిడ్డవు! అనదలచుకొన్న మాట అన్నావు. మెత్తగా నొక్కను నొక్కినావు.

వేంకట: చిత్తము, చిత్తము.

రెడ్డి: మీ నాయనయు ఇట్టి మాటి మాటికిని చిత్తముచిత్త "మనుచుండెడి వాడట సరే. పందిళ్ళు వేసికొనవచ్చును. అర్జీ పెట్టినచో తీపు వచ్చు సమావేశమున మంజూరు చేసెదము. అచ్చుముగా ఏమియు ఈయకుండ సాగదు. జన సమూహము మీది కార్యము కనుక కొంచెము మాత్రమే పన్నీయవలయును! దినమునకు బావులా కన్న ఎక్కువ ఉండదు. (ఇంకా ఉంది)





'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

# వారఫలం

## 11-3-1988 శుక్రవారం నుండి 17-3-1988 గురువారం వరకు

**మేషం:** ఒకటి రెండు గ్రహాలు మీకు సర్వానుకూలత చేకూర్చనున్నవి. పత్రికారంగాన పనిచేసేవారైతే మేలే. ఒకానొక వ్యవహారంలో మీకు ప్రసిద్ధి ఏర్పడుతుంది. విరోధులు అణగివుంటారు. స్త్రీలకు: ఆదాయమున్నది. మిత్రసమాగమవారం.

**వృషభం:** అన్నివిధాల అనుకూల వాతావరణం. చిత్రరంగాన శ్రమించేవారికి లాభముంటుంది. కృషిలో లోపంలేకుంటే అన్నివిధాలా మేలే వారమంతా ప్రయాణంతో సతమతమవుతారు కొందరు. 'తెల్లని' వస్తు విక్రేతలకు లాభమున్నది. స్త్రీలకు: ధనాదాయం, వృత్తి వికాసం గలవారం. గ్రహించండి.

**మిధునం:** మీ యింట శుభకార్యాలోచనలుంటాయి. ఇరుగుపొరుగువారి అనుకూలత చేకూరుతుంది. 'తెల్లని' వస్తువిక్రేతలకు లాభం. కృషి లోపంలేకుంటే అంతా మేలే. స్త్రీలకు: యంత్రాంగాన, 'ఫ్యాక్టరీ'లందు శ్రమించేవారికి అనుకూలం. గ్రహించండి.

**కర్కాటకం:** అన్నివిధాలా అనుకూలం. కళారంగానుభవం రాణింపునకు వస్తుంది. మీ యింట శుభం జరగవచ్చు. విరోధి వర్గం కొంత అణగివుండే అస్కారమున్నది. ప్రయాణం సాగిస్తే అనుకూలమే. స్త్రీలకు: సులభసుందరంగా ఒకానొకవ్యవహారం నెరవేరుతుంది. గ్రహించండి.

**సింహం:** దాయాదివర్గంతో తగాదాలు రావచ్చు. అప్పుతెచ్చుకొన్నవారితో యిబ్బంది రావచ్చు. 'కోర్టు' వ్యవహారాలు కొంతబాధాకరంకావచ్చు. సుఖశాంతుల లోపంకలుగవచ్చు. స్త్రీలకు: వృత్తి వికాసం, ఉద్యోగానుకూలం. కొందరకు 'ప్రమోషన్' చెప్పవచ్చు. గ్రహించండి.

**కన్య:** ఇటీవల డబ్బు అందలేదని బాధపడ్డారుగా! ప్రభుత్వపరంగా అందవలసిన పైకం అందలేదుగా! వృత్తియందు వికాసం కనిపించలేదుగా! అంతా 'కేతు' గ్రహయుక్తి. స్త్రీలకు: రాజకీయవాదులకు అనుకూలం. ప్రజాభిమానంగానుభవంగల సమయం, గ్రహించండి.

**తుల:** సుప్రసిద్ధ వ్యక్తుల సాహచర్యం లాభదాయక మవుతుంది. ఒకానొక విషయంలో మీ మాట నెగ్గుతుంది. మీ ఆలోచన పదుగురతో అభినందింపబడుతుంది. రాజకీయవాదులకు కొంత అనుకూలం. స్త్రీలకు: వృత్తివికాసం, కళారంగాన అభివృద్ధి, ధనలబ్ధి.

**వృశ్చికం:** ఏవిధంగా అనుకూలత చేకూరదు. వికాసవంతం అనుకున్న వ్యవహారమందే జాప్యం వుంటుంది. ప్రయాణంచేసీ ప్రయాణం లభ్యం కాలేదని బాధపడుతారు. నూతన వృత్తి చేపడుతారు కొందరు. అదీ అంత లాభదాయకం గాదు. స్త్రీలకు: శుభకార్యాలోచనలు, రాజకీయమందు అనుకూలత, ఆరోగ్యాభివృద్ధి.


**ధనుస్సు:** మీకు ప్రజాదరణయున్నది. నలుగురిలో ప్రతిష్ఠ ఏర్పడనున్నది. అనుకూల వ్యక్తుల సమాగమమున్నది. మీ యింట మేలు జరుగుతుంది. విద్యావేత్తల సహాయమున్నది. స్త్రీలకు: నూతన మిత్ర సమాగమం. రాజకీయ వాదులకు అనుకూల వారం. గ్రహించండి.

**మకరం:** ఆదాయమున్నది. సభాగౌరవమున్నది. కొందరకు పత్రికా ప్రశంసకు అస్కారమున్నది. విద్యావిధానాన పెంపున్నది. ప్రయాణం వలన ఏదో మేలున్నది. గ్రహించండి. స్త్రీలకు: సుఖశాంతులు, పుణ్యకార్యాచరణం, వృత్తి వికాసం, యత్నకార్యసిద్ధి.

**కుంభం:** విధిగా ఒకటి రెండు పనులు నెరవేర్చి మేలుపొందుతారు. రాజకీయంగా మీకు అనుకూలమే. సుఖశాంతులున్నాయి. వ్యాపార విధానమేలున్నది. చిత్రరంగావకాశాలు కొంత వరకున్నాయి. స్త్రీలకు: ఆదాయంలో ఏమాత్రం లోపం రాదు. పాత అప్పులుంటే వసూలు కావచ్చు.

**మీనం:** ఎవరేమనుకొన్నా మీ పనుల్ని విడనాడకండి. మీ వృత్తియందు వికాసం ఏర్పడేలాగు చూడండి. ఇంట శుభం జరుగుతుంది గాన, అధిక ఖర్చు చెప్పదగిన సమయం. స్త్రీలకు: కొందరకు ఉద్యోగవృద్ధి, కొందరకు వాహనానుకూలత.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


విజయ్ మిక్సీ
55 నిమిషాలు నిర్విరామంగా పనిచేయుగలదు.
ఉచితం!
"ప్రతీ విజయ్ మిక్సీతో ఒక విజయ్ స్విచ్ ఐరన్ ఉచితం."
Vijay ®
– a friend of your family
JAISONS AMA 687

# రక్తబంధం

## దేవినేని ఉష

అవమానంతో కుచించుకుపోతూ ఆ గడప దాటారు పార్వతీపరమేశ్వరుల్లాంటి వంశీ, చంద్రిక

పెళ్ళి పందిరిలో ఒక్కసారిగా కలకలం అంతరించిపోయి నిశ్శబ్దత అలముకుంది

అక్కడ నిలబడిన ఆడా, మగ కళ్ళు విప్పార్చి ఆ దంపతులను చూడసాగారు

చంద్రిక ఉబికి వస్తున్న దుఃఖానికి పమిట చెంగు అడ్డు పెట్టుకుని వడివడిగా ముందుకు నడిచింది.

వంశీ కన్నులు ఎర్రబారి భయంకరంగా ఉన్నాయి. వాళ్ళ పిల్లలు సుజిత, నందిని పిల్లుల్లా తల్లి, తండ్రిని అనుసరించారు

కొద్ది క్షణాలలో ఆ భార్యాభర్తలు, పిల్లలు మలుపు తిరిగి అదృశ్యం అయ్యారు

పందిట్లో తిరిగి కలకలం చెలరేగింది.

వంశీ, చంద్రిక గురించి రకరకాలుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు

లోపల హాల్లో ఆడంగుల మధ్య కూర్చున్న గిరిజ మూతి తిప్పుతూ వంశీ, చంద్రికల గురించి చెప్తూ ఇష్టం వచ్చినట్లుగా తిడుతోంది.

పెళ్ళికూతురు మాలిని, ఆమె ఫ్రెండ్స్ గిరిజ మాటలు వింటున్నారు

పడక గదిలో రామానుజం తల మీద చెయ్యి పెట్టుకుని మంచం మీద పడుకున్నాడు

అతని మనసు అశాంతిగా అయిపోయింది

ఒక్కగానొక్క కూతురి పెళ్ళి వైభవంగా చేయాలని తలపెట్టాడు

కానీ ఇదేమిటి? ఈ పెళ్ళి పేరుతో రక్త బంధాన్ని దూరం చేసుకోవాల్సి వచ్చింది

లక్ష్మణుడు లాంటి తమ్ముడు పగ అయిపోయాడు. తనూ తన భార్యా కలసి తమ్ముడినీ, అతని భార్యా పిల్లలను నిర్దాక్షిణ్యంగా తరిమి కొట్టారు తన కూతురికి కాబోయే అత్తింటి వారు తమ్ముడికి ఆప్తులు పెళ్ళికై తరలి రావాల్సిన వియ్యాలవారిని తమ్ముడు ఆపు చేస్తాడేమో!

ఎలా?

రామానుజం గుండె బరువెక్కిపోయింది అతని కళ్ళ ముందు గంట క్రితం జరిగిన రగడ మెదిలింది.

* * * *

రామానుజం,వంశీ అన్నదమ్ములు

రామానుజం. కష్టపడి చదువుకుని ఇంజనీర్ అయ్యాడు కాంట్రాక్టర్లతో లాలూచీ అయి రెండు చేతులా డబ్బు సంపాదించాడు. అతని భార్య గిరిజ కూడా చాలా సొమ్ము పుట్టింటి నుండి తెచ్చింది

ఆమెకు తమ ఆస్తి, అంతస్తూ చూసుకుంటే విపరీతమైన గర్వం తమ కంటే తక్కువ వాళ్ళను చాలా చులకనగా చూస్తుంది తమ స్థాయి మించిన వాళ్ళను మాత్రం ఎంతో గౌరవంగా చూస్తుంది.

వంశీ బి. ఏ. వరకే చదువుకున్నాడు గవర్నమెంట్ ఆఫీస్‌లో యు డి. సి. గా ఈమధ్యనే ప్రమోట్ అయ్యాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు భార్య చంద్రిక మధ్యతరగతి నుండి వచ్చింది

ఆమె తమ పుట్టింటి నుండి ఘనమైన కట్నాలు తేలేదు కానీ వినయ విధేయతలు, మంచితనం కోకొల్లలుగా తెచ్చింది

వంశీ మంచి సిద్ధాంతాలు కలిగిన వ్యక్తి అతను అన్న గారిలా డబ్బు సంపాదించకపోయినా నూటికి నూరు పాళ్ళు మంచి మనిషిగా పేరు సంపాదించాడు

వదినగారి స్వభావం అతనికి బాగా తెలుసు అయినా అన్నయ్య అంటే అతనికి ఎంతో గౌరవం అన్నదమ్ములు ఇద్దరూ సాధ్యమైనంత వరకూ తమ మధ్య వివాదాలు రాకుండా చూసుకునే వారు.

ఇద్దరూ పక్క పక్క వూళ్ళలో ఉంటున్నారు.

చంద్రిక తోటికోడలు గిరిజతో కలవాలని ఎంత ప్రయత్నించినా గిరిజ పడనిచ్చేదికాదు. హేళనా పూర్వకమైన మాటలతో చంద్రికను, ఆమె కూతుళ్ళను అంతదూరంలో వుంచేది

అయినవాళ్ళకు ఆకుల్లోనూ, కానివాళ్ళకు కంచాల్లోనూ పెట్టడం గిరిజకు బాగా అలవాటు

ఆమె నోటి దురుసుతనానికి, పనివాళ్ళవల్ల ఆమెకు చాలా చెడ్డపేరు వచ్చింది

వాళ్ళ అమ్మాయి మాలిని పెళ్ళికి ఎదిగింది. సంబంధాలు చూడటం ప్రారంభించారు.

అప్పటికే గిరిజకు గయ్యాళి అన్న పేరు సుస్థిరం అవటంతో మాలినికి సంబంధాలు కలిసిరాలేదు. తమ స్థాయికి తగని సంబంధాలు రామానుజానికీ, గిరిజకు నచ్చటంలేదు

ఈమధ్య వంశీ అన్నగారింటికి వచ్చాడు.

రామానుజం తమ్ముడితో అంతా చెప్పాడు

భార్య నోటి దురుసు వల్ల ఆస్తి వుండీ కూతురి పెళ్ళి చేయలేకపోతున్నందుకు బాధను వ్యక్తం చేసాడు

అన్నగారి మెతకతనం వల్లనే వదిన ఆ ఇంటిని ఏకచక్రాధిపత్యంగా ఏలేస్తోంది అని వంశీకి తెలుసు.

మాలిని స్వతహాగా మంచిపిల్ల పెళ్ళివయసు వచ్చిన అమ్మాయి మనసులో ఎన్నో వూహలు, ఆశలు వుంటాయి

గయ్యాళి తల్లి వల్ల ఆమె భవిష్యత్ దెబ్బతీసే ప్రమాదం వుంది తల్లి తండ్రుల ప్రవర్తనపై పిల్లల జీవితాలు ఆధారపడివుంటాయి

అన్నీ గ్రహించగలిగిన వంశీ మనసు అన్నయ్య పట్ల, మాలినిపట్ల జాలితో నిండిపోయింది.

* * *

వంశీ ఆఫీస్ మేనేజర్ కాంతారావుగారు మంచి మర్యాదస్థుడు అయనకు వున్న యిద్దరు కొడుకుల్లో పెద్దకొడుకు రమేష్ సి. ఏ చేస్తున్నాడు అతనికి మంచిఫ్యూచర్ వుంది మంచి పర్సనాలిటీతో వుంటాడు

వంశీ అంతక్రితమే రమేష్‌ను చూసివున్నాడు. తన

అన్నగారితో తులతూగగల సంబంధం యిదేనని అతనికి అనిపించింది.

కాంతారావును కలుసుకుని మాలిని సంగతి చెప్పాడు. అతను కూడా కొడుకు వివాహం చేయాలనే ఆలోచనలో వున్నాడు

వంశీ అన్నా, అతని కుటుంబం అన్నా కాంతారావుకు చాలా మంచి అభిప్రాయంవుంది. వంశీ అన్న కూతురు కనుక ఆయన రామానుజం కుటుంబం గురించి ఎక్కువగా ఆలోచించలేదు.

అదీకాక చెరొక వూరు కావటంతో కేవలం వంశీమీద వున్న మంచి అభిప్రాయంతో కాంతారావు రామానుజంతో వియ్యం అందుకోవటానికి అంగీకరించాడు. వంశీ మాలినిని తీసుకువచ్చి తమ ఇంట్లోనే ఏ ఆర్భాటం లేకుండా సింపుల్‌గా పెళ్ళిచూపులు ఏర్పాటుచేసాడు.

రమేష్‌కు మాలిని నచ్చింది.

లగ్నాలు పెట్టుకున్నారు పెళ్ళి రామానుజం ఇంట్లోనే. లగ్న పత్రిక తయారయ్యాక రామానుజం తమ వూరు ప్రయాణం అయ్యాడు.

గిరిజకు ఈ సంబంధం బాగా నచ్చింది. కానీ తన మరిది వంశీ వల్ల ఈ సంబంధం సెటిల్ అయిందనే వూహే ఆమెకు చెప్పలేనంత బాధగావుంది.

వంశీ వల్లే ఈ సంబంధం సెటిల్ అయిందనే కృతజ్ఞతతో భర్త, కూతురు వంశీ అన్నా అతని భార్య కూతుళ్ళు అన్నా ప్రత్యేక శ్రద్ధతో చూస్తుండటం గిరిజకు చిరాకుగా వుంది. ఇంత ఆస్తి వున్నా కేవలం వంశీ మంచితనంవల్ల సంబంధం సెటిల్ కావటంతో ఆమెకు తల కొట్టేసినట్టుగా వుంది. బంధు, మిత్రులు ప్రతివాళ్ళు మాలిని పెళ్ళిమాట విని "వంశీ సెటిల్ చేసాడటగా!" అని అడుగుతున్నారు. గిరిజకు పుండుమీద కారంపోసినట్టుగావుంది.

పెళ్ళిపనులు ఎంత అట్టహాసంగా చేస్తున్నా గిరిజ మనసు ఏదో తెలీని ద్వేషంతో రగులుతోంది

రామానుజం తను స్వయంగా తమ్ముడి వూరువెళ్ళి వారం రోజుల ముందుగా తమ్ముడినీ, మరదల్నీ, వాళ్ళ కూతుళ్ళనూ వెంటపెట్టుకు వచ్చాడు!

వంశీ చంద్రికకు ముందుగానే చెప్పాడు.

వదినగారు తెలిసీ తెలియని అహంకారంతో తిరస్కారంగా ప్రవర్తించినా చంద్రిక మనసులో ఏ భేదాలూ పెట్టుకోకుండా పెళ్ళి జరిగేవరకు ఓర్పుతో వుండమని కోరాడు. మాలిని పెళ్ళి అయితే అన్నయ్యకు యిక జీవితం అంతా నిశ్చింతగా వుంటుందని చెప్పాడు

బావగారిపట్ల భర్తకు వున్న దయగురించి తెలిసిన చంద్రిక అలాగేనంటూ తలవూపింది.

వారం ముందుగానే ఇంట్లో దిగిన మరిది కుటుంబాన్ని చూసి గిరిజ మొహం ముటముట లాడించింది తోటికోడలి సంగతి తెలిసిన చంద్రిక పెద్దగా బాధపడలేదు. గిరిజ మాత్రం చంద్రిక అన్నా, ఆమె కూతుళ్ళు అన్నా ఏమాత్రం విలువలేకుండా



వాళ్ళను పనివాళ్ళతో సమానంగా చూసేది.

మగవాళ్ళు పెళ్ళిపనులమీద తిరుగుతుంటే పనులన్నీ చంద్రికకు అప్పగించి గిరిజ పెత్తనాలకు వెళ్ళేది. చంద్రిక కడుపులో ఎంత బాధగావున్నా భర్తకోసం అంతా దిగమింగి పనులుచేస్తోంది. చివరికి భోజనం దగ్గర కూర్చునేసరికి ఆమెకు తినటానికి ఏవీ మిగలనిచ్చేధికాదు గిరిజ.

చంద్రిక తన పిల్లలకు ఒక స్వీట్ పెట్టాలన్నా గిరిజ తీక్షణమైన చూపులకు జంకి పిల్లలకు అన్నం మాత్రమే పెట్టేది.

చంద్రికి ఒకసారి భర్త వంటరిగా దొరికినప్పుడు తను ఇక్కడ వుండలేనని పిల్లల్ని తీసుకుని వెళ్ళిపోయి పెళ్ళిరోజున వస్తానని కోరింది

చంద్రిక బాధ వంశీ అర్ధం చేసుకోలేకకాదు. కానీ నాలుగురోజుల భాగ్యానికి చంద్రిక ఇక్కడ నుండి వెళ్ళిపోతే వదిన సంగతి ఎలావున్నా అన్నయ్య బాధపడతాడని అతని వుద్దేశ్యం.

భార్యకు నచ్చజెప్పి పెళ్ళి జరిగేవరకూ ఎలాగో ఒకలా వుండిపొమ్మని ఒప్పించాడు.

చంద్రిక భర్తమాట కాదనలేకపోయింది.

తోటికోడలు తూష్ణీకారాలన్నీ మౌనంగా సహిస్తూ పెళ్ళి పనులలో గిరిజకు ఎన్నో సాయాలు చేయసాగింది

పెళ్ళిరోజు రానేవచ్చింది.

ఆరోజు ఉదయం రామానుజం, గిరిజ దీపారాధన చేస్తుకున్నారు. మాలినిని పెళ్ళికూతురిని చేసారు పెందుకు బంధు, మిత్రులు అంతా వచ్చారు.

వంశీ, చంద్రిక పెందులో ఎటువంటి లోపం లేకండా నిర్వహించారు

వంశీ కూతుళ్ళు నందిని, సుజిత పదమూడు, పద్నాలుగేళ్ళ పిల్లలు. వాళ్ళకు పెద్దమ్మ ప్రవర్తన నచ్చటంలేదు. తమ తల్లీ, తండ్రీ అభిమానం చంపుకుని ఇక్కడ కేవలం పనివాళ్ళలా పనీచేయటం వాళ్ళకు నచ్చటంలేదు ఆ ఇద్దరూ ఒక గదిలో ఏకాంతంగా కూర్చుని పెద్దమ్మ గురించి చర్చించుకుంటున్నారు.

పెళ్ళి అవగానే తల్లీ, తండ్రీ వచ్చినా రాకపోయినా – తా మిద్దరూ ఇంటికి వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. ఏదో పనిమీద ఆ గదిలోకి రాబోయిన గిరిజ మరిది కూతుళ్ళ మాటలు విని వాళ్ళు తనగురించే చెప్పుకుంటున్నారని అర్ధంచేసుకుని చాటుగా నిలబడి వాళ్ళమాటలు అన్నీ వింది.

తనమీద ఆ అమ్మాయిలకు ఏర్పడిన అభిప్రాయాలు వింటున్నకొద్దీ ఆమె మొహం జేవురించసాగింది.

అసలు నాన్నగారు పట్టించుకోకపోతే మాలిని అక్క పెళ్ళి అయ్యేదికాదు అనుకున్నారు.

గిరిజ ఇక ఆవేశం పట్టలేకపోయింది.

ఇంటినిండా బంధువులు వున్నారని కూడా విస్మరించి పెద్దపెద్ద కేకలు పెడ్తూ వంశీనీ, చంద్రికను పిలిచింది.

పెద్దమ్మ అరుపులకు సుజిత, నందిని అదిరి పడ్డారు

ఇంట్లో అందరూ పరుగులుపెట్టుకుంటూ వచ్చారు.

వంశీని, చంద్రికను చూస్తూనే గిరిజ రాక్షసిలా విరుచుకుపడ్తూ పిల్లల మాటలు చెప్పింది

చంద్రిక పిల్లలను సమర్ధిస్తూ తోటికోడలికి నచ్చజెప్పాలని చూసింది.

గిరిజ నోటికివచ్చినట్టల్లా పిల్లల్ని అలా పెంచిన వంశీని, చంద్రికనూ తిడుతోంది.

మరో పదినిమిషాల్లో ఆ ఇల్లు రణరంగంలా అయింది. రామానుజం వచ్చి భార్యను శాంతపరచాలని చూసాడు సాధ్యంకాలేదు.

వాళ్ళు తన ఇంట్లో నుండి తక్షణం వెళ్ళిపోవాల్సిందేనని పట్టుపట్టింది గిరిజ.


అప్పటికి చంద్రిక, వంశీ భోజనం అయినా చేయలేదు. టైమ్ మిట్టమధ్యాహ్నం ఒకటిన్నర అవుతోంది

వంశీకి ఇంత అవమానం ఎప్పుడూ ఎదురు కాలేదు.

చివరకు అతను భార్యా పిల్లలను తీసుకుని ఆ







ఇల్లు వదలి వెళ్ళిపోయాడు

భార్య రాక్షసత్వాన్ని ఎదుర్కోలేని రామానుజం మౌనంగా వుండిపోయాడు.

* * *

రామానుజం కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఇటు తమ్ముడి మనసు నొచ్చుకుంది. అటు కూతురిపెళ్ళి ఆగిపోతుందేమో! తమ్ముడు తమ గురించి ఒక్కమాట వియ్యాలవారిని కలసి నోరు జారితే తమ కూతురి పెళ్ళి ఆగిపోతుంది

సాయంత్రం ఆరు గంటలవరకూ రామానుజం వియ్యాలవారు రారేమో అనుకుంటూ అశాంతిగా గడిపాడు.

ఆరు గంటలకు కారు, బస్‌లో వియ్యాలవారు దిగారు.

రామానుజం గుండె కుదుటపడింది.

పెళ్ళికొడుకు తండ్రి కాంతారావు, మరికొందరు వచ్చి రామానుజంతో మాట్లాడారు.

చంద్రిక తండ్రి చచ్చిపోయినందుకు వాళ్ళు రామానుజాన్ని పరామర్శిస్తున్నారు.

రామానుజం తెల్లబోయాడు. చంద్రిక తండ్రి చచ్చిపోయాడా! ఎప్పుడు? తమకు తెలియదే!

ఆ భావాలు ఏమీ పైకి కనిపించనివ్వకుండా వాళ్ళ నుండి అసలు విషయం రాబట్టాడు.

నాలుగు గంటలు దాటాక వంశీ తమ వూళ్ళో కాంతారావు ఇంటికి వెళ్ళి తన మామగారు పోయారని తాము అర్జెంట్‌గా మామగారి వూరు వెళ్ళాలి కాబట్టి అన్నగారి ఇంటి పెళ్ళికి కాంతారావును వాళ్ళను వెళ్ళమని, పెళ్ళిని నిర్విఘ్నంగా జరిపించుకు రమ్మనికోరాడు.

అసలు వంశీ లేనిదే ఈ పెళ్ళి జరగటం మాకు ఇష్టంలేదు. అతనే స్వయంగా వచ్చి కోరాడు కనుక యిలా వచ్చాం అన్నట్టుగా మాట్లాడాడు కాంతారావు.

రామానుజానికి విషయం అర్థం అయ్యింది. పెళ్ళికి తమ్ముడు రాకపోతే వియ్యాలవారు అపార్థం చేసుకుంటారేమో అన్న సందేహంతో తమ్ముడు వెళ్ళి మామగారు చచ్చిపోయారని అబద్ధం చెప్పి, వియ్యాలవారికి ఏ అనుమానం రాకుండా ప్రయాణం చేయించాడు. అతను తమ గురించి ఒక మాట చెడుగా చెప్తే ఈ పెళ్ళి ఆగిపోయేది.

తమ్ముడి మంచితనానికి రామానుజం కళ్ళు చెమర్చాయి

మాలిని, రమేష్‌ల పెళ్ళి ఏ ఆటంకం లేకుండా చక్కగా జరిగిపోయింది.

* * *


కూతురి పెళ్ళి అయిన మర్నాడు రామానుజం తమ్ముడికి కృతజ్ఞతలు చెప్తూ లెటర్ రాసాడు.

మరో వారం కల్లా వంశీ నుండి జవాబు వచ్చింది.

రామానుజం చదివాడు.

## ఇ'వేమన' పద్యాలు

## సిగ్గూ-లజ్జ




అరయ లజ్జ మాడ యందరి యందుండు
లజ్జలేని వాడు రంకు బొంకు
లజ్జగల్గు వాని లాభంబు లేమయా
విశ్వదాభిరామ వినురవేమ.

"అన్నయ్యకు వంశీ వ్రాయునది:

నీ లెటర్ చదివినాను నీ భార్య మూర్ఖత్వానికి నేను నా అన్న కూతురు పెళ్ళి ఎలా చెడగొడతాను? నీదీ నాదీ ఒకే రక్తం. మన భార్యలు బైటనుండి వచ్చారు కనుక మనల్ని అర్థంచేసుకోలేకపోవచ్చును కానీ మనం రక్తసంబంధీకులం. నీ కూతురు నాకూ కూతురే నేను పెళ్ళికి వుండకపోతే వియ్యాలవారికి ఎటువంటి అపోహలు రాకుండా ఉండటంకోసం నేను వారికి అలా అబద్ధం చెప్పాను. అలా చెప్పమని చంద్రికే నాకు సలహా యిచ్చింది. ఎలా అయితేనేం నా అన్న కూతురి పెళ్ళి అయింది. నా అన్నయ్యకు గుండెభారం తగ్గింది. అదే నాకు సంతోషం.

నీ భార్యా, నా భార్యా ఎలా ప్రవర్తించినా మనం ఒక రక్తం పంచుకుని పుట్టినవాళ్ళం నేను ఆ సంగతి మర్చిపోను

మాలినికి ఆశీస్సులు

ఇట్లు
నీ తమ్ముడు
వంశీ

రామానుజం కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

నిజమే. రక్తబంధం కాబట్టే తమ్ముడు తన కూతురి పెళ్ళి చెడగొట్టలేదు అదే మరొకరు అయితే.....?

రామానుజం కళ్ళు తుడుచుకున్నాడు. □



# దూరదర్శనం

## లత

## క్రిష్ణరాయల కవితా శిల్పం– చర్చ

"తెలుగదేల యన్న దేశంబు తెలుగేను.... దేశ భాషలందు తెలుగు లెస్స" ఇది క్రిష్ణరాయల పలుకు.

వెంకటశివయ్య – రాజన్న కవి– గార్లు ఈ చర్చలో పాల్గొన్నారు.

రాయలు మహావ్యక్తి – రాజతంత్రంలో గాని కవిత్వంలో గాని ఆయనకి ఆయనే సాటి – అన్నారు శివయ్యగారు తన సహజ కవితా ధోరణిలో. శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు అజ్ఞ చేత అముక్తమాల్యద రచించారు.

రాజన్న కవిగారు తను వ్రాసిన కవిత్వం తన కమ్మని కంఠంతో వినిపించారు– అముక్తమాల్యద నారికేళ పాకం – అందులో మరింత కఠినమైన పద్యం వినిపించారు. కాని రాజన్న కవిగారు చదవటంలో ఒక అందం వచ్చింది.

రాయల రాజనీతిలో ఉద్యోగుల్ని గాని మంత్రుల్ని గాని అప్పాయింట్ చేసేప్పుడు చిన్న ఉద్యోగం ఇచ్చి ఇంక్రిమెంట్లు ఇవ్వమంటాడు. దాన్ని ఆయన ఈ కాలానికి కూడా వర్తించేట్లు వ్రాశాడని శివయ్యగారు చక్కగా అన్వయించారు.


గుంట కాల్వల రచించి – అన్న పద్యం ఈనాటికీ వర్తిస్తుంది. నేడు మన రాముడు నీళ్ళు లేకుండా చేశాడు– ఎక్కడ రాయలు? ఎక్కడి రామారాయలు? మొత్తానికి ఈ చర్చ చాలా బాగుంది– ముఖ్యంగా శివయ్యగారి అన్వయం– రాజన్న కవిగారి కంఠం చాలా బాగున్నాయి.

## మీరూ ఆలోచించండి

దర్శకత్వం– తాతినేని ప్రకాశరావు. కనకారావు తన గెస్టుహవుస్‌లో మంత్రులకీ, ఇంజనీరుకీ పార్టీ ఇచ్చి జయమాలిని డాన్సు చూపించి ఒక వంతెన కడతాడు. ఆ సందర్భంలో మంత్రిగారికి ఒక గెస్టుహవుస్ ఇచ్చాడు– కాని వంతెన కూలి దాని మీద బస్సు పడి కనకారావు కూతురు... కిందటి వారం డ్రగ్ ఎడిక్ట్‌గా ఉన్న అమ్మాయి చనిపోతుంది. ఆనందం అనే కరణం గుంటనక్క లాటివాడని దర్శకుడు చూపించారు. కనకారావు అశపోతు. ఇంజనీరు క్లాస్త నిజాయితీ పరుడు. ఈ నాటకం పాత నీతి సినిమాలా ఔట్ డేటెడ్‌గా ఉంది. ఎంత మొహమాటం ఉన్నా గాని మీరు వ్యాఖ్యానించటమేమిటి! నాగేశ్వర రావుగారూ?

## తోడా జాతి కొండ యువతి

వాళ్ళ చరిత్రలో కొత్తగా పుట్టిన పిల్లల్ని పూజారికి మొదట చూపిస్తారు– ఇలాటి జాతిని సంస్కరించాలని ఇనామ్ అనే స్త్రీ పూనుకుంటుంది. ఆమె ఇంగ్లండు పోయి పబ్లిక్ హెల్త్ చదువుతుంది– అందులో గిరిజనులు అంటే ఆవిడకి అభిమానం– తోడా జాతికి పశు సంపద ఇష్టం. తోడా జాతి ఇళ్ళు తమాషాగా ఉంది. వాళ్ళ పాకిలో ఒక మనిషి పాక్కుంటూ పోవాలి– ఇనామ్ వారి భాష నేర్చుకుంది– ప్రసవం కష్టమైనా భర్త అనేవాడు ఒప్పుకోడు ఆ జాతిలో – ఎలాగో ఒప్పించి ఆ నీలగిరి కొండల్లో నడుస్తూ ఆపరేషన్ చేయించి తల్లీ బిడ్డల్ని రక్షిస్తుంది. పండిత నెహ్రూ ఇందిరా గాంధీలు ఆమెకి మద్దతు ఇచ్చారు.... ఇవి వ్యక్తుల డాక్యుమెంటరీలు. ఈ స్త్రీల కథలు ఏమీ బాగా లేవు.




## పురస్కార్

ఒక స్కౌట్ బాయ్ హంతకులని నానా తంటాలూ పడి పట్టిస్తాడు– అదివరకే ఎస్. పి. మెడల్ ఉంటుంది. ఎస్. పి. అతను చెప్పింది విని ఇంటి కెళ్ళిపో బాబూ అని పంపిస్తాడు. హంతకులు ఆ పిల్లవాడిని ఫాలో అయి కట్టి పడవేస్తారు. ఆ ముళ్ళు విప్పటం అతను స్కౌట్‌బాయి అవటం వలన– అని తెలుస్తూనే ఉంటుంది. పురస్కార్ అందుకున్నాడు– ఈ పురస్కారం చేసింది జైలుసింగు. ఈ కథలు బాగున్నయ్.


## మనోరంజన్

హీరోయిన్‌గా వేసిన పాపానికి ఆ సినిమా రిలీజు కాకపోవటానికి ఆమెదే బాధ్యతగా ఎవరూ సినిమాలో వేషం ఇవ్వరు.

చివరికి హీరోయిన్ రికమెండేషన్‌తో వేషం వస్తుంది. సైకలాజికల్ బేబీ లైట్స్ చూసి మాట రాదు మమతకి– రిషి ఈ సీను చూసి వాళ్ళ వూర్లు వెళ్ళిపోదాం అంటాడు. ఆ చివరి నిమిషంలో మమతకి మాట వస్తుంది. రిషి ఆగిపోతాడు.

అందరూ కలిసి డాన్సు చేస్తారు– అయిపోయినట్టుంది. మొత్తం మీద మంచి సీరియల్ ఇది. □


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667


అమృతాంజన్‌కే
తెలుసు
ఒంటి నొప్పులు
మరియు
బెణుకుల బాధ
మృదువైన సూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము
క్రొత్త కార్క్స్ మూతిక వల్ల
మందు శక్తి రక్షణ
AMRUTANJAN
Pain Balm
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
Amrutanjan Limited
OBM 3777 TG

# క్రికెట్‌లో 'యాషెస్' కథాకమామిషూ!

'క్రికెట్' క్రీడారంగములో ఏది జరిగినా విశేషమే. దానిని సంచలనాత్మక వార్తగా ప్రముఖంగా పత్రికలు వ్రాస్తాయి. క్రికెట్ ఆటగాడు చేపల కూర ఇష్టమన్నా, ఒక అమ్మాయి వైపు చూసి నవ్వినా వార్తే. పోటీ సమయంలో ఏది జరిగినా, ఎంత చిన్న విషయమైనా ప్రముఖంగా వార్తలలో కనుపిస్తుంది. ఇటువంటి పరిస్థితి ఏ ఇతర క్రీడలలో కనిపించదు. ఇంగ్లాండులో జరిగే క్రికెట్ పోటీల గురించి ప్రముఖంగా వార్తలు అందించే మన పత్రికలు మన భూభాగముపై జరిగే జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల గురించి అంతగా పట్టించుకోవు. మనకు గల అతి కొద్ది ఆంగ్ల క్రీడా వార పత్రికలు సహితం క్రికెట్ ఆటగాని ముఖచిత్రంతో వారం వారం దర్శనమిస్తాయి. అనుకరణకు అలవాటు పడిన మన సమాజంలో క్రికెట్ గురించి చర్చించటం, పిల్లలను క్రికెట్ ఆటకి ప్రోత్సహించటం నాగరికగా భావించబడుతున్నది. క్రికెట్‌లో బూడిదకు కూడా ప్రాముఖ్యత కలదు. సుమారు వంద ఏళ్ళుగా దానిని పవిత్ర భస్మముగా భావించుచున్నారు. బూడిదను ఎంతో పవిత్ర భస్మముగా భావించినది ఎవరో కాదు ఆంగ్లేయులు, క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లాండ్‌లో. ఇది యదార్థము. దానిని యిప్పుడు రాచమర్యాదలతో ఆస్ట్రేలియా పంపుతున్నారు. ఇంతకూ యిది క్రికెట్ ఆటకు సంబంధించిన బూడిద అవటం వల్ల సంచలనాత్మకమైనది. ఆంగ్లములో దీనినే "యాషెస్"గా అంటారు.

అంతర్జాతీయ క్రికెట్ రంగములో ప్రముఖంగా పేర్కొనబడిన శతాబ్దం చరిత్ర కలిగిన "ట్రాఫీ" "ది యాషెస్" ఇంగ్లాండు– ఆస్ట్రేలియా మధ్య జరిగే టెస్ట్ సీరీస్ అని పిలుస్తారు. ఇంగ్లాండు ఆస్ట్రేలియా దేశ జట్ల మధ్య "ఓవల్" (లండన్‌లో టెస్టు క్రికెట్ పోటీలు ఆడే స్థలములలో ఒక క్రీడాంగణము)లో 1882లో జరిగిన టెస్టు పోటీలో ఇంగ్లాండు ఆస్ట్రేలియా చేత మొదటిసారిగా ఓడించబడినది. ఇంగ్లాండు అప్పటికి ప్రపంచ క్రికెట్ రంగంలో అగ్రగామిగా ఉంది. (అప్పటికి క్రికెట్ ఆడే దేశాలు చాలా కొద్దిగా ఉండేవి) స్వదేశములో మొట్ట మొదటిసారి ఓటమి పొందటం ఆ దేశస్థులకు అవమానము అనిపించింది.

"స్పోర్ట్స్ టైమ్స్" అనే ఆంగ్ల పత్రిక ది 1882 ఆగస్టు 29 సంచికలో ఇంగ్లాండు క్రికెట్ జట్టుని ఆస్ట్రేలియా ఓడించటం వల్ల గ్రేట్ బ్రిటన్‌కి పరువు పోయిందని, యిది ఆంగ్ల జాతికి అవమానము అని వ్రాసినది. ఆ వార్త ఇంగ్లాండులో సంచలనం. క్రీడారంగంలో ఉద్రిక్తత, క్రీడాభిమానులకు ఎంతో బాధ అనిపించింది. ఇంగ్లీషు క్రికెట్ రంగమునకు ఓవల్ క్రీడాంగణములో సజీవ దహనము చేయబడి దాని బూడిద ఆస్ట్రేలియాకు తీసుకొని వెళ్ళబడినదని ప్రముఖంగా ఆ పత్రికలో ప్రచురించబడినది. ఇది "సంస్మరణ"గా ప్రకటించబడింది. ఆస్ట్రేలియా ఇంగ్లాండుపై ఏడు పరుగుల తేడాతో గెల్చింది.

తర్వాత సంవత్సరం వేసవిలో ఆస్ట్రేలియాపై సిడ్నిలో జరిగిన ఒకే ఒక టెస్టు పోటీలో ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాపై గెల్చి ప్రతీకారం తీర్చుకున్నది. క్రికెట్ అభిమానులు అయిన యిద్దరు అమ్మాయిలు



యాషెస్ కప్

స్టంప్స్‌పై యుండే "బెయిల్స్"ను కోపముకొద్ది కాల్చి ఆ బూడిదను ఒక కప్‌లాంటి పాత్రలో ఉంచి ఇంగ్లాడు క్రికెట్ జట్టు సారథి హన్‌యివోబ్లైక్‌కు బహూకరించారు. ఆ బూడిద పాత్ర (యాషెస్ అర్న్) ను హన్‌యివోబ్లైక్ యింగ్లాండు తీసుకొని వచ్చారు. యాషెస్‌ను ఇంగ్లాండు తిరిగి సాధించిందని వాడకంలోకి వచ్చింది.

1927లో యివోబ్లైక్ మరణించిన తర్వాత యాషెస్ అర్న్' (బూడిద పాత్ర) యం. సి. సి. కి స్వాధీనం చేయబడినది. అప్పటి నుంచి ఈ బూడిద పాత్ర ఇంగ్లీషు క్రికెట్ కేంద్రం అయిన "లార్డ్స్"లో ఎంతో భద్రంగా ఉంచబడినది. ఇంగ్లాండు వెళ్ళే క్రికెట్ జట్లు, అభిమానులు లార్డ్స్‌కు వెళ్ళటం, ఆడటం జరుగుతుంది. వారంతా యీ బూడిద పాత్రను దర్శించటం అలవాటు. అప్పటి నుండి ఇంగ్లాడు– ఆస్ట్రేలియా మధ్య జరిగే టెస్టు పోటీ సీరీస్ యాషెస్ పోటీగా భావించబడుతున్నది. కాని ఈ బూడిద పాత్ర లార్డ్స్ క్రీడాంగణము నుండి తిరిగి యిప్పటి వరకు బయటకు వెళ్ళలేదు.

జనవరి 29 నుండి ఫిబ్రవరి 2 వరకు సిడ్నిలో ఇంగ్లాండు ఆస్ట్రేలియా ద్విశత పోటీ సందర్భంలో ప్రదర్శన నిమిత్తం మొదటిసారిగా ఇంగ్లాండు నుండి సిడ్ని పంపబడుచున్నది. ఈ బూడిద పాత్ర రాజమర్యాదలతో 70 వేల డాలర్లకి ఇన్స్యూరెన్స్ చేయబడి, ఎంతో రక్షణతో పంపబడుతున్నది. ఇంతకీ యీ బూడిద పాత్ర ఎత్తు నాలుగు అంగుళాలు మాత్రమే. దీనిని, అన్ని విధాల కాపాడటం కోసం న్యూ సౌత్‌వేల్స్ క్రికెట్ అసోసియేషన్ అన్ని జాగ్రత్తలూ తీసుకున్నది.

క్రికెట్ ఆటలో బూడిదకు సహితం ప్రాముఖ్యత ఉంది!

– ముకరంమ

1876–77లో ఆస్ట్రేలియా పర్యటించిన మొదటి ఇంగ్లాండు టెస్టు జట్టు




"రాధ... పసిడి వన్నెతో వికసించింది నీ సొగసు...
నువ్వు నాదానివి, నా జీవన జ్యోతివి!"

# హైదరాబాద్ నోట్‌బుక్

## బి.జె.పి. నాయకుల అరెస్టు-విడుదల:

దాదాపు రెండు వేల మంది భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యులు, పలువురు నాయకులు, ముగ్గురు విధాన సభ్యులతో సహా జనవరి 23న సచివాలయం ముందు అరెస్టు అయ్యారు. భారతీయ జనతాపార్టీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ రాజీనామా కోరుతూ దేశమంతటా ప్రారంభించిన జెయిల్ భరో ఉద్యమంలో భాగంగా ఈ అరెస్టులు జరిగాయి. బి.జె.పి. కార్యకర్తలు కొందరు మహిళలతో సహా పాత ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ నుంచి సచివాలయం వరకు తమ కోరికలు తెలిపే నినాదాలు గల బ్యానర్లతోను, పతాకాలతోను ఊరేగింపు జరిపారు, నినాదాలు చేశారు, వారు సచివాలయం చేరిన తర్వాత రోడ్డుపై బైఠాయించారు. దీని వల్ల వాహనాల రాకపోకలకు దాదాపు గంట సేపు అవరోధం జరిగింది. వాహనాలు హైదరాబాద్ సికిందరాబాద్‌లను కలిపే దారులంతటా ఆగిపోయాయి. అరెస్టయిన వారిలో శ్రీయుతులు బద్దం బాల్‌రెడ్డి, ఎ. నరేంద్ర, రాష్ట్ర బి.జె.పి. అధ్యక్ష కార్యదర్శులు బంగారు లక్ష్మణ్, బండారు దత్తాత్రేయ, అఖిల భారత బి.జె.పి. ప్రధాన కార్యదర్శి కేదార్‌నాథ్ సహాయ్, హైదరాబాద్ నగర పాలక సభ్యులు బి. కృష్ణ, నందరాజ్ గౌడ్ మున్నగు వారున్నారు. అరెస్టయిన వారందరూ 'సొంత పూచీ'' కత్తుపై తర్వాత విడుదల చేయబడ్డారు.

## అమృతాంజనం కంపెనీ వారి కొత్త బాధా నివారిణి:

అమృతాంజనం కంపెనీ వారి కొత్త ఆయుర్వేదం మందు "హీరో సూపర్ బామ్" అనే బాధా నివారిణి జనవరి 23న మద్రాసులో విడుదలయింది. పది గ్రాముల సీసాలలో లభించే ఈ సూపర్ బామ్ ధర ఐదు రూపాయలని కంపెనీ ప్రాంతీయ జనరల్ మ్యానేజర్ శ్రీ జి. వి. సుబ్బారావు తెలిపారు. ఇది అమృతాంజనం వరుసలో మూడవ బాధా నివారిణి అని, మొదటిది 94 సంవత్సరాల క్రితం ప్రారంభించిన అమృతాంజన్ పెయిన్‌బామ్ అనీ, రెండవది అమృతాంజనం స్ట్రాంగ్ బామ్ అని, మూడవది ఈ అమృతాంజన్ సూపర్‌బామ్ అనీ ఆయన తెలిపారు. తమ కంపెనీ ద్రవ రూపమయిన బాధా నివారిణిని, పడిసేనికి ఒక లేపాన్ని, ఒక చూర్ణాన్ని సిద్ధ పరచదలచామని ఆయన తెలిపారు. సంవత్సరానికి దాదాపు 14 కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న ఈ కంపెనీ హీరో బామ్‌ను మొదట దక్షిణ భారతంలో ప్రవేశ పెట్టదలచిందని, తొలి సంవత్సరం 50 లక్షల సీసాల మందును సిద్ధపరచడం లక్ష్యంగా పెట్టుకుందని శ్రీ సుబ్బారావు తెలియజేశారు. విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు గారి అమృత హస్తాలతో ఆరంభమైన ఈ కంపెనీ మందులన్నీ జనాదరం పొందాయి, పొందుతున్నాయి. ఈ సూపర్‌బామ్ కూడ తన ప్రయోజనాన్ని నిరూపించుకుంటూ, జనప్రియం కాగలదని విశ్వసిస్తున్నాను.

## గవర్నర్ ప్రవర్తనకు నిరసన

నిజానికి గవర్నర్ల స్థితి విశిష్టా ద్వైతులు చెప్పినట్లు జీవుడు చేస్తున్న పనిని చూస్తూ సాక్షి భూతుడుగా వుండే పరమాత్మ స్థితి వంటిది. కాని కొందరు గవర్నర్లకు తమ పార్టీల పూర్వ వాసన పోవడం లేదు. ప్రజాస్వామ్యం అన్నప్పుడు ఏ పార్టీ అన్నా అధికారానికి రావచ్చు. ఈ విషయం అందరికి లాగే గవర్నర్లకు కూడ తెలుసు. అయినా పూర్వ పార్టీ వాసనల వల్ల కొందరిని సమర్థించడం, కొందరిని నిరసించడం చేస్తూ విమర్శలకు గురి అవుతూంటారు. కాంగ్రెసేతర పక్షాల ప్రభుత్వాలున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల గవర్నర్లు అనవసరంగా జోక్యం చేసుకుంటూంటారని అధిక్షేపించడం మనం తరచు వింటున్నాము. జనవరి 26న జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో రాష్ట్ర గవర్నర్ కేంద్ర ప్రభుత్వం ఏజంటులాగ ప్రసంగించారని కాంగ్రెసేతర నాయకులు విమర్శించారు. ఈ విమర్శ జనవరి 30న న్యూఢిల్లీలో కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలోను చేశారు. తమ రాష్ట్రాల పట్ల గవర్నర్లు, కేంద్ర ప్రభుత్వమూ పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నట్లు వారు తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి రిపబ్లిక్ దినోత్సవ ప్రసంగంలో ప్రకటించిన వివాదాస్పద విషయాల పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసు, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆందోళన ప్రకటించారు. గవర్నర్ శ్రీమతి జోషి తమ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని ప్రశంసించారు. గవర్నర్లకు కొన్ని సంప్రదాయాలు నిర్దేశించబడ్డాయి. కాని కొన్ని రాష్ట్రాల గవర్నర్లు ఆ సంప్రదాయాలను పాటించకుండా పార్టీ మనుష్యులవలె ప్రవర్తిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య సంఘటననే ధ్వంసం చేస్తుంది- అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బసు హెచ్చరించారు. గవర్నర్ల నియామకం విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రులతో సంప్రదించాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను బిచ్చగాళ్ళలాగ చూస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు. రాష్ట్రాలు లేకపోతే కేంద్రం ఎక్కడిది?- అని ఆయన ప్రశ్నించారు. భారత దేశమంటే కేంద్రం, రాష్ట్రాలు అని శ్రీ బసు నిర్వచించారు. భారత దేశమంటే, రాష్ట్రాల సముదాయం- కాని, ఢిల్లీలోని పాలకులు ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించారు. ఈ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఉన్న తెలుగు దేశం నాయకుడు శ్రీ ఉపేంద్ర మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషీ రిపబ్లిక్ దినోత్సవంలో కేంద్ర ప్రభుత్వం ఏజంటులాగ ప్రసంగించారని విమర్శించారు.

## ఆంధ్రప్రదేశ్‌కు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి

న్యాయమూర్తి శ్రీ అనిసెట్టి రఘువీర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఈయన ఫిబ్రవరి 2వ తేదీన పదవిని స్వీకరించారు. శ్రీ రఘువీర్ వయస్సు 59 సంవత్సరాలు. ఈయన ఉస్మానియా విశ్వ విద్యాలయం న్యాయశాస్త్ర పట్టభద్రులు. హైదరాబాద్ రాష్ట్రంలో 1952లో ఫస్టు గ్రేడ్ గవర్నమెంట్ ప్లీడరుగా నియమితులయారు. 1974లో హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. శ్రీ భాస్కరన్ కేరళ నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ కాక ముందు 1985 సెప్టెంబర్- అక్టోబర్ నెలల్లో శ్రీ అనిసెట్టి రఘువీర్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు.

"ఏం సార్ పొరుగున ఉన్న తమిళనాడు రాజకీయ పరిణామాలు ఆంధ్రప్రదేశ్ పైన పడుతాయా?" అనడిగాను ఒక రాజకీయ నాయకుణ్ని. "రాజా తలచుకుంటే దెబ్బలకు కరువా?" అని ఆయన పాత సామెత చెప్పారు. —తిరుమల రామచంద్ర

రచన సాహిత్య వేదిక (కడప)వారు నిర్వహించిన గడియారం వేంకట శేషశాస్త్రి 6వ అవార్డు ప్రధాన సభ, గ్రంథావిష్కరణ సభలో ప్రసంగిస్తున్న శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం. వేదికపైన సర్వశ్రీ వేముగంటి, డా. జే. వి. సుబ్బారాయుడు, నరాల రామారెడ్డి, శ్రీమతి డి. సుజాతాదేవి.



# ALL THAT STANDS BETWEEN DARKNESS AND HIM IS



# YOUR SIGNATURE.

India. The land of diverse cultures. Rich, varied traditions. But, there are 11 million people who can't see the beauty and wonder of this land. They suffer from cataract. They live in a world that grows darker day by day. And 2 million are added to this number every year.

We, at LKS, take care of over 60,000 people's eyes every year. People of all communities, people from different walks of life. During 1987 alone we have operated on 2,400 cataract patients and have been able to make 70 villages cataract - free. But still a lot needs to be done. And you can help.

As little as Rs. 100 from you can enable us to perform a cataract operation and clear the darkness from someone's life

Help us, to help them.

Lok Kalyan Samiti

A voluntary, non-political, non-profit, health and family welfare organisation.

## Set your sights on the nearly blind. Give.

To

Mr. K.S. Gupta,
The General Secretary,
Lok Kalyan Samiti,
Sucheta Bhavan,
11-A, Vishnu Digambar Marg,
New Delhi-110 002.
India.

For Rs. 100 per cataract operation, I would like to sponsor:

*1 operation (Rs. 100)
*2 operations (Rs. 200)
*5 operations (Rs. 500)
*10 operations (Rs. 1000)

Payable *yearly *half yearly *quarterly *bi-monthly *monthly

I am enclosing herein a crossed cheque/demand draft in favour of "Lok Kalyan Samiti" for Rs. ______

Please send me details with photograph/s of the person/s I am sponsoring.

Name: ______ Age: ______

Address: ______

______

Profession: ______ Tele: ______

Date of birth: Day ______ Month ______ Year ______ Marital Status ______

If married, date of marriage: Day ______ Month ______ Year ______

Income tax exemption under section 80G of the Income Tax Act.

LINTAS. LKS. 23

# వేల్పు వరమిచ్చెనా?

## సుమలత



చిత్రనాథ్, మానస గంగోత్రి ప్రాంతాల్లో 'శ్రుతిలయలు' షూటింగ్ నాలో మరపురాని మధురానుభూతిని మిగిల్చింది.

అక్కడక్కడ ఎన్నో అందమైన కొలనులు, కోనలు, కోవెలలు.

కనిపించిన కోవెలలన్నిట్లో యథార్థాంగా మొక్కేదాన్ని. మాని ఒకసారి డైరెక్టర్ కె. విశ్వనాథ్‌గారు 'నీ ప్రార్థన వృథా కాదు. నీకు ఉత్తమ నటి అవార్డు వస్తుందేమో...' అన్నారు నవ్వుతూ.

ఆ కళాతపస్వి ఆశీస్సు వృథా కాలేదు.

ఉగాదినాడు 'నంది అవార్డు' అందుకోబోయే నేనెంత అదృష్టవంతురాల్ని!

(జి. వి. జి.)

# ఉగాది ముచ్చట్లు


## శిరీష

మా అమ్మమ్మ కృష్ణవేణిగారు అలనాటి గొప్ప నటీమణి. ఆమె నటించిన, నిర్మించిన పాత చిత్రాలెన్నో చూసే అవకాశం నాకు కల్గింది. సాంకేతిక పరంగా ఇప్పుడున్నంతటి అభ్యున్నతి సాధించకపోయినా – ఆ రోజుల్లో ఎంత చక్కని చిత్రాలు తీశారు!

ఆమె ఎన్నో చిత్రాలలో నాయికగా నటించారు. ముఖ్యంగా 'మనదేశం' చిత్రాన్ని ఎన్ని సార్లు చూసినా తనివి తీరదు. 'తిరుగుబాటు' చిత్రంలో ఆమె వాంప్‌గా కూడా చేశారు. ఆ పాత్రను కూడా ఎంత చక్కగా పండించారని!

అలా అప్పటి చిత్రాలూ, ఇప్పటి చిత్రాలూ చూస్తుంటే – నాకూ నటించాలనే కోర్కె కల్గడం సహజమే కదా! నిరుడు ఉగాది నాడు ఈ కోర్కె నాలో మరింత బలపడింది. మా అమ్మ అనూరాధాదేవిగారితోనూ, నాన్న నంగునూరు శ్రీనివాసరావుగారితోనూ చెప్పాను.

'నీకా ఇంట్రెస్ట్ ఉంటే మేం కాదనలేం గానీ, నిన్ను మన సొంత చిత్రం ద్వారా పరిచయం చేస్తే అంత బాగుండదు. ఆ పరిచయం ఇతర నిర్మాత ఎవరి ద్వారానైనా లభిస్తే నువ్వెంతో అదృష్టవంతురాలివి. అదే మంచిది కూడాను!' అన్నారు వాళ్ళు. వాళ్ళు చెప్పింది సబబుగానే తోచింది నాకు.



నేను బాల్యంలో శ్రీ వెంపటి చినసత్యం గారి వద్ద 'కూచిపూడి' నృత్యాన్ని, శ్రీమతి దండాయుధపాణి పిళ్ళై వద్ద భరత నాట్యాన్ని అభ్యసించాను. స్కేటింగ్, రైఫిల్ షూటింగ్, రకరకాల ఫైట్సు, గుర్రపు స్వారీ వగైరాలు నేర్చుకున్నాను. సంభాషణ ధారణలో ఎంతో కృషి చేశాను.

నాకు మొట్టమొదటి అవకాశం లభించింది 'చిన్నోడు – పెద్దోడు' చిత్రంలో చంద్రమోహన్ సరసన. ఆ తర్వాత తమిళంలో 2, కన్నడంలో 2 చిత్రాలలో అవకాశాలు లభించాయి.

ఇంతలోనే అభిమానుల వద్ద నుంచి అసంఖ్యాకంగా ఉత్తరాలు రాసాగాయి. ఇందుకు ఆశ్చర్యం కలిగినా– అంతకు ఎన్నో రెట్లు ఆనందం కల్గింది!

ఇక సహృదయులందరి ఆశీస్సులే తరువాయి....

అందరికీ నా 'ఉగాది' శుభాకాంక్షలు తెల్పుకుంటున్నాను.

(జి. వి. జి.)